ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**గురువారము, డిసెంబరు 4, 2008**

**12 వ శా. స. XV స. వాల్యూం -- IX నంబరు -- 4**

**శక సంవత్సరము - 1930, అగ్రహాయణం - 13**

## THURSDAY, THE 4th DECEMBER, 2008

**12 L.A. XV S. VOL-- IX No. - 4**

**13 - Agrahayan, 1930 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచారి |
| | | శ్రీ జి.ఎల్. నవర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

### ( పన్నెండవ శాసనసభ)
### ( పదిహేనవ సమావేశము : నాల్గవ రోజు)
### గురువారము, డిసెంబరు 4, 2008
### సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
### ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

**4.** కమిటీ నివేదిక సమర్పణ

**5.** ప్రకటన

బిల్స్‌కు ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి

6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు ( ప్రశ్న నెం. 31 కొనసాగింపు)

(అనుబంధము -1)

7. చట్టబద్ధ తీర్మానము

1. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.15 ) (నిరాకరించబడినది)

8. ప్రభుత్వ బిల్లు

1. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (నాల్గవ సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ బిల్లు నెం.34 ) (ఆమోదించబడినది)

9. చట్టబద్ధ తీర్మానము

2. 2008, ఆంధ్రప్రదేశ్ విద్య ( సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.14 ) (నిరాకరించబడినది)

10. ప్రభుత్వ బిల్లు

2. 2008, ఆంధ్రప్రదేశ్ విద్య ( సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ బిల్లు నెం.35 ) (ఆమోదించబడినది)

11. సభా కార్యక్రమము

(బాబ్లీ ప్రాజెక్ట్ గురించి చర్చించే అంశంపై)

12. లఘుచర్చ(కొనసాగింపు)

బాబ్లీ ప్రాజెక్టు గురించి

&&&&&&&&&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The first Adjournment Motion given notice of by Sri D. Narendra Kumar Garu and others regarding the non-implementation of the Recommendations of Swaminadhan Commission and CACP and negligent attitude towards Agriculture sector and non-payment of remunerative prices to the agricultural produce thereby the farmers are facing a lot of problems, is disallowed.

The second Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding various problems of farmers due to shortage of fertilizers, seeds and power and also non-payment of remunerative prices to their agricultural produce.

The third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding non-implementation of the recommendations of Jayathi Gosh and Swaminadhan Reports thereby the farmers are facing a lot of problems in the State is disallowed.

The fourth Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to solve various problems of the farmers by implementing the Recommendations of Jayathi Gosh Commission Report is disallowed.

The fifth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the need to solve various problems of toddy tappers in the State is disallowed.

The Sixth Adjournment Motion given notice of by Sri Komoreddi Ramulu garu regarding waiver of 50% of loan to the farmers who repaid the loans under Loan Waiver Scheme is disallowed.

The Seventh and Last Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding the lifting of all cases booked on poor people who are participating in Bhooporatam is disallowed.

(అంతరాయం )

(తెలుగు దేశం సభ్యులు ఒట్టి మాటలు  కట్టి పెట్టు రైతులకు గట్టి మేలు తలపెట్టు, రైతు ప్రయోజనాలకన్నా కాంగ్రెసు స్వప్రయోజనాలేమిన్న, స్వామినాధన్ కమిటీ ఊసే లేదు సిఎసిపి సిఫారసుల జాడే లేదు, రైతాంగానికి మద్దతు ధరలకు దిక్కే లేదని ప్లకార్డ్సను సభలో ప్రదర్శించడం జరిగింది. )

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం మీరు కూర్చోండి.   I will ask the Minister to respond to this. Please be seated.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః  ముఖ్యమైన  అంశం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్  ఇచ్చారు.   స్వామినాథన్ కమీషన్ గురించి, జయతీ ఘోష్ కమీషన్  గురించి, రంగు మారిన ధాన్యం  గురించి అడుగుతున్నారు. వాటన్నిటి మీద చర్చకు అనుమతించినా మేము తయారుగా ఉన్నాము.   స్టేట్‌మెంట్ చేయమన్నా రెడీగా ఉన్నాము.

MR. SPEAKER: Government is ready for a debate or a statement.  So, whatever agreeable to the House can be taken up.   టీ బ్రేక్‌లో కూర్చుని మాట్లాడి  టైమ్ ఫిక్సప్ చేద్దాము.   In whatever form you want, in that form the matter can be taken up.  మీరు చర్చ  కావాలన్నారు, వారు చర్చ చేద్దామన్నారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి)ః రాయలసీమలో వేరుశెనగ రైతులు దివాళా తీస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు చర్చ కావాలంటున్నారు.   చర్చించడానికి  గవర్నమెంట్  ముందుకు వచ్చింది. ఏ రూపంలో  టేకప్ చేయాలో మీతో మాట్లాడి ఫిక్సప్ చేస్తాను.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): రైతుల సమస్య చర్చించిన తరువాతనే అసెంబ్లీ వాయిదా పడుతుందని చెప్పండి. నిబంధనల పేరుతో మా గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. దీని మీద మీరు హామీ ఇవ్వండి.

MR. SPEAKERT: I will call all the Floor Leaders in Tea Break.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, ఈ రోజు అన్ని రాజకీయ పార్టీలు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాయి.

(అధికారం పక్షం నుండి శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి చంద్రబాబు నాయుడుగారిని ఉద్దేశించి కండువా సరిచేసుకోవాలని సూచించారు.)

నా కండువా నేను వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను కాని రైతుల సమస్యలు పరిష్కారం చేయండి. నేను చాలా బాధపడుతున్నాను. సీరియస్‌గా డిస్కషన్ జరుగుతుంటే మంత్రిగారు ఎగతాళిగా మాట్లాడడం చాలా దారుణంగా ఉంది. దీనిని నేను ఖండిస్తున్నాను. ఏదైనా మాట్లాడితే మమ్ములను అవమానించారని అంటున్నారు. నిన్న కూడా అదే జరిగింది. తమాషా వదిలి పెట్టి సీరియస్‌నెస్‌కు రండి. రైతుల సమస్యల పట్ల సీరియస్‌గా అవగాహన చేసుకుంటే బాగుంటుంది. వేరుశెనగ పంట పూర్తిగా పోయింది. వరి ధాన్యం వరదల వల్ల, తుఫాన్ వల్ల పాడై పోయింది. కంది, మొక్కజొన్న , పత్తి అన్నీ దిగుబడికి రాకుండా పాడై పోయాయి. రైతులందరూ చాలా ఇబ్బందులలో ఉన్నారు. నిన్న మేము కరెంటు రాలేదని మేము వాకౌట్ చేసిన తరువాత మూడు గంటలు మీరు మాట్లాడారు. అధ్యక్షా, ఎవరు టైమ్ వేస్ట్ చేశారో మీరు చూస్తున్నారు కదా. ఇది చాలా ముఖ్యమైనది. టీ బ్రేక్‌లో రమ్మంటే వస్తాము కాని ముఖ్యమంత్రిగారు, మంత్రులు చర్చించడానికి సిద్ధంగా ఉన్నారా? అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ఇమ్మీడియట్‌గా చర్చిస్తే దీనికి న్యాయం జరుగుతుంది. ఎందుకంటే కేంద్రంలో స్వామినాథన్ కమిటీ రిపోర్టును అమలు చేయాలి. అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రిందనే అలౌ చేయండి. గవర్నమెంట్ ఒప్పుకోకున్నా చర్చకు అలౌ చేస్తానని , ఈ చర్చ జరిగిన తరువాతనే అసెంబ్లీ వాయిదా వేస్తానని నిర్దిష్టమైన హామీ ఇవ్వండి.

**ఉ 8.40**

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి నా సూచన ఏమంటే వారు ప్రతిపక్షంలో వున్నప్పుడు తమరు కూడా ఇటువైపు కూర్చున్నారు. నేను కూడా ఇటువైపు కూర్చున్నాను. అప్పుడు వారు నేనేమొత్తం రైతులకు, రైతు ధాన్యానికి వారసుణ్ణని వచ్చేవారు. ఆయన జిల్లాలోనే ఇప్పుడు వేరుసెనగ పంట మొత్తం నాశనమైంది. అయినా పట్టించుకోవడం లేదు. క్రాప్ ఇన్సూరెన్సుకు సంబంధించిన ఎక్యూములేషన్స్ కోట్లాది రూపాయలున్నాయి. కేంద్రంలో మీ ప్రభుత్వమే వుంది రాష్ట్రంలో మీ ప్రభుత్వమే వుంది. దానికి సంబంధించి వెసులుబాటు ఇవ్వడానికి ప్రయత్నం చేశారా? పత్తి రెండు క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేక రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. తమరికి తెలుసు. జయతీ ఘోష్ కమిషన్ సిఫార్సులను మంత్రివర్గం ఆమోదించినా అమలు కావడం లేదు. మంత్రివర్గానికైనా వాలిడిటీ వుండాలి కదా? ఆదర్శ రైతులంటూ మొత్తం కాంగ్రెస్ పార్టీ వాళ్లనే నియమించారు......

మిస్టర్ స్పీకర్: ఈ అంశాన్ని చర్చకు చేపట్టాలా వద్దా అనే దానిపై మాట్లాడండి.....

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, నిన్న సాయంత్రం కూడా సమావేశాలు జరిగాయి. ఈ రోజు కూడా ఆ అంశంపై చర్చించడానికి వర్కింగ్ లంచ్ లేకపోయినా ఫరవా లేదు కాని సాయంత్రం వరకు కంటిన్యూగా చర్చించడానికి మేం కచ్చితంగా కోఆపరేట్ చేస్తాము. చర్చను కొనసాగిద్దాము.

శ్రీచాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, ఈ రోజు అఖిలపక్షరైతులు తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చుతున్న పరిస్థితి వున్నది. ప్రధానంగా రాయలసీమ రైతులకు వేరుసెనగ పంట రాక, తెలంగాణా రైతులకు ప్రతిపంట సరిగా పండకా.....

మిస్టర్ స్పీకర్ః ఈ అంశాన్ని ఏవిధంగా చర్చకు చేపడదామో సూచించండి....

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, సమస్య యొక్క ఇంపార్టెన్స్ గురించి కూడా చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్ః సమస్య ఇంపార్టెంట్ కాబట్టే చర్చను ఏ విధంగా చేపట్టాలో చెప్పమంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెండ్డిః మా తెలంగాణా ప్రాంతంలోని రైతులు ప్రతిపంట దిగుబడి రాక, అట్లాగేకోస్తా ప్రాంతంలోని రైతులు తుఫానుల కారణంగా పంట దిగుబడి లేక విలవిలలాడుతున్నారు. రాష్ట్రరైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని, మేం చర్చకు సిద్ధమని ప్రభుత్వం ప్రకటించింది కాబట్టి మీరు కూడా రైతు కుటుంబం నుండి వచ్చిన వారే కాబట్టి , రేపటితో సమావేశాలు ముగుస్తాయి కాబట్టి మీరు వాయిదా వేయకుండా దీనిని సీరియస్‌గా తీసుకొని చర్చకు టైం అలకేషన్ చేసే విషయం ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్(కమలాపురం)ః అధ్యక్షా, గతంలో ఎక్కడైనా కరువు వస్తే ఆ ప్రాంతానికే పరిమితమయ్యేది. కాని ఈనాడు రాయలసీమలో పల్లి పంట, తెలంగాణాలో పత్తి పంట, కోస్తాలో వరి పంట అకాల వర్శాల కారణంగా రూపాయకి పనికి రాకుండా పోయింది. ఇంతకంటే పెద్ద ఇస్యూ మనకు లేదు కాబట్టి ఈ సమస్య మీద పూర్తిస్థాయిలో సమగ్రమైన చర్చను ఈ రోజే తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః సార్, సమస్యకున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రభుత్వం చర్చకు అంగీకరించింది. తమరితో ఒకటే మనవి చేస్తున్నాను. అడ్జర్న్‌మెంట్‌మోషన్ డిసలౌ చేసిన తరువాత, ప్రతిఒకరూ సమయం తీసుకొని మాట్లాడి సమయం చాలటం లేదు, చర్చకు రావటం లేదు అని అంటే ఎట్లా చెప్పండి?

( ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.కేశవ్ గారిచే అంతరాయం )

కేశవ్....... ఒకరు మాట్లాడుతున్నప్పుడు రెండవ వారు వినటం నేర్చుకోండయ్యా. మీముందు కూర్చున్న మీనాయకుడు మాట్లాడుతున్నప్పుడు నేను శ్రద్ధగా విన్నాను. మీకు ఆ అలవాటు లేదు. మీ నాయకుడు మాట్లాడుతున్నా సరే, మేం మాట్లాడుతున్నా సరే, ఎవరు మాట్లాడినా మీరు వినరు. గందరగోళం చేయటం...... సమయమైపోయిందని కేకలు పెట్టటం.......

( ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.కేశవ్ గారిచే మళ్లీ అంతరాయం )

బాబు గారూ, ఇదేనా పద్ధతి? మీ శిక్షణా తరగతులు ఇవా? నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఐ విల్ టేక్ ఓన్లీ వన్ మినిట్..... డిసలౌ చేసిన దాని మీద చర్చలిలా కొనసాగిస్తే సమయం ఎక్కడ నుంచి వస్తుంది? ఇప్పటికే ఫిఫ్టీన్ మినిట్స్

వుయ్ హేవ్‌లాస్ట్. వారూ అంగీకరించారు. ప్రభుత్వం తరఫునుండి అంగీకారమున్నది. మీరు టైం ఫిక్స్ చేయండి. మేం రెడీ మీరు టైం ఫిక్స్ చేసిన తరువాత చర్చ చేసుకోవచ్చు. సమయాన్ని మాత్రం ఎవరూ వృథా చేయవద్దని నేను పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఐ విల్ ఫిక్సప్ ది టైం. ఈ రోజు టీ బ్రేక్‌లో మీతో మాట్లాడి టైం ఫిక్సప్ చేస్తాను.

( ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.కేశవ్ గారిచే అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః రోశయ్య గారు అధ్యక్షా, పెద్దలు, వయసుతో పాటు అనుభవం కూడా వారికుంది. వారికి నేను విజ్ఞప్తి చేసేది ఈ రోజు 15 నిమిషాలకే మేం టైం వేస్ట్ చేశామన్నారు. నిన్న మీరు, మీ మంత్రి గారు, మీ ముఖ్యమంత్రి రెండు గంటల పాటు మాట్లాడారు. మమ్మల్నితిట్టిన తిట్టు తిట్టకుండా తిడితే కళ్లు కనపడలేదా, చెవులు వినపడలేదా రోశయ్య గారూ? టైం ఎవరు మెయిన్‌టైన్ చేస్తున్నారు? మేం మెయిన్‌టైన్ చేస్తున్నాము. ప్రజా సమస్యలు చర్చకు తీసుకురావడానికి మేం ఆలోచిస్తున్నాము. ఈ హౌస్‌లో ప్రజల కోసం స్పీకర్‌పైన కూడా ఒత్తిడి తీసుకొస్తున్నాం. కాని మీరు మాత్రం స్పీకర్‌పైన ఒత్తిడి తెచ్చేది మమ్మల్ని తిట్టడం కోసం. 24 గంటలూ ఏ విధంగా శాసనార్థాలు పెట్టాలా అని ఆలోచిస్తున్నారు. ఒక పద్ధతి ప్రకారం ప్రజా సమస్యలు చర్చకు రాకుండా మీరు చేస్తున్నారు. హౌస్ జరగకుండా చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. మేం మిమ్మల్ని కోరేది ఒకటే. గవర్నమెంటు ఒప్పుకోకపోయినా కనీసం మీరు మాత్రం ఈ అంశంపై ఈ సమావేశాలలో నే చర్చించే విధంగా తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.ఈ సమస్యను చర్చించే వరకుఅసెంబ్లీ కొనసాగుతుందని ఆశిస్తున్నాను. ఇది చేస్తారని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్యః సార్, వారి సలహాకి లేదా మేమే సమయాన్ని వృధా చేస్తున్నామన్న దానికి ఆగ్రహించటంలా. ఎవరు చెడగొడుతున్నారనేది బైట చూస్తున్నారు. నాకు వినపడటం లేదన్నారు. శుభ్రంగా వినపడుతుంది. వయసు పైబడినా ఏ జబ్బు లేదు. ఒళ్లంతా శుభ్రంగా వుంది. నాకు రోగాలు లేవు. శుభ్రంగా వున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాష్ట్రంలో ప్రత్యేక పోలీసు దళం

**ప్రశ్న నెం31(10017)**

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో తీవ్రవాదాన్ని అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు బలగాన్ని నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా వుందా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

ఇ. సదరు బలగం ఎప్పటిలోగా పూర్తిస్థాయిలో పని చేయనుంది?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె.జానారెడ్డి)ః**

అ. లేదండీ. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో తీవ్రవాద నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఆక్టోపస్(తీవ్రవాదకార్యకలాపాల నిరోధక సంస్థ) ను ఏర్పాటు చేసింది.

ఆ. 1. ఈ సంస్థకు అందులోనే అనేక విభాగాలుంటాయి. అవేవంటే –1. ఇంటలిజెన్స్ అండ్ విశ్లేషణ విభాగం . 2.ఫీల్డ్ ఇంటలిజెన్స్ విభాగం . 3.టెక్నికల్ ఇంటలిజెన్స్ విభాగం. 4.కార్యకలాపాల విభాగం.5. దర్యాప్తు విభాగం. 6.ప్రాసిక్యూషన్ విభాగం. 7.ఫోరెన్సిక్ సైన్స్ డివిజన్ అండ్ టెక్నికల్ విభాగం. 8. పరిపాలక అండ్ వ్యూహరచన సహాయ విభాగం.

2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15.11.2008 తేదీగల హోం(సిఎస్‌సి) శాఖ జిఓ.ఎమ్ఎస్ నెంబర్ 272లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మొత్తం అధికార పరిధితో పోలీసు స్టేషనుగా ఆక్టోపస్‌ను ప్రకటించింది. హైదరాబాదులోని ఆక్టోపస్ పోలీసు స్టేషను దాఖలు చేసిన కేసులను విచారించి పరిష్కరించడానికి హైదరాబాదులోని రెండవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమయింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు 22.11.2008 తేదీగల హో(కోర్టులు.సి శాఖ) జిఓఎమ్ఎస్ నెంబర్173లో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రారు(నిఘా) యొక్క 21.11.2008 తేదీగల జుడీషియల్ నోటిఫికేషన్ లేఖ ఆర్ఓసి నెంబర్ 1700/ఇ1/2004లో ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఇ. ఆక్టోపస్ ఇప్పటికే పని చేయనారంభించింది. ఆక్టోపస్‌ను వీలయినంత త్వరగా అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడడానికి అన్నిచర్యలు తీసుకోవడమవుతున్నది.

ఉ.8.50

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రం ఒక ప్రమాదకరమైన పరిస్థితిలో వుంది. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఈ విషయాలు ఇదే అసెంబ్లీలో అనేకసార్లు చర్చకు రావడం జరిగింది. వరుసగా అనేక సంఘటనలు మన దగ్గర జరిగాయి. దేశంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా కూడా మన హైదరాబాదుకు లింకు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దాన్ని మన పోలీసులతోబాటుగా బయటి పోలీసులు కూడా ధృవీకరిస్తున్నారు. గుజరాతులో జరిగిన ఇన్సిడెంటుకు మన హైదరాబాదులో వున్న కొంతమంది ఐయస్ఐ ఏజంట్లే కారణమని తెలిసింది. బెంగుళూరులో సైంటిస్టులను చంపితే అక్కడి పోలీసులు నల్గొండకు వచ్చి ఆ ఉగ్రవాదులను పట్టుకుని పోయేంతవరకు మన పోలీసులు ఆ విషయాన్ని పట్టించుకోలేదు. దేశంలో ఎక్కడ ఇటువంటి ఇన్సిడెంట్లు జరిగినా అక్కడి పోలీసు వర్గాలు వచ్చి చెబితే తప్ప ఇక్కడి మన పోలీసులకు తెలియడం లేదు. మంత్రివర్గం నిర్ణయం మేరకు మన రాష్ట్రంలో ఆక్టోపస్ ను ఏర్పాటు చేస్తున్నట్లుగా అక్టోబర్ 01, 2007 నాడు గౌరవ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిగారు ప్రకటించారు. అది ప్రకటించి సంవత్సరం పైనా అయినప్పటికీ , కేవలం పేపర్ల మీద వుండే తప్ప, దానికి ఏ రకమైన రూపురేఖలు గాని, కార్యాచరణ ప్రణాళిక గానీ తయారు చేయలేదు. ఆక్టోపస్‌కు చీఫ్ గా మహంతిని నియమిస్తూ 31 అక్టోబర్, 2007 నాడు ఆర్డర్స్ ఇచ్చారు. అయితే మూడు నెలల్లోనే ఆయన్ను పంపించేశారు. కొత్త వ్యవస్థకు రూపురేఖలు ఇచ్చి ఏర్పాటు చేస్తున్నపుడు, ఒక నీతి, నిజాయితీ గల, బాధ్యతల పట్ల క్రమశిక్షణ గల అధికారిని నియమించి వెంటనే ఆయన్ను తీసేశారు. ముగ్గురు ఐ.జి. లను ఏర్పాటు చేస్తామన్నారు అది ఇంతవరకు జరగలేదు . ఆ ముగ్గురు– ఐ.జి.(ఇంటెలిజెన్స్), ఐ.జి(ఆపరేషన్స్), ఐ.జి.( అడ్మినిస్ట్రేషన్ , లాజిస్టిక్ అండ్ ట్రెయినింగ్) ఏర్పాటు చేస్తామన్నారు, చేయలేదు. 8మంది యస్పీలు, 7గురు అడిషనల్ యస్పీలు, 22 డియస్పీలు, , 86 మంది సి.ఐ. స్థాయి అధికారులు మొత్తం 4వేల మందితో ఆక్టోపస్‌ను ఏర్పాటు చేస్తామని అక్టోబర్ 01, 2007 నాడు ప్రకటించారు. ఎందుకంటే మన హైదరాబాదు నగరంలో చాలా తీవ్రమైన సంఘటనలు జరిగాయి కాబట్టి . అనేక వందల సంవత్సరాల చరిత్ర గల, ఎంతో పవిత్రమైన మక్కా మసీదులో బాంబు పేలుళ్లు జరిగితే దాని విషయం అతీగతీ లేదు. ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల కార్యాలయాలు, సచివాలయం గేటు దగ్గర బాంబు పేలుళ్లు జరిగాయి. లుంబినీ పార్కు దగ్గర బాంబు పేలుళ్లు జరిగి చాలా మంది చనిపోతే దానికీ

అతీగతీ లేదు. కోఠీలో గోకుల్ ఛాట్ బండార్ దగ్గర బాంబు పేలుళ్లు జరిగి అనేక మంది చనిపోయారు, దానికీ అతీగతీ లేదు. చాలా తీవ్రమైన పరిస్థితులున్నాయి. ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం ఎంత సీరియస్‌గా తీసుకోవాలో అంత సీరియస్‌గా తీసుకోవడం లేదని మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు ఆక్టోపస్‌లో డ్రైవర్స్, క్లీనర్స్, వంట మనుష్యులు, వాచ్‌మెన్లు మొత్తం కలిపి 172 మంది మాత్రమే ఉన్నారు. 4వేల మందితో ఏర్పాటు చేస్తామని సంవత్సరం క్రితం చెప్పి, ఇప్పటి వరకు 172 మందిని మాత్రమే పెడితే ఎలా? అందులో ఆఫీసర్ స్థాయి వాళ్లు ఒక అడిషనల్ డిజి, ఒక డిఐజి, ఆరుగురు అసిస్టెంట్ కమాండోస్ తప్ప ఎవ్వరూ లేరు, జవసత్వాలు లేని వ్యవస్థను పెట్టారు. గత సంవత్సరం ఆగస్టు 25 న బాంబు పేలుళ్లు జరిగిన తర్వాత కూడా ఈ ప్రభుత్వం నిద్రపోయింది. 15.11.2008 నాడు రాష్ట్రం మొత్తం అధికార పరిధితో పోలీసు స్టేషన్‌గా, చట్టబద్ధతతో ఆక్టోపస్‌ను ప్రకటిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వం ఎందుకు ఈ విషయంలో ఆలస్యం చేస్తోంది, ప్రభుత్వం ఎందుకు సీరియస్‌గా లేదని అడుగుతున్నాను.

ఈరోజు హైదరాబాదు అగ్నిగోళంగా మారింది. అనేక మంది ఐయస్ఐ తీవ్రవాదులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. కేరళ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతిపక్షనాయకులు/ఫ్లోర్ లీడర్ ఉగ్రవాదం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ వాయిదా తీర్మానం పెడితే – కేరళకు చెందిన మూడు వందల మంది యువకులను హైదరాబాదుకు తీసుకెళ్లి, శిక్షణ ఇచ్చి వాళ్లను కాశ్మీర్ వ్యాలీకి పంపిస్తున్నారని కేరళ అసెంబ్లీలో హోం మినిస్టర్ స్టేట్‌మెంటు ఇచ్చారు. పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో అర్థం చేసుకోమంటున్నాను. కేరళ నుంచి యువకులను తీసుకొచ్చి హైదరాబాదులో శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ రిక్రూట్ చేసి, వాళ్లను కాశ్మీర్ వ్యాలీకి పంపి అక్కడ ఐయస్ఐ ఏజెంట్లతో సాయుధ శిక్షణ ఇచ్చి వారిని భారతదేశం మీదకు పంపుతుంటే , మన పోలీసులు ఎలా నిద్రపోతున్నారు? గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసింది. దాని ఫలితమే ఈరోజు ఈవిధంగా జరుగుతోంది. మీరు ఆవిధంగా నిర్వీర్యం చేశారు కాబట్టే ఈనాడు ఆక్టోపస్‌కు, ఇంటెలిజెన్స్‌కు సమన్వయం లేకుండా పోయింది. ఆక్టోపస్‌లో ఇంటెలిజెన్స్ వ్యవస్థ, విశ్లేషణా విభాగం, ఫీల్డ్ ఇంటెలిజెన్స్ విభాగం వుందని మంత్రిగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ, క్వశ్చన్ అవర్‌లో మీరు స్పెసిఫిక్‌గా ప్రశ్నలు అడిగితే వాటికి సమాధానం వస్తుంది. మళ్లీ డిబేట్‌గా కన్వర్ట్ అయితే మీ ప్రశ్నలు డైల్యూట్ అవుతాయి. నేరుగా ప్రశ్నలు అడగండి, వాటికి మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో – ఇంటెలిజెన్స్, విశ్లేషణా విభాగం, ఫీల్డ్ ఇంటెలిజెన్స్, టెక్నికల్ ఇంటెలిజెన్స్ ఉందని చెప్పారు. అసలు ఆక్టోపస్‌లో ఇప్పటి వరకు ఇంటెలిజెన్స్ వున్నదా? గత సంవత్సరం నుంచి ఏమి చేశారు? ఇప్పటి వరకు సరైన సిబ్బందే లేదు. అసలు ఈ ఆక్టోపస్‌కు గానీ, హైదరాబాదు పోలీసులకు గానీ, ఆంధ్రప్రదేశ్ పోలీసులకు గానీ, ఐయస్ఐ తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని అంతమొందించడంలో మీరు సరైన మోటివేషన్ ఇచ్చారా? సరైన ట్రెయినింగ్ ఇచ్చారా? ఎక్కడ, ఎప్పుడు ఎంతమందికి ఇచ్చారు? శిక్షణ నిమిత్తం కొంతమంది ఐపియస్ అధికార్లు ఇతర దేశాలకు వెళ్లారని తెలిసింది, వాళ్లు ఎక్కడికి వెళ్లారు? వారికి సరైన ఎంకరేజ్‌మెంటు లేదు . ఈరోజు యంగ్ బ్లడ్‌ను తీసుకోవడం లేదు. ఆక్టోపస్ వాళ్లకు గ్రే హౌండ్ ఆఫీసులో ఒక రూము ఇచ్చారు. కనీసం వారికి ప్రత్యేకంగా ఒక ఆఫీసు కూడా లేదు. మేము వున్నాం, మీరు భయపడవద్దు, మీరు తీవ్రవాదులను అంతమొందించండని పోలీసుకు ప్రభుత్వం చెప్పవలసింది పోయి, చివరికి వారికి ప్రభుత్వం నుంచి ఒరిగిందేమిటి? ఒక ఐపియస్ ఆఫీసర్‌ను చంపిన

వాణ్ణి మనం జైలు నుంచి రిలీజ్ చేస్తే ఇక ఏ రకంగా పోలీసులు పని చేస్తారు? అధ్యక్షా, హైదరాబాదు ప్రజలు భయపడుతున్నారు. అడిషనల్ యస్పీగా పని చేస్తున్న కృష్ణప్రసాద్ అనే ఒక ఐపియస్ ఆఫీసర్‌ను చంపిన ముజీబ్ కు రాష్ట్ర హైకోర్టు జీవిత ఖైదు విధిస్తే, ఈ ప్రభుత్వం ఆగస్టు 15 వ రోజున అతనికి క్షమాభిక్ష పెట్టి బయటకు తీసుకొస్తే, ఇక హైదరాబాదు పోలీసులకు ఎక్కడ మోటివేషన్ ఉంటుంది? మక్కా మసీదు బాంబు పేలుళ్ల తర్వాత మత కలహాలు జరగకుండా పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు, అయితే వారందరికీ మీరు ఇచ్చిన బహుమానం ఏమిటి? వారిని మీరు ట్రాన్స్‌ఫర్ చేసేశారు. సిటీ పోలీసు కమిషనర్‌తో సహా వారందరినీ ఎంక్వైరీ కమిషన్ల ముందు బోనులో నిలబెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నలుగురు సిటీ కమిషనర్లను మార్చారు. రాజకీయపరమైన ఒత్తిళ్ల కారణంగానే కమిషనర్లను మార్చారే తప్ప వేరే కారణాలేమీ లేవు. ముఖ్యమైన విషయం ఏమంటే ఈరోజు మనం పోలీసులకు ధైర్యం కల్పించాలి. నిన్న సంతోష్‌నగర్‌లో ఒక సంఘటన జరిగింది. రామరాజు అనే కానిస్టేబుల్‌ను ఉగ్రవాదులు కాల్చారు. రామరాజు దగ్గర రివాల్వర్ వుండి ఆ ఉగ్రవాదిని గనుక కాల్చివుంటే ఈప్రభుత్వం రామరాజును సస్పెండ్ చేసి వుండేది. నేను ఛాలెంజ్ చేస్తున్నాను ఎందుకు కాల్చావు, నీకు ఎవరు అధికారం ఇచ్చారని ఈ ప్రభుత్వం ప్రశ్నించేది . ఈవిధంగా ఇంతకు ముందు జరిగింది. రామరాజు దగ్గర తుపాకి లేదు కాబట్టి కాల్చలేదు, తుపాకి వుండి ఉగ్రవాదిని కాల్చి వుంటే మాత్రం ....

మిస్టర్ స్పీకర్ ః కిషన్‌రెడ్డిగారూ, ఇది ప్రశ్నోత్తరాల సమయం. ఉపాన్యాసం చేయడం కాదు కదా .

శ్రీ జి. కిషన్ రెడ్డి ః ఇది హైదరాబాదు ప్రజలు పడుతున్న ఆవేదన సార్.

మిస్టర్ స్పీకర్ ః ఆవేదన అందరికీ వుంది, ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువని కాదు. Everybody is serious about this matter. మనం ఇప్పుడు క్వశ్చన్ అవర్‌లో వున్నాం, బ్రీఫ్‌గా వివరాలు చెప్పి, దానిపై ప్రశ్నలు అడిగితే ప్రభుత్వం వైపు నుంచి సమాధానం వస్తుంది. ప్రతి ఒక్కరూ చెప్పేది చెప్పి కూర్చుంటామంటే కుదరదు కదా ! చివరికి మీ ప్రశ్నలకు సమాధానాలు రావాలి, that is important. Question Hour కాబట్టి మీరు ప్రశ్నలు అడగండి, మంత్రిగారు సమాధానాలు చెబుతారు. After that, if you are not satisfied, you will be given opportunity again. క్వశ్చన్ అవర్ ఆవిధంగా నడుస్తుంది. చివరికి మీరు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రావాలి కదా. Let the Minister reply. If you are not satisfied, you will be given one more opportunity.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలకు, వారు వేసిన ప్రశ్నకు ఎటువంటి సంబంధం లేదనే విషయం మీకందరికీ తెలుసు . ఆక్టోపస్ పని చేస్తున్న తీరు, దాన్ని పూర్తి స్థాయిలో పని చేయించడానికి ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలు తదితర వాటికి సంబంధించి మాత్రం పూర్తిగా వారికి అవసరమైన వివరాలు ఇచ్చాం . సప్లిమెంటరీ క్వశ్చన్‌గా సిబ్బంది ఎంత వుంది అని అడిగివుంటే తెలియజేసేవాణ్ణి. అయినప్పటికీ వారి ఆవేదనను అర్థం చేసుకుని, భారతదేశంలో జరుగుతున్న, ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఉగ్రవాదం పై ఆంధ్రప్రదేశ్‌కు పరిమితమై స్పందిస్తూ, వారి ఆవేదనకు కొంత సమాధానం ఇవ్వడానికి లేక వారు వెలిబుచ్చిన అభిప్రాయాలకు సమాధానం ఇవ్వడానికి ఒక రెండు, మూడు నిముషాల సమయం ఇవ్వవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :(మైకు లేదు) హైదరాబాదు కాలిపోతోంది. మీమీద ఒక బాంబు వేస్తే తెలుస్తుంది. ★★* హోం మంత్రిని పెట్టుకుని .........

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఆవేశకావేశాలు కాదు. ఈరోజు చాలా మంది ప్రతినిధులు, నాయకులు – మంత్రులు ముఖ్యమంత్రులు అవుదామనుకుంటున్న వాళ్లు – వారికున్న ఆవేదన , ఆవేశం ఏమిటో గానీ, దాన్ని వారి మాటల్లో, గారడీలలో ప్రదర్శిస్తూ , వాళ్లకు వాళ్లే తక్కువ చేసుకుంటూ ....... ఇంతకు ముందు మీ నాయకులు మాట్లాడినపుడు ఇక్కడి నుంచి ఏమి మాట్లాడారో ఒకసారి అర్థం చేసుకోండి.
ఉ.9.00

మీరు మాట్లాడుతున్న విషయాలను కూడా ఇలాగే మాట్లాడుతారు. ఈ అసెంబ్లీలో ప్రభుత్వం కాని ప్రజాప్రతినిధి కాని మాట్లాడుతుంటే మీకు కనీస మర్యాదలు లేవు. ఇప్పుడే మర్యాద లేదని చెప్పారు. మీ నాయకుడు చెప్పిన విధంగా , మీకు గుర్తు చేస్తున్నాను. ఒకవేళ.....

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్(సికింద్రాబాద్): ఈయన లెక్చర్ ఇచ్చేది నాకు కాదు, సమాజానికి.

శ్రీ కె.జానారెడ్డి: ఈ గౌరవ సభకు నా అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నాను. ఒక వ్యక్తికి కాదు. గౌరవ సభ్యులందరూ గమనించాలి. ఇటువంటి మాటలు ప్రదర్శనలు అందరూ చేయగలరు. సభా మర్యాదలకు నియమ నిబంధనలకు అనుగుణంగా పరుష పదాలు వాడకుండా మర్యాదకరమైన భాష వాడాలి. దానికి తగిన విధంగా రాజ్యాంగ విధానంగా నిర్వర్తిస్తున్నారా లేదా? దానిని నిర్వీర్యం చేయడానికి ప్రతిపక్షం వ్యవహరిస్తుంటే ఎలా? హేళనగా, వికారంగా , గొప్పతనం ప్రదర్శిస్తే ఎలా? ఇక్కడ సభ్యులంతా గొప్పవారే. సభ్యులు అందరూ ప్రజలు పంపించిన వారేనని గమనించాలి. దీనిని చాలా సులభంగా తీసుకుంటున్నారని అందరికీ గుర్తు చేస్తున్నాను. ఇది చాలా పొరపాటు. ఇది ఒక దుష్ట సాంప్రదాయం . పెద్ద మనిషి రాజేశ్వరరావుగారిలాంటి వారు ప్రత్యేకంగా అర్థం చేసుకుని లోపల కాకుండా బయటకు చెబుతారని ఆశిస్తున్నాను. ఈ విషయం మీద తీవ్ర బాధ ఉంది. వీటిని పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేసినా అక్రమంగా ఒక మంత్రి కాని ప్రభుత్వం కాని అక్రమంగా వ్యవహరించినా అందులో స్వార్థం కొరకు వ్యవహరించినా వాటిని సభ ద్వారా బయట పెట్టి ప్రజలకు గుర్తు చేసి అతని క్యారెక్టర్‌ను బ్యాక్‌గ్రౌండ్‌ను ప్రజలకు గుర్తు చేయాలి. ప్రభుత్వం ప్రజలకు ఆమోదయోగ్యంగా పని చేయవలసిన అవసరరం ఉంది. ఇది చాలా విచారించవలసిన విషయం .

ఉగ్రవాదం అనే విషయం గౌరవసభ్యులకు తెలియంది కాదు. అక్కడున్న ప్రభుత్వాలకు పరిమితం చేసుకొని ఆ ప్రదేశానికి పరిమితం చేసుకొని ఏవిధంగా సీరియస్ అవుతున్నారో , రాజకీయంగా ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ అప్పర్ హ్యాండ్ అవ్వాలని ఏవిధవవంగా మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ మధ్య వారం రోజుల క్రితం బ్రిటన్ ప్రధాని టోనీ బ్లెయిర్‌గారు ఇండియాకు వచ్చినప్పుడు వారిచ్చిన లెక్చర్‌లో వార్త ప్రకటించారు. ఈ ఉగ్రవాదం, ఆంధ్రప్రదేశ్‌లో కాదు, హైదరాబాదులో కాదు, కాంగ్రెసు పార్టీ, తెలుగుదేశం పార్టీ పరిపాలించినప్పుడు వచ్చింది కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం వ్యాపిస్తుంది. దీని నెట్‌వర్క్ అన్ని దేశాలలో , రాష్ట్రాలలో ఉంది. ఏ విధంగా వ్యాపిస్తుందో తీవ్రంగా ఆలోచింపపడుతుంది. దీనిని తుదముట్టించడానికి ప్రపంచ దేశాలు యావత్తు సమైక్యం కావాలని అందరూ గుర్తుంచుకోవాలి. హైదరాబాద్ అనే లింక్ ప్రతిసారి మాట్లాడవలసిన అవసరం లేదు. అన్ని చోట్ల లింకప్ అయి ఉన్నది. నిన్న ముంబాయి

---

* Expunged as order by the Chair.

నుండి గుజరాత్‌కు సంబంధం ఇక్కడకు ఒక పడవ వచ్చిందని అన్నారు. అదేమంటారు? కేరళలో ట్రెయినింగ్ అయిన విషయాన్ని ........

( ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నకు సమాధానం చెప్పండని అన్నారు.)

గౌరవ సభ్యులు నాకు గుర్తు చేస్తున్నారు. ప్రశ్నకు మాత్రమే పరిమితమవ్వమని చెబుతున్నారు. అదే నా ఉద్దేశ్యము. వారు ఆ విధంగా పరిమితం అవ్వకుండా పరిధి దాటిన దానికి స్పీకర్‌గారి అనుమతితో సమాధానం చెబుతాను.

ఈ ఉగ్రవాదం విషయంలో అధికారులను డీమోరల్ చేసే ప్రసక్తేలేదు. ముంబాయి పేలుళ్ల తరువాత మాత్రమే స్పందించడం కాదు. సంవత్సరం క్రితమే స్పందించి ఆక్టోపస్‌ను ప్రారంభించాము. వివిధ కారణాల వల్ల జాప్యం అయిన మాట వాస్తవమే. నిన్న మేము ఆలోచించింది కాదు. ముంబాయిలో ఎన్ఎస్‌జి గార్డ్స్ వ్యవహరించిన తీరును అర్థం చేసుకొని అలాంటి ట్రెయినింగ్ ఇవ్వాలని అనుకున్నాము. నిన్నటి ఘటనలో ఏదైనా ఫైర్ చేసి ఉంటే వారి మీద యాక్షన్ తీసుకునే వారని అన్నారు. ఇప్పటి వరకు శాంతిభద్రతల కొరకు పోలీసులు తీసుకున్న అనేక చర్యలలో ప్రభుత్వం వారిని కాపాడింది. వారికి అన్యాయం జరుగకుండా చూసిన విషయం మీకందరకూ తెలుసు. నిఘా వైఫల్యం అని ప్రతిసారీ చెబుతున్నారు. నిన్న జరిగినది నిఘాకు సంకేతమా కాదా ఆలోచించండి. ఇతనిని పట్టుకోవడానికి చేసిన అన్వేషణలో భాగంగా చేసిన ప్రయత్న ఫలితమే.

శ్రీ కడియం శ్రీహరి(ఘనపూర్): పట్టుకోవడానికి పోయినతను హాస్పిటల్‌కు వెళ్లాడు. ఆయనేమో ఇంటికి వెళ్లాడు.

శ్రీ కె. జానారెడ్డి: ఇవన్నీ మామూలే. ఎవరు అధికారంలో ఉంటే వారిని సమర్థించుకోవడం పరిపాటి. వారు అధికారంలో లేరు కాబట్టి హేళనగా మాట్లాడడం అలవాటయింది. ఇటీజ్ వెరీ బ్యాడ్. ఈ రాష్ట్రంలో ఈ ఉగ్రవాదాన్ని అణచి వేయడానికి ఈ ప్రభుత్వమే కాదు, భారతదేశంలో బిజెపి, తెలుగుదేశం, ఇతర ప్రభుత్వాలైనా అన్ని రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాల యొక్క సమన్వయంతో భారతదేశం సహకారంతో మొత్తం ప్రభుత్వాలన్నీ కలిసి ఉగ్రవాదాన్ని అణచి వేయడానికి కృషి చేయాలి. ఒక ప్రభుత్వం ఇంకొక ప్రభుత్వాన్ని ఖండించడం కాదు. ఇది జాతి సమస్య. ఇది సార్వభౌమాధికార సమస్య. దీని కోసం అన్ని పార్టీలు, అన్ని ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకొని ఉగ్రవాదం అణచడంలో కృషి చేస్తాము. ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శంగా నిలబడుతుందని తెలియచేస్తున్నాను.

ఉ 9.10

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, నన్ను అన్నారు, నన్ను అయితే డీవియేషన్ కాకూడదని. నేను స్పెసిఫిక్‌గా ఇష్యూ మీద పోతాను. నేను అడిగేది ఒక్కటే ఈ రోజు. ఆక్టోపస్ ...........

(అంతరాయం)

( శ్రీ కె. జానారెడ్డి గారిని ★★ * మంత్రివి అని అంటూ తెలుగు దేశం శాసన సభ్యుడు శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ కామెంట్ చేస్తూ సభకు అంతరాయం కలుగజేశారు )

---

* Expunged as order by the Chair.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇటువంటి వాటిలో రూలింగ్స్ ఇవ్వాలి. కనీసం ఇందులో ఏ పెద్ద గౌరవ సభ్యులు అడగలేదు కానీ నేను అడుగుతున్నాను. ఒక సభ్యుడు మాట్లాడేటటువంటి విధంలో అది ఏదైనా అమర్యాదగా వున్న విషయంలో మీరు రూలింగ్ ఇవ్వవలసిన అవసరము వుంది. అతను మాట్లాడేటటువంటి విషయం ఏదైనా ఒక గౌరవ సభ్యుడు శాసన సభలో వ్యవహరించవలసిన తీరా, కాదా? అతనే కాదు, రేపొద్దున ఇక్కడి నుండి ఏ సభ్యుడైనా అటువంటివి మాట్లాడినా కూడా .......

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

అరే, మీరు నేర్పలేదు, నేను నేర్పుతున్నాను ఇప్పుడు. మీరు నేర్పలేదు. మీ నాయకుడు అనేక సార్లు ఇక్కడి నుండి మాట్లాడితే కనీసం ఇదేమిటి అనేటటువంటి విషయాన్ని మేము అడగదల్చుకున్నాము. కానీ మీరు ఇట్లా మాట్లాడుతూ వుంటే మేము వింటూ కూర్చుంటున్నాము. అతను మాట్లాడుతున్నటువంటి తీరును కానీ, వాళ్ల నాయకుడు నిజంగా విలువల గురించి లేదా మర్యాద గురించి పదే,పదే చంద్రబాబు నాయుడు గారు రిక్వెస్ట్ చేస్తున్న విషయాన్ని బట్టి అతనిని వారించాలా, లేదా? అసెంబ్లీలో ఏ గౌరవసభ్యులు ఏ విధంగా వ్యవహరించాలి, వారి స్థాయి ఏ విధంగా గౌరవింపబడాలి అనేటటువంటిది ఆంధ్ర ప్రదేశ్ మొత్తం ప్రజలకు ఒక స్ఫూర్తిగా వుండాలి, ఆదర్శంగా వుండాలి. ఆ విషయాన్ని అవసరమైనప్పుడు రూలింగ్ ఇవ్వవలసిన అవసరం వుందని మీ అందరినీ కోరుతున్నాను.

( తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, ఈ రోజు ఏ పత్రిక చూసినా, ఏ టి.వి. ఛానల్ చూసినా మన తెలుగు ఛానల్స్ గానీ, నేషనల్ ఛానల్స్ గానీ ఏవైనా హైదరాబాదు పట్ల వారు పడుతున్న ఆవేదన, సీరియస్‌నెస్ ప్రభుత్వంలో లేదని అనడం తప్పా? అంతేతప్ప మరొకటి కాదు. ఆక్టోపస్‌కి సంబంధించి ఈరోజు చూడండి అధ్యక్షా. "పోలీస్ పెద్దల కోరల్లో ఆక్టోపస్ బలైపోతుందని చెప్పి అన్నారు. ముఠా పోరులో ఉన్నతాధికారులు, గాలిలో దీపం ప్రజల ప్రాణాలు, నిర్వీర్యమైపోతున్న ఉగ్రవాద నిరోధం.

( ఏ పేపర్‌లో వచ్చిందంటూ శ్రీ ఎన్. దివాకర్‌రావుచే అంతరాయం )

అధ్యక్షా, ఈరోజు అన్ని పేపర్లలో వచ్చింది. సాక్షిలో కూడా వచ్చింది. దానిని అర్థం చేసుకోండి. నేను అయితే ఆక్టోపస్ అనేది ఒకటిన్నర సంవత్సరాలుగా ఎందుకు నత్తనడకన నడిచింది, దానికి కారణం ఏమిటి అంటాను. సుమారు యాభై, అరవై మంది హైదరాబాదులో చనిపోయి వరుస బాంబు పేలుళ్లు జరిగి, మక్కా మసీదులో బాంబు పేలుళ్లు జరిగితే ఎందుకు ఒకటిన్నర సంవత్సరాలు లేట్ చేశారని నేను అడిగాను. ఏదో జరిగిపోయింది. మొహంతీ గారిని పెట్టి ఎందుకు తీసేశారు? హైదరాబాదు పోలీస్ కమీషనర్స్‌ని ఎందుకు వరుసగా మారుస్తున్నారు? హైదరాబాద్‌లో మక్కా మసీదు ఇన్సిడెంట్ తరువాత పోలీసు అధికారులను ఎందుకు మీరు వాళ్లకు శిక్షలు విధించే విధంగా వాళ్లను ట్రాన్స్‌ఫర్ చేశారు? ఈరోజు నేను మాట్లాడాను. చాలా తీవ్రమైన విషయం. ఈ ఐ.పి.ఎస్ ఆఫీసర్స్ ఎవరైతే ఉంటారో మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని వాళ్లకు తీవ్రమైన అసంతృప్తి ఉంది. మేము చేస్తుంటే సంకెళ్లు వేస్తున్నారు. మేము తీవ్రవాదులకు సంకెళ్లు వేద్దామంటే ఈ ప్రభుత్వం ఐ.పి.ఎస్ ఆఫీసర్స్‌మైన మాకు సంకెళ్లు వేస్తుందని చెప్పి వారు బాధ పడుతున్న విషయాన్ని నేను హోం మినిస్టర్ గారికి చెబుతాను. చాలా తీవ్రమైన విషయం అధ్యక్షా. ఈరోజు హైదరాబాదు నగరంలో నిన్న వికారుద్దీన్ మాత్రమే కాదు. చాలా మంది ఐ.ఎస్.ఐ శిక్షణ పొందిన వాళ్లు ఉన్నారనేది వాస్తవమా, కాదా?

ప్రభుత్వం ఏమైనా గుర్తించిందా? ఎంత మంది ఐ.ఎస్.ఐ శిక్షణ పొందిన వారున్నారు? కేరళ హోం మినిస్టర్ చెప్పింది తప్పా? నేను అడిగేది ఏమిటంటే, అక్కడ అసెంబ్లీ రిపోర్ట్‌ను నేను తెప్పించాను. కేరళ అసెంబ్లీలో హోం మినిస్టర్ చెప్పారు. 300 మందిని హైదరాబాద్‌కి తీసుకెళ్లి, ట్రైనింగ్ ఇచ్చి అక్కడ నుండి జమ్మూ కాశ్మీరుకి పంపిస్తారని ఆ రకంగా హోం మినిస్టర్ చెప్పారు. అది తప్పా? ఇప్పటివరకూ ఆక్టోపస్‌కి సంబంధించి ఈ ఒకటిన్నర సంవత్సరాలలో ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చారు? ఎక్కడకు పంపించారు? నాలుగు వేల మందిని రిక్రూట్ చేయలేదు. ఇప్పుడు అడిగాను అధ్యక్షా, ఒక్క విషయం కూడా చెప్పలేదు. అది చెప్పవలసిందిగా నేను స్పెసిఫిక్‌గా కోరుతున్నాను.

( అంతరాయం )

MR. SPEAKER : Let him complete.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, ఒక విషయం తరువాత ఒకటి నేను తెలియజేస్తాను. ఆక్టోపస్‌కు సంబంధించి ఇప్పటి వరకూ సుమారు 203 మందిని వారు చెప్పినట్లుగా మూడు వేల మందిని కాదు. ఆక్టోపస్‌లో 1590 మందిని మాత్రమే అలాట్ చేశాము. ఈ 1590 మందిలో నేను చెప్పినటువంటి ఈ విభాగాలు అన్నీ పని చేస్తున్నాయి. ఇంటెలిజెన్స్ కూడా వుంటుందా దానిలో అని అడుగుతున్నారు, వుంటుంది. దాని తరువాత ఇప్పటి వరకూ 200 మందికి పైగా అలాట్ చేశాము, వివిధ ట్రయినింగ్స్ జరుగుతున్నాయి. సాధ్యమైనంత త్వరలోనే విదిన్ 2,3 మంత్స్‌లో పూర్తి స్థాయిలో తీసుకురావాలని ఒక ప్రయత్నం జరుగుతుంది. ఇదీ విషయం అధ్యక్షా. తరువాత అక్కడ వున్నటువంటి చీఫ్‌ను ఎందుకు బదిలీ చేశారనే విషయం. ఇది అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయం. అడ్మినిస్ట్రేషన్‌లో ఆయనకు వున్నటువంటి వివరాలతో కూడిన సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. అడ్మినిస్ట్రేషన్‌లో ఈయనను మార్చడానికి ఇది వుంది. కానీ ముగ్గురు ఐ.జి.లను వేసినా, కావాలని ముగ్గురు వున్నారా అనేది వారు అడిగారు. కానీ అక్కడ నియమించింది ఇద్దరు ఐ.జిలు. ఒక ఐ.జి. వున్నారు. ఆ తరువాత డిఐజిని అలాట్ చేశాము, డిఐజి కూడా వున్నారు. ఆ తరువాత డియస్‌పిలు, యస్‌పిలు ఒక్కొక్కళ్లు, ఒక్కొక్కళ్లు మొత్తం 200 మంది వున్నారు. తరువాత కేరళలో ట్రెయినింగ్ అయినటువంటి విషయం. ఈ ట్రెయినింగ్ అనేటటువంటిది ఏదైతే వుందో మాకు వున్న సమాచారం ప్రకారం ఐయస్‌ఐకి సంబంధించిన ట్రయినింగ్ కాదు, మతపరమైన ట్రయినింగ్ అనే విషయం అర్థమయింది. హైదరాబాద్‌లో లింక్స్, కేరళ లింక్స్ అనేటటువంటివి కొంచెం అర్థం చేయడానికి నేను ఇప్పుడు ఒకదానికొకటి వివరణ చెప్పే అవసరం లేదు. కానీ కేరళ నుండి మనుషులు ఇక్కడ శిక్షణ పొందడానికి వస్తుంటే కేరళ ప్రభుత్వం ఏమి చేస్తుంది అనేది అంటే అది సబబుగా వుంటుందా? కానీ ఇది భారతదేశం మొత్తం అంతా.........

( అంతరాయం )

అంటే ఇక్కడి వాళ్లు అక్కడకు పోతూ వుంటారు, అక్కడి వాళ్లు ఇక్కడకు వస్తూ వుంటారు. అందుచేత శిక్షణ అనేది మతపరమైన శిక్షణగా మాకు ఇన్‌ఫర్‌మేషన్‌లో తెలిసింది. ఇది ఐయస్‌ఐ శిక్షణకు సంబంధించింది కాదని మీకు గుర్తు చేస్తున్నాను. తరువాత, మొత్తం ఓవరాల్‌గా ఇక్కడ విషయం ఏమంటే ఉగ్రవాదం విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా వుండాలి, అధికారులు డీమోరలైజ్ కావద్దు, ఆఫెన్ యంగ్ ఆఫీసర్స్ కొంత ఇబ్బంది పడుతున్నారు, లేక ఆక్టోపస్ దేనికైతే వుందో ఆ లక్ష్యం పరిపూర్తి కావాలంటే ఇక్కడ ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలనేటటువంటిది సభ్యుల యొక్క తీవ్రమైన ఆవేదన. ఇది పూర్తిగా ప్రభుత్వం

ఇప్పుడు గమనించడమే కాదు, ఇది అవగాహన చేసుకొని ఇందుకు తగ్గట్లుగా, దీటుగా పోలీసు శాఖను తీర్చిదిద్దాలనే ప్రయత్నం మా ప్రభుత్వం నుండి నడుస్తుంది. అందుకొరకనే ఇవాళ 37 వేల మందిని

అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడం, ఆక్టోపస్‌ను ఒకదానికొకటి సపరేట్ చేయడం జరిగింది. ఈ మధ్యనే ఇట్లాంటి సంఘటనలు ఎక్కడైనా సరే పట్టణాలలో జరిగితే కూడా, గ్రేహౌండ్స్ అనేది జంగిల్స్‌లో మాత్రం జరిగితే వుంది. కేవలం ఫారెస్ట్‌లో. ఈవెన్ హైదరాబాద్‌లో జరిగితే గ్రేహౌండ్స్ ఏ విధంగా పనిచేయాలనే దానికి ఒక స్ట్రయికింగ్ ఫోర్స్‌గా, సపరేట్‌గా వాళ్లకు ట్రయినింగ్ ఇప్పించాలి. అది కూడా యన్‌యస్‌జి వాళ్ల దగ్గర శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తుంది. మొత్తానికి మీ అందరి కన్‌సర్న్‌తో, మొత్తం పోలీసును దీటుగా చేయడానికి మీరు లేవనెత్తిన విషయాలు, అటువంటిది ఏదైనా ఆఫీసర్లందరితో సమీక్ష చేసి వాళ్లలో ఏమైనా ఇబ్బంది వుందా అని మొత్తంగా అర్థం చేసుకొని ఈ మొత్తం శాఖను ప్రజా ఆందోళనకు గురి కాకుండా, ప్రజా పరిరక్షణకు వీలుగా పని చేస్తామని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తూ మరొకసారి రీఇటరేట్ చేస్తున్నాము.

( శ్రీ జానారెడ్డి గారిని★★ మంత్రివని అంటూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ కామెంట్ చేస్తూ సభకు అంతరాయం కలుగజేయసాగారు )

గౌరవసభ్యుడు ★★ మంత్రినని అంటున్నాడు. ★★ సభ్యుడిగా వేసినటువంటి ప్రశ్ననా అది లేక★★ సభ్యుడిగా మాట్లాడినటువంటి మాటనా, లేక పనికివచ్చేటటువంటి ప్రభుత్వమా ఇది అనేటటువంటి విషయాన్ని ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరం వుందని చెబుతున్నాను.

( అంతరాయం )

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ ః నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను ★★ మంత్రివని, ★★ మంత్రివని చెబుతున్నాను. ఇంత తీవ్రమైన దారుణం జరుగుతుంది హైదరాబాదులో.

( అంతరాయం )

ఉ. 9.20

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్‌చే అంతరాయం)

MR.SPEAKER: Srinivas Yadav, please go back to your seat.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: హైదరాబాద్‌లో మనుషుల ప్రాణాలు పోతున్నాయి సార్.

మిస్టర్ స్పీకర్: ఇక్కడ లిస్ట్‌లోఉన్న మెంబర్స్ అందరికీ అవకాశం ఇవ్వడం జరిగింది. మెంబర్స్ ప్రొటెస్ట్ తెలపాలనుకుంటే you can try to attract the chair to communicate with mike or without mike kindly be restrain. We understand this is a very serious matter. Definitely, there is an opinion in that. దాని పైన everybody is united on the fact. మీరు అడిగిన ప్రశ్నలపై గాని, గవర్నమెంట్ చెప్పినదానిపైన కాని as far as subject is concerned it is a matter of utmost concern which the entire house is ceased. In a matter like this, if you want to blame anybody specifically, if you want to bring it to the notice of the Government the ways and means of doing it. But, not in this type. If you find any competence of some person not up to your expectations the way of questioning him and the language which was

used. I once again reiterate that this is not the way. This House should be leaving at today when the issue is in such a crises state. I request all the Members be restrain and handle the subject way it should be.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఒక్క మాట అనేసరికి మంత్రి గారికి కోపం వచ్చింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఇదే మాదిరిగా మాట్లాడి మహారాష్ట్ర సి.యం, డిప్యూటి సి.యం రెండవ రోజు రాజీనామా చేశారు. ప్రజాస్వామ్యం అంటే తమాషా అనుకోవద్దు. మేము ఏం చేసినా చెల్లుతుందని అనుకోవద్దు. రోశయ్య గారు మమ్మల్ని సస్పెండ్ చేయడానికి లేచారు. వారు మమ్మల్ని సస్పెండ్ చేయగలుగుతారు. ఇష్యూ ఎట్లా వచ్చింది? మనుషులు ఒక పక్క చనిపోతున్నారు. వికారుద్దీన్‌ని పట్టుకోవడానికి వెపన్స్ లేకుండా పోలీస్ కానిస్టేబుల్‌ని పంపించారు. మేము ఆరోజు మీ అందరికీ సంఘీభావం తెలియజేశాము. మీరు నాసిరకం బుల్లెట్ ప్రూఫ్ ఇచ్చారు. మనుషులని చంపేశారు. మీరు చేసిన తప్పులను గురించి మాట్లాడితే మమ్మల్ని anti social elements అని అంటున్నారు. మీ ఇష్టప్రకారం చెస్తే మేము మీకు సంఘీభావం తెలియజేయాలి. రాష్ట్రం, దేశం ఏమైనా ఫరవాలేదా? రాజకీయ నాయకులు అప్రదిష్ట పాలవుతుంటే మీరు చెప్పిన దానిని సపోర్ట్ చెయ్యాలా? ఎక్కడికి పోతున్నారు సార్ వీళ్లు? ఈ ఇష్యూపై మంత్రి గారు ఎందుకు సమర్థించుకుంటున్నారో అర్థం కావడం లేదు. మీ గవర్నమెంట్‌లో ఏమి జరిగింది?

(ఈ దశలో శ్రీ కన్నాలక్ష్మీ నారాయణ తమకు అవకాశం ఇవ్వవలసిందిగా పట్టుబట్టారు)

I am not yielding. మంత్రులకు ఎదురుదాడి చేయడం అలవాటైపోయింది. ముఖ్యమంత్రి, మంత్రి ఉన్నారు. ఎదురుదాడి ఆపి మేము అడిగిన దానికి సమాధానం చెప్పమనండి. మక్కా మసీదులో పేలుడు జరిగింది. కేంద్రం నుండి హోమ్ మినిస్టర్ గారు వచ్చారు. ఇంతవరకూ ఎవరిని పట్టుకున్నారో సమాధానం చెప్పమనండి. సెక్రటేరియేట్ ముందున్న లుంబినీపార్క్‌లో, గోకుల్ ఛాట్ వద్ద కూడా పేలుళ్లు జరిగాయి. 44 మంది చనిపోయారు, ఎవరినైనా పట్టుకున్నారా? ఏమి చేశారు? భైంసాలో అల్లర్లలో ఆరు మందిని సజీవదహనం చేశారు. ముఖ్యమంత్రి గారు డిల్లీకి వెళ్లి షార్ట్‌సర్క్యూట్ ద్వారా చనిపోయారని అన్నారు. హోం మినిస్టర్ గారు అక్కడికి వెళ్లి చూడరు. ఇన్వెస్టిగేషన్ చాలా దారుణంగా ఉంది. మేము రెండవ రోజు వెళ్లిచూస్తే అక్కడ సెల్‌ఫోన్ కనిపించింది. ఆరు మందిని పేల్చేశారు. డి.జి.పి, వారు,ముఖ్యమంత్రి వెళ్లలేదు. ఇన్వెస్టిగేషన్ చెయ్యరు. ఆ రోజు పోలీసుల కాల్పుల్లో ఇద్దరు చనిపోయారు, బుల్లెట్స్ ఉన్నాయి. హోం మినిస్టర్ గారు అక్కడికి వెళ్లి, మత ఘర్షణలలో వేరే వాళ్లు చంపారని సర్టిఫికేట్ ఇచ్చారు. అక్కడ బుల్లెట్స్‌ని మేము చూసాము. మేము వాస్తవాన్ని నిరూపిస్తాము. భైంసా అల్లర్లలో పోలీసులు వారిని చంపలేదని నిరూపిస్తే నేను శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అవి వదిలిపెట్టి ఇవి మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, ఇంకొక పక్క అక్టోపస్ అని పెట్టారు. మంత్రి గారు ఘనంగా సమాధానం చెప్పారు. ఇందులో ఇంటెలిజెన్స్ విభాగం, విశ్లేషణ విభాగం, టెక్నికల్ ఇంటెలిజెన్స్ విభాగం, కార్యకలాపాల విభాగం, దర్యాప్తు విభాగం, ప్రాసిక్యూషన్ విభాగం, ఫోరెన్సిక్ సైన్స్, టెక్నికల్ విభాగం, వ్యూహరచన విభాగం అని పెట్టారు. ఒక సంవత్సరం అయ్యింది. నాలుగు కేసులు వచ్చాయి. ఒక డి.జి.పిని పోస్ట్ చేయాలని ఆర్డర్ కూడా ఇచ్చారు. జానారెడ్డి గారు అమెరికాకు వెళ్తుంటారు. ఆ డి.జి.పిని మాత్రం తీసుకెళ్లరు. ఆఫీసర్లను తీసుకెళ్తారు. ఎవరైతే ఈ ఆర్గనైజేషన్‌ను లీడ్ చేస్తారో ఆయన మాత్రం అమెరికాకు వెళ్లడం లేదు. ఆ వ్యక్తిని ఇక్కడి పెట్టి వారు మాత్రం

వారికి కావలసిన ఆఫీసర్లను అమెరికాకు తీసుకెళ్తున్నారు. వారి మాట వినరనే భావంతో మొహంతీని తీసివేశారు. ఏ అధికారినైనా ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం ఉందని మంత్రి గారు సమాధానం ఇచ్చారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. రెండు సంవత్సరాలలో ఒక్క పోస్టింగ్ లేకుండా ఇష్ట ప్రకారం చేస్తున్నారు, రాజకీయాలు మితిమీరిపోయాయి,ఇష్టాను సారం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ముంబైలో మీ ముఖ్యమంత్రి, మీ హోం మినిస్టర్ ఇష్టానుసారం చేశారు. దానికి వారిద్దరూ ఇంటికెళ్లారు. మేము మాట్లాడితే మీకు బాధ కలుగుతుంది. తాజ్ హోటల్‌లో ఎంత ఘోరమైన సంఘటన జరిగిందో అందరికీ తెలుసు. ప్రజలు ఘోషిస్తున్నారు. మీరు చేసిన తప్పులకు మమ్మల్ని అసహ్యించుకునే పరిస్థితి వస్తుంది. కేంద్రానికి సంబంధించిన హోం మినిస్టర్ ముంబై సిటీలో సాధారణంగా జరిగిన సంఘటనకు ఎవరూ ఏమీ చేయలేరని అంటున్నారు. మేము బాధతో, ఆవేదనతో చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ని మెయింటెయిన్ చేసింది టి.డి.పి. వారు గొప్పగా చెప్పే గ్రేహౌండ్స్‌ను మేమే ఏర్పాటు చేసాము. అందరినీ నాశనం చేసిన ఘనత వీళ్లది. ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి గారు డైరెక్టర్‌ని తీసుకొచ్చి సినిమా షూటింగ్స్‌తో సరిపెట్టుకుంటున్నారు. ఈ మాదిరిగా చేస్తున్నారు.

(ఈ సందర్భంగా ఎం.ఐ.ఎం పార్టీ నాయకుడు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ తనకు అవకాశం ఇవ్వాలని కోరారు)

అధ్యక్షా, డి.జి.పిని మార్చి ఐ.జి ర్యాంక్ పోస్ట్‌ను తగ్గించారంటే ఎంత దారుణం? దీనిని వారు ఏ విధంగా సమర్థించుకుంటారు?

ఉ.9.30

మీరు నియమించిన ఇంటెలిజెన్స్ ఐజీ ఏమి పని చేస్తున్నాడు? ఆయన పొలిటికల్ ఇంటెలిజెన్స్ చేస్తున్నారు. దానిలో భాగంగా మా టెలిఫోన్‌లు ట్యాప్ చేయడంలో మీరు నియమించిన ఐజీ బిజీగా ఉన్నారు. నేను దానిని నిరూపించగలను. మా ఇన్ఫర్మేషన్ అంతా ముఖ్యమంత్రికి చేరవేయడంకోసం ఆయన విధులు నిర్వహిస్తున్నారు. దీనికి హోంశాఖమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ ట్రాన్స్‌ఫర్లు మాత్రమే చేశారు. ఎస్పీగా నియమించిన నాలుగు నెలలకే బదిలీ చేస్తున్నారు. హైదరాబాదు కమీషనర్‌ను ఇప్పటికి మీరు నాలుగుసార్లు మార్చారు. మీ మాట వినకపోతే అధికారులు తిరుగు టపాలో వెళ్లాలి. అనంతపురంలో మీ మాట వినకపోతే రెండో రోజే తిరిగి పంపిస్తారు. పీసీసీ ప్రెసిడెంట్ కొడుకు మాట వినకపోతే అక్కడ (నిజామాబాద్) ఎస్పీని ట్రాన్స్‌ఫర్ చేస్తారు. చిత్తూరు జిల్లా ఎస్పీగా శ్రీమతి చారుసిన్హాను నియమించిన ఆరు నెలలకే వారిని అక్కడనుంచి మహబూబ్‌నగర్‌కు మరలా అక్కడనుంచి హైదరాబాదుకు మార్చారు. మీ మాట వినకుండా, లా అండ్ అర్డర్‌ను చక్కదిద్దడానికి ప్రయత్నిస్తే అటువంటి అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. విజయవాడ సమీపంలో ఆయేషా మీరా హత్య జరిగితే ఆ కేసులో ఎంతమందిని అరెస్ట్ చేశారు? జైలులోని నిందితులకు కూడా భద్రత లేదు. ఇటీవల జైలులో ఉన్న పట్లోళ్ల గోవర్థనరెడ్డి అనేవ్యక్తిని కూడా జైలులో చంపుతారని భయపడుతూ చెబుతున్నాడు. జైలులో దాడులుచేసి హత్యలు చేస్తున్నారు. ముద్దాయిలను జైలులోనే ఎలిమినేట్ చేస్తున్నారు. వారి నేరాలకు సాక్ష్యాధారాలు లేకుండా చేస్తున్నారు. మేం వాటి గురించి మాట్లాడితే వ్యతిరేకంగా మాట్లాడామని చెబుతారు. మీరు.....(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: You have asked enough. Now please sit down. ఒక్క నిమిషం వినండి. Please complete now.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈరోజు నేను రాష్ట్ర ప్రజల తరపున, దేశ ప్రజల తరపున మాట్లాడుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు ఆహా, ఓహో అని అనసాగారు)

ఆహా, ఓహో కాదు, మీరే చూస్తారు మీ కథ. ముంబైలో ఇప్పటికి ఇరవై ఒక్క సంఘటనలు జరిగాయి. అందులో 2300 మంది చనిపోయారు. ఇంకా మీ స్వార్థంకోసం ఎంత మందిని చంపాలనుకుంటున్నారు? మన రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేసిన ఆక్టోపస్‌లో రాజకీయాలు లేకుండా చూడండి. ఎవరైతే బాగా పనిచేస్తారో, అటువంటి అధికారులను అక్కడ నియమించండి. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మేము ఎవరమూ గెలవమంటూ బెదిరిస్తున్నారు. గెలుపు, ఓటములను తరువాత చూద్దాం. (ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి) మీకు ప్రజల బాధ ఏమిటో తెలియదు. నేను రాజకీయాలు చేయడానికి ఇక్కడ లేను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పతనావస్థకు చేరింది. రాజకీయంగా మీ ఇష్టానుసారం శాంతి భద్రతలకు వినియోగించాల్సిన పోలీసులను ముఖ్యమంత్రి దుర్వినియోగం చేస్తున్నారు. రాష్ట్ర హోంమంత్రి జానారెడ్డిగారు ఏమీ చేయలేని నిస్సహాయులయ్యారు. మీరు మాటలు చెబుతున్నారు, కానీ మీవల్ల ఏమి కాదు. మీరు చేయలేరు. మీకు తెలియకుండానే సంఘటనలు జరుగుతున్నాయి. మీరు చెప్పే థియరీ మాటలు వినడానికి మేం సిద్ధంగా లేము. ఈరోజైనా సరే దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని ఇంకొకరు చనిపోకుండా కాపాడే బాధ్యత మీరు తీసుకుంటారా? లేదా? ఇప్పటికైనా సరే దోషులను పట్టుకొనే ధైర్యం మీకుందా? లేదా? జైలులో ఉన్నవారిని కాపాడే ధైర్యం మీకుందా అని అడుగుతున్నాను. జానారెడ్డిగారూ, మా సహచర సభ్యులను మీరు కోప్పడ్డారు. అందుకు మాకు బాధ లేదు. నేను కూడా మాపార్టీ సభ్యులకు చెబుతున్నాను. కానీ కడుపు మండే బయటవారు కుటుంబ సభ్యులను పోగొట్టుకున్నందుకు మీరేమి సమాధానం చెబుతారు? మీ ముఖ్యమంత్రిగారు ఒకసారి ఆలోచించుకోవాలి. మనుషుల ప్రాణాలను చులకనగా చూస్తున్నారు. వారి ప్రాణాలను లెక్కలేనితనంగా చూస్తున్నారు. అదే మా ఆవేదన, బాధ. దానికోసం మేం తప్పకుండా పోరాడతాం. శాంతి భద్రతలను ఈ రాష్ట్ర ప్రభుత్వం మెయిన్‌టెయిన్ చేసేవరకు ఈ పోరాటం ఆగదు.

డా. కె.రోశయ్య : అధ్యక్షా, నేను ప్రసంగం చేయడానికి లేవలేదు. ఆ ప్రయత్నం కూడా చేయను. నేనొక్కటే మనవిచేస్తున్నాను. ఈరోజు సభ ప్రారంభంలోనే నర్సింహ్మయ్యగారూ, మిగిలినవారు కొందరు జయతీ ఘోష్, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలుచేయడం గురించి హామీ ఇవ్వాలని కోరారు. ఆ విషయమై చర్చించకుండా సభ వాయిదా వేయడానికి వీలులేదని చెప్పారు. అధ్యక్షా, ఈ విధంగా సభ నడుస్తుంటే ఆ అంశం ఎప్పుడు చర్చకు వస్తుంది? ఏ రకంగా వస్తుంది? సమయమంతా ఇలాగ......... చంద్రబాబు నాయుడుగారూ, ఎటు తిరిగి ఎన్నికల ఉపన్యాసం చేయడానికి తయారవుతున్నారు. తప్పదు. ఏ పార్టీ అధ్యక్షుడైనా మీరు బయట చెప్పండి. శాసనసభ వేదికను మీ ఉపన్యాస వేదికగా మారుస్తారా? ఏమిటిది? ప్రశ్నోత్తరాల సమయంలో.............. శ్రీనివాస యాదవ్‌గారు అయ్యప్ప మాలలో ఉన్నారు. అయ్యప్ప డ్రస్‌లో ఉన్నవారిని వారు పెద్దవారైనా, చిన్నవారైనా స్వామి అని నమస్కారం పెడతాము. వారు మాట్లాడే మాటలేమిటి? అయ్యప్ప డ్రస్‌లో ఉండి మాట్లాడవలసిన మాటలేనా? వారు వారి మాటలను ఉపసంహరించుకుంటే గౌరవంగా ఉంటుంది. లేకపోతే వారిమీద చర్య తీసుకోవాల్సి వస్తుంది. రెండోది, ★★ సామర్థ్యం లేనివాడని ఏమైనా

అంటే దానికి సమాధానం చెబుతాం . చంద్రబాబు నాయుడు గారూ, మీరు గుండెమీద చేయివేసుకొని ఆలోచించి చెప్పండి. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా కావలసినంత బందోబస్తు పెట్టుకొని వెళుతుంటే మీమీద దాడి జరిగితే మిమ్మల్ని మీరు రక్షించుకోలేకపోయారు. మీరా మాట్లాడేది?

(అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)
(తెలుగుదేశం సభ్యులు తమ నాయకునికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)
(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, రోశయ్యగారు నాపేరు ప్రస్తావించారు. నాకు మాట్లాడే అవకాశమివ్వండి.

MR.SPEAKER: Enough is enough. Please sit down. మీరు కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు పోడియంవద్దకు వచ్చి స్పీకర్‌తో వాగ్వాదానికి దిగారు)

MR.SPEAKER: Let him complete. You cannot hold it to ransom like this. What is this? You have said the Home Minister is ★★ The Hon'ble Minister is replying now. Let him complete. You can't do like this. మంత్రిగారు మాట్లాడుతున్నారు. Let him complete. ఆ తరువాత మీరు మాట్లాడండి. నా పేరు, మీ పేరు అనుకుంటూ ఏమిటిది? కొశ్చన్ అవర్‌లో కొశ్చన్ అడుగుతున్నారు. మీరు, వారు వ్యక్తిగతంగా మాట్లాడుకుంటూ........

(అంతరాయం)

హోంమంత్రిగారిని పూర్తి చేయనివ్వండి. Let the Home Minister reply. వారిని చెప్పనివ్వండి. What is this? Please go back.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్లకు తిరిగివెళ్లారు)

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఒకటి, రెండు విషయాలు లేవనెత్తారు. వారు మాట్లాడుతూ, వారికొరకు కాదని, ప్రజలకొరకు మాట్లాడుతున్నానంటూ వారి ఆవేదనను, ఆందోళనను ప్రజల అవసరాలకొరకే వారున్నారనే పరిస్థితిని లేవనెత్తడం చాలా సమంజసం . దానిని మేం సదుద్దేశంతో స్వీకరిస్తున్నాం . ఇదే క్రమంలో మేం చేస్తున్న కార్యక్రమాలను కూడా తెలియజేసేటప్పుడు అదే విధంగా స్వీకరించి, రెండు విషయాలు ప్రజలమధ్యకు తీసుకవెళ్లి ప్రజలు తేల్చుకొనే విషయంగా విశ్లేషించే విషయంగా చేయడం ప్రజాస్వామ్యం అవుతుంది. ఆ విధంగా చేయడం సభకు మర్యాద, గౌరవమని నేను గుర్తుచేస్తున్నాను. అందులో ప్రధానంగా ఆక్టోపస్ విషయంలో జరిగిన జాప్యం . ఆ విషయాన్ని అంగీకరిస్తున్నాను. మేం ఏ ఉద్దేశంతో, దానిని ఎంత తీవ్రంగా తయారుచేయాలని ఆశించాం కానీ, వివిధ కారణాలవల్ల జాప్యం జరిగిన మాట వాస్తవం .

ఉ.9.40

వివిధ కారణాల వల్ల ఆక్టోపస్ జాప్యం అయింది. ఆ లక్ష్యాన్ని చేరడానికి.....

శ్రీ పి.కేశవ్ : కారణాలు చెప్పండి.

శ్రీ కె.జానారెడ్డి : ఆ లక్ష్యాన్ని చేరడానికి within two, three months పూర్తి స్థాయిలో పని చేయించడానికి ప్రయత్నాల్లో ఉన్నామని సభకు తెలియచేస్తున్నాను. ఇంకొక విషయం చంద్రబాబునాయుడు గారి మాదిరిగా నాకు ఆవేశం లేదు. పరిస్థితుల యొక్క తీవ్రతే తప్ప మానసికమైన తీవ్రత కాదు. అధ్యక్షా, మీరు గమనించాలి. మహంతీ గారిని ఒక చీఫ్‌గా ఉంచి వారిని మంత్రి గారు వెళ్లేటప్పుడు అమెరికాకు తీసుకు వెళితే చాలా బాగుండేదన్నారు. చాలా కరెక్టైన సలహా మీది. కానీ జరిగిన విషయం మీకు తెలియదు కదా. ఒకవేళ తెలియడం అవసరం లేని విషయం అయినప్పటికీ కూడా సభకు ఒకసారి మా పారదర్శకతను గుర్తు చేయడానికి చెబుతున్నాను. నేనే స్వయంగా మహంతీని ఈ కమిటీలో ఉండడానికి ఆర్డర్ వేశాను. ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. కానీ ఆయన రానని చెప్పారు, నాకు వీలు కాదని చెప్పారు. నేనే స్వయంగా మీరు రావాలి, మీ లాంటి ఆఫీసర్ మా వెంట ఫాలో అయితే బాగుంటుందని నేను నచ్చజెప్పాను. కానీ ఆయన నాకు వీలయ్యే పరిస్థితులు లేవు నన్ను excuse చేయమని వారు చెప్పారు. అంటే ఇది కేవలం మీరు అడిగిన దానికి సమాచారంగా చెబుతున్నాను. ఇది జవాబు కాదు, ఎక్స్‌ప్లనేషన్ కాదు, ప్రశ్న కాదు, ఇది అడ్మినిస్ట్రేషన్ మాత్రమే. మీకు కలిగిన అపోహను తొలగించడానికి మాత్రమే తెలియచేస్తున్నాను.

భైంసాలో జరిగిన సంఘటన గురించి ప్రతిపక్ష నాయకులు అసలు మంత్రి గారు చూశారా, వెళ్లారా అని అడిగారు. అసలు మంత్రి వెళ్లి చూసిన సంగతే మీకు తెలియలేదు. మొదట వెళ్లిందే మంత్రి అనే విషయం మీకు తెలియలేదు. అధ్యక్షా, భైంసాలో ఒక రోజు ముందు జరిగిన విషయం, తరువాత వటోలీలో జరిగిన విషయం తెలియగానే రెండవ రోజే హెలికాప్టర్‌లో నేను స్వయంగా వటోలి గ్రామం వెళ్లి , డి.జి.ని కూడా నా వెంట తీసుకు వెళ్లి ప్రత్యక్షంగా అక్కడ జరిగిన సంఘటన స్వయంగా చూశాను. ఇందుకు సాక్షి అక్బరుద్దీన్ గారి సోదరులు, ఎంపీ అసుదుద్దీన్ గారే పైగా దాని తరువాత షార్ట్ సర్క్యూట్ అని ముఖ్యమంత్రి గారో, లేక ఎవరో మంత్రి అన్నారని వారు అన్నారు. ఇది పూర్తిగా అసత్యమైనటువంటిది. ఎవరూ చెప్పలేదు. ఎవరి కథనమో, అపోహో కాదు. అథెంటిక్‌గా చెబుతున్న విషయం. ఏ పత్రికా విలేఖరికి గానీ లేక బహిరంగంగా, ఇంటర్నల్‌గా నేను మాట్లాడి ఉంటే నేను రెండు నిముషాల్లో రాజీనామా ఇచ్చి వెళతాననే విషయాన్ని మీరు గమనించాలి. అంతేకాదు అందుకు అసుదుద్దీన్ ఓవైసీ గారు నన్ను అడిగారు, ఏమనంటే నేను చెప్పానని కాదు, ఎవరో పోలీస్ ఆఫీసర్ షార్ట్ సర్క్యూట్ అంటున్నారు, అందుచేత ఈ కేసును మలుపు తిప్పే ప్రమాదమున్నది. పోలీస్ ఆఫీసరే ఈ విధంగా అంటే ఎట్లా? దీన్ని మీరు వెంటనే సిబిఐ ఎంక్వైరీకి వేయాలని చెప్పారు. అక్కడ అసుదుద్దీన్ గారే కాదు, చాలా మంది ప్రతినిధులు కూడా సిబిఐ ఎంక్వైరీకి వేయమని చెప్పగానే నేను అదిలాబాద్‌లోని భైంసాలోనే సిబిఐ ఎంక్వైరీకి ఆర్డర్ వేశాననే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.

కానీ షార్ట్ సర్క్యూట్ అనే విషయం నేను గానీ, ముఖ్యమంత్రి గారు గానీ అనలేదు, ఆమోదించలేదు. అటువంటిదేమీ లేదు, ఎవరో ఊహించుకొని చెప్పిన మాట. అటువంటి అనుమానం ఉన్నదనే స్పాట్‌లో పరిశీలించడం, సిబిఐ ఎంక్వైరీకి వేయడం, ఎంక్వైరీ వేసి ఆగలేదు, 48 గంటల్లో ఎవరైతో వటోలి సంఘటనకు బాధ్యులో వాళ్ల మొత్తం 9 మందిని అరెస్టు చేసియున్నాం. సిబిఐ రాకముందే అరెస్టు చేశాం, సిబిఐకి కేసు అప్పజెప్పాం. వారు ఇంకా కేసు హ్యాండోవర్ చేసుకోలేదు. ఇది అందులో ఉన్న సత్యం. అందుచేత ఎక్కడా నిర్లక్ష్యం గానీ లేకపోతే లా అండ్ ఆర్డర్ విషయంలో వెనుక్కు తగ్గడం గానీ ఈ ప్రభుత్వం చేయలేదనే విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను.

మక్కా మసీదు విషయంలో ఏమి చేశారు అని అడిగారు. మక్కా మసీదు విషయంలో కేసు సిబిఐకి హ్యాండోవర్ చేశాము. సిబిఐ పరిధిలో విచారణ జరుగుతున్నది. గోకుల్‌చాట్,లుంబినీ పేలుళ్ల విషయంలో కొన్ని క్లూస్ వచ్చాయి. ఇన్వెస్టిగేషన్ పురోగతిలో ఉన్నది. సాధ్యమైనంత త్వరగా వెలికి తీయడానికి దీని లింకులు వివిధ చోట్ల ఉన్న అంశాలు మా దృష్టికి వచ్చింది. వాటిని వెలికితీయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఏది ఏమైనా గౌరవ సభ్యులకు నేను మనవి చేసేది శాంతి భద్రతలు చాలా సజావుగా ఉండాలి, ఇందులో మీరంతా సైడ్సు తీసుకోకుండా ఉండాలి, ఆఫీసర్లను డీమోరల్ చేయకూడదు లేక మీ ఇష్టం వచ్చిన విధంగా అధికారులను వాడుకోకూడదని చెప్పిన విషయాన్ని మేము పూర్తిగా పరిగణనలోకి తీసుకుంటున్నాం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అటువంటిది జరగలేదు, ఒకవేళ జరిగియున్నదనే మీ అనుమానానికి నివృత్తి కలుగజేయడానికి ఇంకా పారదర్శకంగా మేము వ్యవహరించి శాంతి భద్రతలు పరిరక్షించడంలో అన్నీ విధాలుగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆఖరుగా ఎక్కడెక్కడ ఏదో జరుగుతున్న అంశాలు చెప్పారు. ఇప్పుడే రోశయ్య గారు కూడా చెప్పారు. స్పందనా, ప్రతిస్పందనా ఇది వాద, ప్రతివాదాలు ఆఖరికి ఘర్షణకు దారితీస్తాయి అనే భావం రాకుండా మీరొక్కసారి ఆలోచించాలి, శాంతి భద్రతలు ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ముఖ్యంగా తీవ్రవాదం విషయంలో గత పది సంవత్సరాలకు పోల్చుకుంటే ఈరోజు రాష్ట్రం దేశం మొత్తంలోనే చాలా ఆదర్శవంతంగా ఉన్నదనే విషయాన్ని భారత సర్కారు ప్రశంసించింది, అభినందించింది. రాష్ట్రంలో ప్రజలందరూ ఎక్కడకు వెళ్లినా అభినందిస్తున్న విషయం, ఇంత కంటే సంకేతం ఏమి కావాలి? ఒకవేళ కొద్ది కొద్ది విషయాల్లో వేరు ఉండవచ్చు. కానీ మొత్తం మీద గత పది సంవత్సరాల కంటే ఇవాళ రాష్ట్రంలో శాంతి భద్రతలు సజావుగా ఉండడమే కాదు చాలా సామరస్యంగా ఉన్నాయనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. అయినప్పటికీ ఇంకా ఇంత కంటే బాగుండాలి లేకపోతే ఎక్కడన్నా లోపాలు జరిగిన విషయం మీరు ఎత్తి చూపిన దాంట్లో డెమొక్రటిక్ స్పిరిట్‌తోటి వాటిని స్వీకరించి వాటిని సరిచేసి ప్రజాభిమానంగా ఈ ప్రభుత్వాన్ని ఉంచడానికి కృషి చేస్తామనే విషయం సభకు తెలియచేస్తున్నాను.

ఉ.9.50

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడినప్పుడు భైంసా, వటోలి గురించి మాట్లాడారు. మీరు వెళ్లిన తరువాత, హోం మినిస్టరు గారూ నేను వెళ్లాను. వెళ్లిన తరువాత అక్కడ చూస్తే, మీరు వెళ్లొచ్చామంటున్నారు. మీరు ఇక్కడ నుంచి ఫోరెన్సిక్ లాబరేటరీ నుంచి మనుషులను పంపించారు. అక్కడ ఫోటోస్ కూడా తీసుకోలేదు. ఏం జరిగిందో తెలియదు. అక్కడ జరిగినదాన్నంతా మీరేం చెప్పారంటే, ఫైర్ యాక్సిడెంట్ వల్ల షార్టు సర్క్యూట్ జరిగినందువల్ల చనిపోయారని మీరంతా ప్రపంచాన్ని నమ్మించారు....

(ఈ సందర్భంలో ఆంతరంగిక శాఖామాత్యులు శ్రీ కె. జానారెడ్డి గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగినందున సభకు అంతరాయం )

వినండి...వినండి... విన్నాక మీరు చెప్పండి. మీరు చెప్పినవి నేను విన్నాను.

(ఈ సందర్భంలోప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మైకు కట్ చేయబడింది. )

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, షార్టు సర్క్యూట్ జరిగింది, దాని మూలానే చనిపోయారు అన్నటువంటి అంశం నేను ఎక్కడి నుంచి అయినా అన్నట్లుగా, ఏదైనా విట్‌నెస్ వస్తే, ఒక్క 5 నిమిషాలు కూడా... అంటే ఇప్పుడు మ. 01.30 అయ్యేలోపల నేను హోం మినిస్టరుగా వుండటానికి వీల్లేదు, వుండను. ఇంత అతెంటిక్‌గా

చెపుతున్నాను. లేకపోతే,  నేను ఆ విధంగా చెయ్యలేదు అంటే మీరు విత్‌డ్రా చేసుకోవాల్సినటువంటి అవసరముంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరని చెప్పలేదు. మీరు తొందరపడుతున్నారు హోం మినిస్టరు గారూ.. మీరు చాలా బాగా రియాక్ట్ అయ్యారు – అది నేను గనుక అని వుంటే, ఒక్క నిమిషం కూడా నేను హోం మినిస్టరుగా వుండను అని రియాక్ట్ అయ్యారు, అందుకు చాలా సంతోషం. నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి అన్నారా? లేదా? అనుంటే, ఒక్క నిమిషం కూడా ఆయన పదవిలో వుండటానికి వీల్లేదు. మీరు చెప్పిన మాట ఆయన అనకపోయుంటే .. రికార్డ్సు వున్నాయి. ఆ రికార్డ్సు వెరిఫై చేద్దాం, ఒకవేళ ఆయన అనుంటే తక్షణమే రాజీనామా చేయాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్య గారూ మీరు మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ప్రభుత్వానికి సంబంధించి...

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ.. గౌరవ సభ్యులందరికీ నా సలహా ఏమంటే, మీరంతా మీ, మీ అభిప్రాయాలు వ్యక్తం చేసారు. గవర్నమెంట్ వెర్షన్ ఏమిటో కూడా వచ్చింది. My suggestion to all the Hon'ble members is that while speaking, if there is any suggestion or any criticism, you can just be very specific.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను చెప్పిందేమంటే ముఖ్యమంత్రి గారు ఢిల్లీలో ఎన్ఐసికి పోయినప్పుడు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పిన మాట వాస్తవం అవునా, కాదా? ఒకవేళ చెప్పివుంటే, ముఖ్యమంత్రి గారు దానికి సమాధానం ఏం చెబుతారు? రెండ వది, అసదుద్దీన్‌ను విటనెస్ పెట్టుకున్నారు. నేను అడుగుతున్నాను. మీరు హాస్పటల్‌కి పోయి వచ్చారు. ఇద్దరు ముస్లిం సోదరులు అక్కడ పోలీసు కాల్పుల్లో చనిపోయారు. ఇంతవరకు, మీరు పోలీసు కాల్పులను ఒప్పుకునే పరిస్థితిలో లేరు. ముథోల్‌లో... I am sorry భైంసాలో పోలీసుల కాల్పుల్లో ఇద్దరు చనిపోయారు. మీరు మత ఘర్షణల్లో చనిపోయారని సర్టిఫికెట్ ఇచ్చారు. ఇది వాస్తవం కాదు. వాళ్ల కుటుంబ సభ్యులు కూడా రీ పోస్ట్ మార్టమ్ కోసం అడిగారు, కానీ మీరు ఒప్పుకోలేదు. క్లియర్‌గా మీ పోలీసులు చనిపోయారు. మత ఘర్షణల్లోనే మీ పోలీసులు చనిపోయారే తప్ప, ఇంకొకటి కాదని మీకు తెలియజేస్తున్నాను. పోలీసు ఫైరింగ్‌లో ఎంత హారిబుల్ అంటే... మంత్రిగారూ... మీరూ వెళ్లారు, నేను వెళ్లాను. బ్లడ్డంతా అక్కడుంటే దానిపైన మట్టిపోస్తారండి? ఎవరూ చూడకూడదని వెహికల్ అడ్డంగా పెడతారండి? మీరు తప్పు చేయకపోతే ఆవిధంగా ఎందుకు చేసారండి? ఇదేనండీ మీరు మత సామరస్యాన్ని కాపాడేది? ఇదేనండీ దోషులను పట్టుకునే పద్ధతి? రెండవది...

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ...ఒక్క నిమిషం. మీరు ఏం చెప్పాలనుకున్నారో మీరు చెప్పారు. ఇప్పుడు, హౌస్ ముందు వున్న ఇష్యూ ఏమిటో ముందు అర్థం కానివ్వండి. Now, we have to come to a decision. హౌస్ ముందు, స్పెసిఫిక్‌గా ఆక్టోపస్ మీద ప్రారంభమైన ప్రశ్న ఇది. Going by the severity of the situation, దాన్ని కొంచెం పొడిగించి, గతంలో జరిగిన కొన్ని సంఘటనలు మీరు బ్రీఫ్‌గా చెబుతూ, ఈ ఇష్యూపైన ఇంకా బెటర్‌గా ఫంక్షన్ చెయ్యాలనేది మీ ఒపీనియన్. కానీ, అలా కాకుండా గతంలో

జరిగిన అన్ని ఇష్యూలపైన చర్చ జరిగితే, then we have to convert it into a short discussion. I am not stopping you. But my only suggestion is that the House should know what is happening, whether the Minister is replying to this Question or shall we convert it into a short discussion. దానిపైన మీ అభిప్రాయం చెప్పండి. ఎందుకంటే ఎవరికి వారు మాట్లాడుతూ కూర్చుంటే, ఇది ఫైనల్ కంక్లూషన్ కాదు గదా? మీరు అడిగిన దానికి సమాధానం రావాలి. సమాధనం రావాలి అంటే we have to first decide on that and then move further. If the House feels that this subject should be converted into a full-fledged discussion then the Government can come back with their reply. లేకుంటే మీరు ఒకటి, రెండు ఇన్సిడెంట్ల గురించి మాట్లాడి, స్పెసిఫిక్‌గా ఈ ప్రశ్నకు సంబంధించి మాత్రమే మాట్లాడితే దానికి విలువుంటుందనేది నా అభిప్రాయం. You decide first on that and kindly advise me on that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఆక్టోపస్ వచ్చింది కానీ ఒక సంవత్సరం డిలే అయ్యింది. అయిన తరువాత అసలు దోషులెవరైతే వున్నారో వాళ్లను పట్టుకోలేకపోయారు. ఆక్టోపస్ వుందనుకోండి, ఎక్కడైతే భైంసాలో సంఘటన జరిగిందో వాళ్లంతా పోయి, ఎంక్వైరీ చేసే వాళ్లు, దోషులను ఇప్పటికే పట్టుకునేవాళ్లు, మొత్తం వాస్తవాలు కూడా బయటకు వచ్చేవి. నిన్నొక సంఘటన జరిగింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కాపాడేవాళ్లు. అదే బాంబేలో జరిగిన సంఘటన మన రాష్ట్రంలో కూడా ప్లాన్ చేస్తున్నారు. అలాంటి ప్లాన్ చేసినప్పుడు, ఈ ఆక్టోపస్ వచ్చి, ఫంక్షనింగ్ జరిగి వుంటే ప్రజల ప్రాణాలు కాపాడేవాళ్లు. ఆ విషయాన్ని మేము చెబుతున్నాము. అందుకనే మీరు ఒకటి ఆలోచిస్తే ప్రజల ప్రాణాలని, ఆస్తులని రక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది. మా మీద కంటే కూడా ప్రభుత్వం పై చాలా ఉన్నది. నిన్న కూడా ఒక మాట చెప్పాను – అదేమంటే మీకు మా సంఘీభావాన్ని తెలియచేస్తాము, ప్రజలు కూడా మీకు సంఘీభావాన్ని తెలియచేస్తారు. కనీసం వాళ్ల దగ్గర తుపాకులు లేవు, మా దగ్గర తుపాకులు లేవు. మా ప్రాణాలను కాపాడవలసింది, ప్రజల ప్రాణాలను కాపాడవలసింది మీరే. ఆ ప్రజల ప్రాణాలను కాపాడడంలో, రాజకీయ నాయకుల ప్రాణాలు కాపాడడంలో మీరు ఫెయిల్ అవుతున్నారు. ఆ విషయం గురించి మంత్రిగారు ఒక మాట అన్నారు – మహంతిను పిలిచానని. ఆయన డి.జి.గా ఉన్నారు. మహంతిను పిలిస్తే ఎందుకు రాలేదండీ ? ఇప్పటి వరకు మీరెన్ని సార్లు అవమానించారు? ఎక్కడా ఆయన్ని పని చెయ్యకుండా చేశారు. చాలా రిపోర్టులు వచ్చాయి. జానారెడ్డిగారూ... ఆ రిపోర్టులు మీరు చదువుకోండి. మీ ఐ.జి. ఇంటెలిజెన్స్, ఆయన దగ్గరుండే కౌంటర్ ఇంటెలిజెన్స్ ఇవ్వడానికి ఇష్టం లేదు. మీ డి.జి.కి ఇంకొకరు పార్‌లల్‌గా పనిచెయ్యడం ఇష్టం లేదు. ఈ రాష్ట్రంలో మొత్తం యంత్రాంగం డి.జి. గారి కంట్రోల్‌లో ఉండాలి, మీ ఐ.జి. ఇంటెలిజెన్స్ కంట్రోల్‌లో ఉండాలి. వీళ్లిద్దరూ కూడా మీకు సేవ చెయ్యాలి తప్ప, ప్రజలను కాపాడే పరిస్థితిలో లేరు. అది మా అబ్జెక్షన్, అందుకనే ఆయన రాలేదు. మీరు రాలేదని ఇప్పుడు చెబుతున్నారు, ఆయనను మార్చి ఏం చేశారు మీరు? ఎందుకు మార్చారండీ? మార్చి ఎవరిని పెట్టారు మీరు – ఒక ఐ.జి.ని పెట్టారు. ఐ.జి.ని పెట్టడం న్యాయమాండీ? ఐ.జి. తో ఒక వింగ్‌ను మీ డి.జి. దగ్గర పెట్టారు. మీ ఐ.జి. ఇంటెలిజెన్స్ దగ్గర. ఎంత దారుణమండీ? ఇలాంటివి చేసి కూడా మీరు సమర్థించుకునే పరిస్థితికి వచ్చారు.

రెండవది అధ్యక్షా, మీరు చూస్తే, మంత్రి రోశయ్య గారు మాట్లాడారు. రోశయ్య గారూ.... ఇందిరాగాంధీ గారిని ఇంట్లోనే సొంత మనుషులే చంపేశారు. రాజీవ్‌గాంధీని ఎల్.టి.టి.ఇ వాళ్లు చెన్నైలో చంపేశారు. నేను కూడా ఒకటే ఆలోచిస్తున్నాను. నేను ప్రజల కోసం పనిచేస్తే, నా మీద త్రెట్ వచ్చిందే తప్ప, తీవ్రవాదులకీ, నాకూ నా జీవితంలో ఎక్కడా విభేదాలు గానీ, విరోధాలు గానీ లేవు. నేను ప్రజల ఆస్థులు కాపాడాలనుకున్నాను, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలనుకొన్నాను. దాంతో నాపై అటాక్ చేశారు. దాన్నీ,

దీన్నీ రెండూ ఒక పొంతనకు తీసుకువస్తే నా ప్రాణాలు కూడా లెక్క పెట్టకుండా ఈ ప్రజల ఆస్తులు కాపాడటానికి, ప్రాణాలు కాపాడడానికి నేను సిద్ధమయ్యాను. ఆ విషయాన్ని మీరు మీ స్వార్థం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఆ విషయాన్నే నేను చె బుతున్నాను. ఈ రోజు నేనడగుతున్నాను – ముఖ్యమంత్రి ఇక్కడే ఉన్నారు, అదే మాదిరిగా హోంమంత్రి ఇక్కడే ఉన్నారు. నేనడిగేది 30 మంది ఐపిఎస్ ఆఫీసర్లను నాలుగు నెలల్లో మార్చారు. ఒక్కొక్క ఐపిఎస్ ఆఫీసరును 7,8 సార్లు మార్చారు. ఏం మంత్రిగారూ.. మీకధికారం ఉంటే మీ ఇష్ట ప్రకారం చేసుకుంటారా? అంటే మీ ఇష్ట ప్రకారం చేసుకుంటే లా అండ్ ఆర్డర్ మెయింటెన్ చేస్తారా? మళ్లా మామీదే ఎదురుదాడి చేస్తారు – మా యిష్టం, మేం చెప్పం అని అంటారు. అంటే మీ ఇష్ట ప్రకారం మీరు చెయ్యండి. కానీ ప్రజలు మాత్రం నిస్సహాయులు, మేమందరం కూడా ఎందుకూ లాభం లేదు, ఇక్కడ రెయిజ్ చేసే అవకాశం కూడా మాకు లేదు. ఆ విషయాన్నే నేను చెప్పాను. నేనొకటే అడుగుతున్నాను. రాజకీయాలకు అతీతంగా లా అండ్ ఆర్డర్ మెయింటెన్ అయితేనే తప్ప ఈ శాంతిభద్రతలను మీరు పరిరక్షించలేరు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. మీరు స్వార్థ రాజకీయాలకోసం ఉపయోగించుకోవాలనుకుంటున్నారు. ఎప్పుడైతే స్వార్థ రాజకీయాలకు మీరు ఉపయోగించుకుంటారో, అప్పుడు మీరు కూడా ఒకరోజు ఇంటికి పోవడం ఖాయం జానారెడ్డిగారూ. ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. నేనామాటే చెప్పాను మీకు. ఈ రోజు మీరు నిస్సహాయులని చెప్పాను. మీ ముఖ్యమంత్రి ఏంచెబితే అది చేస్తాను. మీ పక్కనొక మంత్రి ఉన్నాడు. ఆయనకు ఇష్టం లేకపోతే ఒక్క క్షణం అక్కడ ఎస్పీ ఉండలేడు. ఎక్కడ లా అండ్ ఆర్డర్ అండీ ఇది? ఇదేనా మీరు మెయింటెన్ చేసే లా అండ్ ఆర్డర్? అందుకనే ఇవన్నీ జరుగుతున్నాయి. అందుకనే అధ్యక్షా, నేనొకటే చెబుతున్నాను. మీరు ఇలాంటివి చూసినప్పుడు, మీరు ఆలోచించుకోవలసిన అవసరముంది. ముఖ్య మంత్రిగారూ... మీ మీద కొన్ని ఆరోపణలు ఉన్నాయి. మీరు నవ్వండి... నాకేమీ బాధ లేదు. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ ముఖ్యమంత్రిని పదవి నించి దింపడానికి, మతకల్లోలాలు సృష్టించి మూడు వందలమందిని చంపేశారు మీరు. నేను చెప్పడం కాదు, ఇదే హౌస్‌లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారే చెప్పారు. మీకు ప్రజల ప్రాణాలంటే లెక్కలేకుండా నవ్వుతున్నారు. నవ్వండి. నాకేమీ బాధ లేదు. కానీ మా ఆలోచన, మా ఆవేదన ఏమంటే ప్రజల ప్రాణాలు కాపాడడానికి, ఆస్తులు కాపాడడానికి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మారాలి, రాజకీయాలు వదిలిపెట్టాలి. ప్రజల ప్రాణాలు కాపాడతామని మాకు చెప్పకపోయినా ఫరవాలేదు, రాష్ట్ర ప్రజానీకానికి నిర్దిష్టంగా హామీ ఇస్తేనే తప్ప, ప్రజలు మిమ్మల్ని క్షమించే పరిస్థితిలో లేరు.

ఉ. 10.00

శ్రీ కె. రోశయ్య: చంద్రబాబునాయుడుగారి మీద ఆ నాడు జరిగిన దాడిని సమర్థించడం గాని, వ్యతిరేకించడం గాని నేను చేయలేదు. సీక్వెన్స్ వారు చెప్పారు. ఇందిరాగాంధీ గారినే ప్రధానిగా వున్నప్పుడు భద్రతా దళాలే కాల్చి చంపారు. రాజీవ్ గాంధీ గారి హత్య పెరంబుదూరులో జరిగింది. ఆ క్రమంలో వారు చెప్పినట్లుగానే గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు గారు ఈ రోజు ప్రతిపక్ష నాయకుడుగా వున్న వారి ప్రాణాలకే ముప్పు వచ్చే సంఘటన జరిగింది. అయినా కూడా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారనే చెప్పాను. ఇప్పుడు కూడా ఏ సంఘటనలు జరగడం లేదని కాని, ఏ దారుణాలు జరగడం లేదని కాని, అంతా సవ్యంగా వుందని కాని , ప్రశాంతంగా వుందని కాని మేము ఎవ్వరికి సర్టిఫికేట్ ఇవ్వడం లేదు. తన శక్తి కొలది ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మీరు కూడా సహకరించండి. శక్తి కొలది ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం మీద ఏదో రాజకీయమైనటువంటి దాడులు చేసి నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేయవద్దు. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి కొన్ని విషయాలు సభలో బహిరంగంగా చర్చించేందుకు అవకాశం వుంటుందేమో

మీరు చెప్పండి. ఎవ్వరో కొంత మంది క్లూస్ కోసం ప్రయత్నిస్తుంటారు. దానిని ఇక్కడ బయటపెడితే ఏమౌతుంది? బాంబేలో ఏమి జరిగింది అధ్యక్షా? బాంబే లో జరిగిన సంఘటనల మీద టీ.వీలో వస్తున్న వార్తలు చూచి ప్రపంచం అంతా విస్తుపోతుంది. మీడియాలో వచ్చినటువంటి సమాచారాన్ని బట్టి అంటే హెలికాప్టర్‌లో ఫోర్సెస్‌ను తీసుకువెళ్ళి దించుతూ వుంటే అది చూచి ఉగ్రవాదులకు ఫోన్ చేస్తే వారు సర్దుకుంటున్నారని వచ్చిన వార్తలను వారు కూడా చదివే వుంటారు. మనందరం కూడా చదువుతున్నాం. అయితే అది నిజమా, కాదా అని కాదు. **But,** కొన్ని సందర్భాల్లో కొన్ని విషయాలను బహిరంగంగా చర్చించేందుకు కుదరదు. మీ ఉద్దేశ్యం ఇంకా గట్టిగా, పదునుగా చేయాలని అయితే హర్షనీయం. గతంలో కూడా కొన్ని సంఘటన జరిగాయి. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. క్రమక్రమంగా ఈ తీవ్రత మన రాష్ట్రానికే కాదు, దేశానికే కాదు, ప్రపంచంలో అనేక చోట్లకు వ్యాపించి ధారుణమైన సంఘటన లు జరుగుతున్నాయి. వీటన్నింటిమీద పార్టీలకు అతీతంగా అందరూ ఆలోచించాలే తప్ప , ప్రజలను ఎలా రక్షించుకోవాలనే దాని మీద ఆలోచించాలి తప్ప, ఖాళీగా వున్న వారు ప్రభుత్వంలో వున్న వారి మీద నింద వేయడం, లేక ప్రభుత్వంలో వున్న వారు దిగిపోయిన తరువాత వారు ఇంకొకరి మీద నింద వేయడం కాదు. ఒకళ్ళ మీద ఒకళ్ళు రాళ్ళు వేసుకోంటే సమస్యలు పరిష్కారం కావు. మాదవరెడ్డి గారు హోం మినిస్టర్ గా వుండగా చనిపోయారు. ఇది నిజమే కదా? అయనకు రక్షణ లేదా? వుంది. ఈ సంఘటనలు అప్పుడు జరిగినాయి. ఇప్పుడు జరుగుచున్నాయి. అప్పటికంటే ఇప్పుడు తక్కువని కాదు. ఎక్కువని కాదు. నేను మోతాదు వేసి తూకం వేయడం లేదు. ఈ సంఘటనలను గట్టిగా డీల్ చేయడానికి ప్రభుత్వం తన శక్తి వంచనలు లేకుండా పనిచేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ రోజు సుమారుగా రెండున్నర గంటల నుండి శాసనసభ మొదలైనప్పటి నుండి ఒకే అంశంపై అంటే శాంతి,భద్రతలపై చర్చిస్తున్న క్రమంలో మీరు అన్నట్లు దీనిపై లిమిటెడ్ స్కోప్ కాకుండా చాలా వైడర్ స్కోప్ వుంది. రాష్ట్రంలో మతపరమైన తీవ్రవాదాన్ని అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు బలగాలను నెలకొల్పే ప్రతిపాదన ఏమైనా వుందా అని అడిగినదానికి **elaborate** గా సందేశాలు ఇస్తూ, ఉపదేశాలు ఇస్తూ, ఆవేశ కావేశాలకు పోవలసిన పని లేదని మంత్రి గారు సమాధానం చెప్పారు. ప్రభుత్వాన్ని స్పష్టంగా అడిగేది ఏమిటంటే మక్కామసీదులో కాని, గోకుల్‌ఛాట్‌లో కాని, సెక్రటేరియట్ వద్ద గాని, ఇవన్నీ సిరీస్ ఆఫ్ ఇన్సిడెంట్స్ జరిగినాయి. ఇదంతా జరిగి సంవత్సరం గడిచినా ఇంటలిజెన్స్ విశ్లేషణ కాని, ఫీల్డ్ నుండి ఇంటలిజెన్స్ కాని, టెక్నికల్ ఇంటలిజెన్స్ కాని కార్యకలాపాల విభాగం కాని ఏమైనా నిద్రావస్థలో వున్నాయా? లేక పనికి దూరంగా వున్నాయా? లేదు అంటే నిన్న జరిగిన సంఘటన గూర్చి డిస్‌క్లోజ్ చేయాల్సిన పని లేదు. ఇంతకు ముందు జరిగిన సంఘటనలకు సంబంధించి ఇంటలిజెన్స్‌కి సంబంధించి జరిగిన **failures** పైన మీరేమైనా సమీక్షించుకున్నారా? మీరు సమీక్షించుకుంటే మసీదులోకాని, గోకుల్‌ఛాట్‌లో కాని బాంబు బ్లాస్ట్ జరిగివుండేదా? దీనికి సంబంధించి **Intelligence failure** వుంది. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలోనే ఇంటలిజెన్సీ ఫెయిల్యూర్ వుందని రోశయ్య గారు చెప్పింది సబబే. ఆనాటి ఇంటలిజెన్సీ ఫెయిల్యూర్ వల్లనే మాజీ ముఖ్యమంత్రిగారి మీద జరిగిన దాడిగాని, మాధవరెడ్డి గారి మరణం గాని ఇంకా రకరకాలుగా జరిగాయి. కాని దానినే ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందా? ఈ రోజు అన్ని రకాలు లేటెస్ట్ టెక్నాలజి అందుబాటులోకి వచ్చింది. వామపక్ష ఉగ్రవాదాన్ని అణచివేయడంలో వీరులమని ఈ ప్రభుత్వంలోని వారు చెపుతున్నారు. కాని మతతత్వానికి సంబంధించినటువంటి దుర్మార్గమైన వాళ్ళను అణచివేయడానికి ఎందుచేత మెతక వైఖరిని అవలంభిస్తున్నారు? మీకు, వారికి వున్నటువంటి మెతక వైఖరికి వున్న కారణాలు ఏమిటనే వాటి మీద ప్రభుత్వం చెప్పాలి. రకరకాలుగా ఇన్ని విభాగాలున్నా చేయలేకపోయామంటున్నారు. ఇంత ఇంటలిజెన్సీ వుంటే నిన్న

జరిగిన సంఘటనకు మీ ఇంటలిజెన్సీ వాళ్ళు ఏమి చేస్తుంది? ఒక వేళ ఇంటలిజెన్సీ ఇచ్చిన సమాచారమే అయితే టూ వీలర్ మీదనే పోతారా? ఫోర్ వీలర్స్ వాళ్ళ దగ్గర లేవా? మీకు మీరే ఆలోచించుకోండి. ఈ పరిస్థితిని చూస్తుంటే నిఘా విభాగానికి సంబంధించిన యాక్టివిటీస్ కరెక్ట్‌గా లేవనిపిస్తోంది. డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఖాళీలున్నాయి? అసలు వాళ్ళు సరిగా పని చేస్తున్నారా? సరిగా చేస్తుంటే వాళ్ళు ఐఎస్ఐ ఉగ్రవాదులని కాల్పులు జరిగిన తరువాత తెలుస్తుందా? టీ.వీలో వస్తున్న వార్తలు చూస్తుంటే నెల రోజుల నుండితీవ్రవాదులను అక్కడ మట్టుపెట్టాం, ఇక్కడ మట్టు పెట్టాం అంటారు. నెల రోజుల నుండి వాచ్ పెట్టాం అంటారు. ఏమి వాచ్ పెట్టారండి? వాళ్ళు ఎదురు వస్తే వెనుక కూర్చోపెట్టుకుని వెనుక నుండి కాల్పించుకోవడమా? మోటార్‌సైకిల్ మీద వెనుక కూర్చోపెట్టుకోని పోతే ఈ వ్యవస్థ కు కనీసం ఒక ఆలోచన అయినా వుండాలి. ఈ పోలీస్ కార్యక్రమాలన్నీ ఎవ్వరి కోసం చేస్తున్నారు? శక్తివంచన లేకుండా పనిచేస్తున్నా కూడా ఎంత నిస్సహాయంగా వున్నారో అర్ధమౌతుంది. ఇంత నిస్సహాయతను గురించి మాట్లాడడం సరైనది కాదు. ఈ వ్యవస్థను పటిష్టంగా చేయడానికి మీరేమి చేయబోతున్నారో చెప్పవలసిన అవసరముంది. రెండవది, అంతా శ్రీవైష్ణవులే. ఏ మతానికి సంబంధించిన వాళ్ళు ఆ మత ఛాందస్తంతో మా మతం కంటే గొప్పది ఇంకా ఏ మతం లేదంటారు. అంతా శ్రీవైష్ణవులే అయితే కోడిని మింగిన వారిని ఎందుకు పట్టుకోలేక పోతున్నారు? ఓట్ల రాజకీయం మీకు లేదా? దానిని కర్బ్ చేయడానికి విఫలమైన తీరు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా? ఇదంతా మర్చిపోతున్నారు కాబట్టే ఇదంతా జరుగుతోంది. డి. శ్రీనివాస్ గారు ఇక్కడ లేరు కాని భైంసాకు చంద్రబాబునాయుడు గారు వెళ్ళినప్పుడే మేము కూడా అక్కడికి వెళ్ళాం. అంతకు ముందు రోజు దసరా పండుగ అయితే మరుసటి రోజు మసీదు లో ప్రార్ధనలు జరుగుతుంటే కనీసం 10,15 మంది పోలీసులను అదనంగా పెట్టి వుంటే ఈ సంఘటన జరిగేది కాదు. ఏమి ఇంటలిజెన్స్ ఇది? దీనికి సర్టిఫికేట్ ఇవ్వాలా? దీనికి రాజకీయాలు పులమాలా? ఒక్కళ్ళికి ఒకళ్ళు పనికి వచ్చే వారు, పనికిరాని వారని అనుకోవాలా? ఇది మీ డి.ఎస్ గారే ఒప్పుకున్నారు. అందుకని, ఈ రకమైన పరిస్థితుల మీద చర్చలు, వాదోపవాదాలు కాదు, వీటన్నింటికి సంబంధించి వైఫల్యం వుంది. అధికారులల్లో కూడా మంచిగా పనిచేసే వాళ్ళను ఏదో ముద్ర వేసి అవినీతి అని చెపుతారు. ఎవ్వరు అధికారంలోకి వచ్చినా ఇది కొంత ఎక్కువ, తక్కువ అనేది వుంది. డిపార్ట్‌మెంట్ కథ మీకు ఇప్పటికే తెలిసివుంటుంది.

Mr. Speaker: Anything else.

శ్రీ నోముల నరసింహయ్య: మంత్రి గారూ, దీని గురించి ఆలోచించండి. మీ వైఫల్యం అంటే జానారెడ్డి గారి వైఫల్యం కాదు. ప్రభుత్వ వైఫల్యం. నీతిగల వాడి మీద అవినీతి పరుడని ముద్ర వేయగలరనే దాని మీద కోపం ఎందుకు? నీతిపరుడిని క్రిందకు తోసేయగలరు. అవినీతిపరుడిని అందలం ఎక్కించగలరు. వీటి ద్వారా పోలీస్ వ్యవస్థను సప్రెస్ చేస్తున్నారు. బాధ్యత గల అధికారి ఎన్నో దుర్మార్గాలు చేస్తున్నారు. వీటన్నింటిని ఆలోచించక పోవడం వల్లనే ఈ రకమైన పరిస్థితి ఏర్పడుతోందని గమనించవలసిన అవసరముంది. ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం కాదు.

ఉ.10.10

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్న ఒక రకంగా మన దేశ, రాష్ట్ర ప్రజల మాన ప్రాణాలకు సంబంధించి శాంతి భద్రతలకు సంబంధించిన ప్రశ్న. దాదాపు ఇప్పటికే గంటన్నర సమయం దాటి పోయింది. అయితే ఈ ప్రశ్నకు సంబంధించి మంత్రి గారు సమాధానం చాలా విశ్లేషణాత్మకంగా చెప్పారు. ఆక్టోపస్ అనే తీవ్రవాద కార్యకలాపాల నిరోధక సంస్థను ప్రవేశ పెట్టి అందులో 8 విభాగాలను తీవ్రవాదాన్ని అరికట్టడానికి

పెట్టామని చెప్పారు. 8 ఉప విభాగాలు పెట్టిన తరువాత సామెత చెప్పినట్లు బలపాలు దోసెడు చదువు సొరెడు లాగా ఉంది. ఏ విభాగం ఏమైంది? దీనికి సిబ్బందిని 1590 మందిని పెట్టాలి. కానీ మేము రెండు లేదా మూడొందల మందిని పెట్టామన్నారు. మిగతా సిబ్బందిని ఎందుకు నియమించలేదు? సంవత్సరం దాటిన తరువాత కూడా వారిని నియమించడంలో ఎందుకు వైఫల్యం చెందారు? దీని మీద మీకు ఎంత పట్టుదల ఉన్నట్లు? శాంతి భద్రతలను కాపాడాలనే లక్ష్యం ఎంతున్నట్లు? ఈ ప్రభుత్వం ఎటువైపు ఆలోచిస్తున్నట్లు? దీనికి సంబంధించిన విషయంలో కూడా వైఫల్యం కాదా అని నేను అడుగుతున్నాను.

మన రాష్ట్రంలోనే ఉగ్రవాద శిక్షణ జరుగుతున్నదని, ఇక్కడనే పునాదులున్నాయని చెప్పి ప్రజల్లో చర్చ జరుగుతున్నది. కేరళ నుంచి వచ్చిన వాళ్లు ఇక్కడ నుంచే ట్రైనింగ్ అవుతున్నారని చర్చ జరుగుతున్నది. లేదా ఇక్కడ నుంచి వెళ్లి ఇంకో చోట ట్రైనింగ్ అవుతున్నారని చెబుతున్నారు. దీన్నంతా పసిగట్టాల్సిన పని నిఘా విభాగాలది. వారి పనే అది. నిఘా విభాగాలు నిద్రపోతున్నాయా అని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. మన రాష్ట్ర రాజధానికి చెందిన హైదరాబాదులో గోకుల్‌చాట్, లుంబినీ పార్కులో, మక్కా మసీదులో పేలుళ్లు జరిగి సంవత్సరం అవుతున్నా ఇంకా వారిని పట్టుకోలేదు. అమాయకులను తీసుకు వచ్చి బాగా చిత్రహింసలు పెట్టి తిరిగి వారిని వదలి పెట్టే పరిస్థితి ఉంది తప్ప వాస్తవికంగా మీరెందుకు పట్టుకోలేక పోయారు? మేము సిబిఐకి ఇచ్చాం, సిబిఐ చేయడం లేదని చెబుతున్నారు. సిబిఐ ఎందుకు చేయడం లేదో మీరేమి చూస్తున్నారు? భైంసాకి సంబంధించి మేము సిబిఐకి ఆర్డర్ వేశాము వారింక టేకప్ చేయలేదన్నారు. ఈ సమాధానమేమిటి? ఎందుకు టేకప్ చేయదు? ఇష్యూ సీరియస్‌గా ఉన్న తరువాత, భైంసా ఘటన అనేది రాష్ట్రం అంతా కుదిపేసిన తరువాత దాని మీద ఎందుకు ఇంత వరకు పట్టించుకోలేదని మంత్రి గారిని తమరి ద్వారా ప్రశ్నిస్తున్నాను.

నిన్న సంతోష్‌నగర్‌లో జరిగిన సంఘటన చాలా దారుణంగా బాధాకరంగా ఉన్నటువంటిది. హెడ్‌కానిస్టేబుల్ రామరాజుని వాళ్ల కుటుంబాన్ని అపోలో హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించాం. వాస్తవం చెప్పాలంటే నాలుగున్నర గంటలపాటు శస్త్ర చికిత్స జరిగిన తరువాత ఆయన కోలుకుంటున్నాడు. పరిస్థితేమంటే ఆయనకు ఆయుధాలు లేవు, జాఫర్ అనే కానిస్టేబుల్‌ని కూడా ఆయనకు ట్రీట్‌మెంట్ ఇచ్చిన తరువాత వెళ్లి పరామర్శించి వచ్చాం. ఈ రకమైన సంఘటనలు జరుగుతూ ఉంటే మాదేమీ ఫెయిల్యూర్ లేదు మేము చాలా బ్రహ్మాండంగా శాంతి భద్రతలు జరుపుతున్నాం, మాకంతా అన్నీ విధాల హంగులున్నాయని మనం, మనం గొప్పలు చెప్పుకుంటే కాదు. ఇప్పటికైనా దీనికి సంబంధించిన విషయంలో సీరియస్‌గా.... ఉగ్రవాదులను, టెర్రరిస్టులను అణచి వేయడంలో మీరు విఫలం అవుతున్న పరిస్థితి ఉంది. ATS అనే ఉగ్రవాద, తీవ్రవాద నిరోధక ఏజెన్సీ కొరకు కేంద్రం ఆలోచిస్తున్నది. ఇక్కడ ఉన్న మీ విభాగాలు కూడా సీరియస్‌గా పని చేయకపోతే మాత్రం, ఈ ప్రభుత్వం విఫలమవుతున్నదని ప్రజల్లో చర్చ ఉన్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ కావడం లేదనే ఆవేదన ఉంది. అందువలన సీరియస్‌గా దానిపైన కూడా మీరు సమాధానాలు చెప్పాలి కానీ ఆరోపణలు, ప్రత్యారోపణలు, గతంలో ఇంటలిజెన్స్ వైఫల్యం జరుగలేదా? పోలీసుల దాడులు జరుగలేదా, లేకపోతే కాల్పుల్లో చనిపోలేదా అంటే ఎలాగ? మతపరమైన ఘర్షణలను అరికట్టడానికి శాంతి భద్రతలను ఈ రాష్ట్రంలో పటిష్టవంతం చేయడానికి సీరియస్ ఎఫర్ట్ చేయాలి. ఐపిఎస్ అధికారులను ఇష్టమొచ్చినట్లు బదిలీలు చేస్తుంటే మానసికంగా వేదనకు గురవుతారు. చాలా మంది చెబుతున్నారు, ఏమి లాభముండి అధికారంలో ఎవరుంటే మేము వారికి వత్తాసు పలకాలి, వారు చెప్పినట్లు వినాలి, వినకపోతే బదిలీ చేస్తారు. వాస్తవాల మీద, ప్రజల

మాన ప్రాణాలు కాపాడే వైపు, శాంతి భద్రతలు కాపాడే వైపు మేము ప్రయత్నిస్తే మాకు బదిలీలు తప్పవని ఆవేదన పడుతున్న విషయాన్ని చాలా మంది ఐపిఎస్ అధికారులు మాతో చెబుతున్నారు. అందువలన ఎవరు అధికారంలో ఉన్నా లా అండ్ ఆర్డర్‌ను ఒక స్వతంత్ర ప్రతిపత్తిగా మెయిన్‌టెయిన్ చేసేలా వాళ్లకు చట్టాల పరిధిలో పనిచేసేలా అవకాశం ఉంటే తప్ప సాధ్యం కాదని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతూ సరియైన పద్ధతుల్లో ప్రభుత్వం స్పందించి అరికట్టడానికి ప్రయత్నించకపోతే ప్రజలు ఈ ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కోల్పోతారని తమరి ద్వారా మంత్రి గారికి తెలియచేస్తున్నాను.

ఉ.10.20

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Speaker Sir, before I start, I would like to submit my apology because I would be speaking deviating a little from the real issue. The reason is that all the political parties and leader have spoken about so many things which need to be clarified. The reason to say 'I am forced to say so many things' is firstly because I have just heard from one of my colleagues speaking about terrorism which has been faced in this country.

It is very surprising Sir. The womb which has given birth to terrorism in India is talking about terrorism. It is very sad. Why I use the word 'womb' is that the terrorism was given birth in this country on the day of 6th December, 1992 when Babri Masjid structure was demolished. I would like to remind this House. The then Hon'ble Prime Minister late Sri P.V. Narasimha Rao while speaking in the Parliament said that the people responsible for demolition of the disputed structure are the ★★elements. Sir, what is the definition of 'anti-national elements? Those anti-national elements are today talking about the terrorism of this country. People lost their lives. Muslims lost their Mosque. After that, the people who came out to agitate were targeted by bullets on their foreheads.

(INTERRUPTIONS)

I have not mentioned any name. I am telling very frankly. People who came out in protest against demolition of Babri Masjid were targeted by bullets on their foreheads and chests. Not only that, they were booked under TADA. Now, when this country is facing terrorism, the Hon'ble Member says that the Muslims are responsible for it.

(INTERRUPTIONS)

They have destroyed the secular fabric of this country. Now, when so many people are in distress they are coming out and saying that the Muslims are responsible. How are the Muslims responsible?

(INTERRUPTIONS)

The so-called terrorism entered into India only after demolition of the Babri Mosque. The youth who are losing the track of Democracy and choosing another path going in some other direction should be brought and dealt with under law. That is right. At the same time, I would like to say that those anti national elements are not different from those guys who have de-stabilized this country by terrorist activities.

I want to come on record and say that those people causing destruction to this country and outraging this country are not representing us. Islam is against terrorism. Muslims are against terrorism. Again and again they are using Islamic terrorism. Why they say 'Islamic terrorism' Sir. Those are the terrorists who had demolished the Babri Mosque structure. Those are the terrorists who have burnt Mumbai. Those are the

terrorists who have burnt Gujarat. Those are the terrorists who had really burnt people alive in Gujarat.

Yesterday I heard that an ISI Agent was there. I have the statement of Commissioner of Police. Why does he say that? The only thing he says is that he is Vikar Ahmed Ali Khan. He was in possession of Jihadi literature. He is holding Jihadi literature. Is holding a Jihadi literature a crime? Is he involved in a crime? No. He is not involved.

(INTERRUPTIONS)

They say that three Constables were to capture. This is again wrong. This is again a wrong story. All the political leaders have condemned the attack on police. I too have condemned the attack. At the same time, I would like to say, Vikar Ahmed Ali Khan - whoever he is and whatever he is. We all have condemned. But after that, one political party took out an agitation raising slogans against Islamic terrorism. Not only that, they were in groups and burnt one Green Flag which is a religious Flag of Muslims. What case has been booked? They have given a new twist to that. Terrorists do not belong to any religion. Don't give name of Islamic terrorism.

Now, Hon'ble Leader of Opposition was speaking about Vatoli incident. Vatoli incident took place. Government acted upon it. Yes, I also agree. What he said? Two people have died in police firing - Mohd.Kareem and Qayum. Post-mortem report has not been received. The parents of the deceased say that they have died because of police firing. The Police say that they died not because of police firing but because of stabbing. Then, why FIR has not been booked? Why arrests have not taken place? The Government simply says that it was not a police firing.

They talk about Mecca Masjid blasting. The Hon'ble Member was saying that the police officials were transferred. Why they were transferred? The Learned Member is misleading this House. When the blast took place in Mecca Masjid blasting, the people who died were the Muslims in the Mosque. After that, the people who came out died because of police firing. 14 Muslim youth died because of police firing. 14 died in the Mosque because of blasting. 28 people died. The Hon'ble Chief Minister reacted that the police instead of protecting that area have resorted to firing against innocent people. In Mumbai such a big incident happened. Many people came out in protest. Did the Police open fire? No. Why the police opened fire in Mecca Masjid?. Now, the Leader of Opposition says that people died. I would like to ask the conscience of all the Telugu Desam Legislators sitting here. When Gujarat incident took place, more than 6,000 people were burnt alive. Why were you then supporting the then Indian Government? I would like to know the answer.

(INTERRUPTIONS)

When Telugu Desam Party was in power, he had given orders for encounter and two innocent people were killed. Why was he supporting the Indian Government when Gujarat was burnt alive? He says that they are the champions of Minorities. I want to come on record and say. Muslims are not terrorists, nor Muslims represent any terrorist groups?. The picture is very clear. The womb which gave birth to terrorism are those who have demolished the Babri Mosque structure. Those are the people who are now supporting Prajna Singh Sadhivi. Those are the people who supply RDX. This political party - ★★is supporting ★★ Terrorist Organization. They have come forward for support of Prajna Singh Sadhivi, the ★★ Terrorist.

The people are now talking about Islamic terrorism. It is just for political game. They are dividing the secularism of this country. I would like to make it clear. Muslims are part of this country. We are for this country. We love this country. We have given to

this country Taj Mahal. We have given to this country Charminar. We have given to this country Quli Qutub Shah Tombs. We love this country.

(INTERRUPTIONS)

(At that juncture, the Members belonging to TDP, CPI and CPM trooped into the Well of the House protesting against the speech of Sri Akbaruddin Owaisi)

MR. SPEAKER: Mr. Owaisi, you have completed now. You have made out your point.

SRI NOMULA NARASIMHAIAH: Point of clarification Sir.

MR. SPEAKER: Now Harish Rao.

(INTERRUPTIONS)

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.20 AM)

( The House re-assembled at 11.08 a.m.)

Hon'ble Speaker in the Chair

MR. SPEAKER: The rest of the questions are deemed to have been answered. (అనుబంధము -1) All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House. The Committee Report included in the Agenda is deemed to have been placed on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

A copy in each of the Andhra Pradesh Gazette Notification Nos. 70 & 71, dated 30th September, 2008 and No. 76 dated 21st November 2008 issued by General Administrations (Elections. A) Department regarding amendments to Commission's Notification dated 31st May, 2007 of the Delimitation of Parliamentary and Assembly Constituencies in the State, as required under Sections 10 (3) of the Delimitation Act, 2002.

## కమిటీ నివేదిక సమర్పణ

A copy of the Interim Report of the Joint House Committee to examine the Educational and Cultural needs of Telugu people residing in other States.

## ప్రకటన

## బిల్స్‌కు ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి

MR SPEAKER: (1) I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting today and the amendments to the Bills will be received upto 1200 Noon:

(1) The Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 (L.A. Bill No. 34 of 2008).

(2) The Andhra Pradesh Education (Amendment) Bill, 2008 (L.A. Bill No. 35 of 2008).

MR SPEAKER (2) I am also to announce to the House that Sri K. Mohan Rao has resigned to his seat in the Assembly on 04.12.2008.

The resignation of Sri K. Mohan Rao is accepted by me under Rule 186 (2) of the Assembly Rules.

MR SPEAKER: The Short Notice Questions are postponed.

హౌస్ అడ్జర్న్ అయిన తర్వాత, కొందరు ఫ్లోర్ లీడర్స్ స్పీకర్ ఛాంబర్‌లోకి వచ్చి నన్ను కలిసి కొన్ని ఆవేదనలు, అభ్యంతరాలను వ్యక్తం చేశారు. గౌరవ సభ్యుడు శ్రీ ఒవైసీ మాట్లాడిన విషయముపై, మీరు లేవనెత్తిన అబ్జెక్షన్స్ గాని, అది అంత కూడా I have instructed the assembly staff to bring the records.

ఉ.11.20

The Second issue, the behaviour of some of the members during the course of that Pandemonium time when the House was in disorder, there seems like a scuffle between some of the Members. That bevaviour also is to be regretted and such incidents do not go well with Parliament behaviour. The Third aspect is ఈ అంశం చర్చకు వచ్చిన మొదటి పదిహేను నిమిషాల్లోనే నేను చెప్పడం జరిగింది. I told the Members kindly be restrained and limit yourself to the main question, but, it was converted into a debate. Various parties have expressed their views and objections. The Government have expressed their opinion. My only appeal to this House is, today the House has to stand united in its fight against what we call it as 'Terrorist Activities'. At the same time, while we stand united, it does not mean that you are not allowed to express your objections, it does not mean you cannot express whatever suggestions/ objections you have. You are definitely fee to do that. My only concern was that, we tell outside world that we are united in this particular fight .అంతేతప్ప, during the course of business ఏ ఒక్క గౌరవ సభ్యుడైనా ఇంకొక గౌరవ సభ్యుడిని గాని, వారి పార్టీకి వ్యతిరేకంగా గాని ఏదైనా అభ్యంతకర మాటలు మాట్లాడితే, ఇప్పుడే నేను చెప్పినట్లుగా, I will go through the entire record and like I said, which is not in established Parliamentary procedure, all that would be deleted. The question came why not given enough time. These are the aspects which coming regularly. I can assure the House, to the best extent, I have tried to accommodate all the Members, even if it means that we are stretching beyond certain Rules & Regulations also.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈరోజు శాసనసభలో జరిగినటువంటి చర్చకు సంబంధించి గాని, దాని తర్వాత వచ్చినటువంటి ఎమోషన్స్, కమోషన్స్, యాక్టివిటీస్ విషయంలో సి.పి.ఎం. పార్టీగా నేను చాలా విచారం వెలిబుచ్చుతున్నాను. సంఘటనకు సంబంధించి గాని ఇతర ఏ విషయాలు ఉన్నా, నేను ఎప్పుడు ఆశించినా, ఛైర్ నుండి సభ సక్రమంగా రెగ్యులేట్ చేయబడుతుందనే అపారమైన నమ్మకంతో ఉంటాము. సార్, ఇక్కడ జరిగింది ఏమిటి? అసలు ప్రధానమైన క్వశ్చన్ మొట్ట మొదటి క్వశ్చన్‌గా రావడం, ఆ విధంగా వచ్చినపుడు రాష్ట్రంలోగాని, హైదరాబాద్‌లో గాని, ఇతర పట్టణాల్లో గాని అల్లాడుతున్న ప్రజలకు సంబంధించి ప్రభుత్వం వైపు నుండి ఉన్న అలసత్వంగాని , నిర్లక్ష్యం గాని, లేకపోతే వాళ్ల చేస్తున్న చర్యలను అరికట్టడానికి తీసుకోవసిన చర్యల గురించి మేము సూచనలు చేస్తున్నాము. చేశాము. కాని ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్నది ఒక్కటే, హిందూ మతాన్ని అడ్డు పెట్టుకుని చేసే రాజకీయాల్ని, ముస్లిం మతం అడ్డు పెట్టు కుని చేసే రాజకీయాల్నే మేము ముందు నుండి వ్యతిరేకిస్తున్నాము. ఎందుకని ? మతసామరస్యం కాపాడబడాలి. ఇది మతప్రసక్తి లేని లౌకిక రాజ్యం. దీంట్లో ఎవరు ఏ రకంగా ప్రయత్నం చేసినా, అంతకంటే దుర్మార్గమైన ప్రసక్తి ఇంకొకటి లేదు. సార్, బైబిల్ ఏమైనా చెప్పిందా ఇటువంటి ఘర్షణలు జరపాలని, కొట్లాటలు జరగాలని. ఖురానా చెప్పిందా సార్? గీతోపదేశంలో ఉన్నదా సార్ ఇది? హిందూధర్మ మతంలో ఎక్కడైనా ఉందా? ఎక్కడా లేదు. మరి ఎందుకు జరుగుతున్నది? ఎవరి అవసరం కోసం ఇది జరుగుతున్నది? ఎవరి

దుర్మార్గం వల్ల జరుగుతున్నది? ఎవరి ఓట్ల రాజకీయం వల్ల జరుగుతున్నది ఇది? ఆ వైపు ఆలోచించవలసిన అవసరం ఉంది సార్. నేను అనేది ఒక్కటే – అటు బిజెపి మాట్లాడినా, ఇటు ఎం.ఐ.ఎం. మాట్లాడినా, వాళ్ల అభిప్రాయం వాళ్లు చెప్పుకుంటున్నారు, చెప్పుకోనీయండి. వద్దనడం లేదు. మీకు తెలుసు, నందిగ్రామ్ ఇష్యూ అవసరం లేకపోయినా దాన్ని పెద్దగా కొంత మంది అవసరం కోసం వాడుకున్నారు. దానికి మేము చెప్పవలసిన సమాధానం చెప్పాం. ఈరోజు ఏమిటి సార్? బాబ్రీ మసీదు కూల్చివేతను దేశంలో గాని, ప్రపంచలోగాని ఎవరైనా హర్షించారా? ప్రతి వాళ్లు వ్యతిరేకించారు. మరి ఆనాడు ఉన్న ప్రభుత్వం ఎవరిది సార్? ఆరోజున మహా మేధావి పి.వి. నరసింహరావు ప్రధానమంత్రిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రముఖ నాయకులు ప్రధానిగా ఉండి, సిపిఎం పార్టీ అక్షరాల నిజం చెప్పింది, జ్యోతిబసు చెప్పారు, మీ సుప్రీంకోర్టు నుండి వచ్చిన మొత్తం అబ్జర్వర్స్ అక్కడ ఉన్నా సరే, మీరు చేస్తున్న చర్యల వల్ల , పి.వి. నరసింహారావు చేస్తున్న చర్యల వల్ల మాత్రమే అది కూలిపోబోతున్నదని 24 గంటల ముందు చెప్పాడు. Records are there. అంత జరిగినా, దాన్ని కూల్చివేస్తే, వారేమో కళ్లప్పగించి చూస్తూ ఉంటే, ఈ రోజు ఎక్కడ ఉన్నారు సార్ ఈ మాటలన్నీ చెప్పే వాళ్లు ? ఎవరి కోసం పని చేస్తున్నారు అధ్యక్షా, ఈమాటలన్నీ చెప్పేవాళ్లు. ఇస్లామిక్ మతాన్ని నమ్మిన వాళ్లు , దాంతో శాంతి కాముకులుగా ఉండవలసిన వాళ్లు కోసేస్తున్న పరిస్థితి ఉంది. హిందూ మతానికి సంబంధించి చేస్తున్నది ఏమిటి సార్ ? నిన్ననే మనం అనుకున్నాము -- కర్కరే చేసినటువంటి అన్ని ప్రయత్నాల్ని వ్యతిరేకించిన పెద్దలు ఉన్నారు. అందుకని ఈ తరుణంలో ఎక్కడ నుండి అయినా సరే, ఏ హిందూ మతం కాని, ఏ ఇస్లాం మతం కాని , ఏ క్రిస్టియన్ మతం గాని, ఏ సిక్కు మతం గాని ఒకరిని ఒకరు పొడుచుకుని చంపుకోవాలని చెప్పదు. కాని ఆ రకమైన ప్రయత్నం జరుగుతుంటే, ఆ రకమైనటువంటి వాదం వస్తుంటే, దాని చాటు నుండి ఓట్లు వేయించుకోవాలి, దాని చాటు నుండి లాభ పడాలని చెప్పి మతోన్మాదాన్ని పెంచి, పెద్ద చేసే విధంగా ప్రభుత్వ చర్యలుంటే, వాటిని విశ్లేషించి, ఒకటి ఒకటిగా చెప్తుతూ ఉంటే, వినకపోతే ఏమనాలి సార్ దాన్ని? పైగా, మేము అప్పుడు చెప్పాం, ఇప్పుడూ చెపుతున్నాము సార్, ఈ రకంగా గాజు కొంపలో కూర్చొని ఇతరుల మీదకు రాళ్లు వేస్తే, ఎవరికి నష్టం? బాబ్రీ మసీదు కూల్చివేతకు కారణమైన ★★ప్రభుత్వానికే వత్తాసు పలుకుతూ ఈ మాటలు మాట్లాడితే ప్రజలు క్షమించరు. అందుకే చెపుతున్నాము, మత సామరస్యం కాపాడబడాలి. లౌకిక శక్తులకు సంబంధించి అన్ని రకాలుగా ఆలోచనలు చేయవలసిన అవసరం ఉంది. అది వదిలేసి, మమ్మల్ని మాత్రమే రెడ్‌లైట్ చేసి, ఇంకొకర్ని చేయకుండా ఉంటే, ఈసభకు సంబంధించిన అంశాల్ని తగిన విధంగా నడిపించవలసిన బాధ్యత ఉంది. ఈ రాష్ట్ర రక్షణ, ఈ దేశ రక్షణ ప్రత్యేకంగా హైదరాబాద్ రక్షణ సార్, హైదరాబాద్‌కు ప్రమాదం పొంచి ఉంది సార్. నిన్న మిత్రుడు చెపుతున్నాడు, ఇస్లామిక్ మతానికి సంబంధించి ఒక పచ్చ జండా తగలబెట్టినారని. ఇది కిరాతకం. ఆ రకంగా జరగకూడదు. కాని ఐ.ఎస్.ఐ. ఉగ్రవాదులకు **shelter** ఇచ్చే ప్రాంతంలో కూడా మనం ఖచ్చితంగా అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉంది. అప్రమత్తంగా ఉండి, దేశానికి సంబంధించి , మనకు సంబంధించి అశాంతి తీసుకుని వస్తున్న శక్తుల్ని అణచివేయవలసిన అవసరం ఉంది. గోకుల్ ఛాట్, లుంబినిపార్కు, మక్కా మసీదు సంఘటనల్లో చనిపోయిన వారిలో ఎంత మంది ముస్లింలు ఉన్నారు సార్? వీళ్లందర్నీ కాపాడవలసిన బాధ్యత ముస్లింలకు, హిందువులకు, అన్ని పార్టీలకు లేదా? వీళ్లందర్నీ కాపాడవలసింది ప్రభుత్వం కా దా! ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. మా హోమ్ మినిస్టర్‌గారు మాత్రం అన్ని విభాగాలు చాలా జోరుగా పనిచేస్తున్నాయి, 100 కి.మీ. స్పీడుతో పోతున్నాయి, వాటికి బ్రేక్స్ లేవన్నట్లుగా అంటున్నారు, కాని మేము ఈ విషయాలు అడుగుతుంటే, అనవసరంగా టేబుళ్లు, బెంచీల మీదకు దూకే ప్రమాదం వస్తుంటే, దయచేసి మీరు అర్థం చేసుకోండి, తెలుగుదేశం పార్టీ వైపు నుండి గాని, ఎం.ఐ.ఎం.వైపు నుండి గాని, ఆవేశాకావేశాలు అవసరం లేదు, ఇది మన మధ్య ఉన్నటువంటి సమస్య కాదు, ఇది ఈ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న సమస్య. ఇల్లు

కాలుతుంటే పేలాలు ఏరుకునే బాపతు గాళ్లు కొంత మంది ఉన్నారు, ఓట్ల కోసం చూస్తున్నటువంటి బాపతుగాళ్లు ఉన్నారు, వీళ్లను కనిపెట్టి ఉండాలని, ఆ రకమైన ప్రయత్నంతో ఉండాలని చెప్పి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో జరిగిన సన్నివేశానికి సంబంధించి ఆవేదనకరంగా, బాధాకరంగా ఉంది, తీవ్రవాద చర్యల్ని ఖండించవలసిన లేదా పునరావృతం కాకుండా చూడవలసిన, టెర్రరిస్టుల చర్యలకు సంబంధించి అదుపు చేయవలసిన ప్రశ్న ఇది. దానికి సంబంధించి చర్చ జరుగుతున్న సమయంలో సభ పక్కదారి పట్టింది. అసలు ఈ పన్నెడవ శాసనసభ మొత్తం డీవియేషన్‌లో పోతున్న సమయంలో అనేక సందర్భాల్లో మేము ఆవేదన వ్యక్తం చేశాము.

ఉ. 11 . 30

ఈ రోజు కూడా పునరావృతం అయిన నేపథ్యం మనం చూస్తున్నాము . మనకు రాజ్యాంగం ప్రసాదించిన లౌకిక వ్యవస్థలో మతంపేరుతో మారణహోమం జరుగుతున్న పరిస్థితి మనం చూస్తున్నాము . ముస్లింలలో మతోన్మాదులు ఉండవచ్చు, హిందువులలో కూడా మతోన్మాదులు వుండవచ్చు . అనేకకులాలు మన వ్యవస్థలో ఉండవచ్చు . అనేకకులాలకు, మతాలకు నిలయంగా, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న మన భారతదేశంలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటే, దీనిని ఏ విధంగా అరికట్టాలనేవిధంగా మన ఆలోచన ఉండాలి . ఎవరిమతం వారికి ఆరాధ్యంగా ఉంటే ఉంటుంది . ఇంకొక మతంపై ఉన్మాదం చేసే విషయంలో వ్యతిరేకంగా వామపక్షాలు మొదటినుండి కూడా ఉద్యమం చేస్తున్నాయి . ఈ రోజు జరిగిన సంఘటన సబ్జక్టు డీవియేషన్‌కు పోతున్న సందర్భంలో కూడా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బిజెపికి సంబంధించి వాళ్ల వ్యవహారం ఏమిటి, వాళ్ల పరిస్థితి ఏమిటి వాళ్ల పార్టీ ఏమిటి అనేది ఈ ప్రశ్న సందర్భంగా మాట్లాడాల్సిన అంశమని నేను భావించడంలేదు . గతంలో టిడిపి చర్యలకు సంబంధించి ప్రస్తావనలు ఈ సందర్భంగా రావలసిన అవసరం ఉందని కూడా మేము భావించడంలేదు . ఇలాంటివాటి మూలంగా ఈ సభలో అనవసరమైన గందరగోళం జరగడానికి, సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు చేసుకోవడం, అనవసరమైన వాదోపవాదాలు చేసుకోడానికి అవసరమైన చర్చ జరిగింది . దానికి మీరు చూచి, ఏమన్నా ఉంటే డిలీట్ చేస్తామని చెప్పారు . మనమంతా ఇప్పుడున్న పళంగా కలిసి ఈ టెర్రరిజానికి సంబంధించిన చర్యలు గానీ మతం పేరుతో ఉన్మాదచర్యలు గానీ హిందూ మతమా, లేక ముస్లిం మతమా అని కాకుండా పచ్చజెండా తగులబెట్టారు అంటే మేము దానిని సీరియస్‌గా ఖండిస్తాము . మత ఛాందస వాదాన్ని ఖండిస్తున్నాము . ఎప్పుడూ కూడా ఖండిస్తాము . మతం పేరుతో రాజ కీయం చేసుకుని, వోట్లు వేసుకుని చేసుకున్నాము అంటే నాలుగురోజులు పబ్బం గడవవచ్చు . కానీ, మనదేశంలో సెక్యులర్ వ్యవస్థ బలమైన పునాదిగా వుంది . దీనిని ఎవరన్నా కదిలించడానికి ప్రయత్నం చేస్తే వాళ్లే కూలిపోతారు తప్ప ఇంకొకటి కాదు . బాబ్రీ మసీదు 1992 లో కూలిపోతే ఇక్కడ దానికి సంబంధించి ప్రస్థావన ఏమిటి ? ఆ రోజు గవర్నమెంట్‌లో ఎవరున్నారు, ఎవరు చేశారు వంటివి ఇక్కడ పునరావృతం చేసుకోవలసిన అవసరం లేదు . దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను . ఆ రకంగా చర్చ జరగడం వల్ల, మనలను ప్రజలు ఏమనుకుంటారు, ఇక్కడ సభ్యులుగా గౌరవప్రదమైన స్థానంలో ఉండి ఈ రోజు ప్రజలు ఏవగించుకునే విధంగా మన వ్యవహారాలు ఉండడం అనేది బాధ కలిగిస్తున్న

సంఘటనగా బాధను వ్యక్తంచేస్తున్నాను . ఇలాంటి సంఘటన జరగడానికి కారకులు కూడా ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది . భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూసుకోవాలి . మతంపేరుతో వోటు రాజకీయాలు చేసేవారికి ప్రజలు సరైన గుణపాఠ చెబుతారు . వాస్తవంగా మన రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు , చట్టాల పరిధిలో మన కార్యక్రమాలు సజావుగా జరగాల్సిన అవసరం ఉంది . ఆ విధంగా తమరు సభను నడపడానికి పటిష్టవంతమైన రీతిలో వ్యవహరించాలని తమరిని ప్రత్యేకించి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ టి . హరీష్ రావు ( సిద్ధిపేట): అధ్యక్షా, ఈరోజు అత్యంత ముఖ్యమైన సమస్యపైన మాట్లాడే సందర్భంలో సభలో ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమైనది, దీనిని మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాము . ఈ రోజు ప్రభుత్వం కూడా వారి వైఖరి మార్చుకోవలసిన అవసరం ఉంది . అత్యంత ముఖ్యమైన విషయం, సంఘటన జరుగుతున్న దానిపై ప్రతిపక్ష సభ్యులను అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, సమాధానం చెప్పవలసిన ప్రభుత్వం ప్రతిపక్షాలు ఒకటంటే నేను రెండంటాను అనేవిధంగా , రెచ్చగొట్టేవిధంగా, ఆవేశ కావేశాలు ప్రతిబింబించేవిధంగా చేయడం చాలా దురదృష్టకరం . ముఖ్యంగా ఈ రోజు ప్రజలంతా భయంతో వణికిపోతున్నారు . వరుస సంఘటనలు దేశంలో జరిగి, ప్రజలంతా ఎంతో ఆందోళనతో ఉన్న సమయంలో సభ్యులందరూ, ఒక తాటిపైన ఉండి ప్రజలకు నమ్మకం కలిగించి టెర్రరిజాన్ని అణచివేయాల్సిన ఈ సమయంలో రాజకీయాల కోసం , వోట్ల కోసం మనమే ఇక్కడ డివైడ్ అయితే ప్రజలు మన గురించి ఏ విధంగా ఆలోచిస్తారు ? ప్రజలు ముంబయి సంఘటన గానీ అక్కడ జరిగిన సంఘటనలపై అన్ని రాజకీయపార్టీలను అసహ్యించుకునే పరిస్థితి ఉంది . ఈ క్రమంలో మనమంతా ఒక్కతాటిపైన ఉండాలి . టెర్రిస్టులంటే హిందువులు ముస్లిములు కాదు . వ్యక్తుల గురించి కులాల గురించి కాదు . ముస్లింలు కావచ్చు, హిందువులు కావచ్చు, క్రిస్టియన్లు కావచ్చు ఏ ఇజం అయినా, మనమందరం ఖండించాల్సింది టెర్రరిజం, మనం కాపాడవలసినది హ్యూమనిజం . అది మర్చిపోయి , వోటుబ్యాంకు రాజకీయాలకోసం, ఆవేశ కావేశాలను ఈ విధంగా రెచ్చగొట్టడం మంచిది కాదు . ప్రభుత్వం కూడా ఒక అత్యంత ముఖ్యమైన విషయం వచ్చినపుడు అన్నిపార్టీలను కలుపుకుని పోవాలి . వారు ఇచ్చే సూచనలను గమనించి తగు చర్యలు తీసుకోవాలని గానీ మీరేమిచేశారు అనేవిధంగా రెచ్చగొట్టి ఒకటికి రెండు మాటలు మాట్లాడడం సరైనది కాదు . ప్రభుత్వం ఆలోచించాల్సినది పోలీసువ్యవస్థ ఎంత పటిష్టంగా పని చేస్తున్నది ? ఈ విధంగా వరుస సంఘటనలు జరుగుతున్నా కూడా మనం ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నాము ? పరిపాలనా పరంగా ఏమన్నా ఇబ్బందులు ఉంటే వాటిని సరిచేసుకోవాలి . పోలీసు డిపార్ట్‌మెంట్‌లో విపరీతంగా గ్రూపులు తయారయినాయి . రకరకాల పోలీసు అధికారులు, కులాలపేరుతో, నాన్ క్యాడర్, క్యాడర్ ఐపిఎస్ అధికారుల పేరుమీద విడిపోయారు . ఎపి క్యాడర్, బయట రాష్ట్రాల నుండి వచ్చిన క్యాడర్లుగా విడిపోయి, గ్రూపులను పెంచుకుని వాళ్ల మనుషులను పెట్టుకునే విధంగా జరుగుతుంది . దీనిలో భాగంగా ఆక్టోపస్ సరిగా పనిచేయలేకపోతుంది . పోలీసువ్యవస్థ ఎవరు చేయాల్సిన పని వారు చేయకుండా నిఘా విభాగం టెర్రరిస్టుల మీదనో లేక యాంటి టెర్రరిజం మీద చేయాల్సిన పని నిఘా విభాగం ఇతర రాజకీయపార్టీల కదలికలు, ప్రతిపక్ష పార్టీల మీద కదలికల మీద ఉన్న శ్రద్ధ ఆసక్తి, యాంటి టెర్రరిజం మీద లేదు . వీళ్లకు టెలిఫోన్ ట్యాపింగ్ చేయడంలో ఉన్న ఆసక్తి, టెర్రరిస్ట్‌ల కదలకలపైన నిఘాపెట్టడంలో లేదు. ప్రత్యేక నిఘా విభాగం పూర్తిగా విఫలం అవుతున్నది . ఇవన్నీ ప్రభుత్వం ఆలోచన చేయాలి . ప్రభుత్వం పోస్టింగ్ విషయంలో ఆక్టోపస్ కావచ్చు, యాంటి టెర్రరిస్ట్‌లకు

సంబంధించి వివిధ విభాగాలలో ఎటువంటి అధికారులను, ఎవరిని తీసుకుంటున్నారనే విషయం పరిశీలించాలి . నిజాయితి, పనితీరును ప్రాక్టికల్‌గా పరిశీలించి అటువంటి అధికారులను ఇక్కడ పెట్టాల్సిన అవసరం ఉంది . అలా కాకుండా కొద్ది మంది ఉన్నతాధికారులు వారి వర్గానికి సంబంధించి వారి మనుషులను పెట్టి ప్రతివారిని ఇక్కడ హైదరాబాద్‌లో ఉంచే ప్రయత్నం చేయడం జరుగుతున్నది . హైదరాబాద్ నుండి ట్రాన్స్‌ఫర్ చేయకుండా వారిని ఆక్టోపస్, నిఘా విభాగాలలో పోస్టింగ్ ఇవ్వడం వలన సరైన అధికారులు లేకపోవడం వల్లనే నిఘా విభాగం విఫలం అవుతున్నది . ఈ విషయం ప్రభుత్వం గమనించాలి . ఇంతేకాకుండా ఒక్కొక్క అధికారి 20, 30, 40 సంవత్సరాల నుండి అదే పోస్టింగులో పనిచేస్తున్నారు . అతని పనితీరు ఏ విధంగా ఉంది, సరిగా పని చేస్తున్నారా లేదా అనేది గమనించకుండా, వర్గాలుగా డివైడ్ ఐపోయి, ఉండడం వలననే ఈ పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయి . ఈ విషయం ప్రభుత్వం పరిశీలించాలి . మేము గతంలో హోం మనిస్టరు జానారెడ్డిగారి దృష్టికి కూడా తీసుకునిపోయాము . ఆక్టోపస్ విషయంలో, ఇది కొత్తగా ఏర్పడింది, ఇందులో సిక్స్‌పాయింట్స్ ఫార్ములా అమలుచేస్తారా ? ఏవిధంగా నియామకాలు చేస్తారు ? ముఖ్యంగా తెలంగాణాకు చెందిన ఇనస్పెక్టర్లు , సబ్ ఇనస్పెక్టర్లు చాలామంది వారు మాకు నిజాయితీ, కమిట్‌మెంట్ ఉన్నా మాకు అవకాశాలు రావడంలేదని ఇంతమందిని ఇస్తే, ఇంతమందిని తీసుకుపోయారని వారి దృష్టికి తెచ్చాము . ఎందుకు ఇది చెప్పవలసి వస్తుంది అంటే మీ కంట్రోల్ దీనిపై సరిగా లేకుండా పోయింది . ఎవరికి ఇస్తున్నారు, ఎట్లా ఇస్తున్నారు, పద్ధతి ఏమిటి ఆఫీసర్స్ కమిట్‌మెంట్ చూడకుండా పూర్తిగా రాజకీయం ఐపోయింది . స్వయంగా అధికారపార్టీకి చెందిన మంత్రి లేక ఒక శాసనసభ్యుడు ఒక సందర్భంలో మాట్లాడుతూ అన్నారు, డిజిపిగారి దగ్గరకు పోయి, మాకు డిఎస్‌పి పోస్టింగ్, సి ఐ పోస్టింగ్ కావాలని అడిగితే ఎందుకయ్యా కాంగ్రెస్‌పార్టీని తిరిగి అధికారంలోకి తేవడానికి నేనున్నాను కదా అంటారు . ఆ శాసనసభ్యుడు నాతో అంటుంటాడు, మా పరిస్థితి ఏమయిందంటే మేము అధికారంలో మళ్లీ వచ్చేది, మా పరిపాలన తీరు, మాపార్టీ విధానలు మేము నిర్ణయించాలి గానీ, మా డిజిపిలు మీపార్టీన అధికారంలోకి తెస్తామని మాకుచెప్పే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణంగా ఈరోజు ప్రమాణాలు పడిపోతున్నాయి . ఎవరు ఏ పని చేయాలో వారే చేయాలి గానీ పోలీసు అధికారులు వారి విధి నిర్వహణ చూసుకోకుండా, పార్టీని అధికారంలోకి తెస్తామనే పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చింది . రాజకీయాలలో దానిని తొలగించాల్సిన అవసరం ఉంది . పోలీసువ్యవస్థను పటిష్టవంతం చేసి వారు చేయాల్సిన పని వారు చేస్తే ఇలాంటి కార్యక్రమాలు రావనే విషయం మీకు తెలియజేస్తూ, ముఖ్యంగా అధికారపక్షం ప్రతివిమర్శలకు పోకుండా ఉండాలి. భారతదేశంలో ఒకవైపు యుద్ధవాతావరణం వస్తున్నది . ఇలాంటి సందర్భాలలో కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అవసరమైతే, ఒక్క తాటిమీద ఉండి మనమంతా పోరాటం చేసి ఉగ్రవాదాన్ని అణచివేయాల్సిన అవసరం ఉంది . ఈ సందర్భంగా అధికారపార్టీ సంయమనంతో వ్యవహరించాలి . ప్రతిపక్షాలు ఇచ్చే సూచనలను వారు గమనంలోకి తీసుకుని ఆచరించేవిధంగా ఉంటే బాగుంటుంది కానీ, ఈ విధంగా రెచ్చగొట్టి సభా సమయం వృధా చేయకుండా, మేమిచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకుని వ్యవహరించాలని కోరుతూ, ఈనాడు సభలో జరిగిన సరఘటనను మరొకసారి ఖండిస్తూ, సభలో అందరం కూడా సభా సంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఉంది . ఇప్పటికే రోజురోజుకు సభపట్ల ప్రజాస్వామ్యంలో, ప్రజలలో గౌరవం తగ్గుతుంది కాబట్టి, దానిని కాపాడాల్సిన బాధ్యత మనందరిమీద ఉందనేమాట మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

ఉ.11.40

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు ఈ సంఘటన జరిగిన తరువాత ప్రపంచం మొత్తం ..........

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఈ ముఖ్యమంత్రికి ఎంత ఆనందమంటే, అంత ఆనందపడుతున్నారు. జనార్ధనరెడ్డి గారు తిడితే నవ్వులు. ప్రజలు చస్తే దానికి కూడా నవ్వులు. మీకు ఏ మాత్రమూ సీరియస్‌నెస్ లేదు. రాష్ట్రం తగులబడుతూ వున్నా నవ్వులే. ఈ సమస్య చాలా దారుణమైనది. ఇంత సీరియస్ ఇష్యూ వస్తే మీరు నవ్వుతారా ? మీకు అసలు నవ్వెట్లా వస్తుందండి ? ఏమైనా అంటే మాకు నవ్వు చేతకాదని అంటారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఈ రోజు ప్రపంచం మొత్తం ఉగ్రవాదం మీద నిరసన తెలపడమే కాకుండా ముంబయ్‌లో జరిగిన ఉగ్రవాదం మీద ఒక ముఖ్యమంత్రి రాజీనామా చేయడం, ఒక మంత్రి రాజీనామా చేయడం, గవర్నమెంట్ షేక్ కావడం, కేంద్ర హోమ్ శాఖా మంత్రి రాజీనామా చేయడం, ప్రంచంచం మొత్తం చర్చనీయాంశం కావడం, మన పట్ల ప్రపంచం మొత్తం సంఘీభావం తెలియజేయడం, పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కార్నర్ చేసి తప్పు జరిగిందని ముక్త కంఠంతో ప్రపంచం మొత్తం ఖండిస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ఈ చర్చ ఇక్కడ వచ్చింది. నిన్న హైదరాబాదులో ఒక సంఘటన జరిగింది. దానిపై ప్రభుత్వం సుమొటోగా స్టేట్‌మెంట్ ఇవ్వాల్సి వుంది. అట్లాగే ఆక్టోపస్ వుంది. మేము ఆ విషయం గురించి మాట్లాడాము. మేము ఎక్కడా డీవియేట్ కాలేదు. ఈ రోజు అక్బరుద్దీన్ ఒవైసీకి అంతకోపం ఎందుకొచ్చిందో నాకైతే అర్థం కాలేదు. సపోర్ట్ చేసుకోవాలంటే ఆయన డైరక్ట్‌గా సపోర్ట్ చేసుకోవచ్చు, మాకు అభ్యంతరం లేదు. Why you are supporting them and why you are attacking them?

SRI AKBARUDDIN OWAISI: I am not supporting.

SRI NARA CHANDRABABU NAIDU: You have supported.

SRI AKBARUDDIN OWAISI: I am just trying to remind you.

SRI NARA CHANDRABABU NAIDU: I want to remind you what we have done. ఈ దేశంలో ఉగ్రవాదం వచ్చి పడిందని చెప్పారు. ఒక్క విషయాన్ని నేను కండెమ్ చేస్తున్నాను. ఉగ్రవాదానికి, మతానికీ సంబంధం లేదు. ఇస్లామ్ ఉగ్రవాదం, హిందూ ఉగ్రవాదం, క్రిస్టియన్ ఉగ్రవాదం అని లేవు. ఉగ్రవాదం యొక్క ఫిలాసఫీయే వేరు. దేశాలను, మనుషులను డీస్టెబిలైజ్ చెయ్యడం తప్ప, ఉగ్రవాదులకు ఫిలాసఫీ లేదు, రెలిజియన్ మీద నమ్మకం లేదు. ఎవరైనా కావాలని ఉగ్రవాదం పేరుతో పనిచేస్తూ, మతాన్ని అడ్డం పెట్టుకుంటే అది తప్పని నేను కండెమ్ చేస్తున్నాను.

ఆ రోజున బాబ్రీ మసీదు సంఘటన జరిగింది. అన్ని రాజకీయ పార్టీలూ కండెమ్ చేసాయి. గుజరాత్‌లో గోద్రా ఇన్‌సిడెంట్ జరిగింది. ఆ సంఘటన జరిగిన తరువాత మొట్టమొదటిసారిగా కండెమ్

చేయడమే కాదు, మోడీ రాజీనామాకు డిమాండ్ చేసింది తెలుగుదేశం పార్టీయే. ఆ విధంగా మోడీ రాజీనామా చేయాలని ఆయన ★★అని మేము స్పష్టంగా చెప్పాము.

ఆ రోజు ఆ సంఘటన జరిగిన తరువాత మేము పార్లమెంట్‌లో అపోజ్ చేసాము. అంత వరకూ స్పీకర్‌గా బాలయోగి గారు వుంటే, ఆయన యాక్సిడెంట్‌లో చనిపోతే ఆ పదవిని తిరిగి మాకే ఆఫర్ చేస్తే మేము ఆ స్పీకర్ పదవిని తీసుకోలేదు. ఆ రకంగా మేము ముందుకు పోయామని తెలియజేసుకుంటున్నాను. నేను అక్బరుద్దీన్ ఒవైసీ గారికి ఒక విషయాన్ని గుర్తు చేయాలనుకుంటున్నాను. ఆ రోజున రాజకీయం కోసం, ఓట్ల కోసం, మొట్టమొదటిసారిగా శిలాన్యాసం చేసింది ఆనాటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారే. ఆయనే ఓపెన్ చేయించారు. అది మీకు జ్ఞాపకం లేదు.

రెండో విషయం ఏమిటంటే, బాబ్రీ మసీదును బిజెపి కాని, ఆర్ఎస్ఎస్ కాని కూలగొడుతూ వుంటే దేశమంతా నిరసన వ్యక్తం చేసారు. బిబిసిలో లైవ్ చూపించారు. అప్పటి ప్రధానమంత్రి గారు లైవ్‌లో అన్నీ చూసి, బాబ్రీ మసీదును పూర్తిగా కూలగొట్టిన తరువాత బయటకు వచ్చారు తప్ప మరొకటి కాదు. అక్బరుద్దీన్ ఒవైసీ గారూ మీకవన్నీ కనిపించవు, వినిపించవు. అటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రక్కన మీరు చేరడం మీకు ఏమనిపిస్తుందో కాని, నాకైతే అర్థం కావడంలేదు. ఈ రోజు కమ్యూనిస్టు పార్టీల వారున్నారు. వారు సెక్యులరిజమ్ కోసం నిలబడ్డారు. నందిగ్రామ్ ఇన్‌సిడెంట్ జరిగితే వారి మీద దాడి చేస్తారు.

SRI AKBARUDDIN OWAISI: What about the Basheerbagh firing issue?

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ముదిగొండలో ఏడుగురిని చంపితే అప్పుడు మీకు జ్ఞాపకం రాలేదు. ఇదే హౌజ్‌లో చెన్నారెడ్డి గారు చెప్పారు. ఓల్డ్ సిటీలో 300 మందిని చంపి, మత విద్వేషాలను రెచ్చగొట్టింది ఈ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారేనని చెప్పారు. కడప నుంచి మనుషులను తీసుకొచ్చారని చెబితే మీకు అది జ్ఞాపకం లేదు. ఈ రోజు మీకు అవన్నీ జ్ఞాపకం రాలేదు. వక్ఫ్‌బోర్డు ఆస్తులన్నీ అమ్మేసారు. They have sold all the Wakf board properties. You won't mind. You are supporting them.

SRI AKBARUDDIN OWAISI: Who talked about the Wakf board properties.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వక్ఫ్‌బోర్డు భూములను గ్రాబ్ చేస్తే వీరికి కనిపించదు. భైంసాలో అతి దారుణంగా చంపేస్తే మేము చెప్పడం కాదు అక్బర్ గారూ, మీ బ్రదర్ స్వయంగా చెప్పారు. '' ఆదిలాబాదు వటోలిలో ఆరుగురు సజీవ దహనానికి గురైన సంఘటనపై సిబిఐ దర్యాప్తు జరిపించడంపై ఆయన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటికి నిప్పు అంటుకుని ఈ సంఘటన జరిగి వుండవచ్చునని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యను ఆయన ఖండించారు. '' Your brother has condemned. That is what I am saying and you are supporting him. ఆయన ఆ మాట చెబితే you are supporting.

మక్కా మసీదులో పేలుళ్లు. అయేషా అనే ఒక మైనర్ అమ్మాయిని అతి దారుణంగా మానభంగం చేసి చంపిన తరువాత మళ్లీ మానభంగం చేస్తే, ఆ తల్లితండ్రులు కాంగ్రెస్ నాయకులే చేసారని చెబితే, దానికి మీరేమీ మాట్లాడరు. వారేమి చెప్పినా పరవాలేదు, మీరు బ్లయిండ్‌గా సపోర్ట్ చేస్తారు. మతాలను రాజకీయాలకు అడ్డం పెట్టుకోవడం తప్పు. ఏ మతమైనా, మతాన్ని మతంగానే చూడాలి. మతమనేది ఒక నమ్మకం . ఆ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని రాజకీయ నాయకులు రాజకీయాలకు ఉపయోగించుకోవడం చాలా తప్పు.

ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ స్పష్టంగా చెబుతోంది, ఇంకా స్పష్టంగా ఆచరించి చూపుతోంది. ఇక్కడ ముఖ్యమంత్రి గారున్నారు, జానారెడ్డి గారున్నారు. వారు లా అండ్ ఆర్డర్‌ను మెయిన్టెయిన్ చేస్తున్నారు. నేను అడుగుతున్నాను. చిత్తూరు జిల్లాలో 5 మంది ఎస్‌పిలను 4 సంవత్సరాలలో మారుస్తారు. నిజామాబాదులో ఆరుగురుని, గుంటూరులో నలుగురుని, విశాఖ రూరల్‌లో నలుగురిని, వెస్ట్ గోడావరిలో నలుగురుని, శ్రీకాకుళంలో నలుగురిని, ఆదిలాబాదులో నలుగురిని, నెల్లూరులో ఆరుగురిని, మెదక్‌లో నలుగురిని, హైదరాబాదు సిటీలో ఈ నాలుగున్నర సంవత్సరాలలో 5 మంది పోలీసు కమీషనర్లను మారుస్తారు. మీ ఇంట్లో సర్వెంట్స్ కంటే హీనంగా చూస్తున్నారు. ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్స్‌ను 6 నెలలకు ఒకసారి, మూడు నెలలకు ఒకసారి, మీ మాట వినకపోతే మారుస్తున్నారు. ఆ స్థానంలో మీ మాట వినే ప్రమోటీస్‌ను వేస్తారు. అంటే మీ ఇంట్లో ఊడిగం చేస్తే వారు మంచి ఆఫీసర్స్, మీరు చేసేది తప్పని చెబితే వారు చెడ్డ ఆఫీసర్స్.

ఈ రోజు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగ్గా ఫెయిల్ కావడానికి బాధ్యత ఈ ప్రభుత్వానిదే. ఎప్పుడైనా సరే, నేను చాలా స్పష్టంగా చెప్పాను. హిందూయిజమ్‌ను గౌరవించాలి, ఇస్లామ్‌ను గౌరవించాలి, క్రిస్టియానిటీని గౌరవించాలి, సిక్‌లను గౌరవించాలి. వారి మనోభావాలకు ఎవరు వ్యతిరేకంగా పనిచేసినా తప్పే. అందుకనే తెలుగుదేశం పార్టీ మతసామరస్యాన్ని గురించి మాట్లాడుతున్నది.

ఉ.11.50

తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద క్రిస్టియానిటీకి సంబంధించినవి పెట్టారని ప్రతి రోజూ నిరసనలు చేస్తున్నారు. వారంతా మతాలను రెచ్చగొట్టడానికి ఆస్కారం ఇస్తున్నారు. అక్కడ శిలువలను పెట్టారంటే ముఖ్యమంత్రిగారు పట్టించుకోరు. ఎక్కడికి తీసుకుపోతున్నారు. అక్కడ హిందూఇజాన్ని బిజెపి., ఆసరాగా తీసుకొని ఆర్‌ఎస్‌ఎస్‌ని ఆసరాగా తీసుకొని వారంతా రెచ్చిపోతూ ఉంటే వీరికి ఆనందం.నిన్నా మొన్నా చేసారు. క్రిస్టియానిటిలో కూడా చిచ్చులు పెట్టారు. పాల్‌అనే వ్యక్తి ఉన్నారు. అతనికి అతని బ్రదర్‌కి విభేదాలు పెట్టి తన అల్లుడు అనీల్ కుమార్‌తో మొత్తం రాష్ట్రం అంతా ప్రచారం చేస్తున్నారు. ఎక్కడకు పోతున్నారో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. వారికి రాజకీయం కావాలి. ఓట్లు కావాలి దాని కోసం ఎటువంటి నీతిమాలిన చర్యలయినా చేయడానికి ఏ మాత్రమూ వెనుకాడడం లేదు. అదే జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్.ఎస్.ఎస్. పార్టీ సెక్రటరి విహెచ్‌పి ప్రవీణ్‌భాయ్ వచ్చారు. మత విధ్వంసాలను రెచ్చగొట్టేందుకు వస్తే, వారిని అరెస్ట్ చేయమన్నాను. అక్బరుద్దీన్ సోదరుడు అసదుద్దీన్ ఒవైసీ రెచ్చగొడితే అప్పుడు వారిని జైలులో పెట్టాము. ఆర్‌ఎస్‌ఎస్., విహెచ్‌పి, యంఐయం., ఎవరయినా, ఎప్పుడూకూడా వారిని వదిలిపెట్టలేదు. ఎవరు తప్పు చేసినా వారిని అరెస్ట్ చేసాము. ఎవరు తప్పు చేస్తే వారిని జైలులో పెట్టాము. కాబట్టి తెలుగుదేశం పార్టీ మత సామరస్యాన్ని కాపాడుతుంది. మతానికి సంబంధించి వారి వారి ఇళ్ల వరకే పెట్టుకోమనండి. వారి పూజ గదిలో పెట్టుకోమనండి. బజారులోకి రావడం కాదు.

ఎప్పుడయితే మత సామరస్యాన్ని కాపాడకుండా, మత విద్వేషాలను రెచ్చగొట్టేవారి మీద అప్రమత్తంగా లేకుంటే ఇటువంటి సమస్యలు వస్తాయి. అటువంటివి ఈ రాష్ట్రంలో వచ్చాయి. లా అండ్ ఆర్డర్ భ్రష్టు పట్టింది. దానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఎవరయితే రాజకీయం కోసం ఓట్ల కోసం వారిని ప్లీజ్ చేయడం మొదలుపెడతారో అలా కొంత మందిని కొంత మందికి దూరం చేయడం మొదలుపెడుతున్నారు. మరొకప్రక్క రాజకీయ ప్రయోజనాల కోసం అధికారులని ఇష్టం వచ్చినట్లుగా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. అందుకే ఇవన్నీ జరిగాయి. ఈ రోజు మళ్లీ హెచ్చరిస్తున్నాము. ఈ ప్రభుత్వం సమగ్రమైన పద్ధతి లేకుండా చేస్తోంది. పరిస్థితులు ఇంకా తీవ్రంగా ఉంటాయి. ఎంఐఎం.,కి మేము వ్యతిరేకం కాదు. ముస్లింలకు తెలుగుదేశం పార్టీ చేసినన్ని మంచి పనులు ఎవరూ చేయలేదు. భవిష్యత్తులో కూడా మైనారిటీలను ఆదుకుంటాము. ఎవరయితే ఇప్పుడు ఇవన్నీ చేస్తున్నారో అటువంటి కాంగ్రెస్ పార్టీని వారంతా సపోర్ట్ చేస్తే, వారి మీద తుపాకి పెట్టి కాలుస్తున్నారు. ఈ విషయం గుర్తు చేసుకోవాలి. ఈ రోజు హైదరాబాద్‌లో ప్రజలందరూ భయపడుతున్నారు. తమరి ఆధ్వర్యంలో కావాలంటే సమావేశం ఏర్పాటు చేయమనండి. మేము ముందుకు వస్తాము. మేము లా అండ్ ఆర్డర్ కోసం సమావేశానికి వస్తాము. హైదరాబాద్ ప్రజలందరికి మనం ఒక కాన్ఫిడెన్స్‌ని ఇవ్వాలి. వారి ప్రాణ, ఆస్థి నష్టానికి ఎటువంటి భయం, ముప్పు లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజకీయ నాయకులు కాపాడాలనే సంకేతాలు ఇవ్వాలి. అలా ఇవ్వడానికి ఎటువంటి రాలీలో అయినా పార్టిసిపేట్ చేయమనిగానీ, సంఘీభావ యాత్ర చేయమనిగానీ అంటే తెలుగుదేశం పార్టీ తరఫున సిద్ధంగా ఉన్నాము. రాజకీయాల కోసం బిజెపి, ఎంఐఎం., మనందరం కావాలనే ఒకరి మీద ఒకరు బురద చల్లుకునే కార్యక్రమానికి స్వస్తి చెప్పాలి. మనందరం సంఘీభావంతో మెలగాలి. మత విధ్వంసాలను సృష్టించేవారి పట్ల అప్రమత్తంగా ఉంటూ, అందరూ కలిసి ఈ దేశాన్ని, ఆదర్శంగా, కులాలకు, మతాలకు అతీతంగా మతసామరస్యాన్ని కాపాడదాము. కుల మతాలకు అతీతంగా ఈ సమాజంలో లా అండ్ ఆర్డర్‌ని కాపాడడానికి ముందుకు వస్తాము. రాజకీయాలకు అతీతంగా వారిని ముందుకు రమ్మనమనండి. అప్పుడే తప్పకుండా లా అండ్ ఆర్డర్‌ని కాపాడవచ్చునని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, I should be given an opportunity to speak as the Leader of Opposition has taken my name.

MR SPEAKER: Please sit down Akbar saab. Of course, now your name was taken, but in what context, it has been observed? Please sit down.

SRI AKBARUDDIN OWAISI: I have been accused of supporting the Congress Government.

DR NAGAM JANARDHAN REDDY : Sir, the Leader of Opposition has not said anything against him.

MR SPEAKER: You see Mr Owaisi Saab and Janardhan Reddy garu, you please be seated for a minute. Various opinions have been expressed and allegations have been made. Now, let's try to conclude on a note from which the Government would like to give. During the course of the debate, there have been exchanges. It has

been taken note of. There have been certain exchanges which are not meant to be public, but the submissions come on record. This aspect will be looked into and will be removed from the records. My humble request to the Members is, be restrained from the matters which are sensitive and let us not take any personal issue overwhelm us in this particular issue. The House has ceased of the matter and let us now find some solution to this….

SRI AKBARUDDIN OWAISI: (pointing towards Sri Nara Chandrababu Naidu) Sir, he is misleading the House.

MR SPEAKER: You would like to set the records straight?

SRI AKBARUDDIN OWAISI: Sir I have been charged with an accusation. Shall I not clarify?

MR SPEAKER: I will definitely give you an opportunity.

DR NAGAM JANARDHAN REDDY: After he speaks, we will give clarification.

MR SPEAKER: I don't need any suggestions. I am clear in my understanding. We will leave it now. We will wait for the Home Minister's reaction….

SRI AKBARUDDIN OWAISI: Sir, you have to give me the opportunity. I have been charged with a wrong accusation. Clarifying the same is very essential.

MR SPEAKER: If you feel, the Hon'ble Leader of the Opposition has made certain remarks, which you need to clarify….

SRI AKBARUDDIN OWAISI: I will…

MR SPEAKER: My only interest now is let the matter… the main issue we discuss at first. During the course, you will be given an opportunity

SRI AKBARUDDIN OWAISI: Sir, if I tell something wrong, you can cut off the mike. Yesterday also, after registering their protest and walking out, they again came back to the House.

DR NAGAM JANARDHAN REDDY: After he speaks, again the Leader of Opposition will give clarification.

MR SPEAKER: Owaisi Saab and Janardhan Reddy garu….

SRI AKBARUDDIN OWAISI: Sir, please give me an opportunity to speak.

MR SPEAKER: Owaisi saab, you will definitely be given an opportunity. I do not like to deny you an opportunity. If you feel that certain comments made by the Leader of the Opposition are not in tune with what your party is, you will be given an opportunity. You have spoken, and later they have spoken. We will take up the issue now…

SRI KADIAM SRIHARI: Sir, we have clarified our stand only after Akbar Saab has spoken.

MR SPEAKER: (addressing the Hon'ble Home Minister) Minister garu, would you like to add?

SRI AKBARUDDIN OWAISI: I have been charged with an accusation. Hence I would like to clarify.

MR SPEAKER: I will come to you. Kindly bear with him. I will give you the opportunity. You can seek clarification. You will get the opportunity. Let the issue not be just walked down. One person or one political party trying to allege the other political party. That is what has been happening. I am just trying to overcome the situation and bring the House to a situation where the Government's version on the subject can be heard.

మ.12.00

In the process, I do not want the records what you like to straighten, to remain as it is. Let him reply. During the course, you will be given the opportunity and you can set the records straight.

SRI AKBARUDDIN OWAISI: Sir you assured me that you would give me an opportunity to speak.

MR SPEAKER: The Home Minister would like to comment.

SRI AKBARUDDIN OWAISI: Sir, you should definitely give me an opportunity.

DR NAGAM JANARDHAN REDDY: Sir, then we should also be given an opportunity to clarify.

MR SPEAKER: Okey then, we will have one more round. You see, somebody has to take a step back, so that the House can move forward. If everybody wants to take a step forward, the only option is, we need to have one more round for whoever want to speak.

డాక్టర్ నాగం జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూల్)ః సార్, నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. అక్బరుద్దీన్ గారు మాట్లాడిన తరువాత మా పార్టీ నాయకుడు దానికి క్లారిఫికేషన్ ఇచ్చారు. దాని తరువాత అన్ని పార్టీల వాళ్లు మాట్లాడుతున్నప్పుడు అన్ని పార్టీల సరసన మాట్లాడమని చెబితే మాట్లాడకుండా కూర్చోవడానికి ఆయన అందరికీ లీడరా? మాకు సమాధానం చెప్పడానికి ఉన్నాడా? ఆయన మాట్లాడిన తరువాత మమ్మల్ని మాట్లాడమంటే ఎట్లా? గవర్నమెంటు సమాధానం చెప్పిన తరువాత మాట్లాడమనండి. ఆయన ఇప్పుడు మాట్లాడడం కరెక్ట్ కాదు సార్.

SRI AKBARUDDIN OWAISI: I have been charged with an accusation. So I would like to clarify.

MR SPEAKER: He wants to clarify.

DR NAGAM JANARDHAN REDDY: Sir, then in that case, we should also be given a chance after him.

MR SPEAKER: (addressing to Dr Nagam Janardhan Reddy) He wants to clarify. Now you made your point. Please sit down.

جناب اکبرالدین اویسی: محترم اسپیکر صاحب! میں یہاں پر آج آپ کے سامنے کھڑا ہوں تو صرف اس وجہ سے کہ معزز لیڈر آف اپوزیشن کی جانب سے میری پارٹی پر الزامات لگائے گئے ہیں۔ میں ان کو clarify کرنے کے لئے کھڑا ہوں۔ میں کوئی جوابی الزام لگانے کے لئے نہیں ٹھہرا ہوں۔ معزز لیڈر آف اپوزیشن، چندرابابو نائیڈو نے اپنی پہلی تقریر میں کہا کہ مجلس اتحادالمسلمین اس کانگریس کی تائید کررہی ہے جو بابری مسجد کی شہادت کی ذمہ دار ہے۔ ہاں، بابری مسجد کی شہادت کا ذمہ دار وہ مردود، پی وی نرسمہاراؤ، سابق وزیر اعظم تھا، لیکن پی وی نرسمہاراؤ کے بعد سیتارام کیسری نے جب کانگریس کی قیادت اپنے ہاتھ میں لی، اور سونیا گاندھی نے قیادت اپنے ہاتھ میں لی تو انہوں نے مسلمانانِ ہند سے معذرت خواہی کی اور افسوس کا اظہار کیا بابری مسجد کی شہادت پر اور ان کے وزیر اعظم کی نااہلی پر۔ اس کے بعد ہی مسلمانوں کے کانگریس کے ساتھ اپنے اعتماد کا اظہار کیا۔ اگر آج ہم یہاں پر بیٹھے ہیں تو حکومت جو صحیح کام کرے گی، ہم اس کی تعریف کریں گے، اور جو کام غلط کرے گی، اس کی برابر مذمت کریں گے۔ ہم اس بات کو کبھی فراموش نہیں کرسکتے کہ بابری مسجد کی شہادت نرسمہاراؤ کے زیر قیادت ہوئی، لیکن معذرت خواہی ہوئی۔ آج میں چندرابابو نائیڈو صاحب سے پوچھنا چاہتا ہوں کہ جن لوگوں نے بابری مسجد کو شہید کیا تھا، کیا آپ ان کو دہشت گرد مانتے ہیں یا نہیں؟ اگر آپ مانتے ہیں تو آپ نے ان دہشت گردوں کی تائید کیوں کی؟

MR SPEAKER: Owaisi Saab, Now please leave it here. You have clarified your party's view. Your stand is explained. Now, we will leave it here.

DR NAGAM JANARDHAN REDDY: We will have to answer.

SRI AKBARUDDIN OWAISI: Sir, I have been accused with the charge of destruction of wakf properties. I need to clarify the same.

MR SPEAKER: (addressing to Sri Akbaruddin Owaisi) When you are answering a question, do not put questions. Just make your party's stand clear and leave it there.

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! میرا سوال یہ ہے کہ اس وقت بابری مسجد کی شہادت پر سیتارام کیسری اور سونیا گاندھی نے معذرت خواہی کی۔ مودی کی سرکار کی تائید کرنے پر چندرابابو نائیڈو صاحب نے کہا کہ وہ ان کی پہلی پارٹی تھی۔ میں چاہتا ہوں کہ میں جو کچھ کہہ رہا ہوں، اس کو سب لوگ سنیں۔ چندرابابو نائیڈو صاحب نے سب سے پہلے کہا کہ انہوں نے لیٹر دیا۔ سوال یہ ہے کہ آپ نے اس وقت این ڈی اے حکومت کو دی گئی اپنی تائید سے دست برداری کیوں اختیار نہیں کی؟ Why did'nt you withdraw the support to that Government which was killing innocent people? آپ نے وہ کیوں نہیں کیا؟

DR NAGAM JANARDHAN REDDY: Sir, we had only given outside support to the NDA Government. We were never a part of that Government.

SRI AKBARUDDIN OWAISI: Thirdly, about Wakf properties. The Leader of the Opposition says that MIM is supporting the Congress Government. Yes, I would like to remind to the House that when you (TDP) left the power and when the Congress came to the power in the year 2004, what was the total allocation for Minority Welfare Department? It was only Rs. 36 Crores. And what is the allocation now? It is more than Rs. 200 Crores. How many Muslims were getting widow pensions? It was the M.I.M. who fought and the Government has listened to us and made budget allocat ion for widow pension and old age pensions and in that, 12% pensions have been given to the Muslim minorities. In the 22 Courses, whether it is M.B.B.S., Engineering, M.C.A., M.B.A., Nursing, Physiotherapy or Pharmacy, all the courses, any student getting admission from the competent authority, the entire fees is reimbursed by the Government. Did you do that? A Muslim student used to get Rs.200/- for whole of the year. Now the same student who was getting Rs.200/- a year is getting Rs.2,000/- per month. When we talk about Wakf properties, this House is a witness as to who raised the issue of wakf properties. Did your party (T.D.P.) raise it? Ask your heart and conscious and tell me. Let us take out the records. Ask your Polit Bureau Member who told him to refer the matter to the House Committee?. It was we. The members of the gallery used to call me that Akbar is mad because, whenever, he raises, he talks about the Wakf Properties only. I would also like to remind the Leader of the Opposition who has allotted the Wakf lands to Microsoft, I.S.B. Wipro, Masjul-Darga. It was T.D.P.

MR SPEAKER: Some other occasion, you take this issue.

SRI AKBARUDDIN OWAISI: Your Polit Bureau Member has illegally occupied on the Wakf properties and your new Member Gafoor Saab was also there in the House Committee, which gave its recommendations saying that Hotel Viceroy is on Wakf Property. Please ask your Polit Bureau Member to give the Wakf lands. How your party Members could auction the land at Maheshwaram?

MR SPEAKER: We will leave it here. Some other time, we will discuss. Please come on to the main issue.

SRI AKBARUDDIN OWAISI: About Maheshwaram, there is one more land. The T.D.P. Member of Parliament has taken the land on lease which is Ac. 20-00. Can you ask him to leave that?

MR SPEAKER: We will leave it here.

SRI AKBARUDDIN OWAISI: I will….

MR SPEAKER: Whatever you wanted to express, you have informed. We will leave it here and get on to the main subject

SRI AKBARUDDIN OWAISI: Let me complete.

MR SPEAKER: This not the occasion….

SRI AKBARUDDIN OWAISI: I am concluding it.

MR SPEAKER: This is not the way. On the issue, if you want to clarify, you please conclude within a minute.

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! مجلس اتحادالمسلمین یونہی کسی کی تائید یا مخالفت نہیں کرتی۔ اگر ہم کسی کی تائید کررہے ہیں تو مسائل کے بنیاد پر تائید کررہے ہیں۔

SRI AKBARUDDIN OWASISI: I want to come on record and say that 40 years old issue regarding ex-servicemen quarters. For 10 years, we went and pleaded, Sir do it. Ex-servicemen quarter's property worth s.200 Crores was given back to the ex-servicemen – that quarter which were built with the money of ex-servicemen was given by this Government. So, should we not appreciate it? What all the incident has happened at Rowth-line Cement? Hindu Vahini did. The V.H.P. did. We approached the Government and demanded for the enquiry. The Government has reacted and handed over the case to the C.B.I. Now, they say that we act to Congress Party's tune. No….

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! آج ہم اسی کو اپنا دوست کہیں گے جو ہمارے مسائل کو حل کرے گا، اور جو ہمارے مسائل کو حل نہیں کرے گا، ہم اس کی تائید نہیں کریں گے۔

మ.12.10

He never told me about Azam and Azeem encounter. Who encountered Azam and Azeem Sir? An innocent man. I went to his office. My brother also went to his office. We told them that they are innocent and tell the police not to encounter Azam and Azeem. After we came out, within one hour, he was encountered. Blood was flowing.

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! تلگودیشم پارٹی کے اوپر گجرات کے معصوم مسلمانوں کے جلے ہوئے خون اور لاشوں کے دھبے ہیں، ان دھبوں کو وہ نہیں نکال سکتے۔ ان لوگوں نے مسلمانوں کے ساتھ ناانصافی کی ہے، اور ہر سال بابری مسجد کا سہارا لیتے ہیں۔

MR.SPEAKER: Now, we will leave it here. Mr.Owaisi, we will leave it now. You have made it clear. We will get reply from the Government. Enough is enough.

(INTERRRUPTIONS FROM DR.N.JANARDHAN REDDY, MEMBER, TDP)
You conclude and then Janardhan Reddy, you want to speak. Fine. I will come back to you.

SRI AKBARUDDIN OWAISI: Lastly, I am using this platform to give a very clear message to the nation that muslims are not terrorists. Islam is not a religion of terrorism. Islam says, 'finish terrorism'. Muslims say that there is no place for terrorism. This is a fact and true fact. It cannot be denied that Indian terrorism started only after the demolition of Babri Masjid structure. Nobody can deny this and now it is the time for all of us to come together, not only to come together but also get all the youngsters and youth who have lost hope in the system. We believe in the democratically. Let us all come together and say that we cannot run the country, we cannot run the State by neglecting the largest minority of mulims. Let us come together and fight against this terrorism. Terrorism does not have religion. We are against terrorism and we stand by that. This nation should not take me wrong stating that I am justifying the terrorism act. No, We never justify. We love this country. This is our country. We live here. We die here. We have lived 1,000 years. We have given this country a beauty of Taj; a beauty of Charminar a beauty of Qutub Minar. It is our country. We live here. We all will fight and finish the menace of terrorism by coming together. I say that the Congress Government has taken up all the initiative to bring back the confidence among the muslim youth. That is why we really support them and I thank the Hon'ble Chief Minister, Dr.Y.S.Rajasekhara Reddy for his honest support being given to us and I pray that cases should be booked against them who tried to give a twist of communalism to the yesterday's incident and those who burnt the flag. Thank you for giving me this opportunity.

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ నిండు సభలో చెప్పారు, కడప నుంచి మందిని తీసుకొచ్చి రాజశేఖర్ రెడ్డి మూడు వందల మందిని పాతబస్తీలో ఊచకోత కోశారని ....

( అంతరాయం )

అధ్యక్షా, వాళ్లు మాట్లాడితే అడ్డుపడరు గానీ మేము ఈరోజు వాస్తవాలు సభలో చెప్పడానికి ప్రయత్నిస్తుంటే అడ్డుపడితే ఎలా సార్? ఈరోజు ఏదో కొన్ని స్కాలర్‌షిప్పులు, కొంత బడ్జెటు పెంచితే పోయిన మూడు వందల ప్రాణాలు తిరిగి వస్తాయా అధ్యక్షా? అక్బరుద్దీన్ ఓవైసీకి ఏమీ బాధ లేదా? పి.వి. నర్సింహారావుగారు ప్రధానమంత్రిగా వున్న పీరియడ్‌లో బాబ్రీ మసీదును కూల్చివేస్తే ఆయనను ప్రధాన మంత్రి పదవి నుంచి తప్పించారా? కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనను తీసేశారా? అదే సోనియాగాంధీగారు, ఇదే రాజశేఖర్‌రెడ్డిగారు వీళ్లందరూ వుండి నర్సింహారావుగారిని ప్రధానమంత్రిగా కొనసాగించారు కదా . ఈ కాంగ్రెస్ పార్టీ అప్పుడు లేదా? ఈ కాంగ్రెస్ పార్టీ, ఆ కాంగ్రెస్ పార్టీ వేరనే విధంగా అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడడం సమంజసమా? రామ్ శిలాన్యాస్ ఏర్పాటు చేసింది ఎవరి పీరియడ్‌లో? వీళ్లు రోజూ భజన చేసే రాజీవ్‌గాంధీగారి పీరియడ్‌లోనే కదా ! రాజీవ్‌గాంధీ చేసిన దానికి వీరికి సంతోషం కలుగుతోందా? ఇప్పుడు అక్బరుద్దీన్ ఓవైసీ ఆయన భజన చేయడానికి సిద్ధంగా వున్నారా? మేము ఎప్పుడూ కూడా కేంద్రప్రభుత్వంలో చేరలేదు. మేము బయట నుంచే సపోర్టు చేశాం . కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రానీయకుండా గత్యంతరం లేని పరిస్థితుల్లో యన్‌డిఏ గవర్నమెంటుకు ఆనాడు బయట నుంచి సపోర్టు చేశామే తప్ప అది బుద్ధిపూర్వకంగా సపోర్టు చేసింది కాదు. వాళ్లు చేసిన తప్పులకు సపోర్టు చేసినట్లు అంతకన్నా కాదు. గుజరాతు అల్లర్లు జరిగినపుడు తక్షణమే నరేంద్రమోడీగారు రాజీనామా చేయాలని డిమాండు చేసింది తెలుగుదేశం పార్టీయే. కాంగ్రెస్ పార్టీ చేసిందా? కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేయలేదు. నాలుగు పైసలు ఇచ్చారు కాబట్టి మా ముస్లింలను చంపినా మాకేమీ సంబంధం లేదనే విధంగా మాట్లాడితే, ఈ రాష్ట్ర ముస్లింలు యంఐయం ను క్షమించరు. గుర్తు పెట్టుకో

అక్బరుద్దీన్ ఓవైసీ ! ఈరోజు ముస్లింలే కాదు, రాష్ట్ర ప్రజలు కూడా మిమ్ములను క్షమించరు. ఈరోజు మీరందరికీ అన్యాయం చేస్తున్నారు. ఇంత ఘోరంగా లా అండ్ ఆర్డర్ పరిస్థితి వుంటే, దాన్ని చర్చించేది పోయి మాకు స్కాలర్‌షిప్పులు ఇచ్చారు, మాకు ఇంత బడ్జెటు పెంచారని అక్బరుద్దీన్ ఓవైసీ చెప్పడం భావ్యం కాదు. అసలు మైనారిటీలకు సంబంధించి దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత యన్.టి. రామారావుగారిదే. అది మరచిపోకూడదని అక్బరుద్దీన్ ఓవైసీని కోరుతున్నాను. అసలు ఓల్డ్ సిటీలో శాంతి ఎప్పుడు ఏర్పడింది సార్? ఎప్పుడు ఈ మతకల్లోలాలు పాతబస్తీలో బంద్ అయ్యాయి సార్? తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే హైదరాబాదు ప్రశాంతమైన నగరంగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడెల్లా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఓల్డ్ సిటీలో నాలుగు వందల సంవత్సరాల చరిత్ర గల మక్కా మసీదులో బాంబు పేలుళ్లు జరగడం ఈ ముఖ్యమంత్రి అసమర్థత కాదా?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని తుదముట్టించి శాంతిభద్రతలు నెలకొల్పవలసిన అవసరం వుందని చెప్పారు. ఆ విషయంలో మా ప్రభుత్వం చాలా ముందు చూపుతో, తీవ్రవాదాన్ని అణచివేసినట్లే ఉగ్రవాదాన్ని కూడా తుదముట్టించడానికి చాలా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటోంది. తీవ్రవాదాన్ని అణచివేసినట్లే ఉగ్రవాదాన్ని తుదముట్టించడంలో కూడా అటువంటి చర్యలే తీసుకోవాలనే లక్ష్యంతో మొదలు పెట్టాం మా ప్రయత్నాలు . మొదలు పెట్టే విషయంలో ఏమి జరుగుతోంది, ఎంతవరకు వచ్చింది, జాప్యం ఏమిటి అనే ప్రశ్నలు అడిగి, వివరాలు తెలుసుకుని సలహాలు ఇచ్చే పరంపరలో భాగంగా ముందే నేను తెలియజేశాను. చాలా మహత్తరమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం . ఇప్పటి వరకు వివిధ కారణాలతో ఆలస్యం జరిగినా అతి త్వరలో ఈ వ్యవస్థను Fullfledged గా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసి ఉగ్రవాదాన్ని అణచి వేసే విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రభాగాన ఉంటుందని తెలియజేస్తున్నాను. అయితే ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో తగిన సూచనలు, సలహాలు, వారికున్న అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలియజేసే బదులు గౌరవ సభ్యులు దురదృష్టవశాత్తు ఆవేశకావేశాలకు లోను కావడం విచారకరం . అయినప్పటికీ ప్రతిపక్షనాయకులు, వివిధ పార్టీల నాయకులు అందరూ కూడా వారి సంఘీభావాన్ని తెలియజేస్తూ, ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామన్నందుకు చాలా సంతోషం , కృతజ్ఞతలు . ఇదే సందర్భంగా ప్రభుత్వం మీ సంఘీభావం తీసుకోవడంతోబాటు అంతకు మించి వంద రెట్ల లక్ష్యంగా ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తామని మీకు హామీ ఇస్తున్నాను. ఏ ప్రభుత్వం వున్నప్పటికీ, అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ , కులాలకు మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా మతసామరస్యాన్ని కాపాడుతూ, జాతి ఔన్నత్యాన్ని నిలబెడుతూ,ఒక మహత్తరమైన లక్ష్యంతో , మానవతావాదమైన విశ్వజనీన సిద్ధాంతమే ప్రధానాంశంగా ఉండడమన్నది సాధ్యం .
మ.12.20

మనముందున్న ఒక మహత్తరమైన లక్ష్యం . విశ్వజనీన సిద్ధాంతం, మానవతా దృక్పథం . ప్రధానమైన అంశంతో ఉండడమనేది సాధ్యం . దానిలో భాగంగా ఈ విషయం గురించి ఒక పక్క సంఘీభావం తెలుపుతూనే ఎవరి రాజకీయ భావాలను వాళ్లు తెలియచేస్తూ ఒకరిని ఒకరు సరిచేయాలని అన్నారు. ఒక్కొక్కరు చులకనగా మాట్లాడే విధానం కూడ అవలంభించారు. అధ్యక్షుల వారు వాటిని పరిగణన లోనికి తీసుకొని హెచ్చరించారు, తొలగిస్తానని అన్నారు. అటువంటివి రాకుండా తీవ్ర వాదాన్ని తుదముట్టించడంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని వీటి కొరకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తామని తెలియచేస్తున్నాను. ఆ

విషయంలో మీ అందరి సలహాలు సూచనలు దృష్టిలో పెట్టుకుంటాము. మా ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని ఛేదించి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాభిమానం చూరగొంటాము. దీనిని తుదముట్టించడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుంది.

ఆక్టోపస్‌కు సంబంధించి మీరిచ్చిన సలహాలు, సూచనలు దృష్టిలో పెట్టుకొని పూర్తి చేస్తాము. అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి కొన్ని విషయాలు తెలిపారు. తీవ్రవాదం, ఉగ్రవాదానికి సంబంధించి రెచ్చగొట్టే విధంగా ఉండకూడదు. రాజకీయ పార్టీలు మీ వరకే పరిమితం కావాలి. మీరిచ్చిన సూచనలతో మా ప్రభుత్వం, మా అడ్మినిస్ట్రేషన్ అత్యంత శ్రద్ధతో పని చేస్తుందని తెలియ చేస్తున్నాను. అవసరం లేని విషయాల గురించి ముందుకు పోవడంలో పసలేదని నేను భావిస్తున్నాను. ఈ విషయాలను ఇంతటితో ముగిస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఉదయం నుండి ఇప్పటికి సరిగా నాలుగు గంటలైంది. ఇప్పటి వరకు కేవలం ఆక్టోపస్ అనే అంశంపై చర్చ మొదలై రకరకాలుగా వివిధ కోణాలలో చర్చ జరిగింది. ఈ రోజు చర్చంతా టెర్రరిజంపై సాగింది. ఇది చాలా సెన్సిటివ్ విషయం . అందరూ ఒప్పుకోవాలి. ఇంతకుముందు ఎప్పుడైనా ఏ ఒక్కరోజైనా బంగ్లాదేశ్ లిబరేషన్, పాకిస్థాన్, చైనా మొదలైన వారు మన దేశం పైన దాడి చేసినప్పుడు భారత జాతి మొత్తం ఒక్కతాటి మీద నిలిచింది. అప్పుడు మన సైనికులను ప్రత్యేకంగా గౌరవించారు. సైనికులు దేశ సరిహద్దులో రక్షణ కోసమై ప్రాణాలు త్యాగం చేసిన సందర్భంలో వారిని అన్ని విధాలుగా కొనియాడారు. దేశానికి ఆహార భద్రత ఇచ్చే కిసాన్ ఎంత ముఖ్యమో, జవాన్ కూడా అంతే ముఖ్యమని లాల్‌బహదూర్ శాస్త్రిగారు అన్నమాటలు ఇప్పటికీ గుర్తు ఉంచుకుంటాము. ప్రత్యేక సైనికులను మనం అమరవీరులుగా గుర్తించేవారం . ప్రాణాలు త్యాగం చేసిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకొనేది. అలాగే ఈ రోజు పోలీసులు చేసే త్యాగాలు, సైనికులు చేసే త్యాగాలకంటే ఏ మాత్రం తక్కువ కాదు. ఇంతకుముందు సరిహద్దులలో సమస్యలుండేవి.

ఈ రోజు భారతదేశంలో ప్రధానమైన ప్రతి స్థలంలోను ఇటువంటి సమస్యలున్నాయి. వాటిలో ముంబాయి, హైదరాబాద్, మాలెగావ్, ఢిల్లీ, పార్లమెంట్, గుజరాత్‌లోని అక్షరథామ్ మొదలైనవి ఏవైనా కావచ్చు. భారత దేశంలో ముఖ్యమైన స్థలాల్లో ఎక్కడైనా దాడి జరగడానికి అవకాశం ఉంది. ఇతర దేశాలకు సంబంధించిన సైన్యం మన సరిహద్దులలో దాడి చేసినప్పుడు ఎటువంటి ఆలోచనలు మనకు ఉండాలో అదే విధమైన ఆలోచనలు ఈ రోజు భారత దేశంలోని స్థలం పైన కాని దండయాత్ర చేసినప్పుడు కూడా అటువంటి ఉద్దేశ్యాలే ప్రతి ఒక భారతీయునిలో ఉండాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేతకానిదని, శాంతి భద్రతలు పరిరక్షించడంలో ఘోరంగా విఫలం చెందిందని, అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా ఇంకా పాఠాలు నేర్చుకోలేదని అంటున్నారు. ఒకరి పట్ల పూర్తిగా సానుకూలత, మరొకరి పట్ల పూర్తిగా ద్వేష భావం ఉంటున్నాయని, రాగద్వేషాలకు అతీతంగా పని చేయడం చేతకాదని అంటున్నారు. వారి మాటలు వినే వారికే మంచి మంచి స్థానాల్లో నియమించుకుంటున్నారని, మిగిలిన వారిని, బాగా పని చేసే అధికారులను పక్కన పెడుతున్నారని రకరకాలుగా సభ్యులు మాట్లాడారు. అంతేకాక ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న నా గురించి ఈ హౌస్‌లోనే ఇంతకుముందు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో , నేను హైదరాబాదు నగరంలోని 300 మంది ముస్లిం సోదరులను ఊచకోత కోయడానికి కడప నుండి మనుష్యులను తెప్పించినట్లు చెప్పారని మాట్లాడారు. ఇటువంటి విషయాలు వింటుంటే చాలా బాధగా ఉంది. కేవలం ప్రజాసమస్యలను

చర్చించుకోవడానికి ఉద్దేశించబడ్డ సభలో ఈ విధంగా మాట్లాడడం ఏ మాత్రం బాగాలేదు. అయినప్పటికీ రాజకీయాలను పూర్తిగా పక్కకు పెట్టలేము. రాజకీయపరమైన చర్చలు సభలో జరుగుతూ ఉంటాయి.
మ 12.30

కానీ అటువంటి చర్చలలో పూర్తిగా రాజకీయాలనే చొప్పించాలి. అటువంటి చర్చలలో కొంత రాజకీయానికి పైన మాట్లాడాలనే ఆలోచన మానండి. సభ్యులు అలా మాట్లాడడం చాలా బాధాకరమైన విషయం. చాలా సందర్భాలలో పోలీసులు చేసే ఇన్వెస్టిగేషన్ బయట మాట్లాడలేము. ఆ ఇన్వెస్టిగేషన్‌లో ఏదైనా విషయాలు బయటకు చెబితే, మరికొన్ని విషయాలు తెలుసుకోడానికి మొత్తం మీద సంఘటనను పూర్తి స్థాయిలో కూపీలాగడానికి ఇబ్బందవుతుందనే పరిస్థితులలో చాలా విషయాలు మాట్లాడడానికి కష్టంగా వుంటుంది. ఒకవైపేమో పూర్తి స్థాయి విషయాలను నూటికి నూరు పాళ్లూ బయటకు మాట్లాడడానికి ప్రభుత్వ యంత్రాంగానికి ఇబ్బందిగా వుంటుంది. హోం మినిష్టరు మాట్లాడలేరు, నేను మాట్లాడలేను, పోలీసు అధికారులు మాట్లాడలేరు. ఎందుకంటే ఇన్వెస్టిగేషన్‌లో ఇబ్బందులు వస్తాయని మాట్లాడలేరు. పోలీసులు చేసే చర్యలు పూర్తిగా సమర్థించడానికి కష్టమైన పరిస్థితి. ఒక వైపు మీడియా. మీడియా తనకు తెలిసినంతలో తాను ప్రతి విషయంలోనూ మరీ ముఖ్యంగా ఈ 24 అవర్స్ ఛానల్స్ వచ్చిన తరువాత ప్రతి విషయంలోనూ ఎక్కడో ఒక చోట వాళ్లకు వున్న యాంగిల్స్‌లో వాళ్లు ప్రొజెక్ట్ చేస్తారు. ఆ యాంగిల్స్‌లో వాళ్లు ప్రొజెక్ట్ చేయడం వల్ల ప్రజలలో ఒక్కొక్కసారి అభద్రతా భావం వస్తుంది. ఇన్వెస్టిగేషన్‌కు చాలా ఇబ్బందులు ఎదురవుతూ వుంటాయి, రక రకాల సమస్యలు వుంటాయి. ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో మనం పనిచేస్తూ వున్నాం కాబట్టి పోలీసు వ్యవస్థ పని చేయడానికి మరింత కష్టమైన పని. నిజంగా చెన్నారెడ్డి గారి గురించి ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకుడు గారు, యన్. జనార్ధన రెడ్డి గారు ఇద్దరూ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు నన్ను గురించి అన్నారని చెప్పారు. నన్ను గురించి కాదు అధ్యక్షా, ఆ రోజు ఆయన అసెంబ్లీలో మాట్లాడిన మాటలు ఇప్పటికీ రికార్డులోనే వున్నాయి. ఆయన నన్ను గురించి మాట్లాడలేదు. ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ విజయవాడ నుండి, కడప నుండి కొంత మంది రౌడీమూకలు వచ్చి ఇక్కడ మతకలహాలలో పాల్గొన్నట్లు నాకు సమాచారం అందిందనే పద్ధతిలో ఆయన మాట్లాడారు.

( అంతరాయం )

దానికి సంబంధించి అప్పుడు ఒక కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీని వేయడం జరిగింది. ఆ కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ ఇచ్చిన రిపోర్టు, హీరామన్ సింగ్ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ రోజున ఆ హీరామన్ సింగ్ కమీషన్ ఎంక్వయిరీ చేసిన తరువాత దీనికి సంబంధించి ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన నాయకుడు గానీ ఆ రోజున జరిగిన మత కల్లోలాలలో ఆ రోజున జరిగిన మతపరమైన హత్యలు వీటికి సంబంధం లేదని క్లియర్‌గా రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగానే ఇదే హౌస్‌లో ప్లేస్ చేయడం జరిగింది. ఆయన మర్చిపోయి చేశాడా? చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా హీరామన్ సింగ్ రిపోర్టును ప్లేస్ చేసినవాడే ఈ రోజున మళ్లీ రాజశేఖర రెడ్డి గురించి చెన్నారెడ్డి గారు అన్నారని చెప్పడమనేది సత్యదూరమైన విషయాలు.

( రికార్డు చూసుకోండి అని అంటూ డా. యన్. జనార్ధన రెడ్డి గారు సభకు అంతరాయం కలుగజేశారు)

ఏందండీ, నేను చెబుతున్నాను కదా. రాజశేఖర రెడ్డి గురించి మాట్లాడలేదు. విజయవాడ నుండి, కడప నుండి కొంత మంది గూండాలు వచ్చినట్లు తెలుస్తోంది అనే విషయాన్ని గురించి మాట్లాడి, మళ్లీ అది ఎంక్వయిరీ చేయడానికి ఒక కమీషన్ వేయడం జరిగింది.

(డా. యన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

ఊరుకోవయ్యా, మీ గవర్నమెంటులో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా ఈ కమీషన్ ఎంక్వయిరీ వచ్చింది. ఈ కమీషన్ రిపోర్టును చంద్రబాబు నాయుడు గారు ఈ హౌస్‌లో ప్లేస్ చేసి ఇవ్వాళ మళ్లీ ఇట్లా మాట్లాడుతూ వున్నారంటే ఏమనుకోవాలి ఇది? ఇది పద్ధతా అని నేను అడుగుతున్నాను. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన పెద్ద మనిషికి ఇది న్యాయమా అని అడుగుతున్నాను, ఇది భావ్యమా అని అడుగుతున్నాను. ఎవరినో ఒకరిని .........

( నాకు అవకాశం ఇవ్వాలని అంటూ డా.యన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

నేను మాట్లాడిన తరువాత తప్పకుండా అవకాశం ఇస్తారు. నేను ఏదైనా మత కల్లోలాలు సృష్టించడానికి 300 మంది ముస్లింలనో, హిందువులనో చంపే ప్రయత్నం చేసే వాడిని అయితే నా సొంత తండ్రిని చంపిన వాళ్లలో ఏ ఒక్కరి పైన అయినా కూడా నేను నాకు సంబంధించిన వాళ్లను కానీ, లేకపోతే నా తండ్రికి సంబంధించిన వాళ్లను గానీ ఒక్కరైనా కూడా వారి పైన ప్రతీకార చర్యలు తీసుకున్నానేమో దయచేసి చెప్పండి. కానీ నా తండ్రిని చంపిన వాళ్లను, చంపిన మూడవ రోజు చంద్రబాబు నాయుడు గారు పిలిపించి మాట్లాడారో, లేదో చెప్పమనండి, అడగండి.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

డా. యన్. జనార్ధన రెడ్డి ః ఎట్లా సార్ ఇది, వారికి క్రిమినల్ రికార్డు వుందని ఛాలెంజ్ చేస్తున్నాను.

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి ః ఊరుకోవయ్యా, ఊరుకో. Let me complete. నా తండ్రిని చంపిన ముద్దాయిని, ముద్దాయిగా వుండి కేసులు పెట్టిన తరువాత మళ్లీ వాళ్ల వాళ్లను కేసుల నుండి ఇన్వెస్టిగేషన్ ద్వారా తీసివేసే ఏర్పాటుచేసింది. అటువంటి వారిని, అటువంటి ముద్దాయిని పులివెందుల మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అపాయింట్ చేసిన ఘనత కూడా ఎవరిదో చెప్పమనండి. అటువంటి ముద్దాయిని నా పైన క్యాండిడేట్‌గా పెట్టిన ఘనత కూడా ఎవరిదో చెప్పమనండి. అదే ముద్దాయి తెలుగుదేశం పార్టీ క్యాండిడేట్‌గా నియమించబడ్డాడు, పోటీచేశాడు. నేను ఫ్యాక్షనిస్ట్‌నా, మరొకరు ఫ్యాక్షనిస్టా అనేది ఈ విషయంలో తెలిసిపోతుంది. ఏమైనా చిన్న,చిన్న విషయాలు కూడా రాజకీయాలు చేసుకుంటారు మీరు. రాజకీయాలు చేసుకోవడంలో చాలా గొప్పవాళ్లు మీరు. నేను ప్రతిపక్షంలో వున్నప్పుడు, 1996వ సంవత్సరంలో ఒక్క ఎలక్షన్‌లోనే నా పైన 22 కేసులు పెట్టారు. అందులో ఎటువంటి కేసులు అవి. రోడ్డుపైన బ్యానర్‌లు కట్టానని. రోడ్డుపైన బ్యానర్స్ కడితే కేసు. రోడ్డు పక్కన ఎక్కడైనా మీటింగులు పెట్టుకొని, ఆ మీటింగులో జనం ఎక్కువై రోడ్డు పైకి వస్తే, spill over అయితే దానిపైన ఒక కేసు. కాన్వాయ్‌లో మూడు కంటే ఎక్కువ వెహికల్స్ వుంటే కేసు.

( సెక్రటేరియట్‌లో కాల్పులు అంటూ తెలుగుదేశం శాసన సభ్యుడు డా. యన్. జనార్ధన రెడ్డి సభకు అంతరాయం కలుగజేయసాగారు )

అవునయ్యా, సెక్రటేరియట్‌లో నన్ను ఎవరైనా కాల్చినారా, నేను ఎవరినైనా కాల్చానా పెద్ద మనిషి, సెక్రటేరియట్‌లో కాల్పులు, యస్, సెక్రటేరియట్‌లో కాల్పులకు నేను, I am a victim, I say.

( అంతరాయం )

నేను ఎవరినీ కాలవలేదు, నీలాంటి వాడు ఎవరో నన్ను కాల్చాడు, ఊరుకోవయ్యా.

MR. SPEAKER: This type of instigation is not good. (Addressing Dr. Nagam Janardhan Reddy) Please sit down.

డా.వై. యస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, నాపైన కాల్పులు జరిగాయి, దానికి ప్రతీకార చర్య లేదు. నా తండ్రి చంపబడ్డాడు, దానికి ప్రతీకార చర్య లేదు. అటువంటి కుటుంబం నుండి వచ్చిన నేను.....

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

ఊరుకోవయ్యా, మత కలహాలు రెచ్చగొట్టడానికి మూడు వందల మంది అమాయకులను చంపేవాడిని నేను అంటే మీరు ఏమైనా అటువంటి బోగస్ ప్రచారాలు ఎన్ని చేసినా నమ్మడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పువ్వులు పెట్టుకోలేదయ్యా. ఆ విధంగా పువ్వులు పెట్టుకోలేదు కాబట్టే మరి ఇటువంటి రాజకీయమైన పరిస్థితి వుంది.

( " అపర క్రీస్తు, అపర వివేకానందుడివి " అని అంటూ డా.యన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

మ. 12.40

వారు ఎన్ని రకాలుగా మాట్లాడినా ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు - by and large a very strong forces, they are efficient forces. Their performance has been lauded across the country. They never yielded to political pressures. By and large they have been doing good work.

అధ్యక్షా, ఒకటి చెప్పమనండి. అటువంటి మంచి పోలీస్ ఫోర్స్‌ను సమర్థవంతంగా పనిచేయించే ప్రయత్నం మా ప్రభుత్వం చేసింది. మామూలుగా ఆంధ్రప్రదేశ్‌లోని పోలీసు వ్యవస్థ గట్టిదైతే, మంచిదైతే అటువంటి మంచి వ్యవస్థను మరింత గట్టిగా పనిచేయించే ప్రయత్నం చేసాము. మేము చేసిన ప్రయత్నం మంచిది. ఇది నిజమా, కాదా అనే విషయం పై నాలుగున్నర సంవత్సరాల తరువాత ఫలితాలిప్పుడు కనబడుతున్నాయి. ఈ హౌస్‌లో ఉన్న వారిని చెప్పమనండి. నాలుగున్నర సంవత్సరాల క్రితం మేము అధికారంలోకి రాకముందు ఈ రాష్ట్రంలో నక్సలిజం ఏ విధంగా ఉంది? నక్సలిస్టుల ప్రభావం ఏ విధంగా ఉంది? ఎంత మంది శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలకు వెళ్లే పరిస్థితి ఉంది, ఎంత మంది శాసనసభ్యులు అత్యధికంగా నక్సలైట్ల బారిన పడ్డారు? అధ్యక్షా, ఆ రోజులలో నక్సలైట్లకు సంబంధించిన సమస్య వచ్చినప్పుడు రాజకీయం చేయడానికి ప్రయత్నం చేసామా లేక పార్టీ స్థాయిలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి ప్రయత్నం చేసామా అనే విషయం గురించి ఎవరినైనా అడగండి. నర్సిహయ్య గారిని అడగండి. ఆ రోజు చంద్రబాబునాయుడు గారి పైన అలిపిరిలో దాడి జరిగితే మేము దానిని రాజకీయం చేసే ప్రయత్నం చెయ్యలేదే? గాంధి బొమ్మ దగ్గర నక్సలైట్ల చర్యకు వ్యతిరేకంగా ధర్నా చేసాం తప్ప రాజకీయం చేయడానికి

ప్రయత్నించలేదు. పంచాయత్‌రాజ్ మంత్రి మాధవ రెడ్డి గారు చంపబడ్డప్పుడు కనీసం ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ అనే మాట కూడా మేము మాట్లాడలేదు. సరే ప్రతిపక్షాలకు జనరల్‌గా వీలైనప్పుడల్లా రాజకీయం చేయాలని ఉంటుంది. ఎటువంటి ఇష్యూస్ రాజకీయం చెయాలి, ఎటువంటివి చెయ్యకూడదు అనే ఆలోచన ఉండాలి కదా. ప్రతీ విషయం రాజకీయం చేయాలనుకోవడం తప్పు కదా! మా శాసనసభ్యుడైన రాగ్యానాయక్ నక్సలైట్లతో చంపబడినప్పుడు మేము గవర్నమెంట్ ఫెయిల్యూర్ అని, ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ అని అన్నామా? అప్పుడు పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాము. ఈ హౌస్‌లో ఉన్న ఏ ఒక్కరినైనా అడగండి. నాలుగున్నర సంవత్సరాల క్రితం శాసనసభ్యులపై, పంచాయతిరాజ్ శాఖా మాత్యులపై, ముఖ్యమంత్రి పైనే దాడి జరిపే పరిస్థితులలో నక్సలైట్లు ఉన్నారు. ఆ పరిస్థితి ఇప్పుడు ఉందా?ఆ రోజు చాలా మంది శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలకు వెళ్లడానికి ఇబ్బంది పడేవారు. ఇప్పుడు అటువంటి పరిస్థితి ఉందా అని అడుగుతున్నాను. గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పమనండి. బై అండ్ లార్జ్ తీవ్రవాద సమస్య చాలా వరకూ అండర్ కంట్రోల్ అనిపించుకుంటున్న పరిస్థితి లేదా అని అడుగుతున్నాను.

మన రాష్ట్రానికి సంబంధించిన పోలీస్ వ్యవస్థను, తీవ్రవాద సమస్య ఉన్న గ్రామాలలో ప్రతి చోటా ప్రభుత్వం చేసిన సాంఘికపరమైన పనులను ఆదర్శంగా తీసుకోవాలి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ విధంగా తీవ్రవాద సమస్యను చాలా వరకూ తగ్గించగలిగింది, అదే పద్ధతిలో మనంకూడా అమలుచేయాలి అందుకు ఆంధ్రప్రదేశ్‌ను model గా తీసుకోవాలని భారతదేశంలో ఇతర రాష్ట్రాల వారు అనుకుంటున్నారు. అది వీరికి కనపడదా? మమ్మల్ని అప్రీషియేట్ చేయకపోయినా ఫరవాలేదు. ప్రభుత్వం బాగా పనిచేస్తుందని ప్రతిపక్షాలు అంటాయని నేను ఎక్స్‌పెక్ట్ చేయడం లేదు. ఎటువంటి చిన్న ఇష్యూ వచ్చినా, శాంతిభద్రల విషయంలో, పోలీసు యంత్రాంగం పని చేయవలసిన విషయంలో కాని డీమోరలైజ్ చేసే పరిస్థితి ఉంటేచాలా కష్టం . గవర్నమెంట్‌కు, పోలీస్ ఫోర్స్‌కు లేని అడ్వాంటేజ్ తీవ్రవాదులకు, ఉగ్రవాదులకు ఉంటుంది. వారికున్న బిగ్ అడ్వాంటేజ్ ఏమిటంటే advantage of surprise. వాళ్లు ఎక్కడ ఏ విధంగా దాడి చేస్తారో తెలియదు. ఈ మధ్యకాలంలో మన పోలీసులు ఎదుర్కొన్న అత్యంత పెద్ద నష్టం ఏమిటంటే, ఒరిస్సా రాష్ట్రంలో ఆపరేషన్స్ విషయమై వీరు అక్కడికి వెళ్లినప్పుడు వాళ్లు చేసిన చిన్న పొరపాటు ఏమిటంటే, ఒకే లాంచ్‌లో 32 మంది పయనిస్తూ ఉండడం. ఆ లాంచి పయనిస్తున్న నది, ఒక పర్టిక్యులర్ పోర్షన్ దగ్గర నారోగా ఉంది. నారోగా ఉన్న పోర్షన్ దగ్గర అటువైపు నుండో, ఇటు వైపు నుండో నక్సలైట్లు కాల్పులు జరపడానికి అవకాశం ఉంది. వీళ్లు నెగోషియేట్ చేసుకునే సమయంలో కొంత మంది కాల్చివేయబడ్డారు. కొంతమంది మునిగిపోయారు. నేను ఇంతకు ముందే మనవిచేసాను. సరిహద్దు ప్రాంతాలను రక్షించడానికి సైన్యం ఏ విధంగా తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరుడుతుందో, అదే విధంగా ఈ రాష్ట్రానికి సంబంధించిన పోలీసులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడుతున్నారు. ఈ పోరాటంలో మంచి మంచి యోధానుయోధులు నేలకొరిగారు. గ్రేహౌండ్స్ చేసిన త్యాగాలు మరవలేము. సాధారణ పోలీసులు కూడా వారి విధి నిర్వహణలో అనేక సార్లు ప్రాణాలను పోగొట్టుకున్నారు. అటువంటి పోలీసు వ్యవస్థ గురించి మనం నాలుగు మంచి మాటలు చెబితే సంతోషిస్తారు. దానిని రాజకీయం చేయడం ఏమాత్రం బాగోలేదు. నిన్న జరిగిన సంఘటనలో కూడా .... ఒక సస్పెక్టెడ్ పర్సన్‌ని అరెస్ట్ చేసే ప్రయత్నంలో ఒక పోలీసు తీవ్రంగా గాయపడ్డారు. అటువంటి గాయపడ్డ పోలీసులకు మనం నాలుగు మంచి మాటలు చెప్పాలా లేక రాజకీయం చెయ్యాలో ఆలోచించండి. ఎన్.ఎస్.సి మీటింగ్‌లో వటోలి సంఘటన అది షార్ట్‌సర్క్యూట్ వల్ల జరిగిందని చెప్పానని ప్రతిపక్షనాయకులు అన్నారు.

మ.12.50

ఎన్ఎస్సీలో నేను మెన్షన్ చేసిన విషయం వాస్తవమే. కానీ నేను మెన్షన్ చేసినది పూర్తిగా వినకుండా నేను మరోవిధంగా చెప్పానని ఈ సభలో ప్రచారం చేయడం ఎంతమాత్రం పద్ధతి కాదు. ఆరోజు జరిగింది ఏమిటి? ఎన్ఎస్సీ మీటింగ్కు రెండు మూడు రోజులముందు ఆ సంఘటన జరిగింది కాబట్టి. భైంసాలో జరిగిన మతకలహాల గురించి కూడా మాట్లాడడం జరిగింది. దాని తరువాత వటోలీ సంఘటన గురించి మాట్లాడాము. దీనికి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ ఇంకా జరుగుతోంది కాబట్టి, అప్పటికే సీబీఐ ఎంక్వయిరీ కూడా జరిగింది. వటోలీ సంఘటన జరిగిన వెనువెంటనే నేను అక్కడే ఉన్నాను. సంఘటన విషయం తెలిసి హోంశాఖమంత్రిగారు నాతో మాట్లాడారు. నేను సంఘటనాస్థలికి వెళ్లడానికి అవకాశం లేక వారిని పంపించాను. సంఘటన జరిగిన వెంటనే అక్కడకు చేరినది హైదరాబాదు పార్లమెంటు సభ్యులు శ్రీ అసదుద్దీన్ ఒవైసీగారు. ఆయన చాలా గట్టిగా బాధితులగురించి మాట్లాడుతూ, లోకల్ పోలీసులు ఆ సంఘటన షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని అంటున్నారని చెబుతూ, వారి మీద అనుమానం వ్యక్తం చేస్తూ, లోకల్ పోలీసులమీద నమ్మకం లేదని చెప్పడంతో సీబీఐ ఎంక్వయిరీ కావాలని సంఘటనాస్థలికి వెళ్లిన హోంశాఖమంత్రిని గట్టిగా కోరడంతో, హోంమంత్రి నన్ను సంప్రదించి, పరిస్థితి ఈ విధంగా ఉందని, లోకల్ పోలీసులమీద నమ్మకంలేదని అభిప్రాయం వ్యక్తంచేస్తూ అసదుద్దీన్ ఒవైసీగారు సీబీఐ ఎంక్వయిరీ కావాలని సజెషన్ చేయడంతో, నేను అంగీకరించడంతో హోంమంత్రి అక్కడికక్కడే సీబీఐ ఎంక్వయిరీ అనౌన్స్ చేయడం జరిగింది. నేను ఆ విషయాన్ని ఎన్ఎస్సీ సమావేశంలో మెన్షన్ చేశాను. లోకల్ పోలీసుతో కాకుండా సీబీఐతో ఎంక్వయిరీ కావాలని ఎంపీగారు కోరడంతో సీబీఐ ఎంక్వయిరీ వేశామని ఎన్ఎస్సీ సమావేశంలో మెన్షన్ చేయడం జరిగింది. ఆ సంఘటనలో మృతులు షార్ట్ సర్క్యూట్వల్ల చనిపోయారని నేను చెప్పానని ఈయన ఈ సభలో అంటారు. ఇలా ప్రతి చోటా రాజకీయం చేయడం ఎందుకు?

(అంతరాయం)

(మీ సాక్షి పేపర్లోనే ఆ వార్త వచ్చిందని డా.నాగం జనార్ధనరెడ్డి అన్నారు)

ఎక్కడో, ఏదో ఒక చోట రాశారని ప్రతి రోజూ, ప్రతి పేపర్ ఎవరూ చూడరు. ఒక్కొక్క పేపర్లో కొన్ని వందలమంది కరెస్పాండెంట్లు ఉంటారు. ఏ కరెస్పాండెంట్ ఏమి రాశారనేది ప్రతిదీ చూడరు. ప్రతి విషయాన్ని మేనేజ్మెంట్ కూడా చూడదు. ప్రతిదీ రాజకీయం చేయాలని మీలా తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినవారు ఆలోచించకూడదు. ఇవాళ తీవ్రవాదులకు సంబంధించిన సమస్య, మరొక విషయం గురించి కూడా మాట్లాడారు. మీరు తీవ్రవాదులను అణిచివేసే ప్రయత్నం చేయరు గానీ ప్రతిపక్ష నాయకులు ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. ఫోన్లు ట్యాపింగ్ చేయడం ఏమిటండీ? మీలాంటివారి ఫోన్లు ట్యాపింగ్ చేయవలసిన కర్మ మాకు ఎందుకు పడుతుంది? మీరు ఎమి మాట్లాడుకుంటే ఏమిటి? అసలు మీరు మాట్లాడడానికి ఏముంది?

(అంతరాయం)

మిమ్మల్ని మీరు చాలా ఎక్కువగా ఊహించుకుంటున్నారు. మీరు మాట్లాడేది మేం వినాలనుకుంటున్నామని మీరు అనుకుంటున్నారు. మీకు ఆ లెవల్ లేదు, అంత సీన్ లేదు. మేం మీ ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నామని అనడం కాకుండా మీరు రుజువు చేయండి.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

(అధికార పక్ష సభ్యులు బియ్యం అని అనడంతో డా.నాగం జనార్థనరెడ్డి ఇసుక, గడ్డి అని అన్నారు)

మొత్తంమీద ఇవాళ ఉన్న పరిస్థితులను చూడండి. గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా నిర్ద్వందంగా ప్రతి ఒక్కరూ ఇష్టమున్నా, లేకపోయినా ఒప్పుకోవలసిందే. నక్సలిజం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు విజయం సాధించింది. ఆ విషయాన్ని ఇష్టమున్నా, లేకపోయినా ఒప్పుకోవలసిందే. తీవ్రవాదుల విషయంలో మాకు కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. Inspite of the fact that we are strengthening all our police administration. పోలీసు వ్యవస్థను పూర్తిగా కూలంకషంగా పటిష్టం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒకేసారి ఒక్క నిర్ణయంతో భారతదేశంలో ఏ ఒక్క ఇతర రాష్ట్రంలో అయినా కూడా క్యాబినెట్ నిర్ణయం ద్వారా ముప్పై ఏడు వేలమంది పోలీసులను నియామకంచేయాలని నిర్ణయించలేదు. అటువంటి రికార్డు స్థాయిలో నిర్ణయం తీసుకొన్న ఘనత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానిదే. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గానీ, రాకముందు గానీ ఏ ఒక్క రాష్ట్రంలో అయినా ముప్పై ఏడువేల పోస్టులను ఒక్క క్యాబినెట్ తీర్మానంతో రిక్రూట్ చేసుకొనే పరిస్థితి లేదు. ముప్పై ఏడు వేల పోలీసు పోస్టుల్లో ఇప్పటికే దాదాపు పన్నెండు నుంచి పద్నాలుగు వేల మందిని రిక్రూట్ చేయడం పూర్తయింది. పదిహేను వేల మంది పోలీసుల రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో ఉంది. మిగిలిన రిక్రూట్‌మెంట్ వచ్చే సంవత్సరం జరిగిపోతుంది. నక్సలిజాన్ని సరైన సమయంలో పూర్తిగా నియంత్రించగలిగాం. ఉగ్రవాదం కొత్తగా వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు కేంద్రంగా తయారైంది. తీవ్రవాదాన్ని కంట్రోల్ చేయడానికి గట్టి చర్యలు తీసుకొనేందుకు ప్రత్యేకమైన వ్యవస్థ ఉంటే బాగుంటుందని అనుకున్నాం. సాధారణ ఇంటెలిజెన్స్‌లో ఒక భాగంగా కౌంటర్ టెర్రరిజంకు సంబంధించిన ప్రత్యేక విభాగం ఉంటుంది. దానిలో వంద నుంచి నూట ఇరవై మంది సిబ్బంది ఉంటారు. ఈ విభాగాన్ని పెద్దఎత్తున పటిష్టం చేయాలని, వివిధ విభాగాలలో నిష్ణాతులైన సిబ్బందిని అక్కడ నియమించాలని, ప్రపంచంలోని టెక్నికల్ అడ్వాన్స్‌మెంటు స్థాయికి తగ్గట్లుగా ఈ విభాగాన్ని తీసుకరావాలని, ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదని కొత్త వ్యవస్థను "ఆక్టోపస్'' పేరుతో క్రియేట్ చేశాం. పోలీసు విబాగంలో గానీ మరేదైనా ఇతర వ్యవస్థలో గానీ ఒక కొత్త వ్యవస్థను క్రియేట్ చేయాలంటే అక్కడ తగిన స్థాయి వ్యక్తులను తగినవిధంగా తీసుకొచ్చే కార్యక్రమం చేయాలి. ముప్పై ఏడు వేల మంది పోలీసులను రిక్రూట్ చేస్తున్నాం కానీ వారందరినీ ఒక్క రాత్రిలో నియమించలేం. దాదాపు సంవత్సరం క్రితం ఆక్టోపస్‌ను క్రియేట్ చేయాలని నిర్ణయించడం జరిగింది. నేను ఇంతకు ముందు మనవి చేసినట్లుగా నిర్ణయం తీసుకొని సంవత్సరమైనా కూడా ఇప్పటికి పన్నెండువేల మంది పోలీసులను రిక్రూట్ చేయడం జరిగింది. మరో పదిహేనువేల మంది రిక్రూట్ చేసుకొనే ప్రాసెస్ జరుగుతున్నది. మిగిలిన పోస్టులను వచ్చే సంవత్సరం రిక్రూట్ చేయడం జరుగుతుంది. ఇదంతా ఒక్కరోజులో అయ్యేది కాదు. ఆక్టోపస్ విభాగంలోకి పదమూడు వందల మందిని తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. వారిని రిక్రూట్ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అందుకు అవసరమైన సిబ్బందిని ఎంపికచేసే ప్రక్రియ కొనసాగుతోంది. ప్రత్యేకమైన వ్యవస్థ కావున ఎవరిని పడితే వారిని ఆ విభాగంలో నియమించలేం. సరైన వారిని సరైన సమయంలో ఎంపికచేసి నియమించాలి. ఎవరిని పడితే వరింని ఆ విభాగంలో వేయలేం కాబట్టి అన్నింటినీ చూసుకుని జాగ్రత్తగా ఏ వ్యవస్థలోని పోస్టులను ఫిలప్ చేయడం జరుగుతుంది.

మ.1.00

సదరు విభాగం యొక్క స్ట్రక్చర్ విషయంలో అడిషనల్ డి.జి. ఉండాలా? ఐ.జి ఉండాలా? దాని హెడ్ గా అనే విషయాలు అప్పుడున్న మనుషులను బట్టి, ఒక్కోసారి అవసరాలను బట్టి డిసైడ్ చెయ్యడం జరుగుతుంది. అడ్మినిస్ట్రేషన్‌లో చాలా విషయాలు బయటకి చెప్పడానికి అవకాశముండదు. ప్రతిపక్షాలు ఏదైతే

అది మాట్లాడడానికి అవకాశముంటుందిగానీ, మాకు అటువంటి అవకాశముండదు. ఇటువంటి పరిస్థితులలో ఆక్టోపస్‌లాంటి ఆర్గనైజేషన్స్ ను ఎంత గట్టిగా మనం క్రియేట్ చేసినా కూడా still we have limitations. ఇతర దేశాల ఆరిజన్స్‌తో ఈ టెర్రరిస్టులు వస్తున్నారు. వాళ్లయొక్క బేస్ ఇతర దేశాలలో ఉంటుంది. ఎక్కువగా పాకిస్థాన్‌గానీ, బంగ్లాదేశ్‌గానీ, దుబాయ్ గానీ ఇటువంటి చోట్ల వాళ్ల బేస్ ఉంటోంది. వాళ్ల ఉద్దేశ్యమేమంటే వారి యొక్క అటాక్స్ వల్ల ముస్లిమ్స్ అనే కమ్యూనిటీని ఎలివేట్ చేయ్యాలి. వాళ్లు నిజంగా ఈ దేశంలో డబ్బుతో గానీ మరోవిధంగా మనుషులను లోబర్చుకొని, వాళ్లకు కావలసిన ఇన్‌సెన్టివ్స్ ఇచ్చి వాళ్లదగ్గరనుండి ఇన్ఫర్మేషన్ తీసుకుంటున్నారు. One in a million వాళ్లకు దొరుకుతాడు. వీలున్నంతవరకూ weak mental frame ఉన్న ముస్లిమును ఐడెంటిఫై చేసి వాళ్లకు తమకు కావలసిన విధంగా ట్రైనింగ్ ఇచ్చి వాళ్లదైన శైలిలో ఆ వ్యక్తికి కావలసిన ఇన్సెన్టివ్స్‌ను ఇచ్చి వాళ్ల ద్వారా తమ ఆపరేషన్‌ను సక్సెస్‌ఫుల్ చేసుకునే ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. వాళ్లెవరైనా దొరికినప్పుడు, దొరికినవాళ్లు ముస్లిమ్మైతే మన దేశంలో ఉన్న ముస్లిములంతా పాకిస్థాన్‌తో, బంగ్లాదేశ్‌తో సంబంధం ఉందని పబ్లిసిటీ చేసే ప్రయత్నం కొన్ని రాజకీయపార్టీలు చేస్తున్నాయి. ఎవరో ఒక్కళ్లు అటువంటి తప్పు చేస్తే మొత్తం ముస్లిములందరకీ పాకిస్థాన్‌తో సంబంధం ఉందనే ప్రాపగాండ చేస్తున్నారు. ఇంతకు ముందు అక్బర్ మాట్లాడింది విన్నారు. "We are part of India, we are part of Indian culture and we are part of Indian heritage. No one can separate us from this country. This is our country, our loyalties are with this country" అని ఇంత గట్టిగా మాట్లాడుతున్నప్పుడు, టెర్రరిస్టులు చేస్తున్నటువంటి పనులను అడ్డుకోవలసిన పని ఉందా లేదా అని నేనడుగుతున్నాను. కానీ అనవసరంగా ఉన్నవి, లేనివీ మాట్లాడి పోలీసు వ్యవస్థను నీరు కార్చే ప్రయత్నం చేస్తూ, వారిని డీ మోరలైజ్ చేస్తూ , వాళ్లను రకరకాల ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చెయ్యడం ఏ మాత్రం మంచిది కాదు. O.K. we can understand. రాజకీయ ప్రయోజనాలు రకరకాలుగా ఉంటాయి. 1999 ఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ వాజపేయిగారితో కలిసి ఎన్నికలకు వెడితే బాగుంటుందని కొన్ని రాజకీయ పార్టీలు ఆలోచన చేసి వారితో కలిసి పోటీ చేసి ఉండవచ్చు. 2004 వ సంవత్సరంలో కూడా అదే వారు అనుకొని ఉండవచ్చు. అయితే అటువంటి రాజకీయ పార్టీలకు 1999లో భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీగా కనిపించలేదు. 2004లో కూడా కలిసి పోటీ చేసినప్పుడు మతతత్వ పార్టీగా కనపడలేదు. 2004 ఎన్నికల తర్వాత ఓడిపోయిన తరువాత మాత్రం వారికి బి.జె.పి మతతత్వ పార్టీగా కనిపించింది. ఇవన్నీ రాజకీయమైన కారణాలు. We can understand. నేను దానిగురించి పెద్దగా మాట్లాడదల్చుకోలేదు. ఆ రోజు కమ్యూనిస్టు పార్టీల గురించి కాలంచెల్లిన సిద్ధాంతాలని అని ఉండవచ్చు గాక.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి మనసులో మాట పుస్తకంలో పేజీ నెం.46 లో ''అధికార పక్షం యొక్క కార్యక్రమాలలో మంచివి గుర్తించినా ఒప్పుకోకూడదు. పార్లమెంటులో గానీ, శాసనసభలోగానీ ప్రతిపక్ష వ్యవహార శైలిలో ఒక పార్టీకి మరో పార్టీకి పెద్దగా భేదం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒక భాష మాట్లాడతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో భాష . అధికార పక్ష కార్యక్రమంలో మంచివి గుర్తించినా ఒప్పుకోరు. ఒప్పుకుంటే మళ్లీ ఎన్నిక య్యే అవకాశాలు తగ్గిపోతాయి. వ్యతిరేకించడం వారి ధర్మమవుతుంది. తప్పితే వారి ఉనికి ఉండకపోవచ్చు." మన ఉనికి చాలా ప్రమాదంలో పడింది చంద్రబాబు. ఇదే విధమైన ఆలోచనతో ఉంటే ఈ సారి ఎన్నికల్లో తమ ఉనికి కనపడదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మీరు రాయలేదా ఇది చెప్పండి. ఇది మీ మనసులో మాట అవునా కాదా? అట్లా మాట్లాడకూడదు చంద్రబాబు. నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోవాలి. తప్పో ఒప్పో ఒప్పుకో. మేమర్థం చేసుకోగలుగుతాము. కానీ నేనదేమంటే కొన్ని కొన్ని విషయాలలో ఐనా let us rise above party lines. ఇవాళ మనం ఈ భారతదేశంలో లౌకిక వాదాన్ని నిలబెట్టుకోవలసిన అవసరం చాలా గట్టిగా ఉంది. మన దేశంలో10, 11 శాతం జనాభా ఉన్న ముస్లిములను గానీ, 4,5 శాతం ఉన్న క్రైస్తవ జనాభాగానీ, సిక్కులను గానీ, జైనులను గానీ మరే ఇతర మైనారిటీ వర్గాలను గానీ we just cannot wish them away. We will have to integrate them wholly into the system and into the country. కానీ దురదృష్టవశాత్తు కొన్ని రాజకీయపార్టీలు అదే విధంగా మతాన్నో, కులాన్నో అడ్డం పెట్టుకొని కొన్ని ప్రయత్నాలు చేస్తూంటాయి. ఇటువంటి వాటికి మనం దూరంగా ఉందాము. ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు జాతి అంతా ఒక్కటి.

మ.1.10

మనందరం ఒక్క తాటిపైన నిలబడదాం. టెర్రరిస్టులు అన్నవాళ్లు మరీ ముఖ్యంగా అన్నింటికంటే ప్రమాదకరమైన విషయం ఏమంటే, వాళ్ల బేసులు పక్కదేశాల్లో వున్నాయి. Their bases are totally in neighbouring country. వాళ్లకు కావాల్సిందల్లా ఏదో ఒక విధంగా మతపరమైన కల్లోలాలు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో సృష్టించాలన్నది వాళ్ల ఆలోచన. మనమేమో ఒకళ్లనొకళ్లం విమర్శించుకొని, వారి ఆలోచనలకు ఊతమిస్తే చివరకు నష్టపోయేది మనమే. వాళ్లు అనుకొన్న పద్ధతికి మనం సహకరించిన వాళ్లమవుతాం. వాళ్లు ఏ విధమైన డిజైన్స్‌తో వస్తున్నారో, వాళ్ల ఆలోచనలకు మనం పూర్తిగా సహకరించిన వాళ్లమవుతాం. మనం ఆ విధంగా వారికి సహకరిద్దామా? లేకపోతే నక్సలైట్ల విషయంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్ష పార్టీగా వున్న మేము, మీకు ఇచ్చిన మద్దతు మాదిరిగా కనీసం ఇచ్చి కొన్ని, కొన్ని విషయాల్లో అయినా కూడా రాజకీయాలకు అతీతంగా నిలబడదామా అనే విషయాన్ని కొంచెం జాగ్రత్తగా ఆలోచన చేయండి. కొంచెం దీర్ఘంగా ఆలోచన చేయండి. Let us raise above small political divisions అనే మాట మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి చాలా సమయం ఇచ్చారు, ఆయన చాలా విషయాలు చెప్పారు. అందులో కూడా ఆయన సొంత విషయాలు చెప్పారు, నా గురించి కూడా చాలా విషయాలు మాట్లాడారు. నేను మిమ్మల్ని కోరేది రాష్ట్ర ప్రజలకు కూడా ఒక క్లారిఫికేషన్ వెళ్లాలి కాబట్టి నాక్కూడా తగిన సమయమివ్వమని చెప్పి మిమ్మల్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఈరోజు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో టెర్రరిజం గురించి ఎవరికీ అనుమానం లేదు, తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా రీయిటరేట్ చేస్తున్నాం. టెర్రరిజానికి మతం లేదు, కులం లేదు. వాళ్లు అస్థిరత్వమే ధ్యేయంగా ముందుకు పోతున్నారు. అలాంటప్పుడు ముక్త కంఠంతో టెర్రరిజాన్ని, ఉగ్రవాదాన్ని ఖండించడానికి మేము ముందుకు వస్తున్నాం. అంతేకాదు అధ్యక్షా, ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమానికైనా సరే సంఘీభావం తెలియచేయడమే కాకుండా, మేము పూర్తిగా సహకారాన్నందిస్తామని కూడా మరొక్కసారి మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు, ఈ సభలో ఉండే ప్రతి ఒక్కరికీ, ప్రభుత్వానికి తెలియచేస్తున్నాం.

రెండవది, మంచి అధికారులు. మంచి అధికారులను మీరుపయోగించు కుంటున్నారని చెప్పారు. చాలా సంతోషం. మరలాంటి అధికారులున్నప్పుడు కనీసం ఆర్నెల్లు అక్కడ పనిచేయక్కరలేదా? ప్రతి ఒక్క జిల్లాలో పోలీస్ ఆఫీసర్లను ఐదారు సార్లు మార్చారు. అంటే మీరు రాజకీయాలు కాకపోతే ఏమి చేశారు? మీరు

నాలుగు సంవత్సరాల్లో ఆరు సార్లు ఎస్పీలు, కమీషనర్లను మారిస్తే వారు మంచి అధికార్లవుతారండీ? దాని గురించి మీరొక్క మాట మాట్లాడలేదు. చివరికి ఏ పరిస్థితికి పొయ్యారంటే మీ జిల్లాలో పనిచేసే ఎస్పీ భగవత్‌నైతే, మీ యొక్క సిఐ నారాయణస్వామి అనే ఒకతను డబ్బులు వసూలు చేసి, ఆ డబ్బులు తీసుకొచ్చి మల్లిఖార్జునరెడ్డికిస్తే మీరు ఆ ఎస్పీని మార్చారు. ఎంత మనోవేదన ఉంటుందండీ? ఎన్ని రోజుల్లో మార్చారు?

(అధికార పక్ష సభ్యులనుంచి అభ్యంతరాలు)

నేను అందుకే అడుగుతున్నాను, ఎన్ని రోజుల్లో మార్చారో చెప్పమని అడుగుతున్నాను. సిఐ వచ్చి ఎస్పీని మార్పించే శక్తి.. అది కూడా మామూలు మనుషులు మాట్లాడుకుంటున్నారు, ఎవరో కాదు. అవన్నీ మీరు సమాధానం చెప్పాలి. అధ్యక్షా, ఈరోజు ఆయనే ఒప్పుకున్నారు. వినే ఓపిక లేకపోతే ఎట్లా? మీరు రిజాయిండరివ్వండి. ఇప్పుడు...

(ఈ సందర్భంలో అధికార పక్ష గౌరవ సభ్యులు శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, అసెంబ్లీలో మీరు మాట్లాడుతున్నారని గుర్తుంచుకోండి అని అనసాగారు )

అసెంబ్లీలోనే మాట్లాడుతున్నాను. కూర్చోవయ్యా నువ్వు. వూరికే మాట్లాడతావు. అసెంబ్లీ కాకపోతే, ఏమనుకుంటున్నావు నువ్వు? ముఖ్యమంత్రి అసెంబ్లీలోనే మాట్లాడాడు. ఆయనేమన్నా మయసభ అనుకున్నాడేమో! ఇది మయసభ కాదు, అసెంబ్లీ. అధ్యక్షా, నేను మీతో మాట్లాడుతున్నాను. వారితో కాదు, మీరు సభను ఆర్డర్‌లో పెట్టండి.

(ఈ సందర్భంలో అధికార మరియు ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : స్పీకర్ సార్, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

MR. SPEAKER : One minute. మీరు (శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి గారిని ఉద్దేశించి) కూర్చోండి.

శ్రీ కడియం శ్రీహరి : సార్, మీరు చెబుతున్నా కూర్చోవడం లేదు. ఎట్లాగండీ?

SRI. N. KIRAN KUMAR REDDY : Sir, let it be in writing.

(INTERRUPTIONS )

MR. SPEAKER : Please, go back to your seats (to the Main Opposition party leaders) See, the whole debate is over now, only few clarifications. Few clarifications అన్నప్పుడు ప్రధానమైన ఇష్యూలపైన you can seek the clarification and close the matter. Chandrababu Naidu garu if any allegations, very specific allegations you have been made you can substantiate with some documentary evidence, that can be looked into.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒక్క విషయం ....

SRI. N. KIRAN KUMAR REDDY : You want to quote the rules?

MR. SPEAKER : I have made it very clear, if any personal allegation is to be made you are entitled, provided you have to give a notice, but without notice personal allegations cannot be made. Chandrababu Naidu garu, no personal allegations. This is only clarification now. ఇప్పుడు వారు మాట్లాడారు, గవర్నమెంట్ నుంచి రిప్లై వచ్చింది. This is only specific clarifications on the subject. Now, I am making it very clear. వెంకట్‌రెడ్డి గారూ.. ఈ డిబేట్ ఏ స్థాయికి వచ్చిందంటే, now we have to conclude. Personal allegations, political allegations అన్నీ అయిపోయాయిప్పుడు. Now, there is no further scope for allegations. If anybody indulge in allegations during the clarification, it will not be allowed. Only ask specific points Otherwise, I will close the House, after this. Yes, Chandrababu Naidu garu, it applies to all the members in the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒక చిన్న విషయం. మీరు నన్ను నోటీసివ్వమని అన్నారు. నేను నోటీసు పంపిస్తాను. ముఖ్యమంత్రి పదేపదే నా పేరు తీసుకుని, మొత్తం అలిగేషన్స్ అన్నీ పెట్టారు. అప్పుడు మీకు ఆ ఆలోచన రాలేదు.

MR. SPEAKER : Chandrababu Naidu garu, every time if you keep questioning the Chair, it is not proper. You have to listen. ఇప్పుడు సుమారు 5 గంటల సేపు ఈ చర్చ జరిగింది. ఈ 5 గంటలు చర్చలో పాల్గొనేటప్పుడు, ఇటువైపు, అటువైపు అలిగేషన్స్, కౌంటర్ అలిగేషన్స్ వచ్చాయి. I am not blaming any party or person for that. I am just brining it to the notice of the House, that enough is enough. The Government reply has to come. గవర్నమెంట్ రిప్లై వచ్చిన తరువాత, before the government reply మీరు కొన్ని ప్రశ్నలేసారు, వారు సమాధానాలు చెప్పారు. మళ్లీ మీరడిగారు, మళ్లీ వారు చెప్పారు. At the time of conclusion, ముఖ్యమంత్రి గారు రిప్లై ఇచ్చారు. దానిపైన if there is anything specific on one or two issues, you can kindly go into it. Again, the whole thing I will revive అంటే, it will not be permitted. I am very sorry to say this. The subject is very important. You please have your personal allegations if you have any, save it for some other day. This is a very important issue. I will not permit anything beyond this. Enough is enough on the subject on the terrorism, on the security, on the people you can seek clarification. Beyond that nothing-else will be allowed.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మళ్లీ నేను కూడా రికార్డులను స్ట్రెయిటెన్ చేయాలి. ఇదే హౌస్‌లో నిన్న కూడా ముఖ్యమంత్రి గారు రెండు గంటలు మాట్లాడారు, నన్ను గురించే మాట్లాడారు. నిన్న కూడా మీరు మైకు ఇవ్వకపోతే, బయటకు పోయి నేను ప్రెస్ వాళ్లకు చెప్పుకున్నాను. అంటే ఈ రోజు కూడా అధ్యక్షా, మీరు ఇవ్వరని...

మిస్టర్ స్పీకర్ : నేను మైకు ఎందుకు ఇవ్వలేదు? మీరు మధ్య, మధ్యలో మాట్లాడుతూ నేను మైకు ఇవ్వడం లేదు అనేది మంచిది కాదు.

మ. 1.20

నేను మైక్ ఇవ్వలేదని మీరు మధ్య మధ్యలో మాట్లాడితే it is not good చంద్రబాబు నాయుడుగారు నిన్న ఏమి జరిగింది? మీరు ప్రొటెస్ట్ రిజిస్టర్ చేసి బయటకు వెళ్లారు. తరువాత రామకృష్ణుడు గారు ఇచ్చిన రూలింగ్ ఉన్నది – ఏదైనా పొలిటికల్ పార్టీ వారు if they make any allegations దానికి

రిప్లై ఇచ్చే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వం ఒకవేళ మాట్లాడే సమయంలో that is final, if you feel that there is something more దీంట్లో ఇంకేదైనా ఉంటే మళ్లీ నోటీస్ ఇవ్వండి I will permit అని చెప్పాను. These are established norms which are being practised here.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఛైయిర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం ఉందా?

మిస్టర్ స్పీకర్ : నేనదే చెప్పాను కదా.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ముఖ్యమంత్రి గంటన్నర నాగురించే మాట్లాడారు అప్పుడు పర్సనల్ నోటీసు ఇవ్వమని మీరెందుకు చెప్పలేకపోయారు? పర్సనల్ అలిగేషన్స్ చెయ్యలేదా? రికార్డ్సు వెరిఫై చెయ్యండి. నేను ఈ రోజు నోటీసు ఇచ్చి మాట్లాడుతున్నాను.

MR. SPEAKER: Chandrababu Naidu garu I will not come into the debate. This is not right for the Chair to enter into a debate with the Members. But, I am making it very clear clarification on the subject. If the House continues on personal mastters will adjourn the House. Enough is enough. With due respect not only to you but also to the entire House, my humble request to the floor leaders is please confine yourself. You have made allegations they have made allegations. అలిగేషన్స్‌తో 5 గంటల సమయం అయిపోయింది. If you seek any clarification beyond that I will not permit.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఎంతమంది ఎస్‌పిలను, కమీషనర్లను, ఇతర పోలీసాఫీసర్లను ఈ అయిదేళ్లలో ఎన్నిసార్లు మార్చారు? కారణాలేమిటో చెప్పండి. అధ్యక్షా, చెన్నారెడ్డి విషయం మాట్లాడారు. చాలాసార్లు ఇదే హౌస్‌లో ఆయన చెప్పిన మాటలను ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. అదేమంటే విజయవాడ నుండి, కడప నుండి మనుషులను తీసుకువచ్చి మత కలహాలను సృష్టించారు. అందువల్ల నేను దిగిపోవలసి వచ్చింది అని ఇదే హౌస్‌లో ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చారు. అన్ని రిపోర్ట్సు ఉన్నాయి. రాష్ట్ర ప్రజానీకానికి అన్నీ తెలుసు.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, కడప, విజయవాడ నుండి కొంతమంది రౌడీలను తీసుకువచ్చి మతకలహాలను చేసినట్లు ఆయనకున్న అనుమానంతో మాట్లాడారు. అది నిజమువునా? కాదా? తెలుసుకునేందుకు ఎంక్వైరీ కమీషన్‌ను వేశారు. ఆ కమీషన్ ఆఫ్ ఎన్క్వైరీ రిపోర్టును శాసనసభకు పెట్టిస్తేవరు? దానిగురించి జవాబు చెప్పాలా వద్దా? అధ్యక్షా, గోబెల్స్ అనే పెద్దమనిషి గురించి ఈ సందర్భంగా గుర్తు చేస్తాను. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్‌కు సంబంధించిన ప్రచార సారధి ఆయన. ఆయనకు ఒకే ఒక నమ్మకం అదేమంటే ఒకే అబద్ధాన్ని మాటిమాటికీ చెబితే అది నిజమని ప్రజలు నమ్ముతారు. నిజంగా గోబెల్స్ తెలుగుదేశం పార్టీ వారికి ఆరాధ్యదైవం . గోబెల్స్ చెప్పినట్లు మీ ప్రయత్నాలు మీరు చేస్తున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో నేనొక్కడినే సచ్ఛీలుడిని ప్రతి ఒక్కరూ నామీద అటాక్ చేస్తున్నారు, మా నాన్నగారిని చంపేశారు అని చెబుతున్నారు. రాజశేఖరరెడ్డి గారూ

మీరే కన్‌ఫెస్ చేశారు. మీ మీద సెక్రటేరియట్‌లో కాల్పులు జరిపారు. మేము అప్పుడు రాజకీయాలలో లేము. ఎవరు కాల్పులు జరిపారు? ఎందుకు చేశారో తెలియచెప్పాలి.

(అంతరాయం )

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మీరు టైం ఫిక్స్ చెయ్యండి వాటికి సంబంధించిన చర్చ పెట్టుకుంటాము. ఇంకా మల్లెల బాబ్జీకి సంబంధించి, బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాల్పుల సంగతి మాట్లాడుకోవలసిందే. గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పు చంద్రబాబు – బాలకృష్ణ ఇంట్లో తుపాకీ పేలి మనిషి ప్రాణాపాయ పరిస్థితిలో ఉంటే మేము దానిని రాజకీయం చేసే ప్రయత్నం చేశామా? నువ్వు చెప్పయ్యా. పద్ధతి కాదు ఇది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, హిస్టరీ చూసుకుంటే వాస్తవాలు బయటకు వస్తాయి. ఈ హౌస్‌లో ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి , ఆనాటి హోం మినిస్టర్ మైసూరారెడ్డిగారు డయాస్‌పైన ఉంటే చెప్పులు వేశారు. ప్రధానమంత్రిపైన, ముఖ్యమంత్రిపైన చెప్పులు వేయించలేదు, హోంమినిస్టరుపైన చెప్పులు వేయించామని ఇదే ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. అదీ ఈయన నైజం.

MR.SPEAKER: We will leave it now. Lets us not deviate from the main question into some personal allegations. ఇప్పుడు మీరు బయట రక్షణ విషయంలో ఏమైనా అలిగేషన్స్ ఉంటే చెప్పండి. పర్సనల్ విషయాలు వద్దు. We have taken enough time for personal allegations. On security if you have anything you can ask and closed the issue. Kindly, understand me.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ముఖ్యమంత్రిగారి తండ్రిని చంపేస్తే నేను కారణమని అన్నారు. ముఖ్యమంత్రిగారిపైన తుపాకులు పెట్టి కాల్పులు చేస్తే మేము కారణమంటున్నారు. అది వాస్తవం కాదని చెప్పుకోవాలి కదా.

(అంతరాయం )

MR. SPEAKER : I will cut the mike. On the security if you want to ask anything then it will be permitted.

మ.1.30

On the security, if you want to ask anything, please go with it… I am sorry, this is not the way…..That's enough now….. We are not sending a right message. We will stop here…I am sorry, that's enough.

DR NAGAM JANARDHAN REDDY: (pointing to Sri Nara Chandrababu Naidu) Let him conclude.

MR SPEAKER: We will meet again at 4.30 p.m. But, enough is enough….Ample opportunities have been given. The question is closed now. We cannot reopen it and continue like this.

The House is adjourned to meet again at 4.30 p.m.

(Then the House adjourned at 1.32 p.m. to meet again at 4.30 p.m., on Thursday, the 4th December, 2008)

శాసన సభ తిరిగి సాయంత్రం 4.30 నిముషములకు సమావేశమైనది
( అధ్యక్ష స్థానంలో ప్యానల్ చైర్మన్ శ్రీ బి.వేదవ్యాస్ ఉన్నారు)

## చట్టబద్ధ తీర్మానము

### 1. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.15 ) (నిరాకరించబడినది)

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move;

"That this House disapproves the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No. 15 of 2008) promulgated by the Governor on 11th November, 2008."

CHAIRMAN: Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

### 1. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (నాల్గవ సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ బిల్లు నెం.34 ) (ఆమోదించబడినది)

SRI KONERU RANGA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now discussion both on the Statutory Resolution as well as Bill.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 84,85 మున్సిపాలిటీస్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. జెఎన్ఎన్‌యుఆర్ఎం వివిధ కాంపోనెంట్ల క్రింద దాదాపు సుమారు 200 ప్రాజెక్టులకు మనం పనులు చేయిస్తు న్నాము. మేయర్, చైర్‌పర్సన్సు పదవుల్లో చేరి 3 సంవత్సరాల కాలపరిమితి పూర్తి అయినందున కొంతమంది మేయర్ల, చైర్‌పర్సన్సుపైన అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం కలదు. స్వయాన మేయర్లు, చైర్‌పర్సన్సుపైన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టుటకు 3 సంవత్సరాల నుంచి 4 సంవత్సరాలకు వ్యవధి పెంచుటకు సంబందిత నిబంధనలను సరళించడం జరుగుతోంది. దాదాపు 9 వేల కోట్ల రూపాయలుతో మున్సిపాలిటీలలో, కార్పొరేషన్సులో ప్రజాహితమైన అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ విధమైన అవిశ్వాస తీర్మానం పెట్టినట్లయితే పనులు కూడా ఆగిపోయి పెద్ద కన్‌ఫ్యూజన్ అయ్యేటటువంటి అవకాశం వుంటుంది కనుక పట్టణాలలో అభివృద్ధి కొరకు ఈ నాడు జరుగుతున్నటువంటి పథకాలు అన్ని కూడా అమలు చేయడం కోసం ఈ 3 సంవత్సరాల కాల పరిమితిని4 సంవత్సరాలుగా చేస్తూ అవిశ్వాస తీర్మానాన్ని 4 సంవత్సరాలు తరువాత పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఆ నాడు మనం వెంటనే చట్టంలో పెట్టడానికి అవకాశం లేదు, కారణం ఏమంటే అప్పుడు అసెంబ్లీ లేదు. కనుక ఆర్డినెన్సు జారి అయినది. ఈ బిల్లును ఇక్కడ ప్రవేశ పెట్టడం జరుగింది. ఇది చిన్న బిల్లు అందుచేత గౌరవ సభ్యులు అందరు కూడా ఈ బిల్లును ఆమోదించినట్లయితే ఇవాళ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్ని కూడా మంచిగా

చేసుకోడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పి నేను గౌరవ సభ్యులను ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోధించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఈ ఎమెండుమెంటు ద్వారా ప్రభుత్వం స్థానిక స్వపరిపాలనకు ప్రజాస్వామ్య స్పూర్తికి విరోధం కల్గుతుంది. ఎందుకంటే 73,74 రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలను అక్కడ వుండే నిర్ణయాలను ప్రభుత్వం తనకు అనుకూలంగా నిర్ణయాల్లో జోక్యం చేసుకొనే నిర్ణయం చే రతావున్నది అనే దానికి ఈ బిల్లు ఒకటి నిదర్శనం . ఎందుకంటే మంత్రిగారు ఉద్దేశ్యాలు చెప్పినప్పుడు ఒక మాట చెప్పారు. ఇవాళ బిల్లు ఎందుకు తెచ్చారు అంటే మున్సిపాలిటీలలో 200 ప్రాజెక్ట్సు జరుగుతున్నాయి, 9వేల కోట్ల రూపాయలు పనులు జరుగుతున్నాయి అట, ఇక్కడ ఏదన్నా పరిపాలనలో చైర్మ న్‌ల మీద 3 సంవత్సరాలు తరువాత అవిశ్వాస తీర్మానం పెట్టవచ్చునని చట్టంలో వుంది. దానికి సంబంధించిన నియమనిబంధనలలో 2/3 వంతు స్ట్రెంగ్త్ ఉండడం, మాత్రమే కాకుండా వాళ్లు హాజరు అవ్వాలి. వాటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని స్థానికసంస్థల్లో నిర్ణయం చేసుకొనే అధికారం వున్నది దానికి గండికొట్టే విధంగా ఈ బిల్లు ఉన్నదని మేము తెలియచేస్తున్నాము. ముఖ్యంగా మేము అడిగేది ఒక్కటే, ఈ బిల్లు అభివృద్ధి పేరుతో ఈ ఎమెండుమెంటు తెచ్చారు. ఇవాళ మనం చూస్తున్నాము మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు రాజినామా చేశారు, కొత్త ముఖ్యమంత్రిగారు వస్తున్నారు. కాంగ్రేస్ పార్టీ పరిపాలించే రాష్ట్రాలలో మంత్రులు మారుతున్నారు అభివృద్ధి ఆగిపోతావుందా? కేవలం అభివృద్ధి అనేది ఒక ముసుగు మాత్రమే. ఆ ముసుగు పేరుతో తమనితాము కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు తప్పితే ఇది ఇంకొకటి కాదని చెప్పి మేము తెలియచేస్తున్నాము. క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొన్న తరువాత దాదాపు 2, 3 నెలలు కాలం ఆగింది. ఆగడానికి కారణం ఏమిటి? కేవలం ఒకేఒక మున్సిపాలిటి మా జిల్లాకు సంబంధించిన తెనాలి మున్సిపాల్టీలో అవిశ్వాస తీర్మానం అవగానే ఆర్డినెన్సు వచ్చింది. ఎందుకంటే కేవలం ఆ మున్సిపాల్టి ఉందని, ఆ ఉద్దేశ్యంతోనే ఆర్డినెన్సు జారీ చేయకుండా ఆపి తెనాలి మున్సిపాల్టీ అవగానే ఆర్డినెన్సు జారీ చేశారు. నేను అనుకోవడం ప్రభుత్వం, డిసిసి అధ్యక్షులు వారిని సంతృప్తి పర్చడానికి చేసినట్లు వుంది ఇంకొకటి కాదు. నేను అడుగుతున్నాను స్థానికసంస్థల యొక్క ఖచ్చితమైన చట్టాల ద్వారా మన రాజ్యాంగ పరంగా వారికి కొన్ని అధికారాలు, విధులు ఇచ్చినప్పుడు ప్రభుత్వానికి జోక్యం చేసుకొనే అధికారం ఎక్కడ వున్నదని మేము అడుగుతున్నాము. స్థానికసంస్థలను బలోపేతం చేసేదానికి ప్రభుత్వం ప్రమేయం వుంటే ఫర్వాలేదు కాని స్థానిక సంస్థలకు సంబంధించిన నిర్ణయాల్లో ప్రభుత్వం ఈ రకమైన నిర్ణయాలు చేయడం చాలా శోచనీయం . ఎందుకంటే గతంలో కూడా చూశాము మున్సిపాలిటీలకు డైరక్టు ఎలక్షన్సు ఉండేవి అవిశ్వాస తీర్మానాల బాధలు వుండేవి కావు. ఆ రోజు ఏ విధంగా అయినాసరే మున్సిపాలిటీలను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవాలని చెప్పి డైరక్టు ఎలక్షన్సు తీసివేసి ఇన్‌డైరక్టు ఎలక్షన్సు తీసుకువచ్చింది ఈ ప్రభుత్వమే. ఆ రోజు తమ మనుగడ కోసం ఎన్నికల్లో అక్రమ మార్గాల ద్వారా అధికారాన్ని సంపాధించాలనే ఆలోచనతో మున్సిపల్ చైర్మన్‌కి ఇన్‌డైరక్టు ఎలక్షన్సు తీసుకొనివచ్చారు .

సా . 4 . 40

ఈ రోజు డైరెక్ట్ ఎలక్షన్స్ ఉండి ఉంటే ఈ ఎమెండ్‌మెంట్ తీసుకుని రాకుండా ఉండేవారు, ఈ ఆర్డినెన్స్ ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేదా అని అడుగుతున్నాను . కేవలం స్థానికసంస్థలను పూర్తిస్థాయిలో తమ చెప్పుచేతలలో పెట్టుకుని, తమకు అనుకూలంగా , తాము అనుకున్న విధంగా నడిపించాలనే ఉద్దేశ్యంతో ఎమెండ్‌మెంట్ ఇప్పటికిప్పుడు చేస్తున్నారనేది సుస్పష్టం . మీరు ఈ

ఆర్డినెన్స్ తెచ్చిన తరువాత హైకోర్టులో ఎన్ని కేసులు ఉన్నాయి ? చాలా మంది అవిశ్వాసం నోటీసు ఇచ్చిన తరువాత హైకోర్టుకు వెళ్లారు . ఎన్ని కేసులు పెండింగ్ వున్నాయి వాటి గురించి తెలియజేయాలని కోరుతున్నాను . పూర్తిస్థాయిలో ప్రభుత్వ ప్రాజెక్టుల ముసుగులో ఈ ఎమెండ్‌మెంట్ తెస్తున్నారు . ఎందుకంటే కేవలం ఛైర్మన్లు మారినంత మాత్రాన అధికార యంత్రాంగం ఉండదా ? వాళ్లే కౌన్సిలర్లుగా ఉంటారు . మనుషులు వాళ్లే ఉంటారు . పదవులు మారడం తప్ప ఇంకొకటి కాదు . దానితో అభివృద్ధి ఆగుతుందని ఈ ఎమెండ్‌మెంట్ తేవడం కాదు, తేవడానికి ఏదో కారణం కావాలి కాబట్టి దీనికి అభివృద్ధి అనే మంచి ముసుగు వేసి అటువంటి పెద్దమనిషి ఇటువంటి బిల్ ప్రవేశపెట్టడం సరైనది కాదు . ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం . ఎవరికైనా, ప్రతి వ్యవస్థలోను చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉంటాయి . విధి విధానాలు ఉంటాయి . స్థానికంగా ఉన్నవాటిని సరిచేసుకుంటూ అందులో కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది . అసలు మూడు సంవత్సరాలు ఎందుకు పెట్టారు ? స్థానిక సంస్థలలో ఉన్నవారికి పరిపాలనలో అవగాహన ఉండాలి కాబట్టి మూడు సంవత్సరాలు పెట్టారు . దీనిని నాలుగు సంవత్సరాలు చేయాలని, స్వార్థపరమైన నిర్ణయాలతో వచ్చింది . కేవలం వాళ్లు అనుకున్న మునిసిపాలిటీ యొక్క అవిశ్వాస తీర్మానం ఐపోయిన తరువాత ఆర్డినెన్స్ తేవడం జరిగింది అనేది జగమెరిగిన సత్యం . మిగతావారికి ఎవరు అడ్డం పడుతున్నారు ? వాళ్లు అనుకున్న మునిసిపాలిటీ ఐపోతే సరిపోతుంది . మిగతా వారికి ఎటువంటి నిర్ణయాలు స్థానికంగా చేసుకునే అధికారం లేకుండా చేయలేదు . స్వర్గీయ రాజీవ్‌గాంధీ గారు పేరు మాటి మాటికి చెబుతున్నారు . 73, 74 రాజ్యాంగ సంవరణ ద్వారా స్థానికసంస్థలు బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగ సవరణ తెస్తే ఈ ప్రభుత్వం తమకు కావాలని అనుకున్నపుడు , తమకు అనుకూలంగా ఎప్పటికప్పుడు నిర్ణయాలు మార్చుకుంటూ ప్రజాస్వామ్య సంస్థలను, ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్నారు . మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తేది, దయచేసి ఈ బిల్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నరేంద్ర కుమార్‌గారు మాట్లాడుతూ మునిసిపాలిటీలను చెప్పుచేతలలో అనే పదం మాటి మాటికి వాడారు . వారంతా గౌరవంగా ఎన్నికయినవారు . ఈ పదం వలన వారు బాధపడతారు . వారికి స్థాక సంస్థలంటే గౌరవం ఉంది కానీ యాస, ప్రాస కోసం బహుశా ఆ పదం వాడి ఉంటారు . మా మిత్రులు మారెప్పగారు కూడా హాస్య కవితలతో ఇట్లాగే మాట్లాడుతారు . వారిని ఆ పదం విత్‌డ్రా చేసుకోమని చెప్పండి . లేకపోతే దానిని రికార్డుల నుండి తొలగించండి .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నిజంగా రఘువీరా రెడ్డిగారికి స్థానిక సంస్థల మీద అంత ప్రేమ ఉండడం నాకు చాలా ఆనందంగా ఉంది . దయ్యాలు వేదాలు చెబుతున్నాయి . 73, 84 రాజ్యాంగ సవరణ , మహాప్రభో వద్దు అంటున్నా కూడా వారికి ఎటువంటి అధికారాలు లేకుండా చేశారు . మునిసిపాలిటీలకు గానీ,జడ్‌పిలకు గానీ, మాకు ఎటువంటి అధికారాలు లేవు, ఇన్‌చార్జీ మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలకు తప్ప అధికారాలు ఎక్కడా లేవు . వారు ఉన్నదే అన్నారు . దానివలన ఎవరు బాధపడుతున్నారో మీరే చెప్పాలి . ఈ బిల్‌కు సంబంధించి మంచి బిల్లే కానీ పెద్దాయన ఈ బిల్ ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషం . నాలుగు సంవత్సరాలు ఎందుకు ఇంకొక సంవత్సరం కూడా పెడితే ఎటువంటి ఇబ్బంది ఉండదు . అట్లా పెడితే సరిపోయేది . అందుకని ఈ నాలుగు సంవత్సరాలు తేవడం అంటే నరేంద్రకుమార్‌గారు చెప్పింది కరక్టు . అవిశ్వాసానికి గురైన

ఛైర్మన్ ఎప్పుడన్నా నాకు కలిసి చెబుతుంటాడు . నా తరువాత నేను వెళ్లిపోయిన తరువాత పెట్టారని అంటుంటారు . ఇంత కీన్ అబ్జర్వేషన్‌తో ఆర్డినెన్స్ తేవడం అనేది గమనించే నేను డిసప్రూవల్‌కు పెట్టాను . ఎప్పుడైనా సరే స్థానికసంస్థలకు రెండు లక్షలు లేక మూడు లక్షల రూపాయలు ఇంకా పలకకపోతే మరింత పెంచుతారు . వూడదీసే సంప్రదాయం ఉన్నవాళ్లు బయట ఎవరూ లేరు . మీ కాంగ్రెస్ వాళ్లే ఉన్నారు . మా నల్లగొండ జిల్లాలో మా వెంకట రెడ్డిగారికి తల బరువు ఉంటే, మా జానా రెడ్డిగారు ఆ తలబరువు తీసివేశారు . ఎన్నికల తరువాత రాముడెవరో, రాకాసెవరో తరువాత చూద్దాము . మీ ఉద్దేశ్యం కరక్టుగా లేదు . ఎవరైతే న్యాయం కోసం అడుగుతారో వాళ్లు క్లీన్ హ్యాండ్స్‌తో ఉండాలి . Who seeks equity must do equity. ఇది క్లీన్‌హ్యాండ్స్‌తో తెచ్చిన బిల్లు కాదు . మోటివేషన్ ఉంది . మీవాళ్ల తలనొప్పి తగ్గించడానికి మాత్రమే ఈ బిల్ తెచ్చారు . ఇది వద్దని అన్నా, అవునని అన్నా మంచి బిల్లే . కాకపోతే క్లీన్‌హ్యాండ్స్‌తో తేకపోవడం బాధాకరంగా ఉంది . ఈ బిల్లుకు సంబంధించి ఆ ఒక్క సంవత్సరం కూడా వదులుకోకుండా ఐదు సంవత్సరాలు చేస్తే చాలా పర్‌ఫెక్ట్‌గా ఉండేది . ఒక్క సంవత్సరం ఇంకా ఎందుకు ఇబ్బంది పడడం అని ఈ సందర్భంగా తెలియజేస్తూ, , ఒక్క విషయం చెప్పమనండి, ఇప్పుడు రాష్ట్రంలో 900 మంది పైన ఉన్నవారిలో ఎంతమందిపైన అవిశ్వాస తీర్మానం వచ్చింది ? వాటి వివరాలు మీ దగ్గర వున్నాయా ? ఒకాయన హరి కథ చెబుతున్నాడు, అందరూ వెళ్లిపోయినా కూడా ఆయన అట్లాగే చెబుతున్నారు . ఒక్కడు మాత్రం కూర్చుని చూస్తున్నాడు అందరూ వెళ్లిపోయిన తరువాత నువ్వు ఒక్కడివే నా కథ అంత ఇంటరెస్ట్ వింటున్నావని హరిదాసు అంటే, నా చాప కోసం కూర్చున్నాను, నువ్వు ఎగురులాడే చాప నాది . చాప ఇచ్చేస్తే నేను కూడా పోతాను అని ఆయన చెప్పాడట . అట్లాగే మంత్రిగారు చేసింది ప్రజల కోసం కాదు . మీ వాళ్ల కోసం చేస్తున్నారు . కథకోసం కాదు . చాపకోసం చేస్తున్నారు . క్లాన్ హ్యాండ్స్‌తో కాదని తెలియజేస్తున్నాను .

షేక్ నాజర్‌వలీ(విజయవాడ-వెస్ట్) : అధ్యక్షా, ఈ స్థానికసంస్థల విషయంలో 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం వారికి నిధుల కేటాయింపు ప్రతిపత్తి కలుగజేయాలని నిర్ణయం ఉంది . ఇది మటుకు అమలుజరగడం లేదు . గతంలో మూడు సంవత్సరాలకు అవిశ్వాస తీర్మానం పెట్టే హక్కు ఉంటే దానిని నాలుగు సంవత్సరాలకు పెంచాలని ఆర్డినెన్స్ ఎమెండ్‌మెంట్‌ను మంత్రిగారు పెట్టారు . ఇది పెట్టడానికి కారణం ఏమిటి ? ఈరోజు ఇలాంటి అవిశ్వాస తీర్మానానికి సంబంధించి కేసులు రాష్ట్రంలో ఎన్ని వున్నాయి ? వాటిని దృష్టిలో పెట్టుకుని ఈ నాలుగు సంవత్సరాలు పొడిగింగాలని దీనిని ప్రభుత్వం ప్రవేశెపెబుతున్నారు . ఇది సరైనది కాదు . అభివృద్ధి జరుగుతున్నదనేది వాస్తవం . అయితే, అవిశ్వాసానికి అర్హులైన వారిపైన స్థానికసంస్థలలో అవిశ్వాసం పెడతారు తప్ప దానిని పొడిగించాలని అనడం సరైనది కాదు . అవిశ్వాసానికి గురైన వాళ్లు అధికారంలో ఉండి అమలుచేయడం అంటే సరైన విధానం కాదు . ఈ బిల్ కరక్టు కాదు . దీనిని మార్చుకోవాలనే నిర్ణయం వ్యతిరేకించుతూ, ఈ నాలుగు సంవత్సరాలు అనేది నర్సింహయ్యగారు చెప్పారు . ఐదు సంవత్సరాలు పొడిగిస్తే ఎవరికీ ఏ సమస్య లేకుండా పోయేది . దీనిని ఆలోచించాల్సిన అవసరం ఉంది . ఈ ఆరినెన్స్‌ను సవరించాల్సిన అవసరం లేదు అనేది మనవిచేస్తూ, దీనిని మాపార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నాను .

సా.4.50

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, గౌ.మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగారు, స్థానిక సంస్థల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల మీద నాలుగు సంవత్సరాల పదవీ కాలం తర్వాతే అవిశ్వాస తీర్మానం పెట్టే విధంగా చట్టానికి సవరణ తీసుకుని వస్తూ ప్రవేశపెట్టిన బిల్లు మంచిదే అయినప్పటికీ, ఇక మిగిలిన ఆ ఒక్క సంవత్సరం కూడా ఎందుకు, దాన్ని కూడా తీసేస్తే బాగుంటుందని మా పార్టీ అభిప్రాయం. ఇప్పటికే, సర్పంచులు, ఎం.పి.పి. ప్రెసిడెంట్లు ఎంతో నరకయాతన అనుభవిస్తున్నారు. మేము ఆ రోజే చెప్పాము ప్రత్యక్ష ఎన్నికలుండాలి, పరోక్ష పద్దతి బాగోలేదు అని. కాని పరోక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. అయితే ఇది అధికారంలో ఉన్న వారికే కలిసి వస్తుంది. అందుకుని పరోక్ష ఎన్నికలు నిర్వహించారు. అయితే నేను కోరేదేమిటంటే, ఆ మిగిలిన ఒక్క సంవత్సరం కూడా ఎందుకు, పూర్తిగా అయిదు సంవత్సరాల వరకు స్థానిక సంస్థల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు పదవిలో ఉండే విధంగా అమెండ్‌మెంట్ తీసుకుని వస్తే బాగుటుందని సూచిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును తీసుకుని వచ్చేవిషయంలో ప్రభుత్వం ఎంతవరకు justify చేసుకోగల్గుతుంది? ఇప్పుడు మూడు సంవత్సరాలు ఉన్న దాన్ని నాలుగు సంవత్సరాలు చేస్తున్నారు. అయితే పదవి చివరి అయిదవ సంవత్సరంలో నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టుకోవచ్చును అన్నట్లుగా అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చారు. చేసేదేదో అయిదు సంవత్సరాలు ఉన్న చేయండి. లేకపోతే మూడు సంవత్సరాలు ఉన్న దాన్ని రెండు సంవత్సరాలకు తగ్గించండి. ఆరోజునే అందరూ చెప్పారు, ఇన్‌డైరక్టు ఎలక్షన్స్ మనకు వద్దు డైరక్టు ఎలక్షన్స్ పెట్టండి, అంటే మీరు వినకుండా ఇన్‌డైరక్టు ఎలక్షన్స్ పెట్టారు. పెట్టిన తరువాత అనేక సమస్యలు వచ్చాయి. ఇవేమి కొత్తవి కాదు. చాలా రోజుల నుండి వస్తున్నాయి. ఇప్పుడేదో అసెంబ్లీ ఎలక్షన్స్ వస్తున్నాయని, పార్లమెంట్ ఎలక్షన్స్ వస్తున్నాయని, JNNURM పనులు పురోగతిలో ఉన్నాయి, అవన్నీ ఆగిపోతాయనే నెపంతో, అర్థరహితమైన పద్ధతిలో ప్రభుత్వం పూర్తిగా రాజకీయపరమైన దృక్పథంతో ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకుని వచ్చింది. కాబట్టి మీరు ఎలాగూ నాలుగు సంవత్సరాల కొరకు బిల్లు పెట్టారు కాబట్టి దాన్ని అయిదు సంవత్సరాలకు పొడిగిస్తూ అమెండ్‌మెంట్ తీసుకుని రండి, పరవాలేదు. అదొక పద్దతిగా ఉంటుంది. చివరి సంవత్సరంలో నో కాన్ఫిడెన్స్ మోషన్ ఎందుకు? నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని, మరో సంవత్సరంలో స్థానిక సంస్థలు ఎలక్షన్స్‌కు పోయే ముందు అవిశ్వాస తీర్మానాన్ని తీసుకుని వస్తే, ఏ విధంగా వాళ్లు అభివృద్ధి పనులు చేసుకోగల్గుతారు? ఈ అమెండ్‌మెంట్‌ను ప్రభుత్వం ఏ విధంగా justify చేసుకోగల్గుతుంది? చివరి సంవత్సరంలో అవిశ్వాస తీర్మానం తీసుకుని వస్తే, దాని ఆమోదం కొరకు నెల రోజుల సమయం కావాలి, ఆ తర్వాత మరో నెల రోజులు అవసరం ఓటింగు కొరకు. ఇక మిగిలిన టైమ్ ఎంత? చివరి ఆరు నెలలు. ఆ ఆరు నెలల కోసం నో కాన్ఫిడెన్స్ మోషన్ ఎందుకు? చివరి ఆరు నెలల్లో అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అవకాశం లేదు. కాబట్టి ఈ సమస్య ఉత్పన్నం కాదు. కాబట్టి దీన్ని పునరాలోచించి అయిదు సంవత్సరాల వరకు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టని విధంగా అమెండ్‌మెంట్ తీసుకునిరండి. అంతేతప్ప, మూడు సంవత్సరాలు ఉన్న దాన్ని నాలుగు సంవత్సరాలకు పెంచడం ఏ విధంగానూ మీరు సమర్థించుకోలేరు. కాబట్టి ఈ విషయాన్ని పునరాలోచించి, అయిదు సంవత్సరాలకు పెంచుతూ బిల్లు ప్రవేశపెట్టవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఎందుకంటే, మా మెట్‌పల్లిలో ప్రతి సంవత్సరం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు రాజీనామాలు చేస్తూ, కొత్త వాళ్లకు అవకాశం ఇస్తూ ఉంటారు. అయితే నా రిక్వెస్టు ఏమిటంటే, వారు రిజైన్ చేసిన వెంటనే, ఎలక్షన్లు నిర్వహించమని. అయితే మంత్రిగారు బిల్లులోని ఆబ్జెక్ట్స్ గురించి వివరిస్తూ,

JNNURM పనులకు విఘాతం కల్గకూడదనే ఉద్దేశ్యంతోనే అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చామని చెప్పారు. అయితే JNNURM పనుల్ని గ్రామీణ మున్సిపాల్టీల్లో కూడా టేకప్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపాల్టీల్లో ఆ పనుల్ని టేకప్ చేయవలసిందిగా కోరుతూ ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు(విశాఖపట్నం-1) : అధ్యక్షా, గౌరవ రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు కోనేరు రంగారావుగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తరపున నేను స్వాగతిస్తున్నాను. నాలుగు సంవత్సరాల తర్వాతే స్థానిక సంస్థల అధ్యక్షుల మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటూ ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ బిల్లుకు సంబంధించి పూర్వాపరాల్లోకి వెళ్లినట్లయితే ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ఆరోపించినట్లుగా ఈ బిల్లును తీసుకుని రావడంలో స్వార్థపూరితమైన కారణాలు లేవు. ఎందుకంటే ఈరోజు భారత ప్రభుత్వం, భారత ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌గారు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన JNNURM పథకం కింద ఈరోజు మన రాష్ట్రానికి కోట్లాది రూపాయల విలువ గల అభివృద్ధి పనులు ముఖ్యంగా ప్రధాన నగరాలైన విశాఖపట్టణం, విజయవాడ, హైదరాబాద్ నగరాల్లో జరుగుతున్నాయి. ఈ పథకం కింద నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , అట్లాగే ఇంకా ఇతర రంగాల్ని అభివృద్ధి చేసే కార్యక్రమాల కోసం పథకాలు అమలు జరుగుతున్నాయి. కాబట్టి ఈ పథకం సమర్థవంతంగా అమలు జరపాలంటే, అధికారుల, ప్రజాప్రతినిధులు కూడా సమన్వయంతో, సమర్థవంతంగా ముందుకు తీసుకుని వెళ్లాలంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. అందుకే ఈ ప్రభుత్వం ఈ కీలకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేకాదు ఈవేళ టౌన్ మున్సిపాల్టీల్లో సివిక్ అమెనిటీస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధుల్ని తీసుకుని వస్తోంది. ముఖ్యంగా హౌజింగ్ స్కీమ్ కింద ఖర్చుపెడుతోంది. పట్టణాలకు వలస వచ్చే పేద వాళ్ల జీవన ప్రమాణాల్ని పెంచడానికి, వాళ్లకు గృహ వసతి కల్పించేందుకు ఖర్చు పెట్టవలసి ఉంది. దానికి గాను ఈ JNNURM స్కీమ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కేంద్రం నుండి మన రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల్ని తీసుకుని వస్తోంది. ఉదాహరణకు, విశాఖపట్టణంలో మొదటి దశ కింద 15 వేల ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఈనాడు పేద వాళ్లకు ఈ విధంగా ఇళ్లను కట్టించి ఇవ్వగల్గుతన్నామంటే, అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల సమన్వయంతో చేసుకోగల్గుతున్నారు. అయితే ఇటువంటి అవిశ్వాస తీర్మానం పెట్టడం వల్ల అక్కడ మున్సిపాల్టీలు నిర్వీర్యం అవుతాయి, పౌరులకు సరైన సేవలు అందించలేరనే ఉద్దేశ్యంతోనేఈ బిల్లు తీసుకుని రావడం జరిగింది తప్ప, తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆరోపించినట్లుగా పక్షపాత బుద్ధితో గాని, స్వార్థపూరిత ఉద్దేశ్యంతో కాకుండా, పారదర్శకమైన పాలన అందించాలనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థలను పటిష్టపరచాలనే ఉద్దేశ్యంతో నే ఈ బిల్లు తీసుకుని రావడం జరిగింది. స్థానిక సంస్థలు సమర్థవంతంగా తమ పౌరులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతోనే, అవి నిర్వీర్యం కాకుడాదనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నది. కాబట్టి ఈ బిల్లును మీరంతా స్వాగతించవలసిందిగా కోరుతూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, మున్సిపల్ కార్పొరేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతోనే మూడు సంవత్సరాలు కాకుండా, నాలుగు సంవత్సరాల తర్వాతనే నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకుని వస్తున్నట్లుగా మంత్రిగారు తమ

ఉపోద్ఘాతంలో చెప్పారు, ఇందులో కూడా చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఏదైనా నష్టం జరుగుతున్నదంటే, దాన్ని వెంటనే చట్టంగా మార్చడం మొదటి నుండి అలవాటుగా మారుతున్నది. మీరు ఎన్ని కారణాలు చెప్పినా , ఇంత హడావుడిగా ఆర్డినెన్స్ తీసకుని వచ్చి, ఇప్పుడు బిల్లు పెట్టడానికి కారణం ఏమిటంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 70 మున్సిపాల్టీల్లో నో కాన్ఫిడెన్స్ ఇచ్చి కొట్టుకోవడానికి రెడీగా ఉన్నారు. ఎన్నికల ముందు ఇది జరిగితే, మనం టోటల్‌గా ఖాళీ అయిపోతామనే ఆలోచనతో ఈ బిల్లు తీసుకుని వచ్చారు తప్ప ఏదో అభివృద్ధి మధ్యలోనే ఆగిపోతుందనే అని చెప్పితే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. నేను మంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను.

సా.5.00

మనం గతంలో మునిసిపల్ ఎన్నికలు జరిగేటప్పుడు ఆ రోజు వున్నటువంటి చట్టంలో మూడు సంవత్సరాలకు మనం ఈ నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టుకునే అవకాశం మనకు వుండేది. మీరు మధ్యలో ఈ చట్టాన్ని తీసుకొని వచ్చారు. ఇప్పుడు వున్నటువంటి మునిసిపాలిటీలకు ఈ చట్టం వర్తిస్తుందా రేపు కొత్తగా ఎన్నిక కాబడినటువంటి మునిసిపాలిటీలకు ఈ చట్టం వర్తిస్తుందా అనేది ఒకటి చెప్పవల్సినటువంటి అవసరం వుంది. మంత్రి గారు దానిని క్లారీఫై చేయాల్సిందిగా నేను కోరుతున్నాను. మీరు ఎంత అవివేకం కాకపోతే, ఆలోచన రాహిత్యం కాకపోతే ఈ ఒక సంవత్సరం ఎందుకు పెంచాలి? ఒక వేళ మీరు మొత్తం అన్ని కూడా అక్రమైనటువంటి మార్గములో చేస్తున్నారు. ఆ రోజు కూడా అందరము చెప్పాము. అయ్యా, మునిసిపాలిటీలలో మీరు డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టండి. మీరు వున్నప్పుడు అంతా కూడా ఇన్ డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టడం వల్ల చాలా లావాదేవిలు జరుగుతున్నాయి. పరిపాలన సక్రమముగా జరగడం లేదు. ప్రతి రోజు కూడా బ్లాక్‌మెయిల్ మునిసిపాలిటీలు వెళ్లుతున్నాయని చెప్పి మేము ఎంత నెత్తి కొట్టుకున్నా సరే మీరు వినకుండా, ఆ రోజు అక్రమ మార్గములలో అన్ని మునిసిపాలిటీలలో గెలవడానికి మీరు ఆ రోజు చట్టం తెచ్చారు. ఆ రోజు కూడా మేము వ్యతిరేకించినా సరే మీరు విన లేదు. మళ్లీ ఈ రోజు మూడు సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాలు చేశారు. మంత్రిగారు మీరు మూడు సంవత్సరాలైన వుంచండి, లేకపోతే ఆ చట్టంలో అవిశ్వాసం అనే పదం అన్నా పూర్తిగా తొలగించేయండి. ఏదో ఒకటి చేయండి. మళ్లీ నాలుగు సంవత్సరాలకు పెట్టడం వల్ల, ఈ చట్టం చూసి అందరూ నవ్వుకుంటున్నారు. ఒక సంవత్సరం ముందు అవిశ్వాసం తీర్మానం పెట్టడానికి ఏమి అవకాశం వుంటుంది? మీరు వుంటే మూడు సంవత్సరాలకు పెట్టండి. లేనప్పుడు ఆ పదమే పూర్తిగా తీసివేయండి తప్ప, మీ రాజకీయ స్వప్రయోజనం కోసం ఇటువంటి చట్టాన్ని తెచ్చి, పూర్తిగా ఇటువంటి చట్టాల మీద మాట్లాడాలంటే మాకు చాలా బాధగా వుంది. అసలు ఈ చట్టం ఎందుకు తెచ్చారు? మీరు అసలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. మీ ఆలోచన ఏ రకంగా వుంటే, దానిని చట్టం క్రింద మార్చివేస్తున్నారు. రాజకీయంగా మీకు ఏమైనా లాభం వుంటే, దానిని చట్టం క్రింద మార్చివేస్తున్నారు. ఇది కేవలం మీరు ఎన్ని చెప్పినా సరే, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి 70 మునిసిపాలిటీలలో అవిశ్వాసం తీర్మానం పెట్టడానికి సిద్ధంగా వున్నారు. దీని వల్ల రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా పుట్టగతులు వుండవనే ఆలోచనతోనే ఈ చట్టం తీసుకొని వచ్చారు. దీని మీద మీరు పునరాలోచించండి. ఇటువంటి చట్టాలు మీరు తెస్తే, భవిష్యత్తులో చాలా ఇబ్బందులు వుంటున్నాయి. కాబట్టి దీనిని పునరాలోచించమని కోరుతున్నాను. ఒక వేళ మా మాట కాదనుకోని, మీరు తీసుకొని వస్తే ఈ పిరియడ్‌లోనే దీనిని అమలు చేస్తారా? వచ్చే ఎన్నికలకు అమలు చేస్తారా అనేది చెప్పవల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లకు సంబంధించి పెద్దలు కోనేరు రంగా రావు గారు సవరణ బిల్లు పెట్టారు. ఈ సవరణకు సంబంధించి చూస్తే, ఈ రోజున స్థానిక సంస్థలకు సంబంధించిన హక్కులు అన్ని హరించబడుతున్నాయి. 73వ, 74వ రాజ్యాంగ సవరణ ఏమి చెబుతుంది? వాళ్లకు నిధులు, విధులు ఇవ్వాలని, స్థానిక సంస్థలు పరిపుష్టిగా వుండాలని చెబుతోంది. స్వయం పరిపాలన చేసుకొనే దశలో వుండాలి. మేము ఈ మధ్య పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో పేరాలకు సంబంధించి చర్చించాం. అక్కడ పంచాయతీ రాజ్‌కు సంబంధించి మునిసిపల్ అధికారులను కమిటీకి పిలిచి సమీక్షించాము. వాస్తవికంగా అక్కడ అవిశ్వాస తీర్మానం సంవత్సరానికి ఒకసారి పెట్టేటటువంటి అవకాశం వుంది. ఎందుకంటే పారదర్శకంగా అక్కడ పని చేసే అవకాశం వున్నది. వాళ్లకు నిధులు పోతాయి, అధికారాలు వారికి వుంటాయి, అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వారికి వీలున్నది. కాని, ఇక్కడ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చేసరికి వాళ్ల హక్కులను అన్ని హరిస్తున్నాము. ఇప్పటికే వాళ్లకు నిధులు ఇంచార్జ్ మంత్రి ద్వారా విడుదల చేసే సంప్రదాయం వచ్చింది. లేదా రకరకాల ఇన్‌డైరెక్టు పద్ధతులలో చేస్తున్నాము. రాజ్యాంగబద్ధంగా సంక్రమించాల్సినటువంటి హక్కులు సంక్రమించడం లేదు. ఇప్పటి వరకు మూడు సంవత్సరాలు పెట్టుకున్నాము. మళ్లీ ఎందుకు నాలుగవ సంవత్సరం పెంచాలి? కారణం ఏమిటి? అంటే మనకు ఏదో రేపు అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నాయి. ఈ ఎన్నికలలోపు చాలా మంది మీద అవిశ్వాసం వస్తుందేమోనని, అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీకి దెబ్బతగ్గులుతుందేమోననా? లేకపోతే కాంగ్రెస్ పార్టీకి ఏమైనా ఇబ్బంది కలుగుతుందేమోననే ఈ రకమైనటువంటి ఏదో ఒక స్వార్థపూరితమైనటువంటి ఆలోచనతో, కేవలం తమకు మెజార్టీ వుందనే ఆలోచనతో ఈ సవరణ తీసుకొని వచ్చుకొని నెగ్గించుకొని, అప్రజాస్వామికమైన విధానాలతో కొనసాగాలనే ఆలోచన చేస్తున్నారు. చట్టాలకు సవరణ ఎన్నిసార్లు చేస్తారు? సవరణ చేయడానికి కూడా హద్దు, పద్దు వుండాలా? మితిమీరిన ఉత్సాహంతో ఈ రోజు ఈ సవరణ బిల్లు తీసుకొని వచ్చారని నేను అభిప్రాయపడుతున్నాను. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. ఇంకొక్క గవర్నమెంట్ వస్తే, వాళ్లు అవిశ్వాసం సంవత్సరానికి ఒకసారి పెడుతారు. ఈ విధంగా సవరణలు పదే పదే తీసుకొని రావడం వల్ల స్థానిక సంస్థల యొక్క హక్కులను హరించడం జరుగుతోంది. ఇది ప్రజాస్వామిక విలువలకు గొడ్డలి పెట్టు అని చెప్పి, తీవ్రంగా ఖండిస్తు ఈ బిల్లు వాపస్ తీసుకుంటే మంచిందని చెప్పి మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ముందుగా ఈ అవిశ్వాస తీర్మానం యిచ్చిన మునిసిపాలిటీల సంఖ్య అడిగారు, మొత్తం మునిసిపాలిటీల సంఖ్య 9. కోరం లేక వాయిదా పడినటువంటివి మునిసిపాలిటీల సంఖ్య 2. అవిశ్వాస తీర్మానం నెగ్గిన మునిసిపాలిటీల సంఖ్య 3. వాయిదా పడినటువంటి మునిసిపాలిటీలు సాలూరు, రంగా రెడ్డి. అవిశ్వాస తీర్మానం నెగ్గిన మునిసిపాలిటీలు భువనగిరి, తెనాలి, భీమునిపట్నం. కోర్టు ఉత్తర్వుల వలన ఫలితాన్ని ప్రకటించని మునిసిపాలిటీ పొన్నూరు. ఆర్డినెన్స్ జారీ వలన మీటింగ్ వాయిదా పడిన మునిసిపాలిటీలు మూడు. అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఒకొకటి చెబుతాను. 73వ, 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని నరేందర్ గారు అన్నారు. ఇది ఎంత మాత్రం రాజ్యాంగానికి గాని, రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి గాని విరుద్ధం కాదు. రాజ్యాంగములో ఏమి వుందంటే స్థానిక సంస్థలలో ఎన్నికైన సభ్యులు వుండాలని, ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా ఎన్నికలు జరుగాలని వుంది. కాని, ఇప్పుడు మేము పెట్టినటువంటి సవరణ స్ఫూర్తికి విరుద్ధం కాదు. ఛైర్మన్‌లు అవిశ్వాస తీర్మానం గురించి నో కాన్ఫిడెన్స్ అనే పదం 73వ, 74వ రాజ్యాంగ సవరణలో లేదు. నరేందర్ గారే ఈ అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఎన్ని కేసులు కోర్టులో వున్నాయని అన్నారు. అవిశ్వాస తీర్మానం పొన్నూరు, భీముని పట్నం, భువనగిరి 3 కేసులే కోర్టులో వున్నాయని నేను చెప్పాను. కనుక రాజ్యాంగ

స్ఫూర్తికి గాని, 73వ, 74వ రాజ్యాంగ సవరణకు గాని, ఈనాడు మేము చేస్తున్నటువంటి ఈ బిల్లు విరుద్ధం కాదు. వేరే ఉద్దేశం కూడా లేదని నేను మనవి చేస్తున్నాను. నర్సింహయ్య గారు ఈ బిల్లుపై సంతోషం వ్యక్తం చేశారు. ఆయనకు ధన్యవాదాలు. అయితే క్లీన్ హ్యాండ్స్ లేదని అన్నారు. ఇది నిజం కాదు. ప్రభుత్వం చాలా క్లీన్ హ్యాండ్స్‌తో, సదుద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. నేను చెప్పాను, దాదాపు వేలాది కోట్ల రూపాయలతో 85 మునిసిపాలిటీలలో, కార్పొరేషన్‌లలో 9 వేల కోట్ల రూపాయల పైన ఖర్చు పెడుతున్నాము. పనులు అమలు జరుగుతున్నాయి. కనుక ఈ పరిస్థితులలో అవిశ్వాస తీర్మానాలపై గందరగోళం వస్తే, మంచిగా పనులు జరుగుతున్నాయి. గనుక మరల ఒక నెల, రెండు నెలలు ఈ పనులు ఆగిపోవడానికి అవకాశం వుంటుంది గనుక, ఈ గందరగోళం లేకుండా చేయాలనేటటువంటి ఉద్దేశం తప్ప, వేరే దురుద్దేశం ప్రభుత్వానికి లేదని చెప్పి నేను మనవి చేస్తున్నాను. నాసర్ వలి గారు ఈ ఆర్డినెన్స్ అవసరం లేదని అన్నారు. ఇది పట్టణాలలో జరుగుతున్న మన అభివృద్ధికి అనుకూలంగా చేసింది తప్ప, గందరగోళం లేకుండా, మరొకటి కాదు అని నేను మనవి చేస్తున్నాను. కిషన్ రెడ్డి గారు నాలుగు సంవత్సరాలకు బదులు, అయిదు సంవత్సరాలకు మంచిదని అన్నారు. మంచిదే, నాలుగు సంవత్సరాలు అయిన తర్వాత, అయిదవ సంవత్సరం ఒక సంవత్సరానికి ఎవరైనా అవిశ్వాస తీర్మానం పెట్టరు. అందుచేత మనం చేయవల్సిన అవసరం లేదు. That is a logical point. అందుచేత మనం దాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. వారికి కూడా ధన్యవాదాలు.

సా.5.10

తరువాత రాజేంద్రగారు కూడా 5 సంవత్సరాలు చేస్తే బాగుంటుందని, ఈ బిల్లు మంచిదని అన్నారు. వారికి నా ధన్యవాదాలు. ద్రోణంరాజు శ్రీనివాస్ గారు ఈ బిల్లును బలపరిచారు. వారికి కూడా నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు. కొమిరెడ్డి రాములు గారు మాట్లాడుతూ ఈ బిల్లును బలపరిచారు. అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ, 4 సంవత్సరాల కాలంలో రాబోయే మునిసిపాలిటీలకు కూడానా అని అడిగారు. కాని ఇప్పుడున్న మునిసిపాలిటీలకు మాత్రమే వర్తిస్తుంది.

తరువాత రాబోయే 70 మునిసిపాలిటీలలో గందరగోళ పరిస్థితులు వస్తాయని అన్నారు. అది వాస్తవం కాదు, కేవలం వారి ఊహ మాత్రమే. మాకు అటువంటి సమాచారం లేదు. పైగా మునిసిపాలిటీలలో 90 శాతం మా పార్టీవే. అంత దురుద్దేశంతో పెట్టేది కాదు. పట్టణాలలో జరుగుతున్న అభివృద్ధి నిరాటంకంగా జరగడానికి, ఎటువంటి గందరగోళమైన పరిస్థితులు లేకుండా వుండడానికి మాత్రమే పెట్టిన బిల్లు తప్ప ఏ దురుద్దేశ్యం కూడా ఇందులో లేదని మనవి చేస్తున్నాను. అందుచేత ఈ బిల్లులో ఎటువంటి దురుద్దేశ్యం లేదు. సద్భావంతో వెళ్లాము కాబట్టి దీనిని అంగీకరించమని విజ్ఞప్తి చేస్తున్నాను. పట్టణాల అభివృద్ధి మంచిగా జరుగుతుందని, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని మనవి చేస్తూ, గౌరవ సభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మంత్రి గారు అసలు మునిసిపల్ చట్టంలో ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' అనే పదాన్ని తీసివేస్తే సరిపోతుంది.

**Statutory Resolution**

CHAIRMAN: The question is:

" That this House disapproves the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 2008 (A.P.Ordinance No.15 of 2008) promulgated by the Governor on 11$^{h}$ November, 2008. "

(PAUSE)

The motion was negatived and the statutory resolution was lost.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 (L.A.Bill No.34 of 2008) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2-5, Clause 1, Enacting Formula & Long Title:**

CHAIRMAN: The question is:

" That the Clauses 2-5, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clauses 2-5, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

" That the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 (L.A.Bill No.34 of 2008) be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 (L.A.Bill No.34 of 2008) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

SRI CHADA VENKAT REDDY: It is not good.

CHAIRMAN: We will do one thing. After the Bills are passed, short discussion on Babli project will be continued.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

స్పీకర్ గారు డిసైడ్ చేసారు. డిస్కషన్ ఇప్పుడు వుంటుంది, రిప్లయ రేపు వుంటుంది. ఇప్పుడు మనకు ఇంకొక బిల్ వుంది, అది అయిపోయిన తరువాత మాట్లాడదాము.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు అనౌన్స్ చేసారు కదా, ఒకటే ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి. ఇక్కడ మన హౌజ్‌ను నడిపే చీఫ్ విప్ గారున్నారు. వారి సలహా మీద అజండాలో లేకపోయినా, సరే ఇంపార్టెన్స్ వుంది, ఎస్‌సి/ఎస్‌టి/బిసిలకు సంబంధించి ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌లో రిజర్వేషను వస్తుందంటే సరే అని ఒప్పుకున్నాము. అజెండాలో లేకపోయినా సరే ఈవెనింగ్ సమావేశం పెట్టారు. పైగా బాబ్లీ మీద చర్చ అంటే, మినిస్టర్ గారిని డిన్నర్ హోస్ట్ చెయ్యమని చెప్పండి. ఆ కండిషన్ పెట్టండి. మీరు మైకు తీసుకుని ఆ విషయాన్ని చెప్పండి సర్.

శ్రీ చాడా వెంకటరెడ్డి : సర్, మనం బిఏసిలో మాట్లాడుకున్నాము. బిఏసి ఎందుకు వుంది ? అక్కడ డిస్కస్ చేసుకున్నాము. బిల్స్‌కు సంబంధించి ఈ రోజు అజెండాలో లేదు. అయినా ఒప్పుకున్నాము. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఎట్లా ? బాబ్లీ ప్రాజక్ట్ మీద చర్చ వుందని మీరు ముందే చెబితే మేము ఫైల్స్ ఇతర మెటీరియల్ తెచ్చుకునేవారం   అంతా మీ ఇష్టమేనా ? ఇది పద్ధతి కాదు. మీకు మూడ్ వచ్చినపుడే ఆలోచిస్తామని అంటే అది కరెక్ట్ కాదు. మా కిషన్‌రెడ్డి గారు చెబుతున్నారు, మూడ్ వచ్చినపుడే ముద్దు ఇచ్చినట్లుగా వుందని అంటున్నారు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): సర్, బాబ్లీ ప్రాజక్ట్ చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. దానిని ఫస్ట్‌డే నాడే పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. బిఏసిలో కూడా మనం మాట్లాడుకున్నది ఏమిటంటే, మొట్టమొదటి రోజునే షార్ట్ డిస్కషన్ తీసుకుని పూర్తి చేద్దామని  ఈ రోజు లాస్ట్ డే. ఇప్పుడు కూడా పూర్తి కాలేదని అంటే బాగుండదు. ఇంకా నలుగురు అయిదుగురు మాట్లాడాలి. దానికి మినిస్టర్‌గారు రిప్లయ్ చెప్పాలి. నాకు ఏమీ అభ్యంతరం లేదు. ఆ నలుగురూ కూడా మాట్లాడడం పూర్తి చేస్తే, మా మినిస్టర్ గారు కూడా ఇప్పుడే రిప్లయ్ ఇస్తారు.

రేపు కూడా ఇంపార్టెంట్ టాపిక్స్ వున్నాయి. ఫ్లడ్స్ పైన, క్రాప్ డామేజ్ పైన టాపిక్స్ వున్నాయి  ఈ రోజు ఎడ్జర్నమెంట్ మోషన్స్ మీద స్టేట్‌మెంట్స్ ఇవ్వమని అన్నారు. తరువాత రేపు మమ్మల్ని బ్లేమ్ చేయవద్దు. సమయం లేదు, డిస్కషన్ పూర్తి కాలేదంటే మేము రెస్పాన్సిబుల్ కాదు. ఇప్పుడు మీరు పూర్తి చేసేస్తే మా మినిస్టర్‌గారు ఆన్సర్ చేయడానికి రెడీగా వున్నారు. మీరు డిస్కస్ చేయండి, మా మినిస్టర్ గారు రిప్లయ్ ఇస్తారు.

శ్రీ కె. కళావెంకట్రావు (ఉనుకూరు): అధ్యక్ష, కొంతమంది ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా బిఏసిలో మాట్లాడుకున్న ప్రకారంగా ఈ రోజు మధ్యాహ్నం అసలు లేనే లేదు. అయినప్పటికీ ఈవెనింగ్ సిటింగ్ పెట్టారు. 2 బిల్స్ వున్నాయి, ఒక బిల్లు వున్న అయిపోయిన తరువాత మధ్యలో బాబ్లీ ప్రాజక్ట్ మీద డిస్కషన్ వస్తుందని అన్నారు. మేము చెప్పేది, రెండో బిల్లు అయిన తరువాత కూడా ఆ అంశం చర్చించడానికి వీలు లేదని. మాకు ముందే చెబితే మేము ప్రిపేర్ అయి వుండేవారం. మాకు ఎటువంటి ఇన్‌ఫర్మేషనూ లేదు కాబట్టి మేము ప్రిపేర్డ్‌గా లేము. కాబట్టి బాబ్లీ ప్రాజక్ట్ మీద డిస్కషన్‌ను రేపు టేకప్ చేయండి. బిల్ ఇప్పుడు టేకప్ చేస్తే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి : మీకు ఇన్‌ఫర్మేషన్ లేదేమో కాని, మీ పార్టీకి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చాము. రామకృష్ణుడి గారికి చెప్పాము. సిపిఐ, టిఆర్ఎస్, సిపిఎం, బిజెపి, టిడిపి, ఎంఐఎం పార్టీలతో మాట్లాడాము, వారికి అందరికీ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చాము. మనం ఈ రోజు పూర్తి చేయగలిగితే మంచిది. బిఎసిలో లేకపోయినా బిల్స్ ఈ రోజు ఈవెనింగ్ పెట్టడానికి ఒప్పుకున్నారు. ఇది అంతకంటే మనకు ఇంపార్టెంట్ సబ్జక్ట్ కాబట్టి దయచేసి డిస్కషన్ మొదలు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మామూలుగా బిఎసిలో చేసిన నిర్ణయాలను అన్నిటినీ యధాతథంగా ఇక్కడ రిఫ్లెక్ట్ చేసుకుని బిజినెస్ చేసుకుంటే మనకు గౌరవం, మనలను ఎన్నుకున్న ప్రజలు కూడా హర్షిస్తారు. కాని ఎట్లా జరుగుతోందనేది చర్చల వివరాలలోకి వెళ్లడంలేదు. ఒకటి, మొదటి రోజే " అన్నింటికంటే అతి ప్రధానమైన సమస్య బాబ్లీ ప్రాజక్ట్, దానిపైన నిర్మాణం అవుతున్న నంబరాఫ్ ప్రాజక్ట్‌లు అనాథరైజ్డ్‌గా వస్తున్నాయి, మేమందరమూ వెళ్లి వచ్చాము, అఖిలపక్షం తరపున కలిసాము. చాలా అవస్థ పడి కూడా వెళ్లి వచ్చాము. ప్రయాణం చేయడానికి కూడా అడ్డగిస్తే, పడవల మీద టార్చ్‌లైట్స్ తీసుకుని వెళ్లి స్టడీ చేసి వచ్చామని " అన్నారు. దానిపైన మాట్లాడాలని అన్నారు. ప్రభుత్వం అందుకు అంగీకరించింది.
సా.5.20

దాని మీద మాట్లాడాలన్నారు. ప్రభుత్వం అంగీకరించింది. నేను కోరేదేమంటే, మేము ఇక్కడ కూర్చున్నాము. నాలాంటి వారు ఇక్కడ కూర్చున్నారు.నన్ను మాట్లాడమని అంటే నాకు ఏమీ చేత కాదు. నేను రెడీ కావాలి. వారు అలా కాదు. ఈ విషయం క్షుణ్ణంగా అర్థం చేసుకున్న వారు. ప్రాక్టికల్‌గా అక్కడకు వెళ్లి వచ్చినవారు. వారికి వేరే ప్రిపరేషన్ ఏమిటి? అక్కడకు వెళ్లి వచ్చినవారికి చెప్పడానికి ఎంత ఆశక్తి ఉందంటే.....

( అంతరాయం )

దీనికన్నా అవసరం ఉన్న కార్యక్రమాలు బయట పెట్టుకున్నారేమో, అందుకే అటు నుండి వారు వద్దంటున్నారు.

( గౌ.వ తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి మేము మాట్లాడతామని అన్నారు )

శ్రీహరిగారిని నేను మరచిపోయాను. ఆ పార్టీలో మామూలుగా వాటర్ డిస్‌ప్యూట్స్ గురించి మాట్లాడగలిగేవారిలో సదరు సబ్జక్ట్‌లో అవగాహన కలిగినవారు. వారు మాట్లాడారు. మాట్లాడవలసినది, నోముల నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు, కిషన్‌రెడ్డిగారు. ఇంకా ఎవరున్నారో నాకు తెలియదు. దేని మీద అయినా ఎప్పుడయినా, రెడీగా ఉండేవారు వారు వాయిదా వేయడం అంటే దీని వెనక ఏదో అర్థ ఉంది. అలా వద్దు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి శాసనసభ వైఫల్యం చెందుతుందనే చెడ్డపేరు ఎందుకు తెచ్చుకుంటారు? మేము నిద్ర పోయాము, గుర్రుపెట్టి నిద్రపోతున్నామని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని మమ్ములను అంటున్నారు. ఆ చెడ్డపేరు వారికి ఎందుకు? రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోతున్నారు. డిష్కషన్ కానివ్వండి. వారిద్దరూ థరోగా అన్ని సబ్జక్ట్స్ మీద మాట్లాడడానికి వారికి సమాచారం ఫింగర్ టిప్స్ మీద ఉంటుంది. మా వద్ద ఆ సమాచారం లేదని చెప్పే వాదన బలంగా లేదు.

## చట్టబద్ధ తీర్మానము

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ విద్య ( సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.14 ) (నిరాకరించబడినది)

SRI JULAKANTI RANGAREDDY: Sir, I beg to move:

“That this House disapproves the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.14 of 2008) promulgated by the Governor on 21st October, 2008.”

CHAIRMAN: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ విద్య ( సవరణ) బిల్లు

## (2008/ఎల్.ఎ బిల్లు నెం.35 ) (ఆమోదించబడినది)

SRI DAMODAR RAJANARSIMHA, (MINISTER FOR SCHOOL EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now, I request the Minister to explain in brief the salient features of the Bill.

SRI DAMODARA RAJANARSIMHA: The main object to amend the Andhra Pradesh Educational Institutions Act 1982 is to provide reservations in private educational institutions, viz., private, recognized aided and unaided schools, private aided and unaided Intermediate, Degree, B.Ed. colleges and all other educational institutions in the State. This has been necessitated to provide Statutory backing to the rules providing communal rotation to all the courses in the private educational institutions. The existing rule 12 (6) in G.O.Ms.No.1, Education, dated 1-1-1994 relating to rule of reservation was stuck down by the Hon’ble High Court and the Hon’ble Supreme Court as there are no provisions in the Act. The proposed amendment will provide job opportunities to the educated meritorious youth belonging to SC,ST and BC in all the recognized aided, unaided private educational institutions in the State ensuring social justice. This amendment shall not apply to the minority educational institutions consequent on the issue of amendment of Andhra Pradesh Education Act. The respective departments will frame rules as required by them.

శ్రీ నోముల నర్సింహయ్యః బిల్లుకి సంబంధించినంతవరకూ ఉద్దేశ్యం చూసినట్లయితే బాగా ఉపయోగకరమైనదే. మా సోదరుడు మంత్రిగారు చాలా ఎక్సర్‌సైజ్ చేసి అన్ని రకాలుగా చెబుతున్న పరిస్థితి ఉంది. దీనిలో దీనికి సంబంధించి మళ్లీ లీగల్ హర్డిల్స్ రావడానికి వీలు ఉందా? ఇంతకుముందు చేసిన దాని మీద లీగల్ హర్డిల్స్ వచ్చాయి ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి సంబంధించి, రిజర్వేషన్స్‌కి సంబంధించి ఎస్‌సి,ఎస్‌టి,బిసి, మైనారిటిలకు సంబంధించిన రిజర్వేషన్స్ గురించి చెబుతున్నాము. ఏ మాత్రమూ కాదనడానికి వీలు లేదు. ఎవరూ దీనిని వ్యతిరేకించరు. లీగల్‌గా ఉన్న స్కోప్ మంత్రిగారు చెప్పాలి. ఈ బిల్లు పాస్ చేసిన తరువాత ఖచ్చితంగా ఉంటుందా? లీగల్‌గా ఇబ్బందులు ఉన్నాయా? మేము తెచ్చాము. ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి చేయించామని అంటే ఏదో చెప్పుకోవడానికి పనికి వస్తుంది తప్ప మిగిలిన ఫలితం రావడానికి

ఉపయోగపడదు. ఆ మేరకు ఉంటే లీగల్ ఒపీనియన్ తీసుకున్నారా నిలబడుతుందా అనేది మంత్రిగారు చెప్పలేదు. ఈ బిల్లుకి సంబంధించి ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఈ రకమైన రిజర్వేషన్స్ ఇస్తామన్నారు. ఈ ఇన్‌స్టిట్యూషన్స్ మీద వారికి ఉన్న కంట్రోలింగ్ పవర్స్ ఏ రకంగా వారిని కంట్రోల్ చేయగలరు. ఇప్పటికి స్కూల్ ఎడ్యుకేషన్‌కి చెప్పడానికి వీలు లేదు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మన చేతుల్లో లేదు. పైన ఉన్న హైయ్యర్ ఎడ్యుకేషన్ అంటే పి.జి. వరకూ దాదాపు బయటకు పోయే ప్రమాదం ఉంది. స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి తప్పిస్తామన్నారు. మనకు ఉన్న రామాంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో రిజర్వేషన్ విషయంలో కిందామీద చేస్తున్నారు. ఏ విధంగా కంట్రోల్ చేస్తారనే విధానం లేదు. అటువంటి వాటికి గుర్తింపు రద్దు చేసే విధానాలు ఏమయినా చేస్తారా? స్కాలర్‌షిప్స్ అందరికి ఇవ్వలేదు. రికగ్నైజ్డ్ హైస్కూల్‌లో స్కాలర్‌షిప్స్ లీగల్‌గా ఉంటాయి. అనేక రకాల సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలన్నీ ఎలా అధిగమిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, మంత్రిగారు ఏదయితే బిల్లు ప్రవేశపెట్టారో దానిని పూర్తిగా స్వాగతిస్తున్నాము. గత అనేక సంవత్సరాలుగా ఎస్‌సి,ఎస్‌టి,బిసి వర్గాలకు సంబంధించిన వారు ప్రభుత్వ పరమైన ఎంప్లాయిమెంట్ జనరేషన్ రోజురోజుకు సింక్ అవుతోంది. ప్రతీ రంగం కూడా ప్రైవేట్ రంగం అవుతోంది. కాబట్టి ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కోప్ అంతా ప్రైవేట్ రంగంలో జనరేట్ అవుతోంది. కాబట్టి అణగారిన వర్గాల ప్రజల పక్షాన ప్రభుత్వం నిలబడవలసిన ధర్మం ఉంది. చాలా రోజుల నుండి చర్చ నడుస్తోంది. కానీ ఈనాటికయినా, ఆ ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో ఎన్ని ఉన్నాయో అంతకన్నా చాలా రెట్లు ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయి. కాబట్టి వాటిలో ఎస్‌సి,ఎస్‌టి,బిసి వర్గాలకు రిజర్వేషన్స్ అమలుచేస్తామనే ఆర్డినెన్స్ ఈరోజు ఆర్డినెన్స్ తెస్తున్నారో, అది వందకి వంద శాతం ఆ వాగ్గలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉన్నా ఇంతకుముందు నోముల నర్సింహయ్యగారు చెప్పినట్లు రోజురోజుకు డిజర్వ్ చేసుకుంటున్నాము. రోజురోజుకూ ప్రైవేట్ వ్యవస్థకు పూర్తిగా తలుపులు తెరచి సర్వాధికారాలు వారికి కట్టబెట్టే పరిస్థితి చూస్తున్నాము. నాకు ఉన్న సందేహం, మా వారికి ఇది మూడు నాళ్ల ముచ్చటకాకుండా ఏదోసంబరపడ్డ పద్ధతి కాకుండా పూర్తి స్థాయిలో అమలుచేయడానికి ప్రప్రథమంగా మా మంత్రి గారు ఎదుర్కొంటున్న చర్యలు లీగల్ హర్డిల్స్ చెబితే బాగుంటుంది. ఈ రోజు ఒక చిన్న ఉద్యోగం ఒక అటెండర్ పోస్ట్ ఉంటే, దాని కోసం వందల అప్లికేషన్స్ వస్తున్న పరిస్థితి చూస్తున్నాము. ఒక హోమ్‌గార్డ్ పోస్టుకి 100 అప్లికేషన్స్ వస్తున్నాయి. చాలా మంది అప్లై చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అణగారిన వర్గాలకు సంబంధించినంత వరకూ దీని ద్వారా మంచి జరిగే ఆస్కారం ఉంది. ఆ విధమైన ఆలోచనతో అమలుచేసే పద్ధతిని విధి విధానాలను మా మంత్రిగారు కూలంకషంగా చెబితే బాగుంటుందని, దీనికి పూర్తి స్థాయిలో టి.ఆర్.ఎస్.,తరఫున మద్దతు ఇస్తోందని తెలియచేస్తున్నాను.

**సా.5.30**

శ్రీ జి.దేముడు(చింతపల్లి): అధ్యక్షా, ఈ బిల్లును సిపిఐ పార్టీ తరపున స్వాగతిస్తున్నాను. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల వల్ల భవిష్యత్తులో ప్రభుత్వోద్యోగాలు వస్తాయన్న ఆశలు ఎవరికీ లేవు. ఈ తరుణంలో ఈ బిల్లు తీసుకొచ్చినందుకు మేము స్వాగతిస్తున్నాము. అయితే ప్రైవేటు విద్యాసంస్థల మీద మనకున్న పట్టు ఏమిటి, వాటిని ఏవిధంగా నియంత్రిస్తారు అనేది ముఖ్యం. ఎందుకంటే ప్రైవేటు విద్యాసంస్థలు ఒక దానికి పర్మిషన్ తీసుకొని ఎన్నో సంస్థలను నెలకొల్పుకుంటున్నారు.అట్లాగే ఆయా విద్యాసంస్థలలోని ఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీలకు ఉద్యోగాల రిజర్వేషన్స్ ఏవిధంగా అమలు చేస్తారన్నది చూడాలంటే కష్టం. ఎందుకంటే ఇప్పుడు ప్రభుత్వోద్యోగాలలోని రిజర్వేషన్ల అమలు చూసేందుకు

వున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ శాసనసభా సంక్షేమ కమిటీలలో ఒక్కదానికి తప్ప అన్నింటికీ అధికార పార్టీకి చెందిన వారే ఛైర్మన్లుగా వున్నారు. ఆ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వాటిని పరిశీలిస్తున్న సందర్భంలో వాళ్లు ఆపోస్టులను ఓసీల చేత ఫిలప్ చేస్తున్నట్లు, కొన్ని పోస్టులను ఫిలప్ చేయకుండా క్యారీఫార్వర్డ్ చేస్తున్నట్లు గమనించి అసెంబ్లీకి రిపోర్టులు సమర్పిస్తున్నారు. అవి ఏమైపోతున్నాయో తెలియదు. వాటి పరిష్కారం విషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో అర్థం కావడం లేదు. వారికి అన్యాయం జరుగుతూనే వున్నది. ఈ బిల్లు మంచిదే. మంచి ఉద్దేశంతో దీనిని పెట్టారు. లీగల్‌గా ఎటువంటి సమస్యలెదురైనా ప్రభుత్వం దానిని అధిగమించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఇకమీదట అన్నీ ప్రైవేటు ఉద్యోగాలే కాబట్టి ప్రభుత్వ ఉద్యోగాలుండవు కాబట్టి వాటి విషయంలో తగు పరిష్కార చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు విద్యా సంస్థలపై విద్యాశాఖాధికారులకు పట్టు, నియంత్రణ ఉండేవిధంగా ప్రభుత్వం కృషిచెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.శశిధర్ రెడ్డి(మెదక్): స్పీకర్ సర్, ప్రైవేట్ యాజమాన్యంలోని పాఠశాలల స్థాపన, వాటి గుర్తింపు, వాటి యొక్క పరిపాలన మరియు నియంత్రణకు సంబంధించి మా మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్లును పూర్తిగా స్వాగతిస్తున్నాను. ప్రైవేటు విద్యాసంస్థలలోని ఉద్యోగాలలో కూడా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం, రోస్టర్ విధానం పరిధిలోకి తీసుకురావడం చాలా మంచిదే. ప్రధానంగా హైదరాబాదులోని అనేక ప్రైవేట్ పాఠశాలలు పూర్తిగా సర్వసత్తాక స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నాయి అన్న విషయం మేం కొత్తగా చెప్పనవసరంలేదు. హైదరాబాదులోని హైదరాబాదు పబ్లిక్‌స్కూల్‌మరియు రామంతపూర్ పబ్లిక్ స్కూళ్ల మీద ప్రభుత్వానికి ఏమేరకు కంట్రోల్ వుందన్న విషయాని తెలియజేయాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు సంబంధించి ఏ ఒక్కరూ దీనిని వ్యతిరేకించరు. హైదరాబాదులోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వున్న ప్రైవేటు స్కూళ్లలోని ఉద్యోగాలను రిజర్వేషన్ మరియు రోస్టర్ విధానం పరిధి క్రిందకు తీసుకురావడం అత్యవసరం. రాబోయేకాలంలో లీగల్‌కాంప్లికేషన్స్ విషయంలో తీసుకోబోయే చర్యల గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? వాటిని అధిగమించి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ అభ్యర్థులకు రావలసిన ఉద్యోగాలు వారికి వచ్చేవిధంగా తగిన ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతూ ఈ బిల్లును స్వాగతిస్తున్నాను.

శ్రీ సి. దామోదర రాజ నరసింహ: స్పీకర్ సర్, చాలా సంతోషకరమైన విషయం. గౌరవ సభ్యులందరూ ఈ బిల్లును స్వాగతించారు అధ్యక్షా. ప్రత్యేకంగా పెద్దలు నోముల నర్సింహయ్య గారు బిల్లు ఎంతవరకు ఆచరణ సాధ్యమని, లీగల్ హర్డిల్స్‌ను అధిగమించేందుకు ఏమైనా అధ్యయనం చేశారా లేదా అని సందేహం వ్యక్తం చేశారు. అదేరకంగా మిత్రులు రాజేందర్ గారు కూడా బిల్లును స్వాగతిస్తూ సంపూర్ణంగా ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. దేముడు గారు కూడా బిల్లును స్వాగతిస్తూ ప్రైవేటు స్కూళ్లపైన ప్రభుత్వానికి ఏ విధమైన పట్టు లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ దానిని నియంత్రించాలన్నారు. శశిధర్‌రెడ్డి గారు మాట్లాడుతూ లీగల్‌కాంప్లికేషన్స్ ఉన్నాయా అని ప్రస్తావించారు. ప్రధానంగా ప్రభుత్వం 1994లో జిఒఎంఎస్ నెంబర్ 1 ద్వారా రూల్స్ వుంటే ఆ రూల్స్‌ను ఛాలెంజ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడం జరిగింది ఆ రిట్ పిటిషన్‌పై హైకోర్టు స్పందించి ఆ రూల్స్‌ను కొట్టివేసింది. ఆతరువాత సుప్రీం కోర్టులో ఫైల్ చేస్తే సుప్రీంకోరు హైకోర్టు వారిచ్చిన తీర్పును సమర్థిస్తూ తీర్పు చెప్పడం జరిగింది. స్టేట్ గవర్నమెంట్ has the power to bring an Act అని సుప్రీం కోర్టు తెలియజేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే ఇవ్వాళ ఈ యాక్టు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి, సంకల్పం వుంది కాబట్టే నూటికి నూరు శాతం ఎస్సీ, ఎస్టీ,

బీసీ విద్యావంతులకు టీచర్,లెక్చరర్,ప్రొఫెసర్ లేదా నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను జూనియర్‌కాలేజీ, డిగ్రీ కాలేజీ మరియు ఇతర విద్యాసంస్థలలో అరుదైన ఉద్యోగావకాశాలు కల్పించాలన్న సదుద్దేశంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ఈ మధ్య కాలంలో తమరికి కూడా తెలుసు. Recently, the Government of India has introduced Constitution104 amendment Bill providing reservation for educationally backward classes beside the Schedule Castes and Schedule Tribes in private un-aided educational institutions. అదేరకంగా మన రాష్ట్రంలో కూడా ఈయాక్టుకు అమెండ్‌మెంట్ తీసుకొచ్చి ప్రైవేట్ విద్యాసంస్థలలో కూడా రిజర్వేషన్స్ ప్రక్రియను సంపూర్ణంగా ఆచరణసాధ్యమయ్యేటట్లు చేయడానికి ఏ విధంగా నియంత్రిస్తారని గౌరవ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. వాటినియంత్రణకు సంబంధించి ప్రతి డిపార్టుమెంటు తగినవిధంగా రూల్స్ ఫ్రేం చేసుకొని వాటికనుగుణంగా రికగ్నిషన్ రద్దు చేయాలా లేక తొలగించాలా అన్నది వాళ్లే నిర్ణయించుకోవలసివుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః సార్, మీ ద్వారా గౌరవ మంత్రి గారికి రెండు విషయాలు స్పష్టంగా క్లారిఫై చేయాలని కోరుతున్నాను. జిఓఎం ఎస్ నెంబర్ 1, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు 1.1.1994లో ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్లకు సంబంధించి రికగ్నిషన్, అడ్మినిస్ట్రేషన్ అండ్ అదర్ ఫార్మాలిటీస్‌కు సంబంధించి ప్రభుత్వం ఒక కాంప్రహెన్సివ్ జిఒ ఇవ్వడం జరిగింది. ఆ కాంప్రహెన్సివ్ జిఒలో రూల్ 12- క్లాజ్ 6 ప్రకారం ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎస్సీ, ఎస్టీ,బీసీలకు ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కల్పించాలని, రోస్టర్లను మెయిన్‌టెయిన్ చెయ్యాలని ఆ జిఒలో పొందుపరచడం జరిగింది. మంత్రి గారు చెప్పినట్లు దానిని ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ల వారు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. హైకోర్టులో రూల్ 12- క్లాజ్ 6 ను కొట్టివేశారు. తరువాత ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు సుప్రీం కోర్టుకు వెళ్లింది. హైకోర్టు డిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు అప్‌హెల్డ్ చేయడం జరిగింది. ఇప్పుడు మనం మళ్లీ అమెండ్‌మెంట్ తెచ్చాము.
మ.5.40

దీనికి వ్యాలిడిటీ ఉంటుందా? దీన్ని కూడా ప్రైవేటు స్కూల్స్ ఛాలెంజ్ చేయడానికి అవకాశం వుందా? లేదా? ఛాలెంజ్ చేయడానికి అవకాశం వుంది. కాకపోతే ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే దీనికి రాజ్యాంగపరమైన చట్టబద్ధత కల్పిస్తే తప్ప ఇది నిలబడదు. ఎందుకంటే ఒక రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జీఓ సుప్రీంకోర్టులో నిలబడడానికి అవకాశం లేదు. రాజ్యాంగంలో దానికి ప్రొవిజను లేనపుడు అది వీలు కాదు. కాబట్టి దీనికి రాజ్యాంగబద్దంగా చట్టబద్ధత కల్పించే ప్రయత్నం మీరేమైనా చేస్తారా? రెండు – ఇంతకు ముందు చెప్పారు, ప్రైవేటు ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్ లో ఓబిసి లకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిజర్వేషన్ ఇస్తోందని . నాకు తెలిసి బిల్లు మాత్రమే ఇంట్రొడ్యూస్ అయింది, అది ఇంకా అప్రూవ్ కాలేదు, జీఓ కూడా రాలేదు. అది నిజమా, కాదా? ఈరోజు not only private institutions, government institutions లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడడం లేదు. ప్రైవేటు ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడడం లేదు. కాబట్టి అందరూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించడానికి ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలేమిటి? ఈ మూడింటికీ సమాధానం చెప్పాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం పై మేము సంతృప్తి వ్యక్తం చేస్తున్నాం కానీ హైదరాబాదు పబ్లిక్ స్కూల్, రామంతపూర్ పబ్లిక్‌స్కూల్ ఈ రెండు స్కూల్స్‌కు సంబంధించి అడ్మిషన్స్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో గవర్నమెంటుకు ఏదైనా వారి మీద నియంత్రణ వుందా? అని మేము

మంత్రిగారిని అడిగాం, దాని మీద కూడా క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాం . అవి పూర్తిగా సర్వసత్తాకంగా వ్యవహరిస్తున్నప్పటికీ వాటిల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా, ఆ రెండు స్కూల్స్ కూడా ఈ అమెండ్‌మెంటు క్రిందకు వస్తాయా ? లేదా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): సార్, ఎయిడెడ్ పాఠశాలలు కొన్ని వున్నాయి. వాళ్లు కొంతకాలం నడిపించుకున్న తర్వాత వారి ఇష్ట ప్రకారం వాటిని మూసేసి, వాటిల్లో పని చేసే టీచర్స్‌ను, మిగతా స్టాఫ్‌ను తీసేసి, సదరు స్కూల్స్ స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇప్పుడు ఆ టీచర్స్, స్టాఫ్ ఉద్యోగాలు లేక వీధుల పాలయ్యారు. మినిస్టర్‌గారి దృష్టికి ఈ విషయాలను రెండు, మూడు సార్లు తీసుకరావడం జరిగింది. నల్గొండ జిల్లాలోని మా నియోజకవర్గంలో జ్యోతి పబ్లిక్ స్కూల్ ఒకటున్నది . దాంట్లో పని చేసే టీచర్స్‌ను తీసేశారు, మిగతా స్టాఫ్‌ను కూడా తీసేశారు . వాళ్లను ప్రైవేటు ఎయిడెడ్ స్కూల్‌కు పంపిస్తామన్నారు. కానీ అక్కడికిపోతే వాళ్లు తీసుకోవడం లేదు. ఈ సిబ్బందిని వాళ్లు తీసుకోవడం లేదు, వారి విషయంలో ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకోవడం లేదు. వాళ్లు వీధుల పాలయ్యారు. వారి విషయంలో ఏవిధంగా న్యాయం చేస్తారు? ఏవిధంగా వారిని భర్తీ చేస్తారు? వాళ్లకు న్యాయం చేయకపోతే చాలా ఇబ్బందులు పడే పరిస్థితి వుంది. కావున మంత్రిగారు, ప్రభుత్వం బాధ్యత తీసుకుని ఎయిడెడ్ స్కూల్స్ ఎక్కడైతే మూసేసి సిబ్బందిని తీసేశారో, వారందరినీ కూడా తక్షణమే ప్రభుత్వ స్కూల్స్‌లోకి తీసుకోవాలి. దానికి కావలసిన బాధ్యత, ఒక నిర్ణయం ప్రభుత్వం వైపు నుంచి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహం : అధ్యక్షా, పెద్దలు గౌరవ శ్రీహరిగారు మూడు అంశాలను ప్రస్తావించారు. జీఓయంయస్ నెం . 1/1994 లో రూల్-12(6) క్రింద ఇది ఎలా నిలబడుతుందనే సందేహాన్ని వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఒకసారి కోట్ చేస్తున్నాను. " As observed by the Supreme Court of India, the Government wants to provide reservation to S.C, S.T & B.C., the fresh step should be taken for amending the Act in accordance with the law". పెద్దలు కడియం శ్రీహరిగారు ఏమన్నారంటే, దీనికి రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధత కల్పించే చొరవ తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి వుందా? అన్నారు. ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏమీ లేదు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఈ బిల్లు తీసుకరావడం జరిగిందని మనవి చేస్తున్నాను. శశిధర్‌రెడ్డిగారు హైదరాబాదు పబ్లిక్ స్కూల్ గురించి అడిగారు. రంగారెడ్డిగారు మాట్లాడుతూ, మూసేసిన ఎయిడెడ్ స్కూల్స్‌లో వున్న టీచర్స్‌ను గవర్నమెంట్ టీచర్స్‌గా తీసుకోవాలని, వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతానికి ఎయిడెడ్ టీచర్స్‌ను గవర్నమెంటు టీచర్స్‌గా absorb చేయాలని ఎప్పుడూ కూడా ప్రభుత్వానికి ఆలోచన లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. పబ్లిక్‌స్కూల్ యొక్క నియంత్రణ విషయానికి వస్తే, స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ దానికి ఎక్స్‌అఫీషియో ఛైర్మన్ . దానికి సంబంధించిన ఇబ్బందులు, అవకతవకలు వున్నపుడు, నియంత్రణ సక్రమంగా లేనపుడు మాదృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: సార్ , రాజ్యాంగపరంగా గవర్నమెంటు ఇనిస్టిట్యూషన్స్‌లో, గవర్నమెంటు ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్‌లోనే రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలవుతున్నది. ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు. రాజ్యాంగంలో ఎక్కడా కూడా ఆ రకమైన ప్రావిజను లేదు. సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పిందేమంటే, మీరు అమెండ్‌మెంట్ చేసుకోండి కానీ " in accordance with law " అని చెప్పింది. మళ్లీ రేపు అదే సమస్య వస్తుంది. దేశంలో ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్‌లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు

చేయాలనే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం చేస్తున్నట్లుగా అప్పుడప్పుడు నేను పత్రికలలో చదివాను. నేను కేంద్ర మంత్రి మీరాకుమార్ గారి స్టేటుమెంటును కూడా రెండు, మూడు సార్లు పత్రికలలో చూశాను. Not only in educational institutions, in all other private establishments లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలనే ఆలోచన ఇప్పుడు చేస్తున్నట్లుగా వుంది. కేంద్రప్రభుత్వం ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని చట్టం తీసుకరాకుండా మనం ఈ చట్టం ఇక్కడ చేసినా కూడా ఇది నిలబడదు, ఇది యస్సీ, యస్టీలను మోసం చేయడానికే ఉపయోగపడుతుందే తప్ప ఏ రకంగానూ వారికి ఇది ఉపయోగకరం కాదదని నా అభిప్రాయం . ప్రభుత్వ చిత్తశుద్ధిని గానీ, మంత్రిగారి చిత్తశుద్ధిని గానీ శంకించడం లేదు. కానీ ఇది నిలబడదని నా బలమైన అభిప్రాయం . ఎందుకంటే దేశంలో ఎక్కడా లేని పరిస్థితుల్లో, రాజ్యాంగబద్ధమైన మద్దతు దీనికి లభించనపుడు, రాజ్యాంగంలో అవకాశం లేనపుడు, ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించనపుడు, మనం ఇక్కడ ఒక్క చోట మాత్రం వర్తింపజేస్తామంటే రేపు somebody goes to the Court, the court will again strike down your Order. దీని వల్ల ఉపయోగమేమి? కాబట్టి నేను చెప్పేదేమంటే, నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్‌లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉంటుందని ఒక అమెండుమెంటును పార్లమెంటులో తీసుకొస్తే, అది దేశ వ్యాప్తంగా ఉపయోగపడుతుంది, మన ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఉపయోగపడుతుందని నా అభిప్రాయం . ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తే బాగుంటుందని నా ఆలోచన .

SRI AKBARUDDIN OWAISI: I want to know the clarification from the Hon'ble Minister. In this rule of reservation B.C-E Muslims are also included in that or not? This is the clarification which I needed. One more thing that the Member has said private un-aided institutions there is a very big difference un-aided institutions, aided institutions, private un-aided institutions and private un-aided minority institutions are also there. In the private minority un-aided institutions in the Constitution under Article XXX the right of admission and the management is been holded by the management. There cannot be any interference with the Constitution of India and the Hon'ble Supreme Court of India has also given a specific instructions and Orders in this regard. Not only the Hon'ble Supreme Court of India, the XI Constitution bench has also given specific instructions as to the real meaning of the minority institution where do they stand and what is the right of the Constitution of India and what sort of interference can be allowed in that. Everything is very clear in that. I hope the Minister will clarify two or three points which I have mentioned.

సా 5.50

SRI C. DAMODARA RAJANARSIMHA: With regard to B.C. 'E, rule of reservation will be applicable

SRI KADIAM SRIHARI: But, with regard to B. C. ' E' reservation, the matter is pending in the Court.

SRI N. KIRAN KUMAR REDDY: Everything is pending in the Court. There is no stay on the subject.

SRI C. DAMODAR RAJANARSIMHA: With regard to rule of reservation in Private Institutions, Constitutional amendment is required. I am not a legal luminary to comment on this. As far as my knowledge goes, as per the directions of the Hon'ble Supreme Court, the Act has to be amended and such Act has to be brought to the House. We cannot prevent anybody from going to the Court So, the Central

Government has to bring the amendments. As far as our work is concerned, we can pressurize the Central Government and the State Government will put forth its requirements, requesting the Central Government that, if it is necessary, amendment is needed. We will definitely request the Central Government.

**Statutory Resolution:**

CHAIRMAN: The question is:

" That this House disapproves the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No. 14 of 2008) promulgated by the Governor on 21st October, 2008. "

(PAUSE)

The motion was negatived and the statutory resolution was lost.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**OFFICIAL AMENDMENT TO CLAUSE - 2:**

SRI C. DAMODAR RAJANARSIMHA: Chairman sir, I beg to move:

**Delete** the following proviso at the end of Clause 2:

"if they are selecting candidates belonging to the concerned Minority. "

CHAIRMAN: Amendment moved. The question is:

**Delete** the following proviso at the end of Clause 2:

"if they are selecting candidates belonging to the concerned Minority. "

(PAUSE)

The motion was adopted and the amendment was carried.

**Clause – 2**

CHAIRMAN: The question is:

" That the Clause - 2 as amended do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause - 2 as amended was added to the Bill.

**Clause – 3, Clause 1, Enacting Formula and Long Title:**

CHAIRMAN: The question is:

" That Clause 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI C. DAMODAR RAJANARSIMHA: Sir, I beg to move:

“That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 (L.A. Bill No 35 of 2008) be passed.”

CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 (L.A. Bill No 35 of 2008) be passed.”

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: We shall now take the discussions on Babli Project.

## సభా కార్యక్రమము
## (బాబ్లీ ప్రాజెక్ట్ గురించి చర్చించే అంశంపై)

శ్రీ నోముల నర్సింహయ్యః సర్ ఇప్పుడు బాబ్లీ మీద చర్చకు సంబంధించి వెనుకకు పోయేది లేదు. రోశయ్యగారు చెప్పి వెళ్లారు. తొడపాశం పెట్టుకుంటూ పంతులు నవ్వుతాడు. మా రోశయ్యగారి పరిస్థితి అంతే. ఇది చాలా ప్రధానమైన అంశం. ముఖ్యమంత్రిగారు సభలో లేకుండా సభ సీరియస్‌నెస్ లేకుండా అంతర్‌రాష్ట్ర సమస్యకు సంబంధించింది . అన్ని పార్టీల వారికి అదే ఆవేదన ఉంది. మరల ఒకసారి ప్రభుత్వాన్ని కూడా అడిగి చూడండి.

ఛైర్మన్ః మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఉన్నారు.

శ్రీ చాడా వెంకట రెడ్డిః ఈ సాయంత్రం బిల్లు కొరకు పెట్టుకున్నాము. ఎజెండాలో ఈ అంశం లేదు. ఛీఫ్‌విప్‌గారు, రోశయ్యగారు మాట్లాడుతూ బాబ్లీ ముఖ్యమైనదని, రేపు ఇంకా అనేక అంశాలున్నాయని ఇబ్బందవుతుందని అన్నారు. దానిని మేము కాదనడం లేదు. అంతర్ రాష్ట్ర సమస్య కాబట్టి ఈ అంశానికి సంబంధించి డెసెషన్ తీసుకోవడాని కేంద్రం జోక్యం అవసరం కాబట్టి ముఖ్యమంత్రిగారు లేకుండా చర్చలు జరగడం సబబుగా ఉండదు. అఖిల పక్షం నుండి కూడా ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. వారు కూడా అందరం కలిసి చేద్దామని అన్నారు. అందరం కలిసి రాష్ట్రానికి కావలసిన హక్కులను నిలబెట్టుకుందాము. బాబ్లీతోపాటు మరొక పదకొండు ప్రాజెక్టులను నిలిపి వేయడానికి సీరియస్‌గా చర్చిద్దాము. దానికి తీర్మానం కూడా చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు వస్తారంటే సభ నడపడానికి అభ్యంతరం లేదు.

ఛైర్మన్ః డిస్కషన్ కంటిన్యూ చేస్తూ ఉంటే ముఖ్యమంత్రిగారు వస్తారు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ఇంకా ఐదారుగురు మాట్లాడాలి. నోముల నర్సింహయ్యగారు, అక్బర్‌గారు, కిషన్ రెడ్డిగారు, చాడా వెంకట రెడ్డిగారు ప్రిపరేషన్ అవసరం లేకుండా మాట్లాడగలరు. మధ్యాహ్నం 12.00 గంటలకు అందరికీ ఇన్‌ఫార్మ్ చేశాము. వెంకటరెడ్డిగారు లేరు. బిల్సు త్వరగా అయిపోతే డిస్కస్ చేద్దామని అన్నాము. డిస్కషన్ పూర్తి చేస్తే మంత్రిగారి రిప్లై ఆపుదాము. డిస్కషన్ పూర్తి చేసి సమయం ఉంటే రిప్లై కూడా ఇస్తారు. చర్చ కంటిన్యూ చేస్తే ముఖ్యమంత్రిగారు వస్తారు.

శ్రీ కడియం శ్రీహరిః ఇది ముఖ్యమైన సమస్య. మంత్రిగారున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఉండాలి. అన్ని రాజకీయ పార్టీల సలహాలు తీసుకొని ప్రభుత్వం గోదావరి నది పైన మహారాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టులు ఎలా ఆపాలో సభలో సవరణ చేసి కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి చేసి ఏకగ్రీవ తీర్మానం తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.

ఛైర్మన్ః డిస్కషన్ కంటిన్యూ చేస్తూ ఉంటే ముఖ్యమంత్రిగారు వస్తారు.

శ్రీ కడియం శ్రీహరిః ఆ నమ్మకం ఉంటే చర్చ చేపట్టండి. ఇంత ముఖ్యమైన అంశాన్ని సామాన్యంగా తీసుకోవడం సరైంది కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ అంశానికి సంబంధించి పట్టింపులకు పోవడానికి సిద్ధంగా లేను. ఛీఫ్‌విప్‌గారు చాలా టెక్నికల్‌గా క్యాలుక్యులేషన్ చేసి నడుపుతున్నారు. నిన్న విద్యుత్ పైన రెండు గంటలు, ఈ రోజు ఐదున్నర గంటలు డే మొత్తం సరిపోయింది. రేపు ఏ పరిస్థితులలో సభ జరగనేచ్చే ఆలోచన వారి దగ్గర ఉన్నట్టు లేదు. రామకృష్ణుడుగారు, నేను, రాజేందర్ అందరం కలిసి అన్నాము. సర్ మీరు లంచ్ ప్రొవైడ్ చేయకున్నా కంటిన్యూ చేయమని అడిగాము. కంటిన్యూ చేసిన తరువాత ఆ రెండు బిల్సు తీసుకుంటామని చెప్పాము.

సా 6.00

అంటే ఈ మాట అంతా వదలిపెట్టి కొసదే చెబుతున్నారు. ఎంత తెలివైన వాడంటే కిరణ్ కుమార్ రెడ్డి గారు, చాలా తెలివైన వాడు.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, క్వొశ్చన్ అవర్‌లో ఫస్ట్ డే నాడు తెలుసు, సెకండ్ డే రెండు క్వొశ్చన్‌లు, నిన్న రెండు క్వొశ్చన్‌లు, ఈ రోజు ఒక క్వొశ్చన్ మీద మాట్లాడింది మేమే సార్, మా పార్టీ వాళ్లే మాట్లాడారు. అదేదో సామెతలో చెబుతారు కదా సార్ మొగుడ్ని కొట్టి మొగసాలు ఎక్కానని. మాట్లాడేదంతా వాళ్లు, సమయం వృథా చేసేదంతా వాళ్లు, మేమేమో చాలా తెలివైన వాళ్లము, ఇదెట్లా సార్. క్వొశ్చన్స్‌లో పది క్వొశ్చన్స్ ఇస్తే నిన్న రెండు, మొన్న రెండు, ఈ రోజు ఒకటి ఎవరు సార్ మాట్లాడింది, ఎవరెంత సమయం మాట్లాడారో తెలియజెప్పమనండి సార్. మా రిక్వెస్ట్ ఏమంటే ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్, ఇది పూర్తి చేస్తాము. మాట్లాడవలసిన వాళ్లు ఐదు మందిదాకా వున్నారు. 5,6 మంది వాళ్లు డిస్కషన్ పూర్తి చేస్తే in the process సియం గారు కూడా జాయిన్ అవుతారు.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, నేను నిన్ననే నా వైపు దాదాపుగా పూర్తి చేశాను. మళ్లీ శ్రీధర్ బాబు గారు, వారి సూత్రధారుల సలహాల మేరకు నడుస్తుంది సార్ అది. మా వర్షన్ పోవాలని పెట్టుకున్నారు, పోనీయండి. మేము రికార్డులలోకి వెళ్లాము. ప్రభుత్వ నిర్వాకాన్ని ఎండగట్టాలి. వీళ్లు చేస్తున్న పనులను అన్ని రకాలుగా రికార్డులలో వుంచవలసిన అవసరం వుంది. పెద్దలు, అనుభవజ్ఞుడు శ్రీహరి గారు చాలా అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. లీగల్‌గా కూడా ఏ రకంగా కూడా దీనికి సంబంధించి వీళ్లు వెనకబాటు పడ్డారు. లీగల్‌గా ఆపడానికి రాష్ట్ర ప్రభుత్వము నుండి ఏ రకంగా వైఫల్యం చెందారో కూడా చెప్పడం జరిగింది. కాని అప్పుడు మన ఎంపిగా వున్నటువంటి, మన ఎంఎల్ఏ, ఎంపి అయినటువంటి ఎర్రబల్లి దయాకరరావు గారు, తరువాత మధుయాష్కీ గౌడ్ గారు కానీ, మిగిలిన వారంతా ఆంధ్ర ప్రదేశ్ ఇంట్రస్ట్‌ను దృష్టిలో పెట్టుకొని వేసినటువంటి పిటీషన్‌లో కూడా దానికి ఉల్టాగా మనం పెట్టుకున్న అడ్వొకేట్ మీకు ఏమి సంబంధం అనేటటువంటి పద్ధతులలో ఎదురెదురు ఆర్గ్యుమెంట్ జరిగినటువంటి పరిస్థితి. అంటే తమరి ద్వారా ప్రభుత్వ నిర్వాకాన్ని చెప్పదలచుకుంది ఏమంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సుమారు 45 సంవత్సరములు వయస్సు కలిగిన ప్రాజెక్టు. 45 సంవత్సరములు వయస్సు అయినా కరీంనగర్‌కు నీళ్లు పూర్తిగా రాలేదు. దాని తరువాత నిజామాబాద్ అయితే అంతే సంగతులు. వరంగల్‌కు సంబంధించి అయితే ఇప్పుడు వరంగల్ జిల్లాకు పోతే అర్థమవుతుంది ఒక లక్ష ఎకరాలు చేశామనేటటువంటి తీరులో. ఇప్పుడు కనుక మంత్రి గారు, ఆయన సొంత జిల్లా కూడా అయిన ఇక్కడ లక్ష ఎకరాలు ఖచ్చితంగా దీనితో ఇరిగేట్ అయింది, స్థిరీకరణ జరిగిందని కనుక వారు చెబితే ........

( అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి ః సార్, ఇప్పుడు మంత్రిగారు వున్నారు. చీఫ్ విప్ కిరణ్ కుమార్ రెడ్డి గారు అందరూ కూడా చర్చకు పెట్టమని అన్నారు. రోశయ్య గారూ చర్చకు పెట్టమన్నారు. సార్, మీ కుడి వైపున చూడండి. ఇరిగేషన్ అధికారులు ఎవరూ లేరు. సపోర్టు చేయవలసిన, ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వవలసిన, ఫీడ్‌బ్యాక్ చేయవలసిన అధికారులు లేకుండా, ఆర్థిక శాఖా మంత్రి గారు మరి ఎవరూ లేకుండా ఎందుకు సార్ ఈ చర్చ? అంటే బాబ్లీ పైన ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందో దీనిని బట్టి అర్థమవుతుంది.

( అంతరాయం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, అధికారులు లేకుండా నేను జవాబు చెబుతాను.

శ్రీ కడియం శ్రీహరి ః నువ్వు అధికారివి ఎట్లా అవుతావన్నా, నువ్వు మంత్రివి కదా. నువ్వు మంత్రివే, అంత వద్దులే. ఆ విషయం నీకు, నాకు తెలుసు, అందరికీ ఎందుకు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందనే మాట మాట్లాడారు. ఆ చిత్తశుద్ధి ఎంత వుందో, లేదో జవాబులో తెలిసిపోతుంది. ఇవాళ కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. అత్యంత ప్రాధాన్యతా అంశంగా గుర్తించి ఇంక వేరే సబ్జెక్ట్ ఏదీ కూడా తీసుకోకుండా ఈ చట్ట సభలో అన్నింటికంటే ముందు తీసుకుందామని, మిగతావన్నీ తరువాత తీసుకుందామనిని చెప్పిన పద్ధతిలో బిఏసిలో నిర్ణయించిన దానికి ఎంత సమయం కేటాయించారో ఒకసారి మీరు పరిశీలించండి. ఇది అత్యంత ప్రాధాన్యత అయిన అంశమని అంటూనే, ఆరోపణలు చేస్తూనే, సందేహాలు చెబుతూనే, ప్రజలలో మేమేదో చేశామని చెప్పడానికి చేసే

ప్రయత్నం చూస్తే ఈ చర్చ ఈ హౌస్‌లో రాకుండా, మిగతా అంశాలు చర్చించింది మీరు, మళ్లీ మమ్ములను అంటారు ఏమిటంట?

( అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి : మీకు సపోర్టు చేయవలసిన అధికారులు లేరని నేను మాట్లాడుతూ వుంటే, మీరు నన్ను విమర్శిస్తారేమిటండీ? నేను మంత్రిగారికి సపోర్టుగా మాట్లాడుతున్నాను, క్రిటిసైజ్ చేయడం లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఒకసారి ఈ సబ్జెక్ట్ మీద ఇన్ని రోజులు చర్చించారు. నేను మిమ్ములను అన్నా, అనకున్నా ప్రజలు చూస్తున్నారు. ఇది చర్చించవలసింది మీరా, మేమా?

( అంతరాయం )

ఛైర్మన్ : శ్రీహరి గారూ ప్లీజ్, ఇప్పుడు టైం అంతా వేస్ట్ అయిపోతుంది.

శ్రీ కడియం శ్రీహరి : ప్రభుత్వాన్ని నడిపిస్తుంది మీరు, మేము కాదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మేము నడుపుతున్నాం, సభ ఎట్లా నడుస్తుంది? బిఏసి సూచనల మేరకు నడవాలి. అది నడిపించానా? ఆ బాధ్యత .........

( అంతరాయం )

ఇక్కడ నిలబడి బాగా గొడవ చేసి, హౌస్‌లో కెళ్లి స్పీకర్‌ను ఇట్లా,ఇట్లా అని మాట్లాడి, మళ్లా ఇప్పుడేమో బాగా నడపాలని అంటారేమిటి.

CHAIRMAN : Srihari garu, Minister will take the responsibility on the topic.

శ్రీ కడియం శ్రీహరి : ఇప్పుడు చర్చ మంత్రిగారికి, నాకు మధ్య కాదు సార్. ఈ రోజు ఇంత ప్రధానమైన అంశం చర్చకు వచ్చినప్పుడు ఆ శాఖకు సంబంధించిన అధికారులు కూడా మీకు కుడివైపున వుండవలసిన వారు లేరు. ఒకవేళ ప్రభుత్వం సమాధానం చెప్పాలని అనుకుంటే దానికి సంబంధించిన సప్లిమెంటరీస్ ఇచ్చే వాళ్లు లేరు. ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఆలోచిస్తుందని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. వాళ్లే వుంటే మంత్రిగారికి సమాధానం చెప్పడానికి ఇంకా ఉపయోగకరంగా వుంటుంది అనేదే నా అభిప్రాయం తప్ప వేరే ఉద్దేశ్యం కాదు.

SRI N. KIRAN KUMAR REDDY: We got competent Irrigation Minister మీ 5 సంవత్సరాలలో ఏడు వేల కోట్లు అయితే, మాకు 40 వేల కోట్ల దాకా ఖర్చు అవుతుంది. We have got very competent Minister. ఇవన్నీ కూడా టేప్ అవుతూ వుంటాయి.

(అంతరాయం )

చర్చ చేయకుండా ఎందుకయ్యా, మీ వర్షన్ వెళ్లిపోయింది. వేరే వాళ్ల వర్షన్ పోకూడదు, అది మీ ఉద్దేశ్యం. మీ ఉద్దేశ్యాలు మీ మిత్రులు ........

( అంతరాయం )

The officers are here to assist, if we require. Our Irrigation Minister does not require any assistance, even then, all of them are going to come.

CHAIRMAN : Please, continue చేయండి.

శ్రీ నోముల నర్శింహయ్య : అధ్యక్షా, నిజంగా ఇదంతా చూస్తూ వుంటే ఎట్లా వుందంటే ఇప్పుడు ఒక చిన్న కథ వుంది సార్. బాగా ఘరానా పెద్ద మనిషి వున్నాడు. ఒక సంచీ పట్టుకొని ముందు ఒక అమ్మ బస్సు ఎక్కింది. ఆ సంచీని ఈమె పైకెక్కకముందే ఈ పెద్ద మనిషి లాగేశాడు, మొదలే పోయి కూర్చున్నాడు లోపల. ఈ అమ్మాయి ఎక్కింది, కండక్టర్ డబ్బులు అడిగాడు. అటూ ఇటూ చూసింది, చూస్తే చేతిలో సంచీ లేదు. జరిగింది ఏమంటే కండక్టర్ దింపి వేస్తుంటే, అరెరే బాబు ఎందుకు దింపివేస్తాడని టిక్కెట్ డబ్బులు పది రూపాయలు ఇచ్చి వేశాడు. తీరా ఆ అమ్మ ఒకటే మొక్కుడు, నువ్వు చాలా గొప్పవాడివని, పుణ్యాత్ముడవని ఒకటే మొక్కుతా వుంది. తీరా చూస్తే ఈ చేతి సంచీలో డబ్బులు కొట్టేసిన పెద్ద మనిషి ఎవరయ్యా అంటే ఈ బస్సెక్కినాయన, ఈ పది రూపాయలు ఇచ్చినాయన. అంటే అసలు బిల్స్ సార్, నిన్న రెండు బిల్స్ అయిపోయాయి, ఈ రోజు రెండు బిల్స్ అయిపోయాయి. ఈ అపోజిషన్ సహకరించిందా? మీరు చూశారు కదా, అసలు మేము రాకపోతే కోరమ్ లేదు. జనార్థన రెడ్డి గారు అన్నారు. అన్నా, మనం బయటకు పోదామని అన్నాడు. లేదు, మనం అటువంటి పని చెయ్యవద్దని చెప్పా. ఎవరికి ఎంత చిత్తశుద్ధి వుందని చెప్పడం కోసం మీకు వినిపించేది. ప్రధాన ప్రతిపక్షంగా వారు రాకపోయినా మేము వచ్చి మీకు సహకరించాము. మీరు మాత్రం మీ అధికారులు లేకుండానే చర్చ పెట్టే పెద్దలు అన్నట్లు. ఇంత గొప్పగా తయారైతే ఎట్లా సార్ మీరు?

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి : చట్ట సభలు వుండేది చట్టాలు చేసే దానికి. మా బిల్లులు కాదు అవి. ప్రజల కోసం, రాష్ట్రం కోసం చట్ట సభలు వుండేది చట్టాలు చేయడానికి. అవి మా బిల్లులు, కాంగ్రెస్ పార్టీ బిల్లులు కావవి. ప్రజలకు ఉపయోగకరంగా వుండే దానికి చట్ట సభలలో చట్టం బిల్లులు చేసింది. దానిలో మీ సహకారం కావాలని కోరి అందరినీ రమ్మనమని కోరతాము. చాలా ఇంపార్టెంట్ యాస్పెక్ట్స్ సార్. ఈ పిట్ల కథలూ ఇవన్నీ అవసరం లేదు. దయచేసి మీరు సబ్జెక్ట్ లోకి పోతే ముఖ్యమంత్రి గారు కూడా త్వరలో జాయిన్ అవుతారు.

సా. 6.10

## లఘుచర్చ(కొనసాగింపు)
## బాబ్లీ ప్రాజెక్టు గురించి

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం సలభై అయిదు సంవత్సరాల క్రింద మొదలు పెట్టారు. అప్పటి నుండి ఇప్పటి దాకా నిర్మాణం అవుతూనే ఉంది. దీనిపై కడియం శ్రీహరి గారు అనేక విషయాలు మాట్లాడారు. టి.ఆర్.ఎస్ సభ్యులు కూడా మాట్లాడారు. వారు అక్కడికి వెళ్లి చూసి వచ్చి ఇక్కడ మాట్లాడారు. శ్రీధర్ బాబు గారు కౌంటర్ వేయడం, అన్ని విషయాలను డినై చేయడం, అవతల వారు చెప్పిన దాంట్లో తప్పులున్నాయని చెప్పి మాట్లాడారు. మంత్రి గారు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వారు. నాకు సాంకేతిక పరిజ్ఞానం అసలు లేదు. బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో కొన్ని అంశాలను మీ దృష్టికి తీసుకొస్తాను. మనం ఇంతకు ముందు కూడా చర్చించుకున్నాము. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కి సంబంధించి గట్టు దగ్గర నుండి మొదలు

పెట్టి చివరి దాకా సుమారు 125 కి.మీ ప్రాంతం పై ఆంధ్రప్రదేశ్‌కే హక్కు ఉంది. ఇది నిజం. అవునా,కాదా? అయితే ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి నది ప్రవేశించిన తరువాత ఉన్న ప్రాంతం 62 కి.మీ మాత్రమే. మిగిలిన 63 కి.మీ మహారాష్ట్రలోనే ఉంది. అంతవరకూ నిజమే కదా! అక్కడ ముంపుకు గురవుతున్నవారికి సంబంధించి నష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగింది. 125 కి.మీల భూమిలో మనకు మిగిలిన భూమి 62 కి.మీ. మొన్న మేము బి.సి కమిటీతో బాసరకు వెళ్లాము. సరస్వతి దేవాలయానికి కేవలం పది కిలోమీటర్ల దూరంలో బాబ్లీ ప్రాజెక్ట్ కడుతున్నారు. మన బార్డర్‌కు పది కి.మీ దూరంలోబాబ్లీ ప్రాజెక్ట్ కడుతున్నారు. మనం నష్టపరిహారం చెల్లించేటువంటి 42 - 43 కి.మీ భూమి బాబ్లీ ప్రాజెక్ట్ పరిధిలోకి వెళ్తుంది. ఈ 42 కి.మీ పోయిన తరువాత మిగిలినటువంటి వాటర్ స్ప్రెడ్ ఏరియా అరవై రెండు కిలోమీటర్లు. దాంట్లోకి రావలసిన నీళ్లు 1091 టి.యం.సీలు. బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తితే మన నీళ్లు వాళ్లకు పోతాయి తప్ప మనకు రావు. ఇది ఎవరి నిర్వాకం? నేను నిన్న ఫోటో ఎగ్జిబిషన్‌లో చూసాను. బాసరకు పది కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్ట్ ఉందని తెలిసింది. నేను అక్కడికి వెళ్లలేదు. బ్రిడ్జి కట్టి, పిల్లర్స్ వేసి, గేట్లు ఎరక్ట్ చేస్తున్నారు. మూడు, నాలుగు టి.యం.సిల నీళ్లు నిలబడే విధంగా ఉంది. వాళ్లు మొదలుపెట్టింది ఎప్పుడు? మూడు, నాలుగు సంవత్సరాలలో వాళ్లు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేశారు. మనం రాజకీయాలను అడ్డం పెట్టుకొని దానిని అడ్డుకోవడంలో విఫలం అయ్యాము. ఇక్కడ రాజకీయాలు కాదు ముఖ్యం. మన లోయర్ రైపేరియన్ రైట్స్ పోతున్నాయి. బచావత్ అవార్డ్ ప్రకారం, ఒక ప్రాజెక్ట్ ముంపు ప్రాంతంలో మరొక ప్రాజెక్ట్ కట్టడానికి వీలు లేదు. ఒకటి కాదు, పది ప్రాజెక్టులు అక్కడ కడుతున్నారు. 20 ఫీట్ల ఎత్తుతో ఎత్తిపోతల పథకాన్ని అవతల పెట్టుకుంటున్నారు. వాళ్ల రాష్ట్ర ప్రజల ఇంట్రస్ట్‌ను దృష్టిలో పెట్టుకొని వారు చేస్తున్నారు. మనం ఏమి చేస్తున్నాము? అటువైపు చూడకపోతే ఎట్లా?

మహారాష్ట్రలో ప్రాజెక్టులు కడుతున్నారు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కేంద్రంలోనూ మీ ప్రభుత్వమే, ఇక్కడ కూడా మీ ప్రభుత్వం ఉంది. మీకు నేషనల్ ఇంట్రస్ట్ లేదా? ఎవరి ఇంట్రస్ట్ వారిదే. ఆంధ్రప్రదేశ్‌కి వచ్చేసరికి మూడు ముఖాలు. అవి రాయలసీమ, కోస్తా, తెలంగాణా. రైట్స్‌కి సంబంధించి చేస్తున్న కృషి ఏమిటి? మీరు దాదాపు ముప్పై మంది ఎం.పీలను పార్లమెంట్‌కి పంపించారు. మీ వైపు చేసిన సహకారం ఏమిటి? మన చేతి మాతర వైకుంఠ జాతరేనా? మీరు చేసిన తప్పుకు మా మద్దతును కూడా వెనక్కి తీసుకున్నాము. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే, మీ ఎం.పీలు చిన్నపిల్లల వలే కూర్చుంటే ఎట్లా? మీరు ఏమి చేశారని అడుగుతున్నాను? ఆయన నిర్వాకం, మీ నిర్వాకం, రేపు వచ్చే వారి నిర్వాకం కోసం జనం అడుగుతున్నారా? బాబ్లీ విషయంలో మీరు చూపుతుంది ఏమిటి? కాంగ్రెస్‌కి సంబంధించిన ఎం.ఎల్.ఏల మీటింగ్‌లో ఖచ్చితంగా దీని మీద చర్య తీసుకోవాలని అనుకున్నారని పేపర్స్‌లో వచ్చింది. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు ఉంది. ఇప్పుడు అక్కడ మిగిలిందల్లా గేట్లు ఎరక్ట్ చేయడమే, అంత అయిపోయింది. బాబ్లీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మీరు అక్కడ ఆపేదేముంది? ఆల్‌రెడీ పది ప్రాజెక్టులు కట్టారు. పది ప్రాజెక్టులకు సంబంధించి గేట్లను ఎరక్స్ చేసుకుంటున్నారు. వాటర్ యుటిలైజ్ చేసుకోడానికి సిద్ధపడ్డారు. బచావత్ ట్రిబునల్ ద్వారా మనకు వచ్చే వాటర్‌ని కూడా కాపాడలేకపోతే ఎట్లా? జలయజ్ఞం చేస్తారంట! జలయజ్ఞం బాగానే చేస్తున్నారు. ఇప్పటికే 35 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. నిన్ననే ఫిస్కల్ మేనేజ్‌మెంట్ బాగా లేదని రోశయ్య గారు ఒక బిల్లు తెచ్చిపెట్టారు. మీ జలయజ్ఞం ఎటువైపు పోతుంది. లక్ష్మయ్య గారి జిల్లాలో లక్ష ఎకరాలకు ఈ ఎస్.ఆర్.ఎస్.పి పారిందని చెబితే ఏ శిక్ష వేసినా భరిస్తాను. లక్ష ఎకరాలు కూడా స్థిరీకరించబడలేదు. ఇది మీ గొప్పతనమా? జలయజ్ఞ పుత్రులు కదా మీరు ఎందుకని చెయ్యలేకపోయారు? జలయజ్ఞ రుషులు మీరు. మీ జలయజ్ఞం ఎటువైపు వెళ్తుంది? నీళ్లు మొత్తం మహారాష్ట్ర వాడుకునే విధంగా ఉంది. మన ప్రజలకు రాలేదు. ఇది అత్యంత బాధాకరమని చెబుతున్నాను.

అధ్యక్షా, మాకు చిత్తశుద్ధి ఉంది, ఈ నీళ్లను కాపాడగలము, కావాలని కొంత మంది రాజకీయం చేస్తున్నారని చెప్పారు. ఏమి రాజకీయమండి? అక్కడ బాబ్లీ ప్రాజెక్ట్ పూర్తి అయ్యింది, దాని పై పది ప్రాజెక్టులు కడుతున్నారు. గోదావరికి అడ్డంగా నీళ్లను అబ్‌స్ట్రక్ట్ చేస్తున్నారని చూసి వచ్చి చెప్పడం రాజకీయం చెయ్యడమా? బచావత్ ట్రిబునల్ అవార్డ్ ప్రకారం వాటర్ స్ప్రెడ్ ఏరియాలో ఉండవలసిన 63 కి.మిల భూమిలో నలభై కి.మి ఆక్యుపై చేసుకొని, ప్రాజెక్ట్స్ కడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. కాంగ్రెస్ మూడు ముఖాలతో ఉంది. కేంద్రం పై ఒత్తిడి తెచ్చి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కమాండ్ చేయలేని పరిస్థితులలో ఉన్నారు. పార్లమెంట్‌ను మాత్రం రక్షించుకోగలిగారు. ఎవరి కోసమండి? గోదావరి నీళ్లకు రాజకీయం ఉందా? రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలా విఫలం అయ్యింది. ముఖ్యమంత్రి గారికి బి.ఏ.సిలో చెప్పాము. ఈ విషయంలో ఆల్‌పార్టీ మీటింగ్ పెడతామని చెప్పారు. ఎప్పుడు పెడతారు? ఇప్పటి దాకా మీరు చేసింది ఏమిటి? కనీసం మన్మోహన్ సింగ్ గారితో, సోనియా గాంధి గారితో మాట్లాడి కాంగ్రెస్ నాయకత్వానికి ఖచ్చితమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ఉంటే లాభం చేకూరేది కదా! సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పుకు వ్యతిరేకంగా చేస్తున్నారు. వాళ్లు అక్కడ షెటర్స్ ఫిట్ చేస్తున్నారు. ఒక్క బాబ్లీకి మాత్రమే మిగిలిపోయాయి. పూర్తిగా లాలెస్‌గా యాక్ట్ చేస్తున్నప్పుడు మీ చట్టం ఏమి పనిచేస్తుంది?

సా.6.20

మన రాష్ట్రంలోని దాదాపు పద్దెనిమిది వేల ఎకరాలు ఎడారి కాబోతున్నది. వరంగల్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలోని కొంత భాగం పూర్తిగా ఎడారి కాబోతుంటే మనం ఏమి చేస్తున్నాం? రోమ్ నగరం కాలిపోతుంటే ఫిడేలు వాయించినట్లుగా జలయజ్ఞం అంటూ సెంటు రాసుకుని మీసాలు దువ్వుకుంటున్నట్లుగా మన పరిస్థితి ఉంది. ఇది ఆషామాషీ విషయం కాదు. మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడంకోసం బచావత్ అవార్డు ప్రకారం మన రాష్ట్రానికి రావలసిన నీటిని రాకుండా అడ్డుకునేందుకు ఎగువనున్న మహారాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఆ విధానం ఎంత దుర్మార్గమో చెప్పాల్సిన అవసరముంది. ఆ విషయాన్ని మీరు ఎందుకు చెప్పలేకపోయారు? దీనికి కారణం ఏమిటో, ఆ వివరాలు చెప్పాల్సిందిగా కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ, వామపక్షాలు, ఇతర రాజకీయ పార్టీలు రాజకీయం కోసం చేస్తున్నాయంటే మేం ఒప్పుకోం. మన రాష్ట్ర ప్రయోజనాలను మనం ఎలా కాపాడుకోవాలో, ఎలా చేస్తే ప్రయోజనాలు కాపాడుకోవడానికి వీలవుతుందో చెప్పండి. ఈ విషయంలో ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలమయింది. దాదాపు ఒక సంవత్సరం క్రితం ఇదే సభలో మనం బాబ్లీ ప్రాజెక్టు విషయమై చర్చించడం జరిగింది. ఆ సమయంలో కూడా మేం చెప్పాం. అవసరమైతే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లండి, కేంద్ర నాయకత్వంతో ఒకసారి మాట్లాడదామని చెప్పాం. మీరు కేంద్ర నాయకత్వంతో ఏమి మాట్లాడుతున్నారో తెలియదు. కేంద్ర నాయకత్వాన్ని మీరు, రాష్ట్రంలో మీ నాయకత్వాన్ని వారు పరస్పరం భట్రాజుల్లా పొగుడుకోవడం తప్ప జరిగింది ఏమీ లేదు. మీ పొగడ్తలతో ఇపుడు నాలుగున్నర సంవత్సరాల కాలం పూర్తయింది. ఇప్పుడు బాబ్లీ ప్రాజెక్టును నిరోధించేందుకు ఏమి నిర్ణయం తీసుకున్నారో చెప్పాల్సిన అవసరముంది. బచావత్ అవార్డుకు వ్యతిరేకంగా బాబ్లీ ప్రాజెక్టు నిర్మిస్తుంటే మీరు చేసింది మాత్రం ఏమీ లేదు.

నీటిపారుదల శాఖమంత్రిగారు మాట్లాడితే జలయజ్ఞం అంటున్నారు. వారు చాలా పెద్ద మనిషి కాబట్టి ఆయనకు నమస్కరించి చెబుతున్నాను. వారి మంత్రిత్వశాఖకు సంబంధించినది కాదని నేను అనడంలేదు. వరంగల్ జిల్లాలో అదనంగా కొత్త ప్రాజెక్టు కింద ఎంత నీరు అందుబాటులోకి తెచ్చారో చెప్పాలి.

జనగామకు ఎంత నీరు వచ్చింది? గత ప్రభుత్వ హయాంలో కడియం శ్రీహరిగారు నీటిపారుదలశాఖామంత్రిగా ఉన్నప్పుడు కీకారణ్యంలో ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసి వచ్చారు. ఆ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తామని ప్రస్తుత మంత్రిగారు చెప్పారు. వారు చెప్పిన విషయం ఇంతవరకు పూర్తి కాలేదు. పూర్తి అయినా, ఆ ప్రాజెక్టు కింద రెండు పైప్‌లైన్‌లు వేసినా, మొదటి పైప్‌లైన్‌కు ట్రయల్ నిర్వహిస్తే ఇప్పటికి పదిసార్లు పైప్‌లైన్ పగిలిపోయింది. గంగమ్మ తల్లికి తెలంగాణ ప్రాంతం పీడకలగా ఉంది. ఎందుకంటే తెలంగాణ ప్రాంతానికి గ్రావిటీద్వారా నీటి సరఫరా కాదు. ఎత్తిపోతల పథకాలద్వారానే తప్ప ఇతరత్రా నీరు వచ్చే ప్రశ్నే లేదు. దానితోబాటు దిగువనున్న కాంతాలపల్లివద్ద నలభై వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు నిర్మించేందుకు డిజైన్ల రూపకల్పన చేస్తున్నామని, శంఖుస్థాపన చేయబోతున్నామని చెబుతున్నారు. ఆ ప్రాజెక్టు పూర్తవుతుందో, కాదో తెలియదు. ఆఖరుకు ఆరిపోయే దీపం బాగా వెలిగినట్లు కాకుండా ఉంటే మంచిది. ఇపుడున్న పరిస్థితుల్లో కాంతాలపల్లికి సంబంధించి పూర్తి చేస్తారా అని మరోసారి అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తొందరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను కేవలం నాలుగైదు అంశాలు అడుగుతున్నాను. వాటికి వివరణ వస్తే చాలు. ఎవరినీ తిట్టాల్సిన అవసరం లేదు. మంత్రిగారు వివరణ ఇస్తామంటున్నారు. ఇపుడు వివరణ అవసరంలేదు. మీ వైఫల్యాలపై కేటగారికల్‌గా నేను అడిగిన అంశాలకు సంబంధించి సమాధానం చెప్పాలి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువన 125 కిలోమీటర్లవరకు ఆంధ్రప్రదేశ్‌కు హక్కు ఉందా? లేదా? హక్కు ఉంటే ప్రాజెక్టుకు ఎగువన అరవై రెండు కిలోమీటర్లలో మన రాష్ట్ర సరిహద్దుకు కేవలం పది కిలోమీటర్ల దూరంలో, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలాలు అంతకు సుమారు నలభై కిలోమీటర్లవరకు వ్యాపించే ప్రాంతంలో మహారాష్ట్ర ప్రాజెక్టు నిర్మిస్తుందా, లేదా? వారు నిర్మిస్తున్న ప్రాజెక్టు గేట్లు ఎత్తితే వారి నీరు మనకు దిగువకు రావడం కాదు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోని నీరు వారి ప్రాజెక్టులోకి పోతుంది. దానిని నిరోధించేందుకు ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? బాబ్లీ ప్రాజెక్టు మాత్రమే కాకుండా గోదావరి నదిపై సుమారు పది ప్రాజెక్టులను మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నా మనం ఏమి చేస్తున్నాం? మన రాష్ట్ర పార్లమెంటు సభ్యులు సుప్రీంకోర్టులో పిటీషన్ వేస్తే, వాదనల సందర్భంలో మన రాష్ట్రం తరపున వాదిస్తున్న అడ్వకేటు ఉల్టా కొత్వాల్ చేశారు. దీనికి సంబంధించి కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. మీరు చేపట్టిన జలయజ్ఞానికి సంబంధించి ఒక ఉదాహరణ చెప్పి నేను ముగిస్తాను. ప్రభుత్వ విప్‌గారికి పెట్టే గీతలే కనిపిస్తాయి. దెబ్బ తగిలిందని వెనక్కి తిరిగి చూసుకొనేవారికే తెలుస్తుంది. జలయజ్ఞం పరిస్థితి ఎలా ఉందంటే ఒకతను యజ్ఞం చేయాలని చేశారట. ఆఖరుకు వచ్చేసరికి ఏమీ రాలేదు. మూతిమీద మీసాలు పోయాయి, ముంజేతి రూపాయలు పోయాయి, సోమయాజులు అనే పేరు మాత్రం రాలేదు అన్నారట. మీరు చేపట్టిన జలయజ్ఞం వల్ల సుమారు నలభై వేల కోట్ల రూపాయలు ఇప్పటికి ఖర్చు అయింది. మీరు మొదలుపెట్టిన ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయి. మీరు స్థిరీకరిస్తామని చెప్పిన ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టులోని ఆయకట్టును స్థిరీకరించలేదు. కరీంనగర్ సంగతి గంగలో కలిసిపోయింది. జలయజ్ఞంలో మనకు వచ్చింది ఏమీ లేదు. కానీ వారికి ఏమైనా మంచి జరిగిందో ఏమో కానీ ఇతరులకు ఏమీ ప్రయోజనం కలగలేదు. బాబ్లీ గురించి పూర్తి వివరాలుచెప్పండి. తెలంగాణ ప్రాంతానికి ద్రోహం చేసినవారు ఎవరైనా ఉంటే అది మీరే కాబట్టి మీరు చరిత్రలో మిగిలిపోతారని చెబుతున్నాను. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలివ్వండి. ఇందులో క్లారిఫికేషన్స్ అవసరంలేదు. మనమందరం కలసికట్టుగా ఏమి చేద్దామో చెప్పండి. మనమందరం అవసరమైతే ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలను, దేశ ప్రధానికి కలుద్దాం. మన హక్కులను ఏవిధంగా హరిస్తున్నారో చెప్పడానికి మనం సిద్ధంగా ఉన్నాం. ఆ రకమైన చర్యలతో

ఈ రాష్ట్రానికి సంబంధించి బచావత్ అవార్డును ఏ విధంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుందో మనం ఎండగట్టాల్సిన అవసరముందని, మన న్యాయమైన హక్కులను రక్షించుకోవలసిన అవసరముందని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టుతో బాటు గోదావరి నదిపై మరో పదకొండు ప్రాజెక్టులను నిర్మిస్తున్న విషయం మనకు తెలిసిందే. ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలో పెద్ద చర్చనీయాంశంగా, తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి ఉంది. బాబ్లీ ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ప్రాంతంలోని ఆరు జిల్లాలు ఎడారిగా మారిపోతే ప్రమాదం ఉండడంతో ప్రజల్లో ఈ అంశం చాలా ప్రాధాన్యతను సంతరించుకొన్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉండాలని మేం కోరాం. ఈ సమస్య ఒక పార్టీకి, లేదా ఒక వ్యక్తికి, ఒక ప్రాంతానికి సంబంధించిన అంశం కాదు. ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ ప్రాంతంలోని ఆరు జిల్లాల ప్రజలు అల్లాడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారిని సభకు పిలిపిస్తే మంచిదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదేమైనా కానీ కూడా బాబ్లీమీద చర్చించడానికి మేం ముందుకు వచ్చాం. ఈరోజు జరుగుతున్న చర్చ తూతూ మంత్రంగా జరగకూడదు. ఈ విషయమై ఇప్పటికే మనం చాలా నిర్లక్ష్యం చేశాం. కావున ఇకనైనా చేపట్టాల్సిన చర్యలు తీసుకోవాలి. గోదావరి నది ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి వర ప్రసాదం. ఆంధ్రప్రదేశ్‌కు జల కళ నింపే చాలా పెద్ద నది. దక్షిణ భారతదేశంలో గోదావరికన్నా పెద్ద నది ఇంకొకటి లేదు. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో త్రయంబకేశ్వరంవద్ద ఆవిర్భవించి మొత్తం 1460 కిలోమీటర్లు ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. మన రాష్ట్రంలో 767 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. అందులో 653 కిలోమీటర్లు తెలంగాణలో ప్రవహిస్తుంది.

సా.6.30

పెద్ద ప్రవాహంతో ఇన్ని వందల కిలోమీటర్లు ప్రవహించే నది. అయితే దీనికి ఉపనదులు కూడా 10 ఉన్నాయి. దీనికి సంబంధించిన విషయంలో ప్రధానంగా గోదావరి నది వంపులో ప్రవహిస్తున్నది. తెలంగాణా ఎత్తు మీదున్నది. అందువల్లనే నీళ్లన్నీ సముద్రం పాలైనా తెలంగాణా ప్రాంతం కరువుగా, ఎడారిగా మారిపోతున్న పరిస్థితి చూస్తున్నాం. అనేక సంవత్సరాలుగా తెలంగాణా ప్రజల్లో తీవ్రమైన ఆవేదనలు, ఆందోళనలు, అసంతృప్తులు సాగిన పరిస్థితి గురించి నేను ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఈ జలాలకు సంబంధించి వివాదం ఈనాటిది కాదు. ప్రజల్లో నాగరికత ఎప్పుడైతే వెల్లివిరిసిందో, అవసరాలు పెరిగాయో, వ్యవసాయం చేసుకోవాలనే ఆకాంక్ష ప్రజల్లో వచ్చిందో, అప్పటి నుంచి ఉంది. 1968 లో జల వివాదం సమస్య వచ్చినప్పుడు 1969లో బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. బచావత్ ట్రిబ్యునల్‌కి సంబంధించి వారు బాగా అధ్యయనం చేసి, అన్నీ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, ప్రభుత్వాలతో మాట్లాడారు. ఇదేదో మన గోదావరి నదికి సంబంధించి మన ఒక్క రాష్ట్రం, మహారాష్ట్రలకి సంబంధించింది కాదు. ఇది ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, ఒరిస్సా రాష్ట్రాలకి సంబంధించిన జల వివాదానికి సంబంధించిన సమస్యను బచావత్ ట్రిబ్యునల్ ఆచితూచి, ఎక్కువ సమయమే తీసుకొన్నా 1980లో 1487 టిఎంసీల నీరు మన రాష్ట్రం వాడుకోవచ్చని చెప్పింది. అంటే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి కేటాయింపులు చేశారు. అంతే కాకుండా 1963లో ఇప్పటి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌ని పోచంపాడు ప్రాజెక్ట్‌గా ఆనాడు నామకరణం చేసి, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శంఖు స్థాపన చేశారు. ఎంతో కాలమైనా, ఇంకా ఇప్పటికీ ఎందుకు పూర్తి కాలేదు? దాని వెనుకాల చరిత్ర ఏమిటి? ఆ విషయాలన్నీ వేరు. నేను వాటి గురించి ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు.

నేను చెప్పదలచుకున్నదేమంటే మన రాష్ట్రానికి సంబంధించి 1487 టిఎంసిల నీరు వాడుకోవడానికి అవకాశం ఉన్నా మనం వాటిని వాడుకోలేదు. ఏ ప్రభుత్వాలు ఎంత కాలం అధికారంలో ఉన్నాయి, ఎవరు నిర్లక్ష్యం చేశారనేది ప్రజలు చూస్తున్నారు, గమనిస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం 112 టిఎంసిలు. FRL 1091. కానీ నిల్వ సామర్థ్యం సిల్టు రావడంతో 112 టిఎంసీల నుంచి 87 టిఎంసీలకు తగ్గింది. ఇప్పటికే అదంతా కూడా మట్టితో నిండిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఏ ప్రాజెక్టుకు కూడా ఆ రకమైన పరిస్థితి లేదు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో టెక్నికల్ సమస్యలేమిటో తెలియదు. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించి కూడా అప్పటి మన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గారు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్ గారు 1975లో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఏ రాష్ట్రం వాళ్లు ఎట్లా నీళ్లు వాడుకోవాలనే విషయంలో ఒప్పందం చేసుకొన్నారు. ఒప్పందం ప్రకారం మహారాష్ట్రకు సంబంధించి బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం వాడుకొనే 880 టిఎంసిలు కాకుండా మరొక 60 టిఎంసీలు కూడా వారు గోదావరి పైన జైక్వాడీ డాము నుంచి SRSP పై భాగం వరకు కూడా 60 టిఎంసిలు వాడుకోవడానికి అవకాశం ఉంది. అవి కూడా వాడుకొంటున్నారు. 5 ప్రాజెక్టులు నిర్మాణం చేసుకొని నీళ్లు వాడుకొంటున్నారు. తెలంగాణాలో పెద్ద ప్రాజెక్టంటే అది శ్రీరాంసాగర్ ప్రాజెక్టే. ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కి సంబంధించి మొదటి ఫేజు 9 లక్షల పైబడి, రెండవ ఫేజు 7 లక్షలు, శ్రీరాంసాగర్ వరద కాలువ ఇంకా గుత్ప అలీ సాగర్ వీటన్నింటికి సంబంధించి 18 లక్షల ఎకరాలకు నీరు రావలసియున్నది. ప్రధానంగా అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ వరకు ఈ నీరు రావడానికి అవకాశం ఉంది. అయితే ఇంత పెద్ద ప్రాజెకు ఇన్ని లక్షల ఎకరాల పారకానికి సంబంధించి ఇప్పటి వరకు ఇంకా సెకండ్ ఫేజు నడుస్తున్నది. వరద కాలువ నిధులు బాగా కేటాయిస్తున్నారు. జల యజ్ఞంలో బ్రహ్మాండంగా శాంక్షన్ చేశాం అన్నారు. పనులు అక్కడక్కడ నడుస్తున్న పరిస్థితి ఉంది. అయితే జలయజ్ఞం కాస్తా జలము లేని యజ్ఞం అయ్యే ప్రమాదం కనబడుతున్నది. జలాశయాల్లో నీళ్లు ఉండే పరిస్థితి లేకపోతే జలము లేని యజ్ఞం అవుతుంది. అందువల్ల మహారాష్ట్ర ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా, దారుణంగా, అక్రమంగా మన కళ్లు కప్పేసి నిర్మాణాలు చేస్తున్నది. మన రాష్ట్రంలో మనం ఇంత మందిమి ఉండి, ఇంత మంది మేధావులు ఉండీ, ఇన్ని రాజకీయ పార్టీలుండీ ఏమీ చేయలేకపోతున్నాం. కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వానికి మన రాష్ట్రానికి చెందిన ఇంత మంది ఎంపీల బలం ఏ రాష్ట్రం కూడా ఇవ్వడం లేదు. ఆంధ్రప్రదేశ్ నుంచే ఎక్కువ మంది కాంగ్రెస్ ఎంపీలు యుపిఎ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న పరిస్థితిని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇలాంటి దశలో కూడా ఈరోజున మహారాష్ట్ర ప్రభుత్వం ఒక్క బాబ్లీయే కాదు, మరొక్క 11 ప్రాజెక్టుల నిర్మాణానికి ఎలాంటి కేంద్ర జల సంఘం అనుమతులు లేవు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు, తరువాత మన రాష్ట్రంతో కూడా ఎలాంటి సంప్రదింపులు లేవు. మనకు తెలియదు. సిపిఐ ప్రతినిధి బృందంతో 2005లో బాబ్లీని సందర్శించాం. అక్కడకు వెళ్లడానికే ఒక సమస్య, వెళ్లిన తరువాత చూస్తే ఎంతో వేగంగా ప్రాజెక్ట పనులు సాగుతున్నాయి. వారు నిర్మాణం ఏం వేగవంతంగా చేస్తున్నారో స్వయంగా చూశాం. అక్కడ నుంచి వచ్చి మా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి గారిని కలిసి మన SRSP ఎండి పోతున్నది. దానికి కారణమేమంటే మన ఎస్ఆర్ఎస్పీ జలాశయ ముంపు 126 కిలోమీటర్లు పొడుగు ఉంది. అందులో 70 కిలోమీటర్లు మన ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిందైతే 55 కిలోమీటర్లు మహారాష్ట్రకి చెందింది. అయితే ఇప్పుడు బాబ్లీ ఎక్కడ కడుతున్నారంటే వాళ్ల సరిహద్దు 10 కిలోమీటర్ల లోపల కడుతున్నారు. మన జలాశయం పరిధిలో ప్రాజెక్టులు కడుతున్న పరిస్థితి ఉంది. అంటే మన ఖాళీ స్థలంలోకి, మన ఇళ్ల దగ్గరికి వస్తున్న పరిస్థితి ఉంది. ఇళ్ల స్థలాలను ఆక్రమించే పరిస్థితి ఉంది. మనం రు.6 కోట్ల 11 లక్షలు పెట్టి భూస్వాధీనం చేసుకొని, ల్యాండు ఎక్విజిషన్ చేసుకోవడానికి ఆ కాలంలో ఇచ్చాం. రు.6 కోట్లంటే ఇప్పుడు ఎన్ని వందల కోట్లో నేను చెప్పలేను. ఇప్పుడు పెరిగిన ఇన్‌ఫ్లేషన్‌కి సంబంధించి అవి ఎన్ని వందల కోట్లు అవుతాయో చెప్పలేను. అంత పెద్ద మొత్తంలో మనకు ల్యాండ్ ఎక్విజిషన్ చేసుకొని రు.6

కోట్ల 11 లక్షలు ఇచ్చిన తరువాత ఇవాళ మహారాష్ట్ర ప్రభుత్వం ఏది ఏమైనా మేము అక్కడ ప్రాజెక్టులు కడతామని ముందుకు వచ్చి డ్రింకింగ్ వాటర్ పేరుతో ప్రాజెక్టులు కడుతున్న పరిస్థితి ఉంది. త్రాగు నీరు అని చెబుతున్నారు. కానీ త్రాగు నీరు కాదు లిఫ్టులు పెట్టి బాబ్లీ లాంటి ప్రాజెక్టులు ఇంకా 11 ఉన్నాయి. అవన్నీ పేర్లు చదివి నేను సమయం తీసుకోదలచుకోలేదు. కానీ ఒక్కొక్క ప్రాజెక్టు ఒక్కొక్క రకమైనటువంటిది. తెలుగుదేశం పార్టీ వాళ్లు సూచించిన బుక్‌లెట్ చూసి ముఖ్యమంత్రి గారికి ఫొటోలు, సీడీలు కూడా ఇచ్చాము. మీరు కళ్లారా చూడండి, పరిశీలించండి అని చెప్పాం. నిజంగానే మన మంత్రి గారు కూడా ఒకసారి బాబ్లీకి వెళదామని చెప్పి మహారాష్ట్ర ప్రభుత్వానికి లెటరు రాస్తే వాళ్లు నిరాకరించారు. మంత్రి గారు ప్రయత్నం చేశారు, చేయలేదని కాదు. అయితే అది నిరాకరించిన తరువాత మనం తీసుకున్న చర్యలేమిటి? ఇదే అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ జరిగిన తరువాత ఒకసారి మాత్రం All party delegation ఢిల్లీకి వెళ్లి తరువాత మనం చెప్పి వచ్చాం. ఆ తరువాత జరిగిన పరిణామాలేమిటి? కేంద్ర జల సంఘంలో మనం చేసిన వాదన వాదన ఎట్లా ఉంది? సుప్రీంకోర్టులో మన వాదన ఎట్లా ఉంది? అలాగే సుప్రీంకోర్టుకి సంబంధించి కూడా మన వాదన సరిగ్గా వినిపించలేదని సర్వత్రా చర్చనీయాంశం అయిన పరిస్థితి ఉంది. నిజానికి అక్రమంగా మన జలాశయాల్లోకి వచ్చి, మనం ల్యాండ్ ఎక్విజిషన్ చేసుకున్న భూమిలో కడుతూ ఉంటే మనకెంత రోషం రావాలి, ఎంత ఆవేదన ఉండాలి, ఎంత బాధ ఉండాలి. మన ఇంట్లోకి ప్రవేశిస్తూ ఉంటే మనం చూస్తూ ఊరుకుంటామా? ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లుంది? ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది? మేమేదో ప్రయత్నం చేశాం, అయిపోయిందని చెప్పుకుంటే కాదు. ఈరోజున ఒక పెద్ద సమస్యగా మారిపోతుంది. గోదావరి నది మీదనే 12 ప్రాజెక్టులు కట్టిన తరువాత ఒక్క చుక్క కూడా ఎస్ఆర్ఎస్పీకి రాదు. ఒక్క చుక్క కూడా ఎస్ఆర్ఎస్పీకి రాకపోతే ఎంతో ఆశతో, జలయజ్ఞం ద్వారా ఈ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతూ బ్రహ్మాండంగా నీళ్లు వస్తాయని చెబుతున్నారు, కానీ సాగు నీరు కాదు చివరకు త్రాగు నీటికి కూడా పెద్దయెత్తున కరువు రాబోతుంది. సాగునీటికి, త్రాగు నీటికి సమస్య రాబోతున్నది.

సా.6.40

ఈ రోజున మరొక్కసారి బాబ్లీకి సంబంధించిన గేట్ల విషయం చూస్తే, వాళ్లు ఎంత చాకచక్యంగా, చాలా బ్రహ్మాండంగా 15 గేట్లు పెట్టి, బ్యారేజి ఎత్తు 1075 అడుగులు పెట్టుకున్నారు. అసలు ఎస్ఆర్ఎస్పి ఎత్తు 1090 అడుగులుంటే, వాళ్లు 1075 అడుగుల ఎత్తుతో కడుతుంటే, మన జలాశయం నీళ్లన్నీ కూడా వాళ్ల ప్రాజెక్టులోకి పోతాయి. ఆ గేట్లు కూడా ఆటోమేటిక్ గేట్లు పెట్టుకున్నారు. అట్నుంచి ప్రెజర్ వచ్చినప్పుడు, నీళ్లు ఇటు వస్తాయి. వాళ్లకవసరమున్నప్పుడు ఇట్నుంచి ప్రెజర్ మీద నీళ్లు వాళ్లకి పోతాయి. అంటే జలాశయంలోని నీళ్లంతా కూడా బాబ్లీ ప్రాజెక్టులోకి పోయే ప్రమాదం పొంచివున్నది. అయితే, సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులేమిచ్చింది? " మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించవచ్చు, అయితే తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ప్రాజెక్టుకు ప్రతిపాదిత గేట్లను నిర్మించరాదు ". గేట్ల నిర్మాణాన్ని ఆపమని చెప్పింది. ఇంకొకటి కూడా చెప్పింది. " ఒక వేళ ప్రాజెక్టు ప నులు కొనసాగించిన పక్షంలో, తుది తీర్పు మహారాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చినప్పటికీ ఎలాంటి నష్ట పరిహారం కోరరాదు. కోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం ప్రాజెక్టు పనులు కొనసాగించాలా, లేదా అన్నది మహారాష్ట్ర ప్రభుత్వ విచక్షణకే వదిలివేస్తున్నాం" అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బాబ్లీకి సంబంధించి టీడీపీ ఎంపి, దయాకర్ రావు గారు, టిఆర్ఎస్‌కు సంబంధించి వినోద్ గారు వీళ్లు కేసులో ఇంప్లీడ్ అవుతున్నా కూడా అక్కడ అడ్వకేట్ జనరల్

వ్యతిరేకిస్తున్నారంటే, మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క అడ్వకేట్ ఎటువైపు వాదన చేస్తున్నాడు? బాబ్లీ ప్రాజెక్టు ఆపాలని వాదన చేస్తున్నాడా? బాబ్లీ ప్రాజెక్టు ఆపడానికి ఎవరైనా ముందుకు వస్తే, దానిని స్వాగతించాల్సిందిపోయి, మరి ఇంప్లీడ్ కావడానికి వీలులేదనే పద్ధతుల్లో వ్యవహరించడమనేది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమనే పరిస్థితి అర్థమవుతోంది.

అధ్యక్షా, ఇవాళ ఈ బాబ్లీతోపాటుగా, మరో 11 ప్రాజెక్టులను అక్రమంగా కట్టడం వల్ల నేను ఇందాకే చెప్పినట్లుగా ఈ 6 జిల్లాలు పూర్తిగా ఎడారిగా మారిపోయే ప్రమాదముంటుంది. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కి (వరద కాలువ ) సంబంధించి మేము ఎంతో ఆశలు పెట్టుకున్నాం. ప్రాజెక్టు కావాలని మేము అనేక ఉద్యమాలు చేసాం. మరి ఇవాళ ఏమౌతోందంటే, నిరాశ, నిస్పృహలకు లోనయ్యేటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రోజున మొత్తం రాజకీయ పార్టీలన్నీ కూడా ఆందోళనలో, ఆవేదనలో వున్నాయనేది కూడా గమనించాలి. యావన్మంది ప్రజలకు ఇంకా పూర్తి వివరాలు అర్థం కాలేదు. అర్థం చేసుకుంటున్నారు, ఆలోచిస్తున్నారు, ఆవేదన పడుతున్నారు, బాధపడుతున్నారు. ఈ ప్రభుత్వం 2005 నుంచి ఇప్పటిదాకా ఏం చేస్తోంది? అని సీరియస్‌గా వాళ్లు చర్చించుకుంటున్నటువంటి పరిస్థితి వుంది. ఈ రోజు కూడా నేను తమరి ద్వారా చెబుతున్నాను. మన శిఖంలోకి వచ్చి, మన జలాశయంలోకి వచ్చి ప్రాజెక్టు కడుతున్న వాళ్లని ఆపలేనటువంటి మనం ఏమిటి? అనేది మనకు మనం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇది మన వైఫల్యం కాదా? అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నిస్తున్నాను.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోను, మహారాష్ట్రలోను, కేంద్రంలోనూ కాంగ్రెసు ప్రభుత్వాలున్నాయి. గతంలో ప్రధానమంత్రులెవరైనా కూడా అంతరాష్ట్ర వివాదాలు వస్తే, ఇరువురినీ కూర్చోబెట్టి సమావేశపరిచి మాట్లాడేటువంటి ఆనవాయితీ వుంది. సహజంగా మనం కూడా చూస్తున్నాం. ఎక్కడైనా సమస్య వస్తే, కూర్చోబెట్టి సామరస్యంగా పరిష్కారం చేస్తున్న పరిస్థితి వుంది. ఇవాళ ఆ రకమైన పరిస్థితి లేకుండా, ఏ రకమైన ప్రయత్నమూ చేయకుండా ప్రధానమంత్రి గారు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. సోనియాగాంధీ గారు యూపీఏ ఛైర్‌పర్సన్‌గా వుండి, ఆంధ్రప్రదేశ్‌కు బాగా పెద్ద ఎత్తున అండదండలు అందిస్తున్నటువంటి పరిస్థితి వుందని చెప్పుకుంటున్నారే.. మరి ఇలాంటి పరిస్థితి ఎందుకు వుంది? ఒక సామెత వుంది. ' కింది కుండ కిందినే వుంది, మీది కుండ మీదినే వుంది, నడిమి కుండ పోయినట్టు ' ఇప్పుడు అక్కడా బాగానే వుంది, ఇక్కడ బాగానే వుంది మరి మధ్యలో ఎందుకు ఈ బాబ్లీతోపాటు మరో 11 ప్రాజెక్టులను అక్రమంగా కడుతున్నారు? మనం ఏం చేస్తున్నట్లు? ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వున్నామనేది ఇవాళ చర్చించుకుంటున్నటువంటి పరిస్థితి వుంది.

ఈ రోజున మీరు జలయజ్ఞం ద్వారా బ్రహ్మాండమైన ప్రాజెక్టులు కడుతున్నాము. ఈ రాష్ట్రంలో లక్ష కోట్లు పెడుతున్నాము. ఇప్పుడు ఇంకా కాంతాలపల్లి, లేకపోతే రకరకాల కొత్త కొత్త ప్లాన్‌లు వేసి, మొన్ననే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు శిలాఫలకం వేసాము, ఇంకా కాంతాలపల్లికి వేస్తామని అంటున్నారు. కానీ మీరు ఎన్ని ప్రాజెక్టులకు పునాది రాళ్లు వేసినా... చాలామంది పునాదిరాళ్లు వేసుకుంటూ పోయారు గాని, అవి పూర్తి కావాలసిన అవసరముంది, ఫలితాలు ప్రజలకు అందాలి. ఇవాళ మీరు ఫలితాలు అందకుండా... సరే రేపు కొత్తగా వచ్చేటువంటి ప్రభుత్వం ఇంకా పదేళ్లదాకా డబ్బు ఖర్చుబెట్టినా ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయనేది నేను నమ్మడం లేదు. ఇంకా పదేళ్ల దాకా, ప్రాజెక్టుల మీద డబ్బు ఖర్చుపెట్టడమే తప్పు, ఈ రాష్ట్రంలో ఇప్పటిదాకా టేకప్ చేసిన ప్రాజెక్టులు మాత్రం పూర్తి కావు అని ఘంటాపథంగా చెప్పగలను. ఇది రికార్డు కొరకు నేను

చెబుతున్నాను, నోట్ చేసుకోమని కూడా ప్రభుత్వానికి చెబుతున్నాను. ఎలా వుందంటే, ' కూట్లో రాళ్లు తియ్యలేనోళ్లు, ఏట్లో రాళ్లు తీసినట్లుగా ' ఇవాళ ఇక్కడ వున్న ప్రాజెక్టులకు నీళ్లు రాని పరిస్థితి చూస్తుంటే, మీరు బాగా బ్రహ్మాండంగా కడుతున్నామంటే, ప్రజలు తిరస్కరిస్తారు, మీ మీద తిరగబడతారు. ఈ ప్రభుత్వానికి రానున్న కాలంలో గడ్డురోజులు వుండేటువంటి పరిస్థితి వుంది.

ఇవాళ ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలు కన్సెంట్రజేస్తున్నాయి. వరంగల్, నల్గొండ, ఖమ్మం వరకు కూడా ఈ బాబ్లీ ప్రాజెక్టు మంటలు, అగ్నిజ్వాలలు తప్పనిసరిగా విజృంభిస్తాయి. అందువల్ల ప్రభుత్వం కళ్లు తెరుస్తుందా, లేదా? అనేది ప్రశ్నిస్తూ, ముఖ్యమంత్రి గారు సీరియస్‌గా తీసుకోవడంలేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే ఎన్నో కార్యక్రమాలు మీరు కేంద్రంతో ఒప్పించి చేస్తామంటున్నారు. మరి మీ పర్సనల్ ఇన్‌ఫ్లుయెన్స్, పార్టీ ఇన్‌ఫ్లుయెన్స్ ఏమైంది? ఎక్కువ మంది ఎంపీలను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంపైన ఒత్తిడి చేయలేని అనాసక్తతకు, నిరాసక్తతకు ఎందుకు గురయ్యిందని నేను ప్రశ్నిస్తున్నాను. దీన్ని మీరు తప్పించుకోజాలరు. బాబ్లీ ప్రాజెక్టుతో మాకు సంబంధం లేదు... మేము సుప్రీంకోర్టులో వేసాము, మా ప్రయత్నం మేము చేసాము, వాదన చేస్తున్నాము, అన్నీ చేస్తున్నాం, అంతకంటే మేమేం చెయ్యాలి? కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చినాము అని చెప్పి చేతులు దులుపుకుంటామంటే మాత్రం ప్రజలు క్షమించేటువంటి పరిస్థితిలో లేరు, ఉండరని కూడా చెబుతున్నాను. ప్రజలు కూడా చైతన్యవంతులయ్యారు. కాబట్టి, జాగ్రత్తగా ఇప్పటికైనా మీరు ఆలోచించుకోండి.

ఇప్పటి పరిస్థితుల్లో మేము ఒకటి, రెండు సూచనలు ఈ సందర్భంగా చేయదలుచుకున్నాం. ఈ మొత్తం శాసనసభ, ఏకగ్రీవంగా, ముక్తకంఠంతో అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, యావన్మంది ప్రజలు కూడా బాబ్లీ మరొక 11 ప్రాజెక్టుల నిర్మాణాన్ని తక్షణమే ఆపడానికి సీరియస్‌గా అవసరమున్న పద్దతుల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి ముక్తకంఠంతో ప్రతిజ్ఞ తీసుకోవాల్సిన అవసరమున్నదని తెలియపరుస్తున్నారు. ఒక తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టి, దాని వెలుతురులో కార్యక్రమాలను ముమ్మరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడుతున్నాం. అలాగే మరొక్కసారి ఆల్ పార్టీ డెలిగేషన్‌తో కేంద్ర ప్రభుత్వం దగ్గరకువెళ్లి, – ' అయ్యా మీరు ఇంతకాలమైనా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపలేదు. మరి సుప్రీంకోర్టులో కేసున్నా అక్కడ ఒక్క బాబ్లీ ప్రాజెక్టు మాత్రమే కాదు, మరొక 11 ప్రాజెక్టులు కూడా నిర్మాణమౌతున్నాయి. ఇలాంటిదశలో ఇంకా మేము చూస్తూ వుంటే, ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజలు మమ్మల్ని క్షమించరు ' అనే పద్దతిలో పొలిటికల్ పార్టీలను కలుపుకుని, ప్రభుత్వ నాయకత్వాన వారిని తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తడి చేస్తారా, లేదా? మీరు ఒత్తిడి చేయలేకపోతే, పట్టించుకోకపోతే, మిమ్మల్ని ప్రజలు కూడా రేపు పట్టించుకోరని, మిమ్మల్ని గుర్తించరని ఈ సందర్భంగా తెలియపరుస్తూ, మీరు బాబ్లీతోబాటు మరో 11 ప్రాజెక్టులను ఆపుతారా, లేదా అనేది తేల్చుకోవాలని సూచిస్తున్నాను.

ఇప్పుడు, బంతి మీ కోర్టులో వుందని, ప్రభుత్వ బాధ్యతగా వుందని, మా వైపు నుంచి సంపూర్ణమైన సహకారముంటుందని తెలియజేస్తూ, మీరు కనుక ఆపకపోతే, ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు రావడానికి అవకాశముందని తెలియజేస్తున్నాను. అన్ని పార్టీలే కాదు, రైతు సంఘాలే కాదు, మేధావులే కాదు అందరూ కూడా ఈ తెలంగాణా రైట్స్ రక్షించుకోవడానికి ముందుకు వస్తారు. తెలంగాణా ప్రజలంటే ఒకరకంగా చెప్పాలంటే మంచికి మంచివాళ్లు. తెలంగాణా ప్రాంతమంటే అవసరమైతే తెగింపుకు, త్యాగాలకు, పోరాటాలకు సంబంధించి కేంద్రమని, వీరోచిత పోరాటాలు, ఉద్యమాలు నడిపినటువంటి

ప్రాంతమని ఈ ప్రభుత్వానికి మరొక్కసారి హెచ్చరిస్తూ, మీరు జాగ్రత్తలు తీసుకోకపోతే మాత్రం తప్పనిసరిగా మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలియపరుస్తున్నాను. దీనిపైన స్పందించడానికి సభా నాయకుడు ముఖ్యమంత్రి గారు రావాలంటే ఇప్పటివరకు రాలేదు. సీరియస్‌నెస్‌ను గుర్తించకపోతే మాత్రం తీవ్రంగా వుంటుందని తెలియపరుస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 6.50

శ్రీ జి. కిషన్‌రెడ్డి: తెలంగాణ ప్రాంతానికి జీవనాడి అయినటువంటి ఎస్‌ఆర్‌ఎస్‌పి నిరుపయోగమయ్యే అవకాశం వుంది. మరి ఈ రకంగా నిర్వీర్యం అవుతూవుంటే ప్రతిపక్షాలు చెప్పే వరకు ఈ ప్రభుత్వం ఏమి చే స్తోంది? తెలంగాణలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి 6 జిల్లాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతూవుంటే ఏమీ చేయలేనటువంటి నిస్సహాయస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వుందనే విషయాన్ని అంగీకరించ వలసి వుంటుంది. ఈ రాష్ట్ర ప్రజలు అధికారాన్ని కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టారు. లాఠీ దెబ్బలు మేము తిన్నాము. పోలీసు కేసులు మా మీద పెట్టారు. కాంగ్రెస్ పార్టీ వారు అధికారాన్ని కులుకుతున్నారు తప్ప , రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందనే విషయాన్ని ఇప్పటివరకు మంత్రి గారు కాని , ముఖ్యమంత్రి గారు కాని, ఈ ప్రభుత్వం కాని ఒప్పుకోవడం లేదు. జలయజ్ఞం పేరు మీద ప్రాజెక్టులు కడుతున్నారు. సుజల స్రవంతి కడతామంటున్నారు. ఎక్కడి నుండి జలం వస్తుంది ఈ ప్రాజెక్టులకు ? జలం లేని యజ్ఞం ఎందుకు? జలముంటేనే యజ్ఞముంటుంది కాని జలం లేనిదే యజ్ఞం ఎట్లా అవుతుంది? అసలు వెంట్రుకలు లేని ఆమె కొప్పు ఎట్లా పెట్టుకుంటుంది అధ్యక్షా. అసలంటూ వెంట్రుకలుంటే ఎటుతిప్పి అయినా కొప్పు పెట్టుకోవచ్చు. ఒక జడ కాకపోతే రెండు జడలు వేసుకోవచ్చు. కాని అసలు జలం రాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం 11 అక్రమ ప్రాజెక్టులను కడుతుంటే మరి వీళ్ళు ...

(అధికార పక్ష మహిళా శాసనసభ్యుల నుండి అంతరాయము)

వెంట్రుకలు గురించి చెప్పాను కాని మీ గురించి కాదమ్మా. ఉదాహరణకు రోశయ్య గారిని తీసుకుంటే , ఆయనకు వెంట్రుకలే లేవు. దువ్వెన ఇస్తే ఆయన ఏమి దువ్వుకుంటాడు అధ్యక్షా. ఇంపోర్టెడ్ దువ్వెన ఇచ్చినా ఆయన దువ్వుకోలేడు. ఆ రకంగా జలయజ్ఞం పేరుతో మీరు ఒక లక్షన్నర కోట్ల రూపాయలతో ప్రాజెకులు కట్టినా అసలు నీళ్ళు లేకపోతే ఉపయోగం ఏముంటుంది?

(అంతరాయము)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, కిషన్‌రెడ్డి నాకు దువ్వెనతో పని లేదంటున్నాడు. అందరి కన్నా నాకు ఎక్కువ పని. పోయినవి పోగా వున్న రెండు వెంట్రుకలను అయినా జాగ్రత్త చేసుకోవడానికి ఎప్పుడూ దువ్వుకోవడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: వాటర్ వుంటే జల యజ్ఞం చేయవచ్చు. అసలు నీళ్ళే లేకపోతే జలయజ్ఞం ఎందుకు అధ్యక్షా? ఖాళీ యజ్ఞం మిగులుతుంది. జలయజ్ఞం కాదు ధన యజ్ఞం అవుతుంది. నీళ్ళు రాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్టవేస్తుంటే దానిని ఆపడానికి ఈ ప్రభుత్వం వైఫల్యం చెందుతుంటే 36 వేల కోట్లతో సుజల

ప్రవంతి పేరుతో హైదరాబాదుకు, రంగారెడ్డి జిల్లాకు నీళ్ళు తీసుకు వస్తామని చెపుతున్నారు. చేవెళ్ళ-ప్రాణహిత పేరుతో మీరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రచారం చేసుకున్నటువంటిది జల యజ్ఞం కాదు పూర్తిగా ధన యజ్ఞం మాత్రమే అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. అనేక రకాలైన పార్టీలు బాబ్లీ ప్రాజెక్ట్ దగ్గర ఆందోళనలు చేశాయి. భారతీయ జనతా పార్టీ తరపున మేము కూడా రెండు రోజులు వరుసగా ఆందోళనలు చేస్తే అనేకమంది తలలు పగిలాయి. అనేక మందికి మహారాష్ట్ర పోలీసుల చేతుల్లో కాళ్ళు, చేతులు విరిగాయి. అదే విధంగా మా పార్టీ తరపున హైదరాబాదులో 8 రోజుల పాటు రాష్ట్రనాయకులు, జిల్లా శాఖ అధ్యక్షులు అమరణ నిరాహార దీక్షలు చేపట్టినా కూడా ఈ ప్రభుత్వంలో చలనం లేదు. ఈ రోజు వాళ్ళు కడుతున్న ప్రాజెక్టులకు శంఖుస్థాపన 2004 వ సంవత్సరంలో జరిగితే 2006 వ సంవత్సరం వరకు మన ప్రభుత్వానికి కబురు లేదు. సుప్రీం కోర్టులో స్వచ్ఛందంగా కేసు వేసేంత వరకు కూడా ఈ ప్రభుత్వానికి కోర్టులో కేసు వేద్దామనే ఆలోచన రాలేదంటే ఏమనాలి? కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌ. శ్రీధర్ బాబు గారేమో కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు రాసామంటున్నారు. ఉత్తరాలతో పని అవుతుందా? వీళ్ళు పంపిన ఉత్తరాలు అక్కడికి చేరుకుంటాయా? చేరిన తరువాత కనీసం వాటిని ఓపెన్ చేసి చూస్తారా? కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా వుందో ఈనాడు చూస్తున్నాం అధ్యక్షా. రాష్ట్ర ప్రయోజనాలను గత నాలుగున్నర సంవత్సరాలుగా ఏ విషయం మీద ఈ ప్రభుత్వం కాపాడింది. ఉత్తరాలు రాస్తే కేంద్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతుందా? గత నాలుగున్న సంవత్సరాల కాలంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా అన్యాయం చేశాయనే విషయాన్ని కాంగ్రెస్ ప్రార్టీ గుర్తు పెట్టుకోవాలసిన అవసరముంది. ప్రక్కనున్న తమిళనాడు ప్రభుత్వం కిరోసిన్ కోటా తెచ్చుకున్నా మన రాష్ట్ర ప్రభుత్వం కనీసం కిరోసిన్ కోటా తెచ్చుకోలేక పోయారు. వంట గ్యాస్ కొరత వస్తుంటే చేతులు ముడుచుకొని కూర్చొన్నారు తప్ప ఏమీ చేయలేక పోయారు. సాగునీటి ప్రాజెక్టులు కుడుతున్నారు కాని ఒక్క ప్రాజెక్టునైనా గత నాలుగున్నర సంవత్సరాలుగా జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడానికి ఒత్తిడి తీసుకువచ్చి ఏమైనా డబ్బులు కేంద్రం నుండి తీసుకువచ్చిన సందర్భం వుందా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళ తీస్తే ఇప్పుడు రోశయ్య గారు డబ్బులు లేవని చేతులు ఎత్తి వేశారు కాబట్టి , వేస్ అండ్ మీన్స్ క్రింద ప్రాణహిత-చేవేళ్ళ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలనే దాని మీద ఢిల్లీకి వెళ్ళి వచ్చినట్లు ముఖ్యమంత్రి గారు ఇప్పుడు చెపుతున్నారు. ఇప్పుడు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినా ఏమి లాభం? మీరు ప్రభుత్వంలో వుండేది ఏమైనా వుందా? జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తిస్తే మీకేమి? గుర్తించకపోతే మీకేమి? మీ గడువు ఇంకా మూడు నెలలు మాత్రమే. ఇంటికి పోయే కాలం దగ్గర పడుతున్నప్పుడు సాగునీటి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా చేయాలని ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు అనేక సార్లు అధికారాన్ని అప్పగించినా కాని రాష్ట్రంలో తెలంగాణకు సంబంధించిన ఆరు జిల్లాలలో బాబ్లీ ప్రాజెక్ట్ కారణంగా అన్యాయం జరుగుతుంటే ఏమి చేయలేనటువంటి నిస్సహాయ స్థితిలో వుంది. గాంధీ మహాత్ముని ఫోటో క్రింద మీరు కూర్చున్నారు. ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిన కారణంగా తెలంగాణ ప్రజలు ఎంత నష్టపోతారో అందరికి తెలుసు. దీని మీద ముఖ్యమంత్రి గారు కాని, మంత్రిగారు కాని, కాంగ్రెస్ పార్టీ కాని ఏమీ చేయదని, చేయలేరని చెపుతున్నాను. ఎందుకంటె, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలోను, మహారాష్ట్రలోను, ఇటు రాష్ట్రంలోను అధికారాన్ని కోల్పోయి అక్కడ , ఇక్కడ వేరే పార్టీలు అధికారంలోకి వస్తాయి. మీరు చేసిన పుణ్యమా అని, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలలో పోటీ తత్వం పెరుగుతోంది. మీరు కట్టిన ప్రాజెక్టులు కూలగొడతారా చెప్పండి? లేక అక్కడ గేట్లను పెట్టకుండా అడ్డుకుంటారనేది కాంగ్రెస్ పార్టీ వారే చెప్పవలసిన అవసరం వుంది. ఎక్కడ కూలగొడతారు? మీ పుణ్యమా అని, మీ వైఫల్యం కారణంగా శ్రీరాంసాగర్ ఎండిపోగలదు. ఈ ప్రాజెక్టు క్రింద వున్న కాలువలలో గడ్డి మొలుస్తది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద వున్న భూములు బీడు వారతాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద వున్న తెలంగాణ ప్రాంతంలోని 6 జిల్లాల ప్రజల

గొంతు ఎండి పోగలదు. ఇక్కడి ప్రజలు కరువుతో అల్లాడిపోతారు. మీ అసమర్థత, నిర్లక్ష్యం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రమాదం పొంచి వుంది కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. గోదావరి మీద కడుతున్న దేవాదుల, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, తాడిపూడి ప్రాజెక్టులు , పుష్కర ఎత్తి పోతల పథకాలు ఏమి అవుతాయో అనే దానిని గురించి ఎప్పుడైనా ఆలోచన చేశారా? ఇది చాలా ప్రధానమైనది. శ్రీరాంసాగర్ లోని క్యాచ్‌మెంట్ ఏరియాలో వాళ్ళు ప్రాజెక్టులను నిర్మించడం కాదు, ఎక్కడైతే శ్రీరాంసాగర్‌కు సంబంధించి వాటర్ నిలుస్తుందో అక్కడ ప్రాజెక్టులు కడుతున్నారు. బయట ఫోటోలు పెట్టారు చూడండి. ఈ ఫోటోలను స్వయంగా ముఖ్యమంత్రి గారి ఇంటికి వెళ్ళి కూడా చూపించడం జరిగింది. ఎక్కడైతే వాటర్ వుందో అక్కడే ఆ బ్యాక్ వాటర్‌లోనే ప్రాజెక్టుల నిర్మాణం చేయడం ఎంత అన్యాయం? ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్ళి ముఖ్యమంత్రుల సమావేశంలో కేంద్ర జలవనరుల శాఖ సమక్షంలో బాబ్లీ ఎత్తు తగ్గించండని రిక్వెస్ట్ చేశారు. మన బ్యాక్ వాటర్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రిగారు ఆ విధంగా రిక్వెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి 36 మంది ఎంపిలను కేంద్రానికి పంపించారు. కేంద్రంలో రాష్ట్రానికి చెందిన వారు 8 మంది మంత్రులున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో ఆ మంత్రులకు కాని, పార్లమెంటు సభ్యులకు కాని ముఖ్యమంత్రిగారికి కాని నోరు రావడం లేదు కాని ఢిల్లీకి వెళ్ళి మాత్రం మేడం దగ్గర చేతులు కట్టుకొని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో తప్ప మిగతా అన్ని విషయాలు చేస్తున్నారు.

రా.7.00

అధికార పార్టీకి రాష్ట్రం నుండి డబ్బులు ఇస్తున్నాము, పార్లమెంటు సభ్యులను ఇచ్చాము, అధికారం ఇచ్చాము కానీ వారు రాష్ట్రంలోని ఆరు జిల్లాలను మోసం చేశారు. ఎక్కడ చూసినా అధికార పార్టీ యొక్క బ్రతిమిలాడే ధోరణే కనిపిస్తోంది. ఎందుకు బ్రతిమిలాడాలి? కాంగ్రెస్ పార్టీకే గనక చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టులపై ఆందోళన చేద్దాము రండి. ఢిల్లీలో గుజరాత్ ముఖ్యమంత్రిగారు తమ రాష్ట్ర హక్కులకోసం హంగర్ స్ట్రైక్ చేశారు. కేంద్రప్రభుత్వం యొక్క మెడలు వంచి గుజరాత్ హక్కులను కాపాడుకున్నారు. గుజరాత్‌లో వేరే పార్టీ, కేంద్రంలో వేరే పార్టీ. కానీ, ఇక్కడ మన రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కూడా ఒకటే పార్టీ మీరు చెయ్యలేకపోయారు. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని ఉద్యమం చేపట్టమనండి, ప్రతిపక్షాలలోని అందరము వెనక వస్తాము. కానీ, మీరు ఈనాడు ఉద్యమం చెయ్యడానికి సిద్ధంగా లేరు, ఎందుకంటే మీరు మేడమ్ దగ్గర మంచి అనిపించుకోవాలి. రాష్ట్రంలోని 6 జిల్లాలకు సంబంధించిన చరిత్రలో రాజశేఖరరెడ్డిగారు దోషిగా నిలిచిపోతారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మసలండి.

అధ్యక్షా, "నేను మడమ తిప్పను, మాట తప్పను'' అని ముఖ్యమంత్రిగారు అంటారు కానీ బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో మాత్రం మడమ తిప్పారు, మాట తప్పారు. ఓటు వేసి గెలిపించిన ప్రజలకిచ్చిన మాట తప్పారు. హెడ్ ఆఫ్ ది స్టేట్‌గా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత ఆయనకున్నది. నేనేం చెయ్యలేను మహారాష్ట్ర మొండిగా నిర్మిస్తోంది, ఉత్తరాలు రాసినా వినడం లేదు మంత్రుల సమావేశం పెట్టినా వినడం లేదు, సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ వంటి వాళ్ల చేత చెప్పించినా వినడం లేదు అంటున్నారు. ఈ కథలన్నీ మాకు వద్దు. మీరు చెయ్యడం లేదు – పోనీ అందరినీ కూడగట్టుకొని ఉద్యమం చేద్దామన్నా రావడం లేదు. మీకు అదీ చేతాకాకపోయింది, ఇదీ చాతకాకుండా పోయింది. రాష్ట్రంలో అధికారంలో కొనసాగే నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి లేదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః అధ్యక్షా, కిషన్ రెడ్డిగారిని మూడు ప్రశ్నలడగదల్చుకున్నాను. శ్రీరాంసాగర్ కెపాసిటీ ఎంత? సముద్రంలోకి గోదావరి నీళ్లు ఎంత పోతున్నాయి? ఈ పన్నెండు ప్రాజెక్టుల కెపాసిటీ ఎంత?

శ్రీ కడియం శ్రీహరి ః సార్, మనకందరకూ, గోదావరి నదిలోని కొన్ని వందల, వేల టి.ఎం .సిల ఎక్సెస్ వాటర్ సముద్రంలో కలుస్తున్నాయనే అభిప్రాయం ఉన్నది. అది వాస్తవమైనప్పటికీ, గోదావరి నదిలో ఒక ప్రత్యేకత ఉంది అదేమంటే ఎస్ఆర్ఎస్పి కి ఎగువన గోదావరి పరిస్థితి వేరు, ఎస్ఆర్ఎస్పికి దిగువన ఇంద్రావతి, ప్రాణహిత కలిసిన తరువాత గోదావరి పరిస్థితి వేరు, మళ్లీ ప్రాణహిత, ఇంద్రావతి, శబరి కలిసిన తరువాత గోదావరి వేరు. ఈ విధంగా ఉన్న గోదావరిలో మనం అనుకున్న వందల, వేల టి.ఎం .సిల నీళ్లు ఎస్ఆర్ఎస్పికి ఎగువన లేవు. మనం ఊహించుకుంటున్న వందల వేల టి.ఎం .సి ల నీళ్లు గోదావరిలో ప్రాణహిత, ఇంద్రావతి, శబరి కలిసిన తరువాత మాత్రమే సముద్రంలో కలుస్తున్నాయి. దానివలన ఎస్ఆర్ఎస్పికి ఉపయోగం లేదు. నేనదేమంటే ఎస్ఆర్ఎస్పికి ఎగువన ఉన్న నీళ్లను మనం కాపాడుకోవాలి. ముందు మనకొక అవగాహన ఉండాలి కదా.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి ః నాకు అవగాహన ఉన్నది. సార్, మా రిక్వెస్ట్ ఏమిటంటే శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కెపాసిటీ ఎంత? 12 ప్రాజెక్టుల వల్ల మన రాష్ట్రానికి ఎంత నష్టం వస్తోంది. సముద్రంలోకి గోదావరి నీళ్లు ఎంత పోతున్నాయి? మన రాష్ట్రానికివచ్చే ప్రతి నీటి బొట్టును మనం కాపాడుకోవాలి అందులో ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదు. అందరం కలిసి ఖచ్చితంగా కాపాడాలి. కాకపోతేనేనడిగిన మూడు ప్రశ్నలకు కిషన్‌రెడ్డి గారిని సమాధానం చెప్పమనండి.

(అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి ః సార్, ఈ రోజు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ యొక్క నిల్వ సామర్థ్యం 112 టి. ఎం.సిలు. అది 87కి పడిపోయింది, 25 టి.ఎం .సిలు ఆల్‌రెడీ తగ్గిపోయింది. గోదావరికి ఎగువన ఉన్న ప్రవాహానికి అడ్డుకట్టలు వేస్తున్నారు. దిగువన మనం ఆయకట్టును ఏర్పాటు చేసుకున్నాము. అంటే మహారాష్ట్ర ప్రభుత్వం ఎగువన ప్రాజెక్టు నిర్మాణం చేసుకున్నా ఫరవాలేదు, దిగువన గోదావరిలో మనకు నీళ్లు ఉన్నాయి, వాటిని ఉపయోగించుకుందామనా మీ కాంగ్రెస్ పార్టీ ఆలోచన? నాకర్థం కావడం లేదు. దయచేసి మీ ఆలోచన సరైనది కాదు, మన రాష్ట్ర ప్రజలు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారు. మన రాష్ట్ర హక్కులను మనం కోల్పోయే ప్రమాదం ఉన్నది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః నేను మూడు ప్రశ్నలకు సమాధానమడిగాను అంతే. దయచేసి సభను తప్పుదోవ పట్టించవద్దు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి ః సమాధానం చెప్పడానికి మీ మంత్రి లేరా? అంత అసమర్థులా మీ మంత్రిగారు? నేనదేమంటే మహారాష్ట్ర ప్రభుత్వం ఏం వాదిస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ సభలో అదే వాదిస్తున్నారు. మా బాధ కూడా ఇదే. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్‌లో బాబ్లీ నిర్మిస్తున్నారంటే వీళ్లు అర్థం చేసుకోవడం లేదు అధ్యక్షా.

(అంతరాయం )

అధ్యక్షా, మేము రెండు రోజులనుండి బాబ్లీ ప్రాజెక్ట్ పైన చర్చ కొనసాగిస్తుంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లకు అర్థం కావడం లేదు. మహారాష్ట్రకున్న 9 టి.ఎం .సిల ద్వారానే 12 ప్రాజెక్టులు కడుతున్నారు కాబట్టి మన రాష్ట్రానికి వచ్చిన నష్టమేమీ లేదనేది కాంగ్రెస్ వాదన. లిఫ్టులు పెడుతున్నారని మేము గొంతులు పోయేలా అరుస్తున్నా పట్టించుకోవడం లేదు.

రా.7.10

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ఒక్క చుక్క నీరు మన రాష్ట్రానికి రావలసింది కూడా కాపాడుతుందని ఖచ్చితంగా చెప్పాను. కాని మీకు బేసిక్‌గా శ్రీరామ్‌సాగర్‌కి ప్రాజెక్టులో నీరు ఎంత సముద్రంలోకి ఎంత నీరు పోతుంది, మహారాష్ట్ర ప్రభుత్వం కట్టే 12 ప్రాజెక్టులు కలిపి ఎంత నీరు వుంది అనేది నా రిక్వెస్టు. నాకు ఇన్‌ఫర్మేషన్ లేదు కాబట్టి మిమ్ములను అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ ఈ మధ్యలో 14 నీటిపారుదల ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ 14 ప్రాజెక్టులలో ఒక్క ప్రాజెక్టు కూడా మనం చేర్పించుకోలేకపోయాము . జలయజ్ఞం పేరు మీద బడ్జెటు పెంచి, పెంచి లక్షల కోట్ల రూపాయల నుంచి లక్షా 53 వేల కోట్ల రూపాయలతోటి సాగునీటి ప్రాజెక్టులు కడతామని చెప్పి ఒక్క ప్రాజెక్టును కూడా జాతీయ ప్రాజెక్టులలో చేర్పించలేకపోయారు. ఎందుకు చెబుతున్నాను అంటే పరపతి ఓట్లు వేయడానికి మన పరపతి అక్కడ సర్దడానికి తప్ప మళ్లీ అక్కడ నుంచి ఇక్కడకు తేవడానికి మన పరపతి పనిచేయడం లేదని నేను చెబుతున్నాను. అందులో భాగంగానే మన పరపతి పనిచేయకుండా ఆంధ్రప్రదేశ్ నష్టపోతుందనేది ఒక్క బాబ్లీ ప్రాజెక్టు విషయం ఒక ఉదాహరణగా చెబుతున్నాను. మహారాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టకుండా కనీసం మనం ఒక దిక్కు బాబ్లీ ప్రాజెక్టు గురించి గొంతు ఎత్తుకొని అరుస్తావుంటే మన మీద లాఠీలు ప్రయోగిస్తూ మన రక్తం అక్కడ ధారపోస్తావుంటే ఇంకొక 11 ప్రాజెక్టులు వాళ్లు అక్రమంగా నిర్మాణం చేస్తావుంటే, ఒకే పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు వుండి ప్రధానమంత్రి వుండి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో వైఫల్యం చెందారనే విషయాన్ని మీ ద్వారా తెలుపుతున్నాను. నేను ఈ సందర్భంగా కోరేది వీళ్లు మహరాష్ట్ర ప్రభుత్వం వాడుకొనేది 9 టిఎంసిలు మాత్రమే అని బుకాయిస్తున్నారు. మొత్తం 12 ప్రాజెక్టులకు సంబంధించిన కెపాసిటి యుటిలైజ్ చేసుకొనేది 9 టిఎంసిలు కోసమని చెప్పి బుకాయిస్తున్నారు. అందులో మీరు పావులుగా మారుతున్నారు. మీరు కూడా అదే చెబుతావున్నారు. ఈ రోజు అటు, ఇటు రెండు ప్రక్కల పెద్ద ఎత్తున లిఫ్టులు పెడుతున్నారు. రానున్న రోజుల్లో పెద్దఎత్తున శక్తితో కూడినటువంటి పవర్ మిషన్సు అక్కడ పెట్టి లిఫ్టు చేస్తే శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వాటర్ రాదు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. రానున్న రోజుల్లో రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం, తెలంగాణా ప్రాంతానికి చెందిన మంత్రి లక్ష్మయ్యగారు దోషులుగా మిగిలిపోతారు. చరిత్ర హీనులుగా మిగిలిపోతారు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పటికైనా కొద్దోగొప్పో ఆశవున్నది. అందుకనే ఈ విషయాన్ని మీ ముందు లేవనెత్తుతున్నాను. ఇప్పటికైనా రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం మహారాష్ర ప్రభుత్వం మీద, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కోసం, ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలు కాపాడడంకోసం తెలంగాణా ప్రజల ప్రయోజనాలు కాపాడటం కోసం పూర్తిగా మేము అందరం సహకరిస్తాము. కాబట్టే మీరు ఏ రకమైన ప్రయోజనాలు ఆలోచనతోటి మీరు ముందుకు వెళతారు. మీ యాక్షన్‌ప్లాన్, ముఖ్యమంత్రిగారిని రమ్మనండి,

అసెంబ్లీకి చెప్పమనండి, ముఖ్యమంత్రిగారు ఎక్కడ వున్నారో తెలియదు. ఈ రోజు మేము చర్చలో పాల్గొన్నది కూడా ముఖ్యమంత్రిగారు వస్తారు అన్న తరువాతనే మాట్లాడడానికి సిద్ధం అయ్యాము. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఈ సాగు నీటి ప్రాజెక్టులు జలయజ్ఞం పేరుతోటి చేపడుతున్నవాటి కి ఈరోజు కార్యరూపం దాల్చి ప్రజలకు ప్రయోజనాలు చేకూరాలంటే మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నది మీద కడుతున్న అక్రమ ప్రాజెక్టులను ఆపాలి. అక్రమ ప్రాజెక్టులు ఆపాడం కోసం ఈ ప్రభుత్వం ఏ రకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందో ఈ రోజు సభలో చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చెప్పాలి తద్వారా రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడుతాము అనేటటువంటి కాన్ఫిడెన్సు ప్రజలకు ఇవ్వాలి. మాటలతో, ఉత్తరాలతో, మీటింగ్‌లతో కాదు ప్రజలకు నమ్మకం కుదిరేవిధంగా పనులు ఆపే విధంగా, మాకు ఇప్పుడు సుప్రీం కోర్టు మాట అవసరం లేదు. సుప్రీం కోర్టు తీర్పు వస్తుంది, ఎందుకంటే ఆల్‌రెడీ సుప్రీం కోర్టు చెప్పింది. మీరు మొత్తం ప్రాజెక్టులు కట్టుకొండి, రేకులు మాత్రము పెట్టవద్దు అన్నారు. ప్రాజెక్టులు కట్టారు దాని మీద రోడ్డు కూడా పోతున్నది. ఆ రేకులు మాత్రం ప్రక్కన పెట్టుకోండి కాంక్రీట్ పనులు చేసుకోండి అని చెప్పి సుప్రీం కోర్టు చెప్పింది. కాబట్టి ఆ రేకులతోటి ఈ రోజు లాభంలేదు. రేకులు ఎప్పుడు పెట్టుకుంటారో, కాబట్టి రేకులతో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు సుప్రీం కోర్టు కూడా కాపాడే పరిస్థితి లేదు. మీకు ధైర్యం వుంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంబంధించిన హక్కులు కాపాడే శక్తి మీకు వుంటే ఆంధ్రప్రదేశ్‌లోని 6 జిల్లాల ప్రజల గొంతు ఎండకూడదు అనుకుంటే, ఆ 6 జిల్లాలోని భూమికి నీటిపారుదల కావాలంటే కాంగ్రేస్ పార్టీ ఉద్యమ నిర్మాణం చేయండి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రిగా భాధ్యతలు నిర్వర్తించండి అప్పుడు మేము అందరం కలసి వస్తామని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లెందు): అధ్యక్షా, 2004లో జరిగిన ఎన్నికల సమయంలో జలయజ్ఞానికి సంబంధించిన అంశాన్ని ప్రధానం చేస్తూ ఫ్లైఓవర్ బ్రిడ్జెస్, హైటెక్‌సిటి కట్టినటువంటి వాళ్లని దింపగలిగారు. నిజంగానే రాష్ట్ర ప్రజలందరూ ప్రాజెక్టులు కడతారు అంటే ఎంతోఆశతో ఎంతో ఆనందంతో మిమ్ములను గద్దె మీదకు తీసుకురావడం జరిగింది. ఇప్పుడు జరిగింది ఏమంటే అప్పుడే చెప్పారు 2 సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, 5 సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని. నిజంగా శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కాలవలు నల్గొండ నుంచి ఖమ్మం దగ్గరకు వచ్చాయి. కాలవలు తవ్వుకుంటూ పోతున్నారు పైనుంచి వచ్చే నీరు ఎవరు పట్టుకుంటారో చూడకుండా చేస్తున్నారు. బాబ్లీ, బాబ్లీ అని ఇప్పుడు చెబుతున్నారు. 1963లో మొదలు పెట్టిన శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఇంతవరకు పూర్తి చేయలేకపోయాయి మన రాష్ట్ర ప్రభుత్వాలు. మహారాష్ట్ర ప్రభుత్వం వారు అంత స్పీడ్‌గా ప్రాజెక్టులు ఎట్లా కడుతున్నారు? ఆ ప్రాజెక్టులు ఎట్లా పూర్తి అయినాయి? మీరు ఇచ్చినటువంటి వాగ్దానాల సంగతి ఏమిటి? ఆ జలయజ్ఞం సంగతి ఏమిటి? ఇప్పుడు ఎంత సేపటికి అప్పుడు పరిపాలన సాగించిన వాళ్లు ఇప్పుడు పరిపాలన సాగిస్తున్నటువంటి వాళ్లు ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఎవరు పరిపుష్టం చేసినట్లు లేదు. వాళ్లను విస్మరిస్తున్నారు. మళ్లీ ఎన్నికల టైము వచ్చింది, మళ్లీ ఎన్నికలకు పోతున్నారు. ఇప్పుడు దీనికి అన్ని ప్రతిపక్షపార్టీలు అధికార పార్టీ వాళ్లు అందరు కూడా ఇప్పుడే ఒక ఆలోచనకు వచ్చారు.

రా.7.20

శీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, రాజీనామా చేసి, దానిని ఆపు చేయాలి. దాన్ని ఆపు చేసి, దీనికి పోవాలని అంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికే కోర్టులో వుందని చెబుతుంది. కోర్టులో ఏమీ జరుగుతుంది? ఇంకా ఏమీ చేయబోతున్నారు? ఈ రోజు ప్రభుత్వం దానిని అడ్డుకోవడం కోసం అసలు ప్రయత్నం చేయడం

లేదు. శ్రీ రాం సాగర్ ప్రాజెక్టు 1963వ సంవత్సరం నాడు తయారు అయితే, ఇప్పటి వరకు దాని పనులు పూర్తి చేయకుండా, వారిని అడ్డుకోకుండా వున్నారు. నిజంగానే శ్రీ రాం సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తెలుగు దేశం ప్రభుత్వం ఏమి చేసిందని మీరు అనవచ్చు. కాని, మొన్న మొదలు పెట్టిన బాబ్లీ ప్రాజెక్టును మీరు ఎందుకు ఆపు చేయలేదు? ఆనాడు అల్మట్టి, ఈనాడు బాబ్లీ ప్రాజెక్టు వీటిని చెప్పుకొని ప్రజలను మభ్య పెట్టడం తప్ప, మోసం చేయడం తప్ప, ఇంకొకటి ఏమీ లేదు. ఆనాడు అల్మట్టి చేస్తుంటే మీరు లొల్లి చేశారు? ఈనాడు బాబ్లీ ప్రాజెక్టు కడుతుంటే నీళ్ల లొల్లి చేస్తున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు కూడా మన రాష్ట్రానికి కావాల్సినటువంటి హక్కులు హరించినట్లు, మన రాష్ట్రానికి కావాల్సినటువంటి నీటి వనరులను గండికొట్టినట్లు, ఏమీ చేస్తున్నారు? ఇది అంతా చూస్తే, ఈ రాష్ట్ర ప్రజల మీద మీకు వున్న ప్రేమేమిటో ఇరువైపుల నుంచి కనపడుతుంది. ఇప్పుడు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నిర్మించి ఎన్ని సంవత్సరాలు అవుతోంది? నిన్న మొదలు పెట్టి కడుతున్నటువంటి బాబ్లీ ప్రాజెక్టు గాని, దాని ముందు కట్టినటువంటి 11 ప్రాజెక్టుల వయస్సు ఎంత? ఆ ప్రాజెక్టులు నిర్మిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేస్తుంది? ఇవి అన్ని చూస్తుంటే చాలా హాశ్యాస్పదంగా వుంది. నిజంగా మిమ్మల్ని ప్రజలు నమ్మితే, వాళ్లను నట్టేట ముంచుతున్నారనే విషయం నేను మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పదల్చుకున్నాను. కాంతాలపల్లి దగ్గర నుండి శ్రీరాం సాగరు ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొని పోయ్యేందుకు ఆలోచిస్తున్నామని నిన్ననే నేను పేపర్లో చూశాను. ఇప్పటి వరకు వాళ్లను అడ్డుకోనేందుకు ప్రయత్నం చేయలేదు. ఇటు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కాలువలు త్రవ్వుకుంటుపోతున్నారు. దాని పనులు ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. కాంతాలపల్లిని ఎప్పుడు మొదలు పెడుతారు, ఎప్పుడు పూర్తి చేస్తారు? దీని నుండి శ్రీరాం సాగర్‌కు నీళ్లు ఎప్పుడు తీసుకొని పోతారు? ఈ అర్భాటమంతా కూడా ఎన్నికల సమయంలో చేసేటటువంటి లొల్లి తప్ప, ఎట్లాగా మహారాష్ట్ర వాళ్లు ఆగరు. ఆ ప్రాజెక్టును మీరు ఆపు చేయలేరు. ఈ శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నిర్వీర్యమవుతోంది. అందుకనే ఇప్పుడు రాష్ట్రప్రజలకు ఏమీ సమాధానం చెప్పాలనేటటువంటి ఆలోచనతోనే ఇప్పుడు కాంతాలపల్లిని చూపిస్తున్నారు. నిజంగా మీరు ఎలంపల్లి దగ్గర నుండి క్రిందికి ప్రాజెక్టులు కట్టుకుంటూపోవాలంటే, పోయి పొలవరం దగ్గర నుంచి మొదలు పెట్టారు. పొలవరం ప్రాజెక్టును మేము వద్దు అని అనడం లేదు. కాని ఇప్పటికైనా అక్కడ మునిగిపోయే వాళ్లకు నష్టపరిహారం చెల్లిస్తున్నారంటే, వారికి ఏమీ నష్టపరిహారం చెల్లించడం లేదు. మాకు నష్టపరిహారం చెల్లించండని అడిగిన వారందరి మీద రాజద్రోహం కేసులు పెట్టారు. ఇట్లా ఎక్కడైనా సవ్యంగా జరిపించేటటువంటి ప్రయత్నాలు చేశారంటే అటువంటిది ఏమీ లేదు. నష్టపరిహారం చెల్లించే వద్ద ఇబ్బందులే, అణచివేతలే. ఇవన్నీ జరుపుతున్నారు. అక్కడ ఆనాడు అల్మట్టి ప్రాజెక్టును ఎదుర్కొనడం గాని, ఈనాడు బాబ్లీ ప్రాజెక్టును ఎదుర్కొనడం కోసం మీరు ఏమి చేస్తున్నారు, ఏమీ చేశారని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఇప్పటికైనా ఈ కాంతాలపల్లి మీద ఆధారపడితే, ప్రాణహిత ప్రాజెక్టు నీళ్లు ఈ ప్రక్క వెంబడి వస్తాయని, ప్రక్క వెంబడి వచ్చే నీళ్లను క్రింద పట్టుకొని పైకి ఎక్కుదామనే ఆలోచన కాకుండా, ఇక్కడ దుమ్ముగూడెం ప్రాజెక్టు వుంది. దుమ్ముగూడెం ప్రాజెక్టుకు మూడు సంవత్సరాల నుంచి టెండర్లు రావడం లేదు, టెండర్లు రావడం లేదని అన్నారు. టెండర్లు వచ్చాయి. ఇంకా ఎప్పుడు మొదలు పెడుతారు? డ్యాం కట్టడం మొదలు పెట్టలేదు. స్ట్రైక్‌లు చేస్తున్నారు. కాంట్రాక్టర్స్ 4,5 సంవత్సరాలు అంటున్నారు. మీరు అధికారంలో వున్నప్పుడు పూర్తి చేసుకుంటామనేటటువంటి చిన్న ప్రాజెక్టు అది. మంచి ప్రయోజనం వున్నటువంటి ప్రాజెక్టు, ఎటువంటి అభ్యంతరాలు లేనటువంటి ప్రాజెక్టు అది కూడా మొదలు పెట్టలేదు. మీరు ఇప్పటి వరకు చేస్తున్నటువంటి ప్రయత్నాలు అన్ని కూడా మళ్లీ ఎన్నికలకు వచ్చే టైమ్‌లో, చూడండి, చూడండి మేము అన్ని మొదలు పెట్టామనే ప్రయత్నంగానే వున్నాయి. శ్రీరాం సాగర్ ముందు బాబ్లీ ప్రాజెక్టు కడుతుంటే, శ్రీశైలం ముందు అల్మటి కడుతుంటే, మేము కడుతున్నామని చెప్పుకునే ప్రయత్నమే తప్ప, వారిని మనస్పూర్తిగా ఆదుకోవడం కోసం, ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవడం కోసం చేసినటువంటి

ప్రయత్నం ఇసుమంతం కూడా కనపడడం లేదని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఇప్పటికైనా బాబ్లీ ప్రాజెక్టును ఏ విధంగా ఆపు చేయాలి? వాళ్లకే జల చట్టాలు వర్తిసాయి, మనకు ఏమీ జల చట్టాలు వర్తించవా? మనకు వచ్చే నీటిని వారు ఎన్ని అక్కడ ఆపు చేసుకుంటున్నారు? ఎన్ని మనకు వస్తాయి? దానిని కట్టడం వల్ల మనకు నష్టం వస్తుంది కదా, ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వాలు గాని, అక్కడ వున్నటువంటి చట్టాలు గాని, మనకు తోడ్పడవా? మనకు సహకరించవా, సహకరిస్తే ఏమి చేస్తున్నారు? అక్కడ నుంచి సహాయం తీసుకోవడంలో ఏమి చేస్తున్నారు? నాకు వున్నటువంటి అనుమానం అయితే ఇది ఏదో బాబ్లీని అదుపు చేస్తారని నేను ఇంకా అనుకోవడం లేదు. కాకపోతే, దానిని అడ్డం పెట్టుకొని, దాని పేరు చెప్పుకొని ప్రజలను మోసం చేసేటటువంటి ప్రయత్నమే అని నాకు అనిపిస్తుంది. అటువంటి ద్రోహపూరితమైనటువంటి ప్రయత్నాలు మానుకొని, మీకు అన్ని హక్కులు వున్నాయి. ఈ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు రావాలో, ఈ నీళ్లలో మన భాగం ఎంతో, మనకు వున్నటువంటి హక్కులు ఎన్నో, వాటిని దక్కించుకోవడం కోసం ప్రయత్నం చేయండి. సిపిఐ న్యూ డెమోక్రటిక్ పార్టీ తరపున కూడా మేము సపోర్టు చేస్తాం. ఈ రాష్ట్రానికి వున్నటువంటి హక్కులను, నీటిని రక్షించుకోవడానికి ప్రభుత్వ పరంగా మీరు చేయలేక విఫలమయ్యారు. అందుకనే ఈ లొల్లి అంతా జరుగుతుంది. మీరు దీని మీద సక్రమమైనటువంటి పద్ధతులలో ఆలోచించినట్లైతే, ఈ లొల్లి జరుగాల్సినటువంటి అవసరం వుండదు. ఇప్పటికైనా ఆ ప్రయత్నాన్ని త్వరగా మొదలు పెట్టండి. ఆ ప్రయత్నాన్ని పరిపూర్తి చేయండి. మన రాష్ట్ర హక్కులను కాపాడండనేటటువంటి విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తు సెలవు తీసుకుంటున్నాను.

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, on friday, the 5th December, 2008.

( Then, the House is adjourned at 7.28 p.m)